అవి $x=K,\ y=\dfrac{1-3K}{2}, K$ ఏదేని ఒక వాస్తవ సంఖ్య.

IV. వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు)

1. $A=\begin{bmatrix}1 & 2 & 3\\ 0 & -1 & 4\\ 3 & 1 & 5\end{bmatrix}, B=\begin{bmatrix}2 & -1 & 0\\ 1 & 4 & 3\\ 3 & 0 & -2\end{bmatrix}$ అయితే $(AB)^{-1}=B^{-1}A^{-1}$ అనిచూపండి.

సాధన: $AB=\begin{bmatrix}1 & 2 & 3\\ 0 & -1 & 4\\ 3 & 1 & 5\end{bmatrix}\begin{bmatrix}2 & -1 & 0\\ 1 & 4 & 3\\ 3 & 0 & -2\end{bmatrix}$

$$AB=\begin{bmatrix}2+2+9 & -1+8+0 & 0+6-6\\ 0-1+12 & 0-4+0 & 0-3-8\\ 6+1+15 & -3+4+0 & 0+3-10\end{bmatrix}=\begin{bmatrix}13 & 7 & 0\\ 11 & -4 & -11\\ 22 & 1 & -7\end{bmatrix}$$

AB లో

$C_{11}=(28+11)=39,\quad C_{12}=-(-77+242)=-165$

$C_{13}=(11+88)=99,\quad C_{21}=-(-49-0)=49,\qquad C_{22}=[-91-0]=-91$

$C_{23}=-(13-154)=+141,\qquad C_{31}=(-77-0)=-77, C_{32}=-[-143-0]=143$

$C_{33}=(-52-77)=-129,$

సహగుణావయవ మాత్రిక $=\begin{bmatrix}39 & -165 & 99\\ 49 & -91 & 141\\ -77 & 143 & -129\end{bmatrix}\Rightarrow Adj.AB=\begin{bmatrix}39 & 49 & -77\\ -165 & -91 & 143\\ 99 & 148 & -129\end{bmatrix}$

$|AB|=13(39)+7(-165)+0(99)\qquad \therefore Adj\ AB=\begin{bmatrix}39 & 49 & -77\\ -165 & -91 & 143\\ 99 & 148 & -129\end{bmatrix}$

$= 507 - 1155 = -648$

$$(AB)^{-1} = \frac{Adj(AB)}{|AB|} = \frac{1}{-648}\begin{bmatrix} 39 & 49 & -77 \\ -165 & -91 & 143 \\ 99 & 148 & -129 \end{bmatrix}$$

$$A = \begin{bmatrix} 1 & 2 & 3 \\ 0 & -1 & 4 \\ 3 & 1 & 5 \end{bmatrix} \Rightarrow \text{సహగుణావయవ మాత్రిక} = \begin{bmatrix} -9 & 12 & 3 \\ -7 & -4 & 5 \\ 11 & -4 & -1 \end{bmatrix}$$

$$\therefore Adj.A = \begin{bmatrix} -9 & -7 & 11 \\ 12 & -4 & -4 \\ 3 & 5 & -1 \end{bmatrix}$$

$$|A| = 1(-9) + 2(12) + 3(3) = -9 + 24 + 9 = 24$$

$$\therefore A^{-1} = \frac{Adj.A}{|A|} = \frac{1}{24}\begin{bmatrix} -9 & -7 & 11 \\ 12 & -4 & -4 \\ 3 & 5 & -1 \end{bmatrix}$$

$$B = \begin{bmatrix} 2 & -1 & 0 \\ 1 & 4 & 3 \\ 3 & 0 & -2 \end{bmatrix} \Rightarrow \text{సహగుణావయవ మాత్రిక} = \begin{bmatrix} -8 & 11 & -12 \\ -2 & -4 & -3 \\ -3 & -6 & 9 \end{bmatrix}$$

$$Adj.B = \begin{bmatrix} -8 & -2 & -3 \\ 11 & -4 & -6 \\ -12 & -3 & 9 \end{bmatrix}; |B| = 2(-8) - 1(11) + 0(-12) = -16 - 11 = -27$$

$$B^{-1} = \frac{1}{-27}\begin{bmatrix} -8 & -2 & -3 \\ 11 & -4 & -6 \\ -12 & -3 & 9 \end{bmatrix}$$

$$\therefore B^{-1}A^{-1} = \frac{1}{-27 \times 24}\begin{bmatrix} -8 & -2 & -3 \\ 11 & -4 & -6 \\ -12 & -3 & 9 \end{bmatrix}\begin{bmatrix} -9 & -7 & 11 \\ 12 & -4 & -4 \\ 3 & 5 & -1 \end{bmatrix}$$

$$= \frac{1}{-648}\begin{bmatrix} 72-24-9 & 56+8-15 & -88+8+3 \\ -99-48-18 & -77+16-30 & 121+16+6 \\ 108-36+27 & 84+12+45 & -132+12-9 \end{bmatrix}$$

$$= \frac{1}{-648}\begin{bmatrix} 39 & 49 & -77 \\ -165 & -91 & 143 \\ 99 & 141 & -129 \end{bmatrix} \ldots (2)$$

$\therefore 1, 2$ ల నుండి

$(AB)^{-1} = B^{-1}A^{-1}$ అని నిరూపించడమైనది.

2. $A = \begin{bmatrix} 0 & 1 & 1 \\ 1 & 0 & 1 \\ 1 & 1 & 0 \end{bmatrix}$, $B = \frac{1}{2}\begin{bmatrix} b+c & c-a & b-a \\ c-b & c+a & a-b \\ b-c & a-c & a+b \end{bmatrix}$ అయితే

ABA^{-1} వికర్ణ మాత్రిక అనిచూపండి.

A కు సహగుణావయవ మాత్రిక $= \begin{bmatrix} -1 & 1 & 1 \\ 1 & -1 & 1 \\ 1 & 1 & -1 \end{bmatrix}$

$$\therefore Adj.A = \begin{bmatrix} -1 & 1 & 1 \\ 1 & -1 & 1 \\ 1 & 1 & -1 \end{bmatrix}$$

$$|A| = 0(-1) + 1(1) + 1(1) = 0 + 1 + 1 = 2$$

$$\therefore A^{-1} = \frac{Adj.A}{\det.A} = \frac{1}{2}\begin{bmatrix} -1 & 1 & 1 \\ 1 & -1 & 1 \\ 1 & 1 & -1 \end{bmatrix}$$

$$AB = \begin{bmatrix} 0 & 1 & 1 \\ 1 & 0 & 1 \\ 1 & 1 & 0 \end{bmatrix} \times \frac{1}{2}\begin{bmatrix} b+c & c-a & b-a \\ c-b & c+a & a-b \\ b-c & a-c & a+b \end{bmatrix}$$

$$\Rightarrow AB=\frac{1}{2}\begin{bmatrix}0+c-b+b-c & 0+c+a+a-c & 0+a-b+a+b\\ b+c+0+b-c & c-a+0+a-c & b-a+0+a+b\\ b+c+c-b+0 & c-a+c+a+0 & b-a+a-b+0\end{bmatrix}$$

$$\Rightarrow AB=\frac{1}{2}\begin{bmatrix}0 & 2a & 2a\\ 2b & 0 & 2b\\ 2c & 2c & 0\end{bmatrix}=\frac{2}{2}\begin{bmatrix}0 & a & a\\ b & 0 & b\\ c & c & 0\end{bmatrix}$$

$$\therefore (AB)A^{-1}=\begin{bmatrix}0 & a & a\\ b & 0 & b\\ c & c & 0\end{bmatrix}\times\frac{1}{2}\begin{bmatrix}-1 & 1 & 1\\ 1 & -1 & 1\\ 1 & 1 & -1\end{bmatrix}$$

$$\Rightarrow (AB)A^{-1}=\frac{1}{2}\begin{bmatrix}0+a+a & 0-a+a & 0+a-a\\ -b+0+b & b+0+b & b+0+b\\ -c+c+0 & c-c+0 & c+c+0\end{bmatrix}=\begin{bmatrix}2a & 0 & 0\\ 0 & 2b & 0\\ 0 & 0 & 2c\end{bmatrix}$$

$$\Rightarrow (AB)A^{-1}=\frac{2}{2}\begin{bmatrix}a & 0 & 0\\ 0 & b & 0\\ 0 & 0 & c\end{bmatrix}=\begin{bmatrix}a & 0 & 0\\ 0 & b & 0\\ 0 & 0 & c\end{bmatrix}$$ ఇది వికీర్ణ మాత్రిక.

3. $A=\begin{bmatrix}-1 & 2 & 0\\ -1 & 1 & 1\\ 0 & 1 & 0\end{bmatrix}$ అయితే $A^{-1}=A^2$ అనిచూపండి.

$$A^2=\begin{bmatrix}-1 & 2 & 0\\ -1 & 1 & 1\\ 0 & 1 & 0\end{bmatrix}\begin{bmatrix}-1 & 2 & 0\\ -1 & 1 & 1\\ 0 & 1 & 0\end{bmatrix}=\begin{bmatrix}1-2+0 & -2+2+0 & 0+2+0\\ 1-1+0 & -2+1+1 & 0+1+0\\ 0-1+0 & 0+1+0 & 0+1+0\end{bmatrix}$$

$$A^2=\begin{bmatrix}-1 & 0 & 2\\ 0 & 0 & 1\\ -1 & 1 & 1\end{bmatrix} \qquad .. (1)$$

A కు సహగుణావయవ మాత్రిక $=\begin{bmatrix}-1 & 0 & -1\\ 0 & 0 & 1\\ 2 & 1 & \end{bmatrix}$

$$\therefore Adj.A = \begin{bmatrix} -1 & 0 & 2 \\ 0 & 0 & 1 \\ -1 & 1 & 1 \end{bmatrix}$$

$$|A| = (-1)(-1) + 2(0) + 0(-1) = 1$$

$$\therefore A^{-1} = \frac{Adj.A}{|A|} = \frac{1}{1}\begin{bmatrix} -1 & 0 & 2 \\ 0 & 0 & 1 \\ -1 & 1 & 1 \end{bmatrix} = \begin{bmatrix} -1 & 0 & 2 \\ 0 & 0 & 1 \\ -1 & 1 & 1 \end{bmatrix} \quad .. \ (2)$$

1,2.ల నుండి $A^{-1} = A^2$ అని నిరూపించడమైనది.

4. క్రింది సమీకరణాలను మాత్రికా విలోమ పద్ధతిన సాధించండి.

$a)$
$$x + 2y + z = 3$$
$$2x - y + 3z = 5$$
$$x + y - z = 7$$

సాధన:
$$\begin{bmatrix} 1 & 2 & 1 \\ 2 & -1 & 3 \\ 1 & 1 & -1 \end{bmatrix}\begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix} = \begin{bmatrix} 3 \\ 5 \\ 7 \end{bmatrix} \quad AX = B \Rightarrow X = A^{-1}B$$

ఇక్కడ $A = \begin{bmatrix} 1 & 2 & 1 \\ 2 & -1 & 3 \\ 1 & 1 & -1 \end{bmatrix}; X = \begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix}; B = \begin{bmatrix} 3 \\ 5 \\ 7 \end{bmatrix}$

A కు సహగుణావయమ మాత్రిక $= \begin{bmatrix} -2 & 5 & 3 \\ 3 & -2 & 1 \\ 7 & -1 & -5 \end{bmatrix}$

$\therefore A$ కు అనుబంధ మాత్రిక $Adj.A = \begin{bmatrix} -2 & 3 & 7 \\ 5 & -2 & 1 \\ 3 & 1 & -5 \end{bmatrix}$

$$|A| = 1(-2) + 2(5) + 1(3) = -2 + 10 + 3 = 11$$

$$\therefore A^{-1} = \frac{Adj.A}{|A|} = \frac{1}{11}\begin{bmatrix} -2 & 3 & 7 \\ 5 & -2 & -1 \\ 3 & 1 & -5 \end{bmatrix}$$

$$\therefore A^{-1}B = \frac{1}{11}\begin{bmatrix} -2 & 3 & 7 \\ 5 & -2 & -1 \\ 3 & 1 & -5 \end{bmatrix}\begin{bmatrix} 3 \\ 5 \\ 7 \end{bmatrix} = \frac{1}{11}\begin{bmatrix} -6+15+49 \\ 15-10-7 \\ 9+5-35 \end{bmatrix} = \frac{1}{11}\begin{bmatrix} 58 \\ -2 \\ -21 \end{bmatrix}$$

$$\therefore X = \begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix} = \begin{bmatrix} \frac{58}{11} \\ \frac{-2}{11} \\ \frac{-21}{11} \end{bmatrix} \Rightarrow x = \frac{58}{11}, y = \frac{-2}{11}, z = \frac{-21}{11}$$

5. మాత్రికా విలోమ పద్ధతిలో క్రింది సమీకరణ వ్యవస్థను సాధించండి.

$$\begin{aligned} x + y + z &= 0 \\ 2x - y + z &= 0 \\ x - 2y + 3z &= 0 \end{aligned}$$

దీని నుండి. $\begin{bmatrix} 1 & 1 & 1 \\ 2 & -1 & 1 \\ 1 & -2 & 3 \end{bmatrix}\begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix} = \begin{bmatrix} 0 \\ 0 \\ 0 \end{bmatrix}$

ఇక్కడ $A = \begin{bmatrix} 1 & 1 & 1 \\ 2 & -1 & 1 \\ 1 & -2 & 3 \end{bmatrix}; X = \begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix}; B = \begin{bmatrix} 0 \\ 0 \\ 0 \end{bmatrix}$

$$\because |A| = 1(-3+2) - 1(6-1) + 1(-4+1) = -1 - 5 - 3 = -9 \neq 0$$

$$|A| \neq 0, \; B = \begin{bmatrix} 0 \\ 0 \\ 0 \end{bmatrix} = 0$$

కావున $(Adj.A)(B) = 0$ కావున $x = 0, y = 0, z = 0$ –

నోట్ : మిగతావి ఇదే మాదిరి.

6. క్రింది సమీకరణ వ్యవస్థలు సంగతమో, అసంగతమో కనుక్కోండి, సంగతమైతే సాధనలు కనుక్కోండి.

$a)$ $2x-3y=5$, $x-y=7$

$b)$ $2x-3y=5$, $4x-6y=10$

$c)$ $3x+y+2z=3$, $-2y-z=7$, $x+15y+3z=11$

$d)$ $x+2y-3z=0$, $4x-y+2z=0$, $3x+5y-4z=0$

సాధన: $a)$ $\begin{bmatrix}2 & -3\\1 & 1\end{bmatrix}\begin{bmatrix}x\\y\end{bmatrix}=\begin{bmatrix}5\\7\end{bmatrix}$

$$A=\begin{bmatrix}2 & -3\\1 & 1\end{bmatrix};X=\begin{bmatrix}x\\y\end{bmatrix};B=\begin{bmatrix}5\\7\end{bmatrix}$$

$|A|=2+3=5$ $\quad\because |A|\neq 0$ సంగతం మరియు ఏకైక సాధన వుంటుంది.

$$A^{-1}=\frac{1}{5}\begin{bmatrix}1 & 3\\-1 & 2\end{bmatrix}$$

$$\therefore A^{-1}B=\frac{1}{5}\begin{bmatrix}1 & 3\\-1 & 2\end{bmatrix}\begin{bmatrix}5\\7\end{bmatrix}=\begin{bmatrix}5+21\\-1+14\end{bmatrix}$$

$$\Rightarrow \frac{1}{5}\begin{bmatrix}26\\9\end{bmatrix}\Rightarrow x=\frac{26}{5}, y=\frac{9}{5}$$

$b)$ $\begin{bmatrix}2 & -3\\4 & -6\end{bmatrix}\begin{bmatrix}x\\y\end{bmatrix}=\begin{bmatrix}5\\10\end{bmatrix}$

$$A=\begin{bmatrix}2 & -3\\4 & -6\end{bmatrix};X=\begin{bmatrix}x\\y\end{bmatrix};B=\begin{bmatrix}5\\10\end{bmatrix}$$

$AX=B\Rightarrow X=A^{-1}B$

$|A|=-12+12=0$ ఇక్కడ $|A|=0$

$$Adj.A = \begin{bmatrix} -6 & 3 \\ -4 & 2 \end{bmatrix} \Rightarrow (Adj.A)B = \begin{bmatrix} -6 & 3 \\ -4 & 2 \end{bmatrix}\begin{bmatrix} 5 \\ 10 \end{bmatrix}$$

$$\Rightarrow (Adj.A)B = \begin{bmatrix} -30+30 \\ -20+20 \end{bmatrix} = 0$$

$\because |A| = 0$ మరియు $(Adj.A)B = 0$ అయింది కావున పై వ్యవస్థకు అనంత సాధనలు వుంటాయి కావున ఇది సంగతం మరియు అసంగత సాధనలు కలవు.

c) $$\begin{bmatrix} 3 & 1 & 2 \\ 0 & -2 & -1 \\ 1 & 15 & 3 \end{bmatrix}\begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix} = \begin{bmatrix} 3 \\ 7 \\ 11 \end{bmatrix}$$

$$AX = B \Rightarrow X = A^{-1}B$$

A కు నిర్ధారకం $|A| = 3(-6+15) - 1(0+1) + 2(0+2) = 27 - 1 + 4 \Rightarrow |A| = 30$

A కు సహగుణావయమ మాత్రిక $= \begin{bmatrix} 9 & -1 & 2 \\ 27 & 7 & -44 \\ 3 & 3 & -6 \end{bmatrix}$

$$\therefore Adj.A = \begin{bmatrix} 9 & 27 & 3 \\ -1 & 7 & 3 \\ 2 & -44 & -6 \end{bmatrix}$$

$$\therefore A^{-1} = \frac{Adj.A}{|A|} = \frac{1}{30}\begin{bmatrix} 9 & 27 & 3 \\ -1 & 7 & 3 \\ 2 & -44 & -6 \end{bmatrix}$$

$$\therefore A^{-1}B = \frac{1}{30}\begin{bmatrix} 9 & 27 & 3 \\ -1 & 7 & 3 \\ 2 & -44 & -6 \end{bmatrix}\begin{bmatrix} 3 \\ 7 \\ 11 \end{bmatrix} = \frac{1}{30}\begin{bmatrix} 27+189+33 \\ -3+49+33 \\ 6-308-66 \end{bmatrix}$$

$$\Rightarrow \frac{1}{30}\begin{bmatrix} 249 \\ 79 \\ -368 \end{bmatrix} \Rightarrow x = \frac{249}{30}, y = \frac{79}{30}, z = \frac{-368}{30}$$

$d)$ $$\begin{bmatrix} 1 & 2 & -3 \\ 4 & -1 & 2 \\ 3 & 5 & -4 \end{bmatrix}\begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix} = \begin{bmatrix} 0 \\ 0 \\ 0 \end{bmatrix}$$

$$|A| = 1(4-10) - 2(16-6) - 3(20+3) = -6 + 44 - 69 = -31 \neq 0$$

A కు సహగుణవయవ మాత్రిక $= \begin{bmatrix} -6 & 22 & 23 \\ -7 & 5 & 1 \\ 1 & -14 & -9 \end{bmatrix}$

$$\therefore Adj.A = \begin{bmatrix} -6 & -7 & 1 \\ 22 & 5 & 1 \\ 1 & -14 & -9 \end{bmatrix}$$

$$A^{-1} = \frac{Adj.A}{|A|} = \frac{1}{-31}\begin{bmatrix} -6 & -7 & 1 \\ 22 & 5 & 1 \\ 1 & -14 & -9 \end{bmatrix}$$

$$A^{-1}B = \frac{1}{-31}\begin{bmatrix} -6 & -7 & 1 \\ 22 & 5 & 1 \\ 1 & -14 & -9 \end{bmatrix}\begin{bmatrix} 0 \\ 0 \\ 0 \end{bmatrix} = \begin{bmatrix} 0 \\ 0 \\ 0 \end{bmatrix}$$

ఇక్కడ వ్యవస్థకు శూన్య సాధనలు $\therefore x = y = z = 0$

$\rightarrow$ మాత్రికా విలోమ పద్ధతిలో క్రింది వ్యవస్థను సాధించండి.

7. $a)$ $2x + y + z = 1$

$x - 2y - z = \frac{3}{2}$

$3y - 5z = 9$

$$\begin{bmatrix} 2 & 1 & 1 \\ 1 & -2 & -1 \\ 0 & 3 & -5 \end{bmatrix}\begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix} = \begin{bmatrix} 1 \\ \frac{3}{2} \\ 9 \end{bmatrix}$$

$$AX = B \Rightarrow X = A^{-1}B$$

A కు సహగుణావయవ మాత్రిక $=\begin{bmatrix}13 & 5 & 3\\ 8 & -10 & -6\\ 1 & 3 & -5\end{bmatrix}$

$$\therefore Adj.A=\begin{bmatrix}13 & 8 & 1\\ 5 & -10 & 3\\ 3 & -6 & -5\end{bmatrix};$$

$$|A|=2(13)+1(5)+1(3)=26+5+3=34$$

$$\therefore A^{-1}=\frac{Adj.A}{\det.A}=\frac{1}{34}\begin{bmatrix}13 & 8 & 1\\ 5 & -10 & 3\\ 3 & -6 & -5\end{bmatrix}$$

$$A^{-1}B=\frac{1}{34}\begin{bmatrix}13 & 8 & 1\\ 5 & -10 & 3\\ 3 & -6 & -5\end{bmatrix}\begin{bmatrix}1\\ \frac{3}{2}\\ 9\end{bmatrix}=\frac{1}{34}\begin{bmatrix}13+12+9\\ 5-15+27\\ 3-9-45\end{bmatrix}=\begin{bmatrix}\frac{34}{34}\\ \frac{17}{34}\\ \frac{-51}{34}\end{bmatrix}$$

$$=\begin{bmatrix}1\\ \frac{1}{2}\\ \frac{-3}{2}\end{bmatrix}=x=1.y=\frac{1}{2},z=\frac{-3}{2}$$

b) $\begin{aligned}x-y+z&=4\\ 2x+y-3z&=0\\ x+y+z&=2\end{aligned}$ $\quad\begin{bmatrix}1 & -1 & 1\\ 2 & 1 & -3\\ 1 & 1 & 1\end{bmatrix}\begin{bmatrix}x\\ y\\ z\end{bmatrix}=\begin{bmatrix}4\\ 0\\ 2\end{bmatrix}$

$$A=\begin{bmatrix}1 & -1 & 1\\ 2 & 1 & -3\\ 1 & 1 & 1\end{bmatrix};X=\begin{bmatrix}x\\ y\\ z\end{bmatrix};B=\begin{bmatrix}4\\ 0\\ 2\end{bmatrix}$$

$$AX = B \Rightarrow X = A^{-1}B$$

A కు సహగుణావయవ మాత్రిక $= \begin{bmatrix} 4 & -5 & 1 \\ 2 & 0 & -2 \\ 2 & 5 & 3 \end{bmatrix}$

$$\therefore Adj.A = \begin{bmatrix} 4 & 2 & 2 \\ -5 & 0 & 5 \\ 1 & 2 & 3 \end{bmatrix}$$

$$|A| = 1(4) + (-1)(-5) + 1(1) = 4 + 5 + 1 = 10$$

$$\therefore A^{-1} = \frac{Adj.A}{|A|} = \frac{1}{10}\begin{bmatrix} 4 & 2 & 2 \\ -5 & 0 & 5 \\ 1 & -2 & 3 \end{bmatrix}$$

$$A^{-1}B = \frac{1}{10}\begin{bmatrix} 4 & 2 & 2 \\ -5 & 0 & 5 \\ 1 & -2 & 3 \end{bmatrix}\begin{bmatrix} 4 \\ 0 \\ 2 \end{bmatrix} = \frac{1}{10}\begin{bmatrix} 16+0+4 \\ -20+0+10 \\ 4+0+6 \end{bmatrix} = \begin{bmatrix} \frac{20}{10} \\ \frac{-10}{10} \\ \frac{10}{10} \end{bmatrix}$$

$$X = \begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix} = \begin{bmatrix} 2 \\ -1 \\ 1 \end{bmatrix} \Rightarrow x = 2, y = -1, z = 1$$

8. $\frac{2}{x} + \frac{3}{y} + \frac{10}{z} = 4, \frac{4}{x} - \frac{6}{y} + \frac{5}{z} = 1, \frac{8}{x} + \frac{9}{y} - \frac{20}{z} = 3$ ను మాత్రికా విలోమ పద్ధతిలో సాధించండి.

సాధన: $\begin{bmatrix} 2 & 3 & 10 \\ 4 & -6 & 5 \\ 8 & 9 & -20 \end{bmatrix}\begin{bmatrix} \frac{1}{x} \\ \frac{1}{y} \\ \frac{1}{z} \end{bmatrix} = \begin{bmatrix} 4 \\ 1 \\ 3 \end{bmatrix}$ $AX = B \Rightarrow X = A^{-1}B$

A కు సహగుణావయవ మాత్రిక $=\begin{bmatrix} 75 & 120 & 84 \\ 150 & -120 & 6 \\ 75 & 30 & -24 \end{bmatrix}$

$$Adj.A=\begin{bmatrix} 75 & 150 & 75 \\ 120 & -120 & 30 \\ 84 & 6 & -24 \end{bmatrix}$$

$$\det.A=|A|=2(120-45)-3(-80-40)+10(36+48)$$

$$=2(75)-3(-120)+10(84)=150+360+840$$

$$|A|=1350$$

$$\therefore A^{-1}=\frac{Adj.A}{|A|}=\frac{1}{1350}\begin{bmatrix} 75 & 150 & 75 \\ 120 & -120 & 30 \\ 84 & 6 & -24 \end{bmatrix}$$

$$A^{-1}B=\frac{1}{1350}\begin{bmatrix} 75 & 150 & 75 \\ 120 & -120 & 30 \\ 84 & 6 & -24 \end{bmatrix}\begin{bmatrix} 4 \\ 1 \\ 3 \end{bmatrix}$$

$$\Rightarrow \frac{1}{1350}\begin{bmatrix} 300+150+225 \\ 480-120+90 \\ 336+6-72 \end{bmatrix}=\frac{1}{1350}\begin{bmatrix} 675 \\ 450 \\ 270 \end{bmatrix}$$

$$\Rightarrow \begin{bmatrix} \frac{675}{1350} \\ \frac{450}{1350} \\ \frac{270}{1350} \end{bmatrix}=\begin{bmatrix} \frac{1}{2} \\ \frac{1}{3} \\ \frac{1}{5} \end{bmatrix}=\begin{bmatrix} \frac{1}{x} \\ \frac{1}{y} \\ \frac{1}{z} \end{bmatrix}$$

$$\therefore \frac{1}{x}=\frac{1}{2}\Rightarrow x=2,\ \frac{1}{y}=\frac{1}{3}\Rightarrow y=3,\ \frac{1}{z}=\frac{1}{5}\Rightarrow z=5$$

9. క్రింది సమీకరణ వ్యవస్థకు అశూన్య సాధన కనుక్కోండి.

$$3x+2y+7z=0$$
$$4x-3y-2z=0$$
$$5x+9y+23z=0$$

సాధన : $\begin{bmatrix} 3 & 2 & 7 \\ 4 & -3 & -2 \\ 5 & 9 & 23 \end{bmatrix}\begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix}=\begin{bmatrix} 0 \\ 0 \\ 0 \end{bmatrix}$ $\quad AX=B \Rightarrow X=A^{-1}B$

$$|A|=3(-69+18)-2(92+10)+7(36+15)$$

$$=3(-51)-2(102)+7(51)=-153-204+357=0$$

$A=\begin{bmatrix} 3 & 2 & 7 \\ 4 & -3 & -2 \\ 5 & 9 & 23 \end{bmatrix} \Rightarrow A$ కు సహగుణావయమ మాత్రిక $=\begin{bmatrix} -51 & -102 & 51 \\ 17 & 79 & -17 \\ 13 & 34 & -17 \end{bmatrix}$

$$\therefore Adj.A=\begin{bmatrix} -51 & 17 & 17 \\ -102 & 79 & 34 \\ 51 & -17 & -17 \end{bmatrix}$$

$$\therefore (Adj.A)B=\begin{bmatrix} -51 & 17 & 17 \\ -102 & 79 & 34 \\ 51 & -17 & -17 \end{bmatrix}\begin{bmatrix} 0 \\ 0 \\ 0 \end{bmatrix}=0$$

$\because |A|=0$ మరియు $Adj.A=0$ కావున అనంత సాధనలు వుంటాయి.

మొదటి రెండు సమీకరణాలను

$3x+2y=-7z \quad ..(1)$

$4x-3y=2z \quad ..(2)$

$1\times 3+2\times 2 \quad -- \quad$
$$\begin{array}{l} 9x+6y=-21z \\ 8x-6y=4z \\ \hline 17x \quad =-17z \end{array}$$

$$\therefore x=-z$$

$3x+2y=-7z$

$3(-z)+2y=-7z$

$-3z+2y=-7z$

$2y=-4z \quad = y=-2z$

$\therefore x=-z; y=-2z, z=K$ (K ఏదేని సంఖ్య) వస్తుంది.

కావున $x=-K, y=-2K, z=K$ సాధనలు అగును.

10. క్రింది సమఘాత సమీకరణాలను సాధించండి.

$x+y-z=0$
$x-2y+z=0$
$3x+6y-5z=0$

$$\begin{bmatrix}1 & 1 & -1\\ 1 & -2 & 1\\ 3 & 6 & -5\end{bmatrix}\begin{bmatrix}x\\ y\\ z\end{bmatrix}=\begin{bmatrix}0\\ 0\\ 0\end{bmatrix} \qquad AX=B$$

$|A|=1(10-6)-1(-5-3)-1(6+6)=4+8-12$

$|A|=0$

$\therefore |A|=0, (Adj.A)B=0$ కావున అనంత సాధనలుంటాయి.

మొదటి రెండు సమీకరణాలను తీసుకుంటే

$$\begin{array}{l} x+y=z \\ x-2y=-z \\ \underline{-\quad +\quad +} \\ \quad 3y=2z \end{array} \qquad \Rightarrow y=\frac{2}{3}z$$

$x+y=z$

$x+\frac{2}{3}z=z \qquad = x=z-\frac{2}{3}z=\frac{z}{3}$

$\therefore x=\frac{z}{3}, y=\frac{2}{3}z$ వచ్చును మరియు $z=K$ అనుకొనిన

$x=\frac{K}{3}, y=\frac{2}{3}K$ మరియు. $z=K$ సాధనలగును.

6

రేఖీయ అసమీకరణాలు, అనువర్తనాలు

రెండు లేదా మూడు చలరాశులతో కూడిన రేఖీయ, వర్గ సమీకరణాలను గురించి యింతకు ముందే చదివివున్నారు. అంతే గాక దైనందిన జీవితములో ఎదురయ్యే సమస్యలను రేఖీయ, వర్గసమీకరణ పద్ధతులనుపయోగించి ఎలా సాధించవచ్చో కూడ తెలుసుకొని వున్నారు.

కాని కొన్ని సందర్భాలలో యిచ్చిన సమన్యను సమీకరణ రూపంలో వ్రాయడం సాధ్యం కాదు. ఉదాహరణకు, అశోక్ అనే వ్యక్తి పెన్సిళ్ళను కొనడానికి రూ. 30 తీసుకొని బజారుకు వెళ్ళాడనుకుందాం. ఒక పెన్సిల్ ధర రూ. 2.60 అయితే అతను x పెన్సిళ్ళను కొనడానికి రూ. $2.60 \times x$ ఖర్చు పెడతాడు. కాని ఈ మొత్తం రూ. 30 కు సమానము కాదు. ఎందుకనగా ఇచ్చట x సహజ సంఖ్య. కావున

$$2.60\ x < 30 \qquad \ldots(i)$$

మరొక ఉదాహరణని పరిశీలిద్దాం. ఒక వ్యక్తి తన వద్ద నున్న రూ. 50,000తో కుర్చీలు, టేబుళ్ళు కొనాలనుకున్నాడు. కుర్చీ ధర ఒక్కటికి రూ. 450 మరియు టేబుల్ ధర ఒక్కటికి రూ. 550. అతను x కుర్చీలను, y టేబుళ్ళను కొంటే, అపుడు మొత్తం ధర రూ. $(450\ x + 550\ y)$ అవుతుంది.

ఈ సందర్భంలో దీనిని

$$450\ x + 550\ y \leq 50{,}000 \text{ లేదా}$$

$$9x + 11y \leq 1000 \qquad \ldots(ii)$$

గా వ్రాయగలం.

ప్రవచనం (i) లో $<$ అనే అసమానమనే గుర్తు, (ii) లో $9x + 11y < 1000$ లేక $9x + 11y < 100$ అనే రెండు ప్రవచనాలున్నాయి. ఇందులో మొదటిది సమీకరణము కాదు. యిలాంటి ప్రవచనాలను అసమీకరణాలంటారు.

ఈ పాఠములో, మనము రేఖీయ అసమీకరణాలు మరియు అహార, వ్యాపార మరియు రవాణా సమస్యలకు సంబంధించిన సమస్యలను రేఖా చిత్ర (Graphical) పద్ధతిలో సాధించడాన్ని గురించి చర్చిద్దాం.

లక్ష్యాలు

ఈ పాఠ్యాంశము చదివిన తరువాత మీరు

- రేఖీయ సమీకరణాలు, రేఖీయ అసమీకరణాల మధ్య వ్యత్యాసము
- రేఖీయ సమీకరణ సాధన తలంలో వుంటుందని చెప్పడం
- రెండు చలరాశులతో కూడిన రేఖీయ అసమీకరణాన్ని రేఖాచిత్రం (graph) ద్వారా చూపుటను
- అసమీకరణసాధనను తగిన విధంగా గీతలు గీచిన ప్రదేశముతో చూపుట
- రెండు చలరాశులతో కూడిన రెండు లేదా మూడు అసమీకరణాలను గ్రాఫికల్ పద్ధతిలో సాధించుటను
- మూల్య ప్రమేయాలు, నిర్బంధాలు, ఆచరణీయ ప్రదేశము, ఉత్కృష్టతలను గురించి
- ఆహార, వ్యాపార, రవాణా సమస్యలను సూత్రీకరించుటను
- పై సమస్యలను గ్రాఫికల్ పద్ధతిలో సాధించుట గురించి తెలుసుకుంటారు.

I. అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు (1 మార్కు)

రెండు అసమీకరణాల సాధనలను ద్విపరిమాణతలంతో గ్రాఫుల ద్వారా గుర్తించండి.

1. $2x + y \geq 8$

సాధన: ఇచ్చిన అసమీకరణము $2x + y \geq 8$. మొదట ఇచ్చిన అసమీకరణానికి సంబంధించిన సమీకరణము $2x + y = 8$ ను తీసుకొని, క్రింది పట్టిక సహాయముతో గ్రాఫును గీద్దాం.

x:	1	2	3	4
y:	6	4	2	0



మూలబిందువు $(0,0)$ AB రేఖపై లేదు కావున ఆ బిందువును తీసుకుందాం. అనగా $(0,0)$ను $2x + y \geq 8$ లో ప్రతిక్షేపిస్తే $2(0) + 0 \geq 8$

$\Rightarrow 0 + 0 \geq 8$

$\Rightarrow 0 \geq 8$ కాదు. కాబట్టి కావలసిన అర్థతలము I గీతలతో చూపబడిన ప్రదేశము అవుతుంది.

2. $x - 2y \leq 0$

సాధన: ఇచ్చిన అ సమీకరణము $x - 2y \leq 0$.

మొదట ఇచ్చిన అసమీకరణానికి సంబంధించిన సమీకరణము $x - 2v = 0$ ను తీసుకొని క్రింది పటిక సహాయముతో గ్రాఫును గీద్దాం.

x:	0	2	4	6
y:	0	1	2	3



మూలబిందువు $(0,0)$ AB రేఖపై ఉన్నది. అనగా $(0,0)$ $x-2y \le 0$ అసమీకరణాన్ని తృప్తిపరుచును. కావున కావలసిన అర్ధ తలము I, II గీతలతో చూపబడిన ప్రదేశము ఉంటుంది.

3. $3x+6 \ge 0$

సాధన: ఇచ్చిన సమీకరణము $3x+6 \ge 0$

$\Rightarrow 3x \ge -6$

$\Rightarrow x \ge \frac{-6}{3} \qquad \Rightarrow x \ge -2$

అనగా x విలువ -2కు సమానము లేదా -2 కంటే ఎక్కువ అని తెలుస్తుంది. కావున $x \ge -2$ను ఈ క్రింది విధంగా గ్రాఫును గీద్దాం.



$x \ge -2$ అసమీకరణము $x=-2, x>-2$ లను సూచిస్తుంది. కావున పైన గీచిన గ్రాఫు, A గుండా పోయే సరళరేఖతో పాటు, సరళరేఖకు కుడివైపున గీచిన బాణము గుర్తు గీతలతో గీయడము జరిగింది.

4. $8-2y \ge 2$

సాధన: ఇచ్చిన అసమీకరణము $8-2y \ge 2$

$\Rightarrow -2y \ge 2-8$

$\Rightarrow -2y \ge -6$

$\Rightarrow -y \ge -3 \Rightarrow y \le 3$

అనగా y విలువ 3కు సమానము లేదా 3 కంటే తక్కువ అని తెలుస్తుంది. కావున $y \le 3$ను ఈ క్రింది విధంగా గ్రాఫును గీద్దాం.



$y \le 3$ అసమీకరణము $y = 3, y < 3$ లను సూచించును. కావున పైన గీచిన గ్రాఫు, A గుండాపోయే సరళరేఖతో పాటు, సరళరేఖకు క్రింది భాగాన గీచిన బాణము గుర్తు గీతలతో గీయడం జరిగింది.

5. $3y \ge 6 - 2x$

సాధన: ఇచ్చిన అసమీకరణము $3y \ge 6 - 2x \Rightarrow 2x + 3y \ge 6$

మొదట ఇచ్చిన అసమీకరణమునకు సంబంధించిన సమీకరణము $2x + 3y = 6$ ను తీసుకొని, సమీకరణమును తృప్తిపరిచే x, y విలువలను కనుగొనవలెను.

$x = 0$ తీసుకొనగా $2(0) + 3y = 6$

$\Rightarrow 3y = 6$

$\Rightarrow y = 2$

$x = 1$ తీసుకొనగా $2(1) + 3y = 6$

$3y = 6 - 2$

$3y = 4$

$y = \frac{4}{3} = 1.\bar{3}$

$x = 2$ తీసుకొనగా $2(2) + 3y = 6$

$4 + 3y = 6$

$3y = 2$

$y = \frac{2}{6} = 0.\bar{6}$

$x = 3$ తీసుకొనగా $2(3) + 3y = 6$

$6 + 3y = 6$

$\Rightarrow y = 0$

$x = 6$ తీసుకొనగా $2(6) + 3y = 6$

$12 + 3y = 6$

$3y = -6$

$y = -2$

పైన కనుగొన్న x, y విలువలను తీసుకొని క్రింది విధంగా గీద్దాం.



మూలబిందు $(0,0)$ AB రేఖపై లేదు కావున ఆ బిందువును తీసుకుందాం. అనగా $(0,0)$ను $2x+3y \geq 6$ లో ప్రతిపక్షేపిస్తే $2(0)+3(0) \geq 6$

$\Rightarrow 0+0 \geq 6 \Rightarrow 0 \geq 6$

ఇది అసంభవం. కావున కావలసిన అర్థతలము I గీతలతో చూపబడిన ప్రదేశము అవుతుంది.

6. $y > 2x - 8$

సాధన: ఇచ్చిన అసమీకరణము $y > 2x - 8$

$\Rightarrow 2x - y - 8 < 0$

$\Rightarrow 2x - y < 8$

మొదట ఇచ్చిన అసమీకరణమునకు సంబంధించిన సమీకరణము $2x - y = 8$ ను తీసుకొని, సమీకరణమును తృప్తిపరిచే x, y విలువలను కనుగొనవలెను.

$x = 0$ తీసుకొనగా , $2x - y = 8$

$2(0) - y = 8$

$0 - y = 8 \Rightarrow y = -8$

$x = 1$ తీసుకొనగా $2(1) - y = 8$

$2 - y = 8$

$-y = 8 - 2$

$-y = 6 \Rightarrow y = -6$

$x = 2$ తీసుకొనగా $\quad 2(2) - y = 8$

$4 - y = 8$

$-y = 4 \Rightarrow y = -4$

$x = 3$ తీసుకొనగా $\quad 2(3) - y = 8 \Rightarrow 6 - y = 8$

$\Rightarrow -y = +2 \Rightarrow y = -2$

$x = 4$ తీసుకొనగా $\quad 2(4) - y = 8$

$\Rightarrow 8 - y = 8 \Rightarrow -y = 0$

$\Rightarrow y = 0$

పైన కనుగొన్న x, y విలువలను పట్టిక రూపములో వ్రాయగా,

x :	0	1	2	3	4
y :	–8	–6	–4	–2	0

పై పట్టికకు అనుగుణ [illegible] సూత్రాలను ఉపయోగించి క్రింది విధంగా గ్రాఫును గీద్దాం.



మూల బిందువు $(0,0)$ AB రేఖపై లేదు కావున ఆ బిందువును తీసుకుందాం. అనగా $(0,0)$ను $2x-y<8$ లో ప్రతిక్షేపిస్తే $2(0)-0<8$

$$\Rightarrow 0-0<8 \Rightarrow 0<8$$

ఇది సంభవమే కావున కావలసిన అర్ధతలము I, II గీతలతో చూపబడిన ప్రదేశము అవుతుంది. $2x-y<8$ అసమీకరణము $2x-y=8$ సమీకరణాన్ని సూచించదు. కావున $2x-y=8$ కావున సరళరేఖను చుక్కలతోటి గీతగా చూపించడము జరిగింది. కావున దత్త అసమీకరణము గ్రాఫ్ గీతలు గీయబడిన అర్ధ తలం I లో నుండి AB రేఖను తొలగించగా ఏర్పడే ప్రదేశము అవుతుంది.

7. $-y<x-5$

సాధన: ఇచ్చిన అసమీకరణము $-y<x-5$

$$\Rightarrow x+y-5>0$$

$$\Rightarrow x+y>5$$

మొదట ఇచ్చిన అసమీకరణమునకు సంబంధించిన సమీకరణము $x+y=5$ ను తీసుకొని, సమీకరణమును తృప్తిపరిచే x, y విలువలను కనుగొనవలెను.

$x+y=8$

$x=0$ ను తీసుకొనగా $0+y=8 \Rightarrow y=8$

$x=1$ ను తీసుకొనగా $1+y=8 \Rightarrow y=7$

$x=2$ ను తీసుకొనగా $2+y=8 \Rightarrow y=6$

$x=3$ ను తీసుకొనగా $3+y=8 \Rightarrow y=5$

$x=4$ ను తీసుకొనగా $4+y=8 \Rightarrow y=4$

పైన కనుగొన్న x, y విలువలను పట్టిక రూపములో వ్రాయగా,

$x:$	0	1	2	3	4	5	6	7	8
$x:$	8	7	6	5	4	3	2	1	0

పై పట్టికకు అనుగుణముగా క్రమయుగ్మాలను ఉపయోగించి ఈ క్రింది విధంగా గ్రాఫును గీద్దాం.



మూల బిందువు $(0,0)$, AB రేఖపై లేదు కావున ఆ బిందువును తీసుకుందాం. అనగా $(0,0)$ను $x+y>5$ లో ప్రతిక్షేపిస్తే, $0+0>5 \Rightarrow 0>5$. ఇది అసంభవం. కావున కావలసిన అర్థతలము I గీతలతో చూపబడిన ప్రదేశము అవుతుంది. $x+y>5$ అసమీకరణము $x+y=8$ సమీకరణాన్ని సూచించదు. కావున దత్త అసమీకరణము గ్రాఫు గీతలు గీయబడిన అర్థతలము I లో నుండి AB రేఖను తొలగించగా ఏర్పడే ప్రదేశము అవుతుంది.

8. $2y \le 8-4x$

సాధన: ఇచ్చిన అసమీకరణము $2y \le 8-4x$

$\Rightarrow 4x+2y \le 8$

మొదట ఇచ్చిన అసమీకరణమునకు సంబంధించిన సమీకరణము $4x+2y=8$ను తీసుకొని, సమీకరణమును తృప్తిపరిచే x, y విలువలను కనుగొనవలెను. $4x+2y=8$

$x=0$ తీసుకొనగా $4(0)+2y=8 \Rightarrow 0+2y=8 \Rightarrow y=4$

$x=1$ తీసుకొనగా $4(1)+2y=8 \Rightarrow 4+2y=8 \Rightarrow y=2$

$x=2$ తీసుకొనగా $4(2)+2y=8 \Rightarrow 8+2y=8 \Rightarrow y=0$

$x=3$ తీసుకొనగా $4(3)+2y=8 \Rightarrow 12+2y=8 \Rightarrow y=-2$

$x=4$ తీసుకొనగా $4(4)+2y=8 \Rightarrow 16+2y=8 \Rightarrow y=-4$

పైన కనుగొన్న x, y విలువలను పట్టిక రూపములో వ్రాయగా,

$x:$	0	1	2	3	4
$y:$	4	2	0	–2	–4

పై పట్టికకు అనుగుణంగా క్రమయుగ్మాలను ఉపయోగించి ఈ క్రింది విధంగా గ్రాఫును గీద్దాం.



మూల బిందువు (0,0) AB రేఖపై లేదు కావున ఆ బిందువును తీసుకుందాం.. అనగా (0,0)ను $4x+2y \le 8$ లో ప్రతిక్షేపిస్తే $4(0)2(0) \le 8$

$$\Rightarrow 0+0 \le 8 \Rightarrow 0 \le 8$$

ఇది సంభవమే. కావున కావలసిన అర్ధ తలము I గీతలతో చూపబడిన ప్రదేశము అవుతుంది. $4x+2y \le 8$ అసమీకరణము $4x+2y=8$ సమీకరణాన్ని సూచించును. కావున $4x+2y=8$ సరళరేఖను ఒకే గీతగా చూపించబడము జరిగింది. కావున దత్త అసమీకరణము గ్రాఫు గీతలు గీయబడిన అర్ధతలం I, II, AB రేఖను కలుపుతూ ఏర్పడిన ప్రదేశము అవుతుంది.

9. $3x \ge 0$

సాధన: 3వ సమస్య మాదిరి వలే ప్రయత్నించుము.

10. $y \le 4$

సాధన: 4వ సమస్య మాదిరి వలే ప్రయత్నించుము.

II. స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

1. $x \geq -2$ **రేఖాపట పద్ధతిలో సాధింపుము.**

సాధన: 3వ సమస్య మాదిరి వలే ప్రయత్నించుము.

2. $y \leq 2$

సాధన: 4వ సమస్య మాదిరి వలే ప్రయత్నించుము.

3. $x < 3$

సాధన: 3వ సమస్య మాదిరి వలే ప్రయత్నించుము.

4. $y \geq -3$

సాధన: 4వ సమస్య మాదిరి వలే ప్రయత్నించుము.

5. $5 - 3y \geq -4$

సాధన: 4వ సమస్య మాదిరి వలే ప్రయత్నించుము.

6. $2x - 5 \leq 3$

సాధన: 3వ సమస్య మాదిరి వలే ప్రయత్నించుము.

7. $3x - 2y \leq 12$

సాధన: 8వ సమస్య మాదిరి వలే ప్రయత్నించుము.

8. $\frac{x}{3} + \frac{y}{5} \geq 1$

సాధన: $\frac{x}{3} + \frac{y}{5} \geq 1 \Rightarrow \frac{5x + 3y}{15} \geq 1$

$\Rightarrow 5x + 3y \geq 15$

7వ సమస్య వలే ప్రయత్నించుము.

9. $2x - 3y \geq 0$

సాధన: 7వ సమస్య మాదిరి వలే ప్రయత్నించుము.

10. $x + 2y \leq 0$

సాధన: 2వ సమస్య మాదిరి వలే ప్రయత్నించుము.

III. దీర్ఘసమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

క్రింది ద్విచలరాశి అసమీకరణ వ్యవస్థలను గ్రాఫికల్ పద్ధతిలో సాధింపుము.

1. $x \geq 3, y \geq 1$

సాధన: ఇచ్చిన అసమీకరణములు $x \geq 3, y \geq 1$ లు.

$x \geq 3$ అనగా x విలువ 3 లేదా x విలువ 3కంటే ఎక్కువగా ఉండును. $y \geq 1$ అనగా y విలువ 1 లేదా y విలు 1 కంటే ఎక్కువగా ఉండును.

మొదట $x \geq 3$ ను తృప్తిపరిచే x విలువలు $3, 4, 5....$ లను ఉపయోగించి గ్రాఫును గీద్దాం. అదేవిధంగా $y \geq 1$ ను తృప్తి పరిచే y విలువలు $1, 2, 3, 4....$ లను ఉపయోగించి గ్రాఫును గీద్దాం.



పైన గ్రాఫులో చూపిన విధంగా నిలువు, అడ్డు గీతలతో కలిపి చూపబడిన ప్రదేశము ఇచ్చిన రేఖీయ అసమీకరణముల సాధనను సూచిస్తుంది.

2. $y \geq 2x, y \leq 2$

సాధన: ఇచ్చిన సమీకరణము $y \geq 2x, y \leq 2$

$$\Rightarrow 2x - y \leq 0, \Rightarrow y \leq 2$$

మొదట $2x - y \leq 0$ అసమీకరణమునకు సంబంధించిన సమీకరణము $2x - y = 0$ ను తీసుకొని, సమీకరణమును తృప్తిపరిచే x, y విలువలను కనుగొనవలయును. $2x - y = 0$.

$x = 0$ ను తీసుకొనగా $2(0) - y = 0$

$\Rightarrow 0 - y = 0 \Rightarrow y = 0$

$x = 1$ ను తీసుకొనగా $\quad 2(1) - y = 0$

$2 - y = 0 \Rightarrow y = 4$

$x = 2$ ను తీసుకొనగా $\quad 2(2) - y = 0 \quad \Rightarrow y = 4$

$x = 3$ ను తీసుకొనగా $\quad 2(3) - y = 0 \Rightarrow y = 6$

పైన కనుగొన్న x, y విలువలను పట్టిక రూపములో వ్రాయగా,

x:	0	1	2	3
y:	0	2	4	6

పై పట్టికకు అనుగుణంగా క్రమయుగ్మాలను ఉపయోగించి క్రిందివిధంగా గ్రాఫును గీద్దాం. అదే విధంగా $y \le 2$ అసమీకరణమును తృప్తిపరిచే y విలువలు $2, 1, 0, -1$.....లను ఉపయోగించి కూడా గ్రాఫును గీద్దాం.



$2x - y = 0$ సరళరేఖకు ఎడమ వైపున ఉన్న ప్రదేశము అసమీకరణము $2x - y \le 0$ ను సూచిస్తుంది. $y = 2$ సరళరేఖకు క్రిందనున్న ప్రదేశాన్ని అసమీకరణము $y \le 2$ ను సూచిస్తుంది.

పైన చూపిన విధంగా నిలువు, అడ్డు గీతలతో (ఉమ్మడి) చూపబడిన ప్రదేశము ఇచ్చిన రేఖీయ అసమీకరణముల సాధనను సూచిస్తుంది.

3. $2x+y-3\geq 0, x-2y+1\leq 0$

సాధన: ఇచ్చిన అసమీకరణములు $2x+y-3>0, x-2y+1\leq 0$

మొదట ఇచ్చిన అసమీకరణమునకు సంబంధించిన సమీకరణము $2x+y-3=0$ను తీసుకొని, సమీకరణమును తృప్తిపరిచే x, y విలువలను కనుగొనవలెను.

$2x+y-3=0$

$x=0$ను తీసుకొనగా, $2(0)+y-3=0 \Rightarrow y=3$

$x=1$ను తీసుకొనగా, $2(1)+y-3=0 \Rightarrow y-1=0 \Rightarrow y=1$

$x=2$ను తీసుకొనగా, $2(2)+y-3=0 \Rightarrow y+1=0 \Rightarrow y=-1$

$x=3$ను తీసుకొనగా, $2(3)+y-3=0 \Rightarrow y+3=0 \Rightarrow y=-3$

పైన కనుగొన్న x, y విలువలను పట్టిక రూపములో వ్రాయగా,

$x:$	0	1	2	3
$y:$	3	1	-1	-3

అదే విధంగా, $x-2y+1\leq 0$ అసమీకరణమునకు సంబంధించిన సమీకరణము $x-2y+1=0$ను తీసుకొని, సమీకరణమును తృప్తిపరిచే x, y విలువలను కనుగొనవలెను.

$x-2y+1=0$

$x=0$ను తీసుకొనగా, $0-2y+1=0 \Rightarrow y=0.5$

$x=1$ను తీసుకొనగా, $1-2y+1=0 \Rightarrow y=1$

$x=3$ను తీసుకొనగా, $3-2y+1=0 \Rightarrow y=2$

$x=5$ను తీసుకొనగా, $5-2y+1=0 \Rightarrow y=3$

పైన కనుగొన్న x, y విలువలను పట్టిక రూపములో వ్రాయగా

$x:$	0	1	3	5
$y:$	0.5	1	2	3

పైన వ్రాసిన రెండు పట్టికలలోని క్రమయుగ్మాలనుపయోగించి గ్రాఫులను గీద్దాం.



$2x+y-3=0$ సరళరేఖకు కుడివైపున ఉన్న ప్రదేశము అసమీకరణము $2x+y-3\geq 0$ను సూచిస్తుంది. అదేవిధంగా $x-2y+1=0$ సరళరేఖకు క్రింది భాగాన ఉన్న ప్రదేశము అసమీకరణము $x-2y+1\leq 0$ను సూచిస్తుంది.

గ్రాఫులో పైన చూపిన విధంగా నిలువు, అడ్డు గీతలతో (ఉమ్మడు) చూపబడిన ప్రదేశము ఇచ్చిన రేఖీయ అసమీకరణములు $2x+y-3\geq 0, x-2y+1\leq 0$ల సాధనను సూచిస్తుంది.

4. $3x+4y\leq 12, 4x+3y\leq 12, x\geq 0, y\leq 0$

సాధన: ఇచ్చిన సమీకరణములు $3x+4y\leq 12, 4x+3y\leq 12, x\geq 0, y\leq 0$.

మొదట ఇచ్చిన అసమీకరణము $3x+4y\leq 12$నకు సంబంధించిన సమీకరణము $3x+4y=12$ను తీసుకొని, సమీకరణమును తృప్తి పరిచే x, y విలువలను కనుగొనవలెను.

$3x+4y=12$

$x=0$ను తీసుకొనగా, $3(0)+4y=12\Rightarrow y=3$

$x=2$ను తీసుకొనగా, $3(2)+4y=12\Rightarrow y=0.66$

$x=4$ను తీసుకొనగా, $3(4)+4y=12\Rightarrow y=0$

$x=8$ను తీసుకొనగా, $3(8)+4y=12\Rightarrow y=-3$

పైన కనుగొన్న x, y విలువలను పట్టిక రూపములో వ్రాయగా,

$x:$	0	4	8
$y:$	3	0	-3

అదే విధంగా $4x+3y \le 12$ అసమీకరణమునకు సంబంధించిన సమీకరణము $4x+3y=12$ ను తీసుకొని సమీకరణమును తృప్తిపరిచే x, y విలువలను కనుగొనవలెను.

$4x+3y=12$

$x=0$ ను తీసుకొనగా, $4(0)+3y=12 \Rightarrow y=4$

$x=3$ ను తీసుకొనగా, $4(3)+3y=12 \Rightarrow y=0$

$x=6$ ను తీసుకొనగా, $4(6)+3y=12 \Rightarrow y=-4$

పైన కనుగొన్న x, y విలువలను పట్టిక రూపంలో వ్రాయగా,

$x:$	0	3	6
$y:$	4	0	-4

ఇప్పుడు $x \ge 0$ అసమీకరణాన్ని పరిశీలిస్తే x విలువ 0 లేదా 0 కన్నా ఎక్కువ ఉండాలి. దీనిని గ్రాఫులో $x=0$ రేఖకు కుడివైపున సూచిస్తారు. $y \le 0$ అసమీకరణాన్ని పరిశీలిస్తే y విలువ 0 లేదా 0 కన్నా తక్కువ ఉండాలి. దీనిని గ్రాఫులో $y=0$ రేఖకు క్రింది భాగాన సూచిస్తారు.

పైన పేర్కొన్న పట్టికలనుపయోగించి ఇచ్చిన అన్ని అసమీకరణములను సూచించే గ్రాఫును గీద్దాం.



$3x+4y=12$ సరళరేఖకు ఎడమవైపున ఉన్న ప్రదేశము అసమీకరణము $3x+4y\le 12$ను సూచిస్తుంది. $4x+3y=12$ సరళరేఖకు ఎడమవైపున ఉన్న ప్రదేశము అసమీకరణము $4x+3y\le 12$ను సూచిస్తుంది. $x=0$ సరళరేఖకు కుడివైపున ఉన్న ప్రదేశము అసమీకరణము $x\ge 0$ను సూచిస్తుంది. $y=0$ సరళరేఖకు క్రింది భాగాన ఉన్న ప్రదేశము $y\le 0$ అనే అసమీకరణాన్ని సూచిస్తుంది.

గ్రాఫులో పైన చూపిన విధంగా నాలుగు రకాల బాణము గుర్తు గీతలు కలిసి ఉన్న ప్రదేశము (I) ఇచ్చిన అసమీకరణములు $3x+4y\le 12, 4x+3y\le 12, x\ge 0, y\le 0$ సాధనను సూచిస్తుంది.

5. $2x+3y\ge 3,\ 3x+4y\le 18,\ 7x-4y+14>0,\ x-6y\le 3, x>0,\ y\ge 0$

సాధన: ఇచ్చిన అసమీకరణములు $2x+3y\ge 3, 3x+4y\le 18, 7x-4y+14>0, x-6y\le 3, x>0, y\ge 0$

మొదట ఇచ్చిన అసమీకరణము $2x+3y\ge 3$ నకు సంబంధించిన సమీకరణము $2x+3y=3$ ను తీసుకొని సమీకరణమును తృప్తిపరిచే x, y విలువలను కనుగొనవలెను.

$2x+3y=3$

$x=0$ ను తీసుకొనగా, $2(0)+3y=3\Rightarrow y=1$

$x=3$ ను తీసుకొనగా, $2(3)+3y=3\Rightarrow y=-1$

$x=6$ ను తీసుకొనగా, $2(6)+3y=3\Rightarrow y=-3$

పైన కనుగొన్న x, y విలువలను పట్టిక రూపంలో వ్రాయగా,

$x:$	0	3	6
$y:$	1	-1	-3

ఇప్పుడు, $3x+4y\le 18$ నకు సంబంధించిన సమీకరణము $3x+4y=18$ ను తృప్తిపరిచే x, y విలువలను కనుగొనవలెను.

$3x+4y=18$

$x=2$ ను తీసుకొనగా, $3(2)+4y=18\Rightarrow y=3$

$x=-2$ ను తీసుకొనగా, $3(-2)+4y=18\Rightarrow y=6$

పైన కనుగొన్న x, y విలువలను పట్టిక రూపంలో వ్రాయగా,

$x:$	2	-2
$y:$	3	6

ఇప్పుడు $7x-4+14>0$ నకు సంబంధించిన సమీకరణము $7x-4+14=0$ ను తృప్తిపరిచే x, y విలువలను కనుగొనవలెను.

$7x-4y+14=0$

$x=2$ ను తీసుకొనగా, $7(2)-4y+14=0 \Rightarrow y=7$

$x=-2$ ను తీసుకొనగా, $7(-2)-4y+14=0 \Rightarrow y=0$

పైన కనుగొన్న x, y విలువలను పట్టిక రూపంలో వ్రాయగా

$x:$	2	-2
$y:$	7	0

ఇప్పుడు $x-6y \le 3$ నకు సంబంధించిన సమీకరణము $x-6y=3$ ను తృప్తిపరిచే x, y విలువలను కనుగొనవలెను.

$x-6y=3$

$x=3$ ను తీసుకొనగా, $3-6y=3 \Rightarrow y=0$

$x=-3$ ను తీసుకొనగా, $-3-6y=3 \Rightarrow y=-1$

పైన కనుగొన్న x, y విలువలను పట్టిక రూపములో వ్రాయగా,

$x:$	3	-3
$y:$	0	-1

ఇప్పుడు $x>0$ అసమీకరణాన్ని పరిశీలిస్తే x విలువ 0 కన్నా ఎక్కువ అని తెలుస్తుంది. దీనిని గ్రాఫులో $x=0$ రేఖ తప్ప, $x=0$ రేఖ తప్ప, $x=0$ రేఖకు కుడి వైపున సూచిస్తారు. $y \ge 0$ అ సమీకరణాన్ని పరిశీలిస్తే y విలువ 0 లేదా 0 కన్నా ఎక్కువ ఉండాలి. దీనిని గ్రాఫులే $y=0$ రేఖకు పై భాగాన సూచిస్తారు.

పైన పేర్కొన్న పట్టికలను ఉపయోగించి ఇచ్చిన అన్ని అసమీకరణములను సూచించే గ్రాఫును గీద్దాం.



$2x+3y=3$ సరళరేఖకు కుడివైపున ఉన్న ప్రదేశము అసమీకరణము $2x+3y \geq 3$ను సూచిస్తుంది. $3x+4y=18$ సరళరేఖకు ఎడమవైపున ఉన్న ప్రదేశము అసమీకరణము $3x+4y \leq 18$ను సూచిస్తుంది. $7x-4y+14=0$ సరళ రేఖకు కుడివైపున ఉన్న ప్రదేశము అసమీకరణము $7x-4y+14>0$ను సూచిస్తుంది. $x-6y=3$ సరళరేఖకు పై భాగాన ఉన్న ప్రదేశము $x-6y \leq 3$ అసమీకరణాన్ని సూచిస్తుంది. $x=0$ రేఖ తప్ప $x=0$ రేఖకు కుడి భాగాన $x>0$ అసమీకరణాన్ని సూచించే ప్రదేశముంది. $y=0$ రేఖకు పైభాగాన ఉన్న ప్రదేశము $y \geq 0$ అసమీకరణాన్ని సూచిస్తుంది.

గ్రాఫులో పైన చూపిన విధంగా ఆరు రకాల బాణము గుర్తు గీతలు కలిసి ఉన్న ప్రదేశము (I) ఇచ్చిన అ సమీకరణములు $2x+3y \geq 3, 3x+4y \leq 18, 7x-4y+14>0, x-6y \leq 3, x>0, y \geq 0$ ల సాధనను సూచిస్తుంది.

6. $x+3y \geq 10;\ x+2y \leq 3;\ x-2y \leq 2; x \geq 0, y \geq 0$

సాధన: ఇచ్చిన అసమీకరణములు $x+3y \geq 10;\ x+2y \leq 3;\ x-2y \leq 2; x \geq 0, y \geq 0$

మొదట ఇచ్చిన అసమీకరణము $x+3y \geq 10$నకు సంబంధించిన సమీకరణము $x+3y=10$ సమీకరణమును తృప్తిపరిచే x, y విలువలను కనుగొనవలెను.

$x+3y=10$

$x=1$ ను తీసుకొనగా, $1+3y=10 \Rightarrow y=3$

$x=4$ ను తీసుకొనగా, $4+3y=10 \Rightarrow y=2$

$x=7$ ను తీసుకొనగా, $7+3y=10 \Rightarrow y=1$

పైన కనుగొన్న x, y విలువలను పట్టిక రూపంలో వ్రాయగా,

$x:$	1	4	7
$y:$	3	2	1

ఇప్పుడు $x+2y \le 3$ నకు సంబంధించిన సమీకరణము $x+2y=3$ సమీకరణాన్ని తృప్తిపరిచే x, y విలువలను కనుగొనవలెను.

$x+2y=3$

$x=1$ ను తీసుకొనగా, $1+2y=3 \Rightarrow y=1$

$x=3$ ను తీసుకొనగా, $3+2y=3 \Rightarrow y=0$

$x=5$ ను తీసుకొనగా, $5+2y=3 \Rightarrow y=-1$

పై విలువలను పట్టిక రూపములో వ్రాయగా,

$x:$	1	3	5
$y:$	1	0	-1

ఇప్పుడు $x-2y \le 2$ నకు సంబంధించిన సమీకరణము $x-2y=2$ సమీకరణాన్ని తృప్తిపరిచే x, y విలువలను కనుగొనవలెను.

$x-2y=2$

$x=2$ ను తీసుకొనగా, $2-2y=2 \Rightarrow y=0$

$x=4$ ను తీసుకొనగా, $4-2y=2 \Rightarrow y=1$

$x=6$ ను తీసుకొనగా, $6-2y=2 \Rightarrow y=2$

పై విలువలను పట్టిక రూపంలో వ్రాయగా,

$x:$	2	4	6
$y:$	0	1	2

ఇప్పుడు $x \geq 0$ సమీకరణాన్ని పరిశీలిస్తే x విలువ 0 లేదా 0 కన్నా ఎక్కువ అని తెలుస్తుంది. దీనిని గ్రాఫులో $x = 0$ రేఖకు కుడివైపున సూచిస్తారు. $y \geq 0$ అసమీకరణాన్ని పరిశీలిస్తే y విలువ 0 లేదా 0 కన్నా ఎక్కువ అని తెలుస్తుంది. దీనిని గ్రాఫులో $y = 0$ రేఖకు పై భాగాన సూచిస్తారు.

పైన పేర్కొన్న పట్టికలనుపయోగించి అన్ని అసమీకరణములను సూచించే గ్రాఫును గీద్దాం.



$x + 3y = 10$ సరళరేఖకు పై భాగాన ఉన్న ప్రదేశము $x + 3y \geq 10$ అసమీకరణాన్ని సూచిస్తుంది. $x + 2y = 3$ సరళరేఖకు క్రింది భాగాన ఉన్న ప్రదేశము $x + 2y \leq 3$ అసమీకరణాన్ని సూచిస్తుంది. $x - 2y = 2$ సరళరేఖకు ఎడమవైపున ఉన్న ప్రదేశము $x - 2y \leq 2$ ను సూచిస్తుంది. $x = 0$ రేఖకు కుడివైపున ఉన్న ప్రదేశము $x \geq 0$ అసమీకరణాన్ని సూచిస్తుంది. $y = 0$ రేఖకు పై భాగాన ఉన్న ప్రదేశము $y \geq 0$ అసమీకరణాన్ని సూచిస్తుంది.

గ్రాఫులో పైన చూపిన విధంగా ఐదు రకాల బాణము గుర్తు గీతలు కలిసి ఉన్న ప్రదేశము అసలు లేదు. కావున ఇచ్చిన అసమీకరణములు $x + 3y \geq 10;\ x + 2y \leq 3;\ x - 2y \leq 2; x \geq 0, y \geq 0$ లకు సాధన లేదు.

7. $x + y \geq 1, 2x + 3y \leq 6, x \geq 0, y \geq 0$

సాధన: 13వ సమస్య మాదిరి వలె ప్రయత్నించుము.

8. $x+y \geq 9, 3x+y \geq 12, x \geq 0, y \geq 0$

సాధన: 16వ సమస్య మాదిరి వలే ప్రయత్నించుము.

9. $2x+3y \leq 6, 3x+2y \leq 6$

సాధన: 14వ సమస్య మాదిరి వలే ప్రయత్నించుము.

10. $6x+5y \leq 150; x+5y \leq 80, x \leq 15, x \geq 0, y \geq 0$

సాధన: 14వ సమస్య మాదిరి వలే ప్రయత్నించుము.

11. $3x+2y \leq 24; x+2y \leq 16, x+y \leq 10, x \geq 0, y \geq 0$

సాధన: 14వ సమస్య మాదిరి వలే ప్రయత్నించుము.

12. $x+y \geq 3; 7x+6y \leq 42; x \leq 5, y \leq 4, x \geq 0, y \geq 0$

సాధన: 15వ సమస్య మాదిరి వలే ప్రయత్నించుము.

13. $-1 \leq x \leq 3;\ 1 \leq y \leq 4$

సాధన: ఇచ్చిన అసమీకరణములు $-1 \leq x \leq 3;\ 1 \leq y \leq 4$ ఈ అసమీకరణములను ఈ విధంగా కూడా వ్రాయవచ్చును.

$x \geq -1; x \leq 3; y \geq 1; y \leq 4$

మొదట $x \geq -1$ అసమీకరణాన్ని పరిశీలిస్తే x విలువ -1 లేదా -1 కన్నా ఎక్కువ ఉండాలి.

$x \leq 3$ అసమీకరణాన్ని పరిశీలిస్తే x విలువ 3 లేదా 3 కన్నా తక్కువ ఉండాలి.

$y \geq 1$ అసమీకరణాన్ని పరిశీలిస్తే y విలువ 1 లేదా 1 కన్నా ఎక్కువ ఉండాలి.

$y \leq 4$ అసమీకరణాన్ని పరిశీలిస్తే y విలువ 4 లేదా 4 కన్నా తక్కువ ఉండాలి.

పైన పేర్కొన్న విధంగా అసమీకరణాలను సూచించే గ్రాఫును గీద్దాం.



$x=-1$ సరళరేఖకు కుడివైపున ఉన్న ప్రదేశము అసమీకరణము $x \geq -1$ ను సూచిస్తుంది. $x=3$ సరళరేఖకు ఎడమవైపున ఉన్న ప్రదేశము అసమీకరణము $x \leq 3$ ను సూచిస్తుంది. $y=1$ సరళరేఖకు పై భాగాన ఉన్న ప్రదేశము అసమీకరణము $y \geq 1$ ను సూచిస్తుంది. $y=4$ సరళరేఖకు క్రింది భాగాన ఉన్న ప్రదేశము అసమీకరణము $y \leq 4$ ను సూచిస్తుంది.

గ్రాఫులో పైన చూపిన విధంగా నాలుగు రకాల బాణము గుర్తు గీతలు కలిసి ఉన్న ప్రదేశం (I) ఇచ్చిన అసమీకరణములు $-1 \leq x \leq 3, 1 \leq y \leq 4$ ల సాధనను సూచిస్తుంది.

PRACTICE QUESTIONS

1. ఒక కంపెనీ A, B రకముల ఉత్పత్తులను తయారు చేస్తుంది. దీని తయారికి G, H అనే రెండు యంత్రాలను ఉపయోగించాలి. A రకం ఉత్పత్తులకు, G యంత్రముపై 3 గం.లు H యంత్రంపై 4గం.లు అలాగే, B రకం ఉత్పత్తులను G యంత్రముపై 4గం.లు H యంత్రంపై 5గం..లు అవసరమవుతాయి. G యంత్రం 18గంటలు. H యంత్రం 21 గంటలు మాత్రమే లభ్యమవుతాయి. A, B రకాల ఉత్పత్తులు ఒక్కొక్కదానికి వరుసగా రూ. 3,8లు లాభం వస్తాయి. దీనిని ఏకఘాత ప్రణాళికా సమస్యగా వ్రాయండి?

2. ఒక ఫర్నీచరు డీలరు టేబుల్లు, కుర్చీలను అమ్ముతాడు. అతను తన షాపులో 60 వస్తువుల వరకు పెట్టుకోగలడు మరియు అతని వద్ద 5000 రూ॥ పెట్టుబడి కోసం ఉన్నవి. టేబులు ధర 250 రూ॥ మరియు కుర్చీ ధర 50రూ॥, అతను ఒక టేబుల్‌ను 50 రూ॥, కుర్చీని 15రూ॥ లాబానికి అమ్మగలడు. అతను కొన్న వస్తువులన్నింటిని అమ్మగలడనే భావంతో తన వద్దనున్న ధనంతో గరిష్ట లాభార్జనకు ఏవిధంగా పెట్టుబడి పెట్టాలి. దీనికి ఏకఘాత ప్రణాళికా సమస్యను వ్రాయండి.

3. ఒక డైరీకి P, Q అనే చోట ప్లాంట్లున్నాయి. వాటిలో A, B లనే రెండు రకాలు ఒక కిలో పరిమాణములో ఉత్పత్తులను తయారు చేస్తారు. ఒకరోజులో ఆ ప్లాంట్లు తయారు చేయగల పాకెట్ల సంఖ్య దిగువనీయబడిన విధంగా ఉన్నది.

ప్లాంట్లు	ఉత్పత్తులు		డిమాండు ఉన్న పాకేట్లు
	P	Q	
A	2000	1500	20000
B	4000	6000	16000

ఏప్రిల్ మాసంలో ఒక మార్కెట్ సర్వే A రకం పాకెట్లు 2000కు, B రకం పాకెట్లు 16000కు డిమాండు ఉన్నట్లు తెలుపుచున్నది. P, Q ప్లాంట్ల నిర్వహణ ఖర్చు ఒక రోజుకు రూ. 4000 మరియు రూ. 7500. మార్కెట్ డిమాండుకు అనుగుణంగా ఒక్కో ప్లాంటు ఎన్ని రోజులు పనిచేస్తే ఉత్పత్తి ఖర్చును తగ్గించుకోవచ్చునో తెలుసుకోవడానికి ఏకఘాత ప్రణాళిక వ్రాయండి.

4. ఒక పరిశ్రమ A, B అనే రకాల ఉత్పత్తులను తయారు చేస్తుంది. A రకం వస్తువు తయారు కావడానికి ఒక యంత్రంను 1గం. 30ని.లు వడ్రంగిచే 2గం.లను వినియోగించాలి. అలాగే B రకం వస్తువు తయారు కావడానికి

ఒక యంత్రమును 2గం.లు వడ్రంగించే 1గం.30ని.లు వినియోగించాలి. ఒక వారంలో యంత్రాలన్ని 80గం.లు వడ్రంగిని 70 గం.లు వరకు వినియోగించుకోవచ్చు. ఒక్కో A రకం వస్తువుపై 5 రూపాయల లాభం B రకం వస్తువుపై 4 రూపాయల లాభం వస్తుంది. తయారు చేసిన వస్తువులన్నింటిని అమ్మగలిగితే ఒక వారంలో ఏ రకం వస్తువులను ఎన్నింటిని తయారు చేస్తే గరిష్టంగా లాభం వస్తుంది. ఈ సమస్యకు ఏకఘాత ప్రణాళికా సమస్యను వ్రాయండి.

5. క్రింది సమస్యను రేఖాపట పద్ధతిలో సాధింపుము.

గరిష్టికరించుము $z = 3x_1 + 4x_2$

$x_1 + x_2 \le 40$

$x_1 + 2x_2 \le 60$

$x_1 \ge 0,\ x_2 \ge 0$ నిబంధనలకు లోబడి

6. క్రింది సమస్యను రేఖాపట పద్ధతిలో సాధించుము.

కనిష్టీకరించుము $Z = 60x_1 + 40x_2$

$3x_1 + x_2 \ge 24$

$x_1 + x_2 \ge 16$

$x_1 + 3x_2 \ge 24$ నిబంధనలకు లోబడి

$x_1 \ge 0, x_2 \ge 0$

7. క్రింది సమస్యను రేఖాపట పద్ధతిలో సాధింపుము.

గరిష్టికరించుము $Z = 2x_1 + 3x_2$

$x_1 + x_2 \le 400$

$2x_1 + x_2 \le 600$ నిబంధనలకు లోబడి

$x_1 \ge 0, x_2 \ge 0$

8. క్రింది సమస్యను రేఖాపట పద్ధతిలో సాధింపుము.

గరిష్టీకరించుము $Z = 20x_1 + 30x_2$

$x_1 + x_2 \le 12$

$5x_1 + 2x_2 \le 50$ నిబంధనలకు లోబడి

$x_1 \ge 0, x_2 \ge 0$

9. క్రింది సమస్యను రేఖాపట పద్ధతిలో సాధింపుము.

గరిష్టీకరించుము $Z = 50x_1 + 15x_2$

$5x_1 + x_2 \le 100$

$x_1 + x_2 \leq 60$ నిబంధనలకు లోబడి

$x_1 \geq 0, x_2 \geq 0$

10. క్రింది సమస్యను రేఖాపట పద్ధతిలో సాధింపుము.

గరిష్టీకరించుము $Z = 4000x_1 + 7500x_2$

$4x_1 + 3x_2 \geq 40$

$2x_1 + 3x_2 \geq 8$ నిబంధనలకు లోబడి

$x_1 \geq 0, x_2 \geq 0$

11. క్రింది సమస్యను రేఖాపట పద్ధతిలో సాధింపుము.

గరిష్టీకరించుము $Z = 25x_1 + 20x_2$

$3x_1 + 6x_2 \leq 50$

$x_1 + 2x_2 \leq 10$ నిబంధనలకు లోబడి

$x_1 \geq 0, x_2 \geq 0$

12. క్రింది సమస్యను రేఖాపట పద్ధతిలో సాధింపుము.

గరిష్టీకరించుము $Z = 9x_1 + 10x_2$

$11x_1 + 9x_2 \leq 9900$

$7x_1 + 12x_2 \leq 8400$

$3x_1 + 8x_2 \leq 4800$ నిబంధనలకు లోబడి

$x_1 \geq 0, x_2 \geq 0$

13. క్రింది సమస్యను రేఖాపట పద్ధతిలో సాధింపుము.

గరిష్టీకరించుము $Z = 22x_1 + 18x_2$

$x_1 + x_2 \leq 20$

$3x_1 + 2x_2 \leq 48$ నిబంధనలకు లోబడి

$x_1 \geq 0, x_2 \geq 0$

14. బియ్యము, గోధుమలు కొనడానికి ఒక వ్యాపారి వద్ద రూ. 1500 మాత్రమే వున్నాయి. బస్తా బియ్యం ధర రూ. 150, బస్తా గోధుమ ధర రూ. 120. వ్యాపారి తన ఇంట్లో 10 బస్తాలను మాత్రమే వుంచుకోగలడు మరియు అతనికి ఒక్కొక్క బియ్యపు బస్తాపై రూ. 11 ఒక్కొక్క గోధుమ బస్తాపై రూ. 8లాభం వస్తుంది. గరిష్ట లాభాన్ని పొందడానికి ఈ సమస్యను ఏకఘాతాత్మక ప్రణాళికా సమస్యగా వ్రాయండి.

15. ఒక పశువుల వ్యాపారి తన వద్ద నున్న రూ. 6000లతో ఆవులను, బర్రెలను కొనదలిచాడు. ఆవు ధర రూ. 900, బర్రె ధర రూ. 1200. ఒక వారానికి 8 క్వింటాళ్ల పశుదాణాని మాత్రమే అతను నిలువ చేసుకోగలడు. ఒక రోజుకు

ఆవు 10 లీటర్లు, బర్రె 20 లీటర్లు పాలను ఇస్తాయి. లీటరు ఆవు పాలపై 50 పైసలు, లీటరు బర్రె పాలపై 90 పైసలు లాభం వస్తుంది. ఒక వారానికి ఆవు ఒక క్వింటాలు, బర్రె రెండు క్వింటాళ్ల దాణా తీసుకుంటాయి. ఆవులను, బర్రెలను ఎన్నింటిని కొంటే అతనికి గరిష్టంగా లాభం వస్తుందో తెలుసుకోవడానికి ఈ సమస్యకు ఏకఘాతాత్మక ప్రణాళిక సమస్యను వ్రాయండి. (ఆవులు, బర్రెల నుండి పితికిన మొత్తం పాలను అమ్మకోగలడు.)

16. ఒక సబ్బుల ఫ్యాక్టరీలో AB అనే యంత్రాలనుపయోగించి రెండు రకాల సబ్బులను తయారు చేస్తారు. మొదటి రకం సబ్బు తయారికి A యంత్రాలన్ని 2 నిమిషాలు. B యంత్రాన్ని 3 నిమిషాలు ఉపయోగిస్తారు. అలాగే రెండవ రకం సబ్బు తయారీకి A యంత్రాన్ని 3 నిమిషాలు, B యంత్రాన్ని 5 నిమిషాలు ఉపయోగిస్తారు. ప్రతి యంత్రమును రోజుకు 8గంటలకు మించి ఉపయోగించలేరు. మొదటి, రెండవ రకం సబ్బులను అమ్మడం ద్వారా వచ్చే లాభం వరుసగా 25 పైసలు మరియు 50 పైసలు. గరిష్ట లాభార్జనకు ఫ్యాక్టరీలో ఏ రకం సబ్బులను ఎన్నింటిని తయారు చేయాలి (ఫ్యాక్టరీ యజమాని తయారు చేసిన సబ్బులనన్నింటిని అమ్ముకోగలడు.) ఈ సమస్యకు ఏకఘాతాత్మక ప్రణాళిక సమస్యను వ్రాయండి.

17. రెండు సంఖ్యల భేదము 4 కన్న ఎక్కువగాను, మొదటి సంఖ్యకు 3 రెట్లు మరియు రెండవ సంఖ్యను కూడగా వచ్చే మొత్తము 9కి మించకుండా వుండేటువంటి రెండు ధనాత్మక సంఖ్యలను వాటి మొత్తం గరిష్టమయ్యేటట్లు కనుక్కోండి.

18. E,F లనే ఆహార పదార్థాలలో A,B లనే విటమిన్లు ఉన్నాయి. ఒక యూనిట్ E ఆహారంలో 2యూనిట్లు, A విటమిన్, 3యూనిట్ల B విటమిన్ వుంటుంది. అలాగే ఒక యూనిట్ F ఆహారంలో 4 యూనిట్ల A విటమిన్. 2 యూనిట్ల విటమిన్ B వుంటుంది. ఒక యూనిట్ E,F ఆహార పదార్థాల ధరలు వరుసగా రూ. 5 మరియు రూ. 2.50 ఒక వ్యక్తికి ఒక రోజుకు కనీసం A,B విటమిన్లు వరుసగా 40 మరియు 50 యూనిట్లు అవసరమవుతాయి. ఒక రోజుకు తీసుకొన్న A,B విటమిన్లు కనీసం మించినా ఎట్టి హాని వుండదనుకుని, E,F ఆహారాల మిశ్రమాన్ని కనీస ఖర్చుతో కనీస A,B విటమిన్లు వుండేటట్లు ఎలా తీసుకోవాలి. ఈ సమస్యకు ఏకఘాతాత్మక ప్రణాళికా సమస్యను వ్రాయండి.

19. బియ్యము గోధుమలు కొనడానికి ఒక వ్యాపారి వద్ద రూ. 15000 ఉన్నవి. బస్తా బియ్యం ధర రూ. 1800, బస్తా గోధుమలు ధర రూ. 1200. వ్యాపారి తన కోట్లో 10 బస్తాల వరకు నిలువ చేయగలడు. మరియు ఒక్కొక్క బియ్యం బస్తాపై రూ. 110, గోధుమ బస్తాపై రూ. 80 లాభం వస్తుంది. వ్యాపారి తన వద్ద నున్న మొత్తాన్ని ఏవిధంగా ఖర్చు చేస్తే అత్యధిక లాభం వస్తుంది.

20. ఒక యంత్రం A లేదా B అనే వస్తువులను తయారు చేస్తుంది. A వస్తువు తయారీకి 2 యూనిట్ల రసాయనాలు, 1 యూనిట్ కాంపౌండు, B వస్తువు తయారీకి 1 యూనిట్ రసాయనం, 2 యూనిట్ల కాంపౌండు అవసరమవుతుంది. 800 యూనిట్ల రసాయనాలు 1000 యూనిట్ల కాంపౌండ్ మాత్రమే లభ్యమవుతుంది. A,B వస్తువులపై లాభాలు వరుసగా రూ. 30 మరియు రూ. 20 గరిష్ట లాభార్జనకు A,B లకు ఎన్నెన్ని యూనిట్ల కేటాయించాలి. గరిష్టలాభాన్ని గణించండి.

7

ప్రస్తారాలు, సంయోగాలు

నేను ఒక రోజు బెంగుళూరు నుండి అలహాబాదుకు రైలులో ప్రయాణించదలచాను. బెంగుళూరు నుండి అలహాబాదుకు నేరుగా రైలు లేదు గాని బెంగుళూరు నుండి ఇటార్సికి, ఇటార్సి నుండి అలహాబాదుకు రైలు వున్నదని రైల్వే టైం టేబుల్ ద్వారా తెలుసుకున్నాను. ఇపుడు నేను బెంగుళూరు నుండి అలహాబాదుకు ఎన్ని విధాలుగా ప్రయాణించ గలను? ఈ గణన సమస్య (Counting Problem) సంయోగాత్మక శాస్త్రం (Combinatries) అనే గణిత శాస్త్ర విభాగము క్రిందికి వస్తుంది.

నీవు మీ వంట గదిలోని ఐదు ఊరగాయ జాడీలను ఒక అల్మరాలో పెట్టదలచుకున్నావనుకుందాం. అందులో నీవు ఎక్కువగా వుపయోగించే మూడు జాడీలను బాగా అందుబాటులో వుండేటట్లు, మిగిలిన రెండింటిని కొద్దిగా లోపలికి పెట్టదలచుకుంటే, ఈ పనిని ఎన్ని రకాలు గా చేయగలవు.

మరొక సందర్భంలో మీ యింటికి రంగులు వేయదలచుకున్నావనుకుందాం. ఒకానొక రంగు దొరకనపుడు కొన్ని రకాల రంగులను కలిపి కావలసిన రంగును తెప్పించుకోవచ్చనుకుందాం. ఇలా కొత్త రంగును సృష్టించడానికి ఏ రంగులు కలిపామన్నది ముఖ్యము కాని వాటిని ఏవరుసలో కలిపామన్నది కాదు. ఇది నూతన రంగును తెప్పించడానికి చేసిన రంగులలో సంయోగము లేదా రంగుల ఎన్నిక.

ఇలాంటిదే మరొక ఉదాహరణ, నీవు ఎక్కడికైనా వెళ్ళదలచుకున్నప్పుడు నీకున్న దుస్తులన్నింటిని తీసుకెళ్ళ వలసిన అవసరముండక పోవచ్చు. నీకు 4 జతల ప్యాంట్లు, షర్టులలో 2 జతలు తీసుకెళ్ళవచ్చు. ఈ సందర్భంలో నీవు 4 జతల బట్టలలో 2 జతలను ఏ వరుస తీసుకున్నావన్నది ముఖ్యంకాదు ఈ ఉదాహరణలన్నింటిలోను యిచ్చిన పనిని ఎన్ని విధాలుగా చేయవచ్చునో మనం తెలుసుకోవలసివున్నది.

ఈ పాఠంలో మనం కొన్ని సరళమైన గణన పద్ధతులను, వాటిని ఉపయోగించి కొన్ని సులభమైన గణన సమస్యలను సాధిద్దాం.

లక్ష్యాలు

ఈ పాఠము చదివిన తర్వాత నీవు

- ఇచ్చిన వస్తువులను ఎన్ని రకాలుగా అమర్చ గలము.
- ప్రాథమిక గణన సమస్యను ప్రవచించడము
- $n\,!$ ను నిర్వచించి, వివిధ n విలువలకు $n\,!$ ను గణించడము.
- ప్రస్తారమనగా అమరిక అని ప్రవచించి, ${}^{n}\mathrm{P}_{r}$ అర్థాన్ని వ్రాయగలగడం
- ${}^{n}\mathrm{P}_{r} = \dfrac{n!}{(n-r)!}$ అని ప్రవచించి, దీనినుపయోగించి సమస్యలను సాధించడము

- (i) $(n+1)^nP_r = n+1\ P_n$ (ii) $^nP_{r+1} = (n-r)\ ^nP_r$ అని చూపడం
- సంయోగమనగా ఎన్నిక అని తెల్పి, ^nC_r కు అర్థాన్ని తెలియజేయడం
- ప్రస్తారానికి సంయోగానికి వ్యత్యాసాన్ని తెలుసుకోవడం
- $^nC_r = \dfrac{n!}{r!(n-r)!}$ ని ఉత్పాదించి, సమస్యల సాధనకు ఈ సూత్రాన్ని ఉపయోగించడం
- $^nP_r = r!\ \ ^nC_r$ ను ఉత్పాదించడం
- $^nC_r = \ ^nC_{n-r}$ అని సరిచూడడం
- $^nC_r + {}^nC_{r-1} = n+1\ C_r$ ను ఉత్పాదించి, సమస్యల సాధనతో దీనినుపయోగించడం.

I. అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు (1 మార్కు)

1. ఒక నాణేమును మూడుసార్లు ఎగుర వేస్తే వచ్చే మొత్త ఘటనలెన్ని?

జ: $2^3 = 8$

2. నీకు 3 చొక్కాలు, 4 ప్యాంట్లు వుండి ఏ చొక్కాను, ఏ ప్యాంటుతోనైనా నీవు ధరించగలిగితే నీవు ఎన్ని రకాలుగా చొక్కా, ప్యాంటులను ఎన్నుకోగలవు.

జ: $3 \times 4 = 12$ విధాలుగా.

3. ఒక యాత్రికురాలు మరొక దేశానికి ఓడలో వెళ్ళి, విమానంలో తిరిగి రావాలనుకొంది. వెళ్ళడానికి ఆమెకు 5 ఓడలు, రావడానికి 4 విమానాలు అందుబాటులో వుంటే, ఆమె ఎన్ని రకాలుగా ప్రయాణం చేయగలదు.

జ: $5 \times 4 = 20$

4. 1) రెండు స్థానాలను ఒక దాన్ని పురుషునితోను, రెండవ దాన్ని స్త్రీతోను, 4గురు పురుషులు, 12 మంది స్త్రీల నుండి ఎన్ని రకాలుగా పూరించవచ్చు?

జ: $^4P_1 \times {}^{12}P_1 = 4 \times 12 = 48$

2) ఒక గదికి ఫ్లోరింగు, పెయింటింగ్ చేయవలసి వున్నది. ఫ్లోరింగుకు 3 రంగులతోను, గది గోడలను 12 రంగులతోను చేయవచ్చు. రంగుల ఎన్నికపై ఏ నిబంధన లేనిచో ఎన్ని రకాలుగా ఫ్లోరింగ్‌ను, గది గోడలకు వేయవచ్చు?

జ: $3 \times 12 = 36$

5. **ఒక బడిలో 5గురు ఆంగ్ల టీచర్లు, 7గురు హిందీ టీచర్లు, 3 గురు ఫ్రెంచి టీచర్లు ఉన్నారు. ఒక్కో భాషకు సంబంధించిన టీచరును ఒక్కొక్కరిని తీసుకొని ముగ్గురు సభ్యులు గల కమిటీలను ఎన్నింటిని ఏర్పరచవచ్చు.**

జ: $^5C_1 \times ^3C_1 \times ^7C_1 = 5\times7\times3 = 105$

6. **ఒక కళాశాలలోని యూనియన్ ఎన్నికలలో 4గురు విద్యార్థులు అధ్యక్షపదవికి, 5గురు ఉపాధ్యక్ష పదవికి, 3గురు కార్యదర్శి పదవికి పోటీపడుచున్నారు. రాగల ఫలితాల సంఖ్యను కనుక్కోండి.**

జ: $^4C_1 \times ^5C_1 \times ^3C_1 = 4\times5\times3 = 60$

7. ఎ) 1) $6!$ 2) $7!$ 3) $7!+3!$ 4) $6!\times4!$ 5) $\frac{5!}{3!2!}$ లను గణించండి.

జ: 1) $6! = 6\times5\times4\times3\times2\times1 = 720$

2) $7! = 7\times6\times5\times4\times3\times2\times1 = 7\times720 = 5040$

3) $7!+3! = 5040+6 = 5046$

4) $6!\times4! = 6\times5\times4\times3\times2\times1\times4\times3\times2\times1 = 720\times24 = 17280$

5) $\frac{5!}{3!2!} = \frac{5\times4\times3\times2\times1}{3\times2\times1\times2\times1} = 10$

బి) క్రింది ప్రవచనాలలో ఏది నిజం?

1) $2!\times3! = 6!$ 2) $2!+4! = 6!$ 3) $3!:4!$ను భాగిస్తుంది. 4) $4!-2! = 2!$

జ: 1) $2!\times3! = 2\times1\times3\times2\times10 = 12$, కానీ $6! = 720$ కావున $2!\times3! \neq 6!$

2) $2!+4! = 2\times1+4\times3\times2\times1 = 2+24 = 26$ కానీ $6! = 720$

$\therefore 2!+4! \neq 6!$

3) $4! = 4\times3\times2\times1,\ 3! = 3\times2\times1,$ కావున $3!, 4!$ని బాగిస్తుంది.

4) $4!-2! = 4\times3\times2\times1-2\times1 = 22$, కానీ $2! = 2$

$\therefore 4!-2! \neq 2!$

8. **ఒక గదిలో 5గురు విద్యార్థులున్నారు, 5 పడకలను వారికి ఎన్ని రకాలుగా కేటాయించవచ్చును?**

జ: $5! = 5\times4\times3\times2\times1 = 120$

9. *TRIANGLE* పదంలోని అక్షరాలను ఎన్ని రకాలుగా అమర్చవచ్చు?

జ: $8! = 40320$

10. **1,2,3,4**ల నుండి ఎన్ని నాలుగంకెల విభిన్న సంఖ్యలను ఏర్పరచవచ్చు?

జ: 4! లేదా $4 \times 3 \times 2 \times 1 = 24$

11. 1) ${}^4P_2$ 2) ${}^6P_3$ 3) $\dfrac{{}^4P_3}{{}^3P_2}$ 4) ${}^6P_3 \times {}^5P_2$ 5) ${}^nP_n$ విలువలు కనుగొనుము.

నోట్ : ${}^nP_r = \dfrac{n!}{(n-r)!}$

జ: 1) $${}^4P_2 = \frac{4!}{(4-2)!} = \frac{4!}{2!} = \frac{4 \times 3 \times 2 \times 1}{2 \times 1} = 12$$

2) $${}^6P_3 = \frac{6!}{(6-3)!} = \frac{6!}{3!} = \frac{6 \times 5 \times 4 \times 3 \times 2 \times 1}{3 \times 2 \times 1} = 120$$

3) $$\frac{{}^6P_3}{{}^3P_2} = \frac{\dfrac{4!}{(4-3)!}}{\dfrac{3!}{(3-2)!}} = \frac{\dfrac{4!}{1!}}{\dfrac{3!}{1!}} = \frac{4!}{3!} = \frac{4 \times 3 \times 2 \times 1}{3 \times 2 \times 1} = 4$$

4) $${}^6P_3 \times {}^5P_2 = \frac{6!}{(6-3)!} \times \frac{5!}{(5-2)!} = \frac{6!}{3!} \times \frac{5!}{3!} = 6 \times 5 \times 4 \times 5 \times 4 = 2400$$

2) BC వాలు $= \frac{3-0}{4-1} = \frac{3}{3} = 1$

AD వాలు $= \frac{2-7}{1+2} = \frac{-5}{3}$

$\therefore BC$ వాలు $\neq AD$ వాలు

20. $(2,-3)$ **మరియు** $(-4,1)$ **బిందువులను కలిపే రేఖ**

1) $(7,-1)$ **మరియు** $(0,3)$ **బిందువులను కలిపే రేఖకు సమాంతరం.**

2) $(4,5)$ **మరియు** $(0,-2)$ **లను కలిపే రేఖకు లంబం అనిచూపము.**

సాధన: సూచన: రెండు రేఖలు సమాంతరాలైతే వాటి వాలులు సమానం.

రెండు రేఖలు లంబాలైతే వాటి వాలుల లబ్ధం '-1'కి సమానం.

$A(2,-3), B(-4,1)$ బిందువులను కలిపే రేఖ

AB వాలు $= \frac{1+3}{-4-2} = \frac{-4}{6} = \frac{-2}{3}$

1) $C(7,-1), D(0,3)$ లను కలిపే రేఖవాలు $CD = \frac{3+1}{0-7} = \frac{4}{-7}$

$\therefore AB$ వాలు $\neq CD$ వాలు కావున ఇవి సమాంతరం కావు.

2) $P(4,5), Q(0,-2)$ లను కలిపే రేఖవాలు $= \frac{-2-5}{0-4} = \frac{-7}{-4} = \frac{7}{4}$

$\because$ CD వాలు $\times PQ$ వాలు $= -1$ కావున CD రేఖ PQ రేఖకు లంబం అగును.

21. $A(-4,1), B(2,3)$ **బిందువులను కలిపే రేఖకు సమాంతరంగా ఉన్న సరళరేఖ వాలును కనుగొనుము.**

సాధన: AB రేఖ వాలు $= \frac{3-1}{2+4} = \frac{2}{6} = \frac{1}{3}$

$\therefore$ దత్త రేఖకు సమాంతరంగా గల రేఖ వాలు $= \frac{1}{3}$ అగును.

22. $A(-5,7), B(0,-2)$ **లను కలిపే రేఖ** $C(1,3)$ **మరియు** $D(4,x)$ **లను కలిపే రేఖకు లంబంగా వుండే** x **విలువను కనుగొనుము.**

సాధన: AB రేఖ వాలు $= \frac{-2-7}{0+5} = \frac{-9}{5}$

CD రేఖ వాలు $= \frac{x-3}{4-1} = \frac{x-3}{3}$

కాని దత్త రేఖలు లంబంగా వుంటే వాటి వాలుల లబ్ధం -1 కావాలి.

$\therefore \frac{x-3}{3} \times \frac{-9}{5} = -1$

$9x - 27 = 15$

$9x = 42$

$\therefore x = \frac{42}{9} = \frac{14}{3}$

$\therefore x = \frac{14}{3}$

23. సరళరేఖ వాలు బావమును ఉపయోగించి $A(6,-1), B(5,0)$ మరియు $C(2,3)$ బిందువులు సరేఖీయాలని చూపండి.

సాధన: AB వాలు $= \frac{0+1}{5-6} = -1$; AC వాలు $= \frac{3+1}{2-6} = -1$

అదే విధంగా BC వాలు $= \frac{3-0}{2-5} = \frac{3}{-3} = -1$

$\because AB$ వాలు $= BC$ వాలు $= AC$ వాలు

కావున దత్త బిందువులు సరేఖీయాలు అగును.

24. $(K,9)$ మరియు $(2,7)$ బిందువుల గుండా పోయే సరళరేఖ, $(2,-2)$ మరియు $(6,4)$ బిందువుల గుండా పోయే సరళరేఖకు సమాంతరంగా వుంటే K విలువ ఎంత?

సాధన: $(K,a),(2,7)$ ల గుండా పోవు రేఖవాలు $= \frac{7-9}{2-K} = \frac{-2}{2-K}$ మరియు $(2,-2),(6,4)$ ల గుండా పోవు రేఖవాలు $= \frac{4+2}{6-2} = \frac{6}{4} = \frac{3}{2}$

దత్త రేఖలు సమాంతరంగా వుంటే వాలులు సమానం కావున

$\frac{-2}{2-K} = \frac{3}{2} \Rightarrow 6 - 3K = -4 \Rightarrow 3K = 10 \Rightarrow K = \frac{10}{3}$

25. క్రింది సరళరేఖా సమీకరణాల నుండి X – అంతర ఖండం, Y – అంతర ఖండంలను కనుక్కోండి.

1) $x + 3y = 6$ **2)** $7x + 3y = 2$ **3)** $\frac{x}{2a} + \frac{y}{2b} = 1$

4) $ax+by=c$ 5) $\frac{y}{2}-2x=8$ 6) $\frac{y}{3}-\frac{2x}{3}=7$

సాధన: 1) $x+3y=6$ ఇరువైపుల 6చే భాగించగా $\frac{x}{6}+\frac{3y}{6}=1 \Rightarrow \frac{x}{6}+\frac{y}{2}=1$ దీనిని $\frac{x}{a}+\frac{y}{b}=1$

చే పోల్చగా $X-$అంతర ఖండం $a=6$

$Y-$అంతర ఖండం $b=2$ అగును.

2) $7x+3y=2$ ఇరువైపుల 2చే భాగించగా $\frac{7x}{2}+\frac{3y}{2}=1 \Rightarrow \frac{x}{\left(\frac{2}{7}\right)}+\frac{y}{\left(\frac{2}{3}\right)}=1$

ఇక్కడ $X-$అంతర ఖండం $a=\frac{2}{9}$; $Y-$అంతర ఖండం $b=\frac{2}{3}$

3) $\frac{x}{2a}+\frac{y}{2b}=1 \Rightarrow X-$అంతర ఖండం $=2a$, $Y-$అంతర ఖండం $=2b$

4) $ax+by=c$ -ఇరువైపులా c చే భాగించగా

$$\frac{ax}{c}+\frac{by}{c}=1 \Rightarrow \frac{x}{\left(\frac{c}{a}\right)}+\frac{y}{\left(\frac{c}{b}\right)}=1$$

$\therefore X-$అంతర ఖండం $a=\frac{c}{a}$, $Y-$అంతర ఖండం $b=\frac{c}{b}$

5) $\frac{y}{2}-2x=8 \Rightarrow 2x-\frac{y}{2}=-8$ ఇరవైపుల 8 చే భాగించగా $\frac{2x}{-8}-\frac{y}{2\times 8}=1 \Rightarrow \frac{x}{-4}+\frac{y}{16}=1$

$\therefore X-$అంతర ఖండం $a=-4$, $Y-$అంతర ఖండం $b=16$

6) $\frac{y}{3}-\frac{2x}{3}=7$ ఇరువైపుల 7 చే భాగంచగా $\frac{y}{3\times 7}-\frac{2x}{3\times 7}=1$

$$\frac{y}{3\times 7}-\frac{2x}{3}=1 \Rightarrow \frac{y}{21}-\frac{x}{\left(\frac{21}{2}\right)}=1$$

$$\Rightarrow \frac{x}{\left(-\frac{21}{2}\right)}+\frac{y}{21}=1$$

$\therefore X-$అంతర ఖండం $a=\frac{-21}{2}$, $\quad Y-$అంతర ఖండం $b=21$

26. $(4,2)$ **మరియు** $X-$**అక్షం నుండి సమాన దూరంలో ఉండే బిందు పథ సమీకరణం కనుక్కోండి.**

సాధన: $A(4,2)$ మరియు- $X-$అక్షం నుండి సమాన దూరంలో గల బిందువు $P(x,y)$ అనుకొనిన

$X-$అక్షం నుండి $p(x,y)$ కి గల దూరం $=y$

దత్తాంశం నుండి $AP=y \Rightarrow (AP)^2=y^2$

$(x-4)^2+(y-2)^2=y^2$

$x^2+16-8x+y^2+4-4y=y^2 \Rightarrow$ బిందుపథం సమీకరణం

$x^2-8x-4y+20=0$ అగును.

27. **క్రింద ఇచ్చిన ఏ బిందువుల సమితి త్రిభుజాన్ని ఏర్పరుస్తాయి?**

1) $(3,2),(-3,2)$ **మరియు (0,3)** **2)** $(3,2),(3,-2)$ **మరియు (3,0)**

సాధన: 1) $A(3,2),B(-3,2),C(0,3)$ అనుకొనిన

AB వాలు $=\frac{2-2}{-3-3}=0;\quad BC$ వాలు $=\frac{3-2}{0+3}=\frac{1}{3}$

$\because AB$ వాలు $\neq BC$ వాలు కావున దత్తబిందువులు సరేఖీయాలు కావున ఇవి త్రిభుజాన్ని ఏర్పరుస్తాయి.

2) $A(3,2),B(3,-2),C(3,0)$ అయిన

AB వాలు $=\frac{-2-2}{3-3}=\alpha;\quad BC$ వాలు $=\frac{0+2}{3-3}=\alpha$

$\therefore AB$ వాలు $=BC$ వాలు కావున దత్త బిందువులు సరేఖీయాలు కావున ఇవి త్రిభుజాన్ని ఏర్పరచవు.

28. **క్రింద ఇచ్చిన శీర్షాలతో త్రిభుజ వైశాల్యాలను కనుక్కోండి.**

1) $(1,2),(-2,3),(-3,-4)$ **2)** $(c,a),(c+a,a),(c-a,a)$

సాధన: 1) త్రిభుజవైశాల్యం $\Delta=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$

$$\therefore \Delta = \frac{1}{2}\left|1(3+4)-2(-4-2)-3(2-3)\right|$$

$$\Delta = \frac{1}{2}\left|7-2(-6)-3(-1)\right|$$

$$= \frac{1}{2}\left|7+12+3\right|$$

$$= \frac{1}{2}\left|22\right|$$

$\Delta = 11$ చ.యూ.

29. క్రింది బిందువు సమితి సరేఖీయాలని చూపండి. (దాని వైశాల్యం శూన్యం అని చూపండి?)

1) $(-2,5),(2,-3)$ మరియు **(1,0)**

సాధన: $\Delta = \frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$

$$= \frac{1}{2}\left|-2(-3-0)+2(0-5)+1(5+3)\right|$$

$= \frac{1}{2}\left|+6-10+8\right| = \frac{1}{2}\left|4\right| = 2$ చ.యూ.

$\therefore \Delta \neq 0$ కావున దత్త బిందువులు సరేఖీయాలు కావు.

2) $(a,b+c),(b,c+a),(c,a+b)$

సాధన: $\Delta = \frac{1}{2}\left|a(c+a-a-b)+b(a+b-b-c)+c(b+c-c-a)\right|$

$$= \frac{1}{2}\left|ac-a^2b+ab-bc+bc-ca\right| = \frac{1}{2}\left|0\right| = 0$$

$\because \Delta = 0$ కావున దత్త బిందువులు సరేఖీయాలు.

30. $(-3,12),(7,6)$ మరియు (x,a) లు సరేఖీయాలైతే x విలువ ఎంత?

సాధన: $A(-3,12),B(7,6),C(x,a)$ అనుకొనిన

AB వాలు $= \frac{6-12}{7+3} = \frac{-6}{10} = \frac{-3}{5}$

BC వాలు $= \frac{a-6}{x-7}$ దత్త బిందువులు సరేఖీయాలైతే వాలులు సమానం కావున $\frac{-3}{5} = \frac{a-6}{x-7}$

$-3x + 21 = 5a - 30 \Rightarrow -3x = 5a - 51$

$\therefore x = \frac{51-5a}{3}$ అగును.

31. క్రింది బిందువుల ద్వారా పోయే సరళరేఖ వాలును కనుక్కోండి.

$a)$ $(1,2),(4,2)$ $b)$ $(4,-6),(-2,-5)$

సాధన: $a)$ వాలు $= \frac{2-2}{4-1} = \frac{0}{3} = 0$ $b)$ వాలు $= \frac{-5+6}{-2-4} = \frac{-1}{6}$

32. $(3,y),(2,7)$ బిందువులను కలిపే రేఖ $(-1,4),(0,6)$ బిందువులను కలిపే రేఖకు సమాంతరంగా వుంటే y విలువను కనుక్కోండి.

సాధన: మొదటి రేఖ వాలు $= \frac{7-y}{2-3} = -7 + y$

రెండో రేఖ వాలు $= \frac{6-4}{0+1} = 2$

$\because$ రెండు రేఖలు సమాంతరంగా ఉంటే వాటి వాలులు సమానం $-7 + y = 2 \Rightarrow y = 9$

33. క్రింది సరళరేఖల అంతర ఖండాలు కనుక్కోండి.

1) $2x - 3y = 8$ **2)** $3x - 7y + 9 = 0$ **3)** $x - \frac{y}{2} = 3$

సాధన: 1) ఇరువైపులా8చే భాగించగా $\frac{2x}{8} - \frac{3y}{8} = 1 \Rightarrow \frac{x}{\frac{8}{2}} + \frac{y}{-\frac{8}{3}} = 1$

$\therefore X$ – అంతర ఖండం $a = 4$; Y – అంతర ఖండం $b = \frac{-8}{3}$

2) $3x - 7y + 9 = 0 \Rightarrow 3x - 7y = -9$ ఇరువైపులా 9చే భాగించగా

$$\frac{3x}{-9}-\frac{7y}{-9}=1 \Rightarrow \frac{x}{\left(\frac{-9}{3}\right)}+\frac{y}{\left(\frac{9}{7}\right)}=1$$

$X-$ అంతర ఖండం $-=-3$, $Y-$ అంతర ఖండం $=\frac{9}{7}$

3) $x-\frac{y}{2}=3 \Rightarrow \frac{x}{3}-\frac{y}{6}=1 \Rightarrow \frac{x}{3}+\frac{y}{-6}=1$

$\therefore X-$ అంతర ఖండం $=3$, $Y-$ అంతర ఖండం $=-6$.

34. $(2,4)$ **మరియు** $Y-$ **అక్షానికి సమాన దూరంలో గల బిందువు బిందు పథం కనుక్కోండి**

సాధన: దత్త బిందువు $A(2,4)$ మరియు $Y-$ అక్షానికి సమాన దూరంలో గల బిందువు $P(x.y)$ అనుకొనిన P నుండి

$Y-$ అక్షానికి దూరం $=x$ మరియు దత్తాంశం నుండి $AP=x \Rightarrow (AP)^2=x^2$

$(x-2)^2+(y-4)^2=x^2 \Rightarrow x^2+4-4x+y^2+16-8y=x^2$

$\therefore$ బిందు పథం $=y^2-4x-8y+20=0$

III. దీర్ఘసమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

1. **సరళరేఖ వాలును ఉపయోగించి** $(-4,-1),(-2,-4),(4,0)$ **మరియు** $(2,3)$ **బిందువులు వరుసగా దీర్ఘచతురస్ర శీర్షాలు అని చూపండి.**

సాధన: AB వాలు $=\frac{-4+1}{-2+1}=\frac{-3}{2}$; BC వాలు $=\frac{0+4}{4+2}=\frac{4}{6}=\frac{2}{3}$

CD వాలు $=\frac{3-0}{2-4}=\frac{-3}{2}$; AD వాలు $=\frac{3+1}{2+4}=\frac{4}{6}=\frac{2}{3}$



ఇక్కడ AB వాలు $=CD$ వాలు $=\frac{-3}{2}$ మరియు BC వాలు $=AD$ వాలు $=\frac{2}{3}$

కావున $AB \| CD$ & $BC \| AD$ మరియు

AB వాలు $\times$ BC వాలు $=-1$ మరియు AD వాలు $\times$ CD వాలు $=-1$

కావున $AB \perp BC, AB \perp AD$ కావున $ABCD$ దీర్ఘ చతురస్రం అగును..

2. $A(-3,3), B(-1,-4)$ **మరియు** $C(5,-2)$ **లు త్రిభుజ శీర్షాలు.** M **మరియు** N **లు వరుసగా** AB **మరియు** AC **ల మధ్య బిందువులు. కావున** MN **అనునది** BC **కి సమాంతరం మరియు** $MN = \frac{1}{2}BC$ **అని చూపండి.**

సాధన: AB కి M మధ్య బిందువు కావున

$$M \text{ నిరూపకాలు} = \left(\frac{-3-1}{2}, \frac{3-4}{2}\right) = \left(\frac{-4}{2}, \frac{-1}{2}\right) = \left(-2, \frac{-1}{2}\right) = M$$

ఇదేవిధంగా AC కి N మధ్య బిందువు కావున

$$N \text{ నిరూపకాలు } = \left(\frac{-3+5}{2}, \frac{3-2}{2}\right) = \left(\frac{2}{2}, \frac{1}{2}\right) = \left(1, \frac{1}{2}\right) = N$$

$$\therefore MN \text{ వాలు} = \frac{\frac{1}{2}+\frac{1}{2}}{1+2} = \frac{1}{3}$$

$$BC \text{ వాలు} = \frac{-2+4}{5+1} = \frac{2}{6} = \frac{1}{3}$$

$\because BC$ వాలు $= MN$ వాలు కావున MN, BC కి సమాంతరం.

$$MN = \sqrt{\left(\frac{1}{2}+\frac{1}{2}\right)^2 + (1+2)^2} = \sqrt{1+9} = \sqrt{10}$$

$$BC = \sqrt{(-2+4)^2 + (1+2)^2} = \sqrt{4+36} = \sqrt{40}$$

$$BC = \sqrt{40} = 2\sqrt{10}$$

$\therefore MN = \frac{1}{2}BC$ అగును.

3. **ఒక బిందువు** $(4,1)$ **కి గలదూరం** $(1,5)$ **కి గల దూరానికి రెట్టింపు అయితే** P **బిందు పదాన్ని కనుక్కోండి**

సాధన: బిందు పథంపై బిందువును $P(x,y)$ అనుకొనిన మరియు $A(4,1), B(1,5)$ అయిన దత్తాంశం నుండి.

$$AP = 2PB \Rightarrow (AP)^2 = 4(PB)^2$$

$$(x-4)^2+(y-1)^2=4\left[(x-1)^2+(y-5)^2\right]$$

$$x^2+16-8x+y^2+1-2y=4\left(x^2+1-2x+y^2+25-10y\right)$$

$$x^2+y^2-8x-2y+17=4x^2+4y^2-8x-40y+104$$

$\therefore$ బిందు పథం : $3x^2+3y^2-38y+87=0$

4. $A(2,3)$ **మరియు** $B(0,2)$ **బిందువులు త్రిభుజ శీర్షాలు, త్రిభుజం** PAB **వైశాల్యం 3చ.యూ.గా గల** P **బిందుపథం కనుక్కోండి.**

సాధన: బిందు పథంపై బిందువును $P(x,y)$ అనుకొనిన,

ΔPAB వై. = 3చ.యూ.

$$\frac{1}{2}\left|x(3-2)+2(2-y)+0(y-3)\right|=3$$

$$\left|x(1)+4-2y\right|=6$$

$$\therefore x-2y+4=\pm 6$$

$$x-2y+4=6, \quad x-2y+4=-6$$

$$x-2y=2 \qquad x-2y=-10$$

$\therefore P$ బిందు పథం : $(x-2y-2)(x-2y+10)=0$

5. $(2,3)$ **మరియు** $(-3,4)$ **బిందువుల నుండి దూరాల వర్గాల మొత్తం 16 అయితే** P **బిందు పథ సమీకరణం కనుక్కోండి.**

సాధన: బిందుపథంపై బిందువు $P(x,y)$ అనుకొనిన మరియు $A(2,3), B(-3,4)$ మరియు దత్తాంశం నుండి.

$$(PA)^2+(PB)^2=16$$

$$(x-2)^2+(y-3)^2+(x+3)^2+(y-4)^2=16$$

$$x^2+4-4x+y^2+9-6y+x^2+9+6x+y^2+16-8y-16=0$$

$$\therefore 2x^2+2y^2+2x-14y+22=0$$

$\therefore$ బిందుపథం సమీకరణం : $x^2 + y^2 + x - 7y + 11 = 0$

6. $A(3,0)$ **మరియు** $B(-3,0)$ **బిందువుల నుండి దూరాల భేదం 9గా గల బిందువు పథ సమీకరణం కనుక్కోండి.**

సాధన: బిందు పథంపై బిందువును $P(x,y)$ అనుకొనిన దత్తాంశం నుండి $PA - PB = 9$

$$\sqrt{(x-3)^2 + (y-0)^2} - \sqrt{(x+3)^2 + (y-0)^2} = 9$$

$\sqrt{(x-3)^2 + y^2} = 9 + \sqrt{(x+3)^2 + y^2}$ ఇరువైపుల వర్గం చేయగా

$$x^2 + 9 - 6x + y^2 = 81 + x^2 + 9 + 6x + y^2 + 18\sqrt{(x+3)^2 + y^2}$$

$$-12x - 81 = 18\sqrt{(x+3)^2 + y^2}$$

$$-(4x + 27) = 6\sqrt{(x+3)^2 + y^2}$$

మళ్లీ ఇరువైపుల వర్గం చేయగా

$$16x^2 + 729 + 216x = 36\left(x^2 + 9 + 6x + y^2\right)$$

$$16x^2 + 729 + 216x = 36x^2 + 324 + 216x + 36y^2$$

$$20x^2 + 36y^2 - 405 = 0$$

$\therefore P$ బిందు పథ సమీకరణం : $20x^2 + 36y^2 - 405 = 0$

7. $\left(\frac{3}{2}, -2\right)$ **బిందువుగా గల బిందు పథ సమీకరణం** $y^2 = ax$ **దీనిపై** $(b,6)$ **కూడా ఒక బిందువు అయితే** b **విలువ కనుక్కోండి.**

సాధన: $y^2 = ax$ పై $\left(\frac{3}{2}, -2\right)$ ఒక బిందువు కావున

$$(-2)^2 = a\left(\frac{3}{2}\right) \Rightarrow \frac{39}{2} = 4 \Rightarrow 3a = 8 \Rightarrow a = \frac{8}{3}$$

$y^2 = ax$ నుండి $y^2 = \frac{8}{3}x$ కాని దీనిపై (1) $(b,6)$

కూడా బిందువు కావున $(6)^2 = \frac{8}{3}(b)$

$36 \times 3 = 86 \Rightarrow b = \frac{36 \times 3}{8} = \frac{27}{2}$

8. $(a+b, a-b)$ **మరియు** $(a-b, a+b)$ **బిందువులకు సమాన దూరంలో ఉండే బిందువు బిందు పథం కనుక్కోండి..**

సాధన: బిందు పథంపై బిందువు $P(x, y)$ మరియు $A(a+b, a-b), B(a-b, a+b)$ అనుకొనిన దత్తాంశం నుండి

$PA = PB$ కావున $(PA)^2 = (PB)^2$

$\Rightarrow [x-(a+b)]^2 + [y-(a-b)]^2 = [x-(a-b)^2] + (y-(a+b))^2$

$x^2 + (a+b)^2 - 2(a+b)x + y^2 + (a-b)^2 - 2(a-b)y$

$= x^2 + (a-b)^2 - 2(a-b)x + y^2 + (a+b)^2 - 2(a+b)y$

$\Rightarrow -2(a+b)(x-y) + 2(a-b)(x-y) = 0$

$[-(a+b) + (a-b)](x-y) = 0$

$x - y = 0$ కావలసిన బిందు పథం.

9. $A(a, 0), B(-a, 0)$ **రెండు స్థిర బిందువులు అయితే** $3|PA| = 2|PB|$ **అగునట్లు చలించే బిందువు** P **బిందుపథం కనుక్కోండి.**

సాధన: $P(x, y)$ అనుకొనిన దత్తాంశం నుండి.

$3(PA) = 2(PB) \Rightarrow 9(PA)^2 = 4(PB)^2$

$9[(x-a)^2 + (y-0)^2] = 4[(x+a)^2 + (y-0)^2]$

$9[x^2 + a^2 - 2ax + y^2] = 4[x^2 + a^2 + 2ax + y^2]$

$9x^2 + 9a^2 - 18ax + 9y^2 = 4x^2 + 4a^2 + 8ax + 4y^2$

$5x^2 + 5y^2 - 26ax + 5a^2 = 0$

బిందు పథ సమీకరణం : $5x^2 + 5y^2 - 26ax + 5a^2 = 0$

10. $A(1,2)$ **మరియు** $B(3,4)$ **బిందువులకు దూరాల మొత్తం 25 అయితే** P **బిందు పథ సమీకరణం కనుక్కోండి?**

సాధన: బిందుపథంపై బిందువు $P(x, y)$ అనుకొనిన

దత్తాంశం నుండి

$(PA)^2 + (PB)^2 = 25$

$(x-1)^2 + (y-2)^2 + (x-3)^2 + (y-4)^2 = 25$

$x^2 + 1 - 2x + y^2 + 4 - 4y + x^2 + 9 - 6x + y^2 + 16 - 8y = 25$

$2x^2 + 2y^2 - 8x - 12y + 30 - 25 = 0$

$\therefore$ బిందుపథ సమీకరణం :

$2x^2 + 2y^2 - 8x - 12y + 5 = 0$ ·

10

సరళరేఖలు

గణితశాస్త్ర శాఖ అయిన జ్యామితిలో మనం రేఖలు, కోణాలు, తలాలు, వక్రాలు, దీర్ఘచతురస్ర చిత్రాలు గురించి చదువుకున్నాం. రేఖ గురించి ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకుంటే, తలంలో అది రెండు బిందువులను కలిపే రేఖ ఇది అంతం కాకుండా ఇరుదిశల పోయే కిరణమే మనము ఏకఘాత సమీకరణ చిత్రాలను గూర్చి కూడ తెలిసికొని ఉన్నాము. ఇవి అన్నియు సరళరేఖలకు సంబంధించినవే.

ఒక తలంలో వివిధ నియమాల నుండి ఒక సరళరేఖ సమీకరణ సమస్యలను ఉత్సాహంగా కనుగొనవచ్చును. ఈ పాఠ్యాంశంనందు ఇటువంటి సందర్భంలో వైశ్లేషిక జ్యామితిని నిరూపక జ్యామితి అనిపిలుస్తారు. మనము ఇప్పుడు సరళరేఖ సమీకరణాల వివిధ రూపాలను, సమస్యలను సాధించడం ద్వారా తెలుసుకొనవచ్చును.

లక్ష్యాలు :

ఈ పాఠాన్ని చదవడం వలన మీరు ఈ క్రింది విషయాలు తెలుసుకుంటారు.

- అంతరాళంలోగల సరళరేఖకు సౌష్ఠవ రూపంలో సమీకరణాలు.
- సరళరేఖ సాధారణ రూపాన్ని సౌష్ఠవ రూపంలోకి మార్చుట
- ఒక బిందువు నుండి సరళరేఖకు లంబదూరము కనుగొనుట
- ఒక సరళరేఖ, ఒక తలము మధ్య కోణము కనుగొనుట
- రెండు సరళరేఖల సతలీయ నియమాలు

ముఖ్యాంశాలు :

- Y-అక్షానికి సమాంతరంగా ఉన్న సరళరేఖ సమీకరణం $x = a$ మరియు X− అక్షానికి సమాంతరంగా ఉన్న సరళరేఖ సమీకరణం $y = b$
- Y-అక్షంపై అంతరఖండం 'C' గా, వాలు m గా గల సరళరేఖ సమీకరణం $\mathrm{Y} = mx + \mathrm{C}$
- సరళరేఖ $\mathrm{A}(x_1, y_1)$ బిందువు గుండా పోతూ, వాలు m గా గల సరళరేఖ సమీకరణము $y = mx + \mathrm{C}$
- $\mathrm{A}(x_1, y_1)$ మరియు $\mathrm{B}(x_2, y_2)$ అనే రెండు బిందువుల గుండా పోవు సరళరేఖ సమీకరణము

$$y - y_1 = \frac{y_2 - y_1}{x_2 - x_1}(x - x_1)$$

- X-అక్షం, Y-అక్షాలతో వరసగా శూన్యేతర అంతరఖండాలు a, b గల సరళరేఖ సమీకరణం

$$\frac{x}{a} + \frac{y}{b} = 1$$

- ఒక సరళరేఖ మూలబిందువు నుంచి P దూరంలో ఉండి, మూలబిందువు నుంచి దానికి గీసిన అభిలంబకిరణం ధన -అక్షంతో అపసవ్యదిశలో కోణం చేస్తే, ఆ సరళరేఖ సమీకరణం $x \cos \alpha + y \sin \alpha = P$.

- పరామితి రూపంలో సరళరేఖ సమీకరణం $\frac{x - x_1}{\cos \alpha} = \frac{y - y_1}{\sin \alpha} = r$ ఇక్కడ r అనేది సరళరేఖ మీద ఇచ్చిన బిందువు $A(x_1, y_1)$ బిందువు $P(x, y)$ నుంచి ఏదేని బిందువుకు గల దూరం. దత్తరేఖ ధన X-అక్షంలో అపసవ్యదిశలో 'α' కోణం చేస్తూండాలి.

- x మరియు y లలో సాధారణ ఏకఘాత సమీకరణం ఎల్లప్పుడు ఒక సరళరేఖను సూచిస్తుంది. A మరియు B లు రెండూ సున్న కానప్పుడు.

- $Ax + By + C = 0$ అనే సాధారణ సమీకరణం నుండి ఈ క్రింది వాటిని గణించవచ్చును.

i) సరళరేఖ వాలు $= -\frac{A}{B}$

ii) X-అంతరఖండము $= -\frac{C}{A}$

iii) Y- అంతరఖండము $= -\frac{C}{B}$

iv) మూలబిందువు నుండి సరళరేఖకు గల లంబదూరం $= \frac{|C|}{\sqrt{(A^2+B^2)}}$

v) మూలబిందువు నుంచి అభిలంబము క్షితిజముతో చేయు కోణాలు

$$\cos \alpha = \frac{\mp A|}{\sqrt{A^2+B^2}} \; ; \quad \sin \alpha = \frac{\mp B}{\sqrt{A^2+B^2}}$$

$C > 0$ అయితే ఎగువ గుర్తును (ధనాత్మకము) తీసుకుంటుంది.

$C < 0$ అయితే దిగువ గుర్తును (రుణాత్మకము) తీసుకుంటుంది.

$C = 0$ అయితే ఎగువ లేదా దిగువ గుర్తులను తీసుకుంటుంది.

- m_1, m_2 వాలులు గల రెండు సరళరేఖల మధ్యకోణం అయితే

$$\tan\theta = \left|\frac{m_1 - m_2}{1 + m_1 m_2}\right|$$

i) $m_1 = m_2$ అయితే సరళరేఖలు సమాంతరాలు

ii) $m_1 m_2 = -1$ అయితే సరళరేఖలు లబ్దాలు

B. రెండు సాధారణ రూపంలోగల సరళరేఖల మధ్యకోణం అయితే

$$\tan\theta = \frac{A_2B_1 - A_1B_2}{A_1A_2 + B_1B_2}$$

i) $A_1B_2 - A_2B_1 = 0$ లేదా $\begin{vmatrix} A_1 & B_1 \\ A_2 & B_2 \end{vmatrix} = 0$ అయితే సరళరేఖలు సమాంతరాలు.

ii) $A_1A_2 + B_1B_2 = 0$ అయితే సరళరేఖలు లబ్ధాలు.

- దత్త బిందువు (x_1, y_1) నుండి సరళరేఖ $Ax + By + C = 0$ కు గల దూరం

$$d = \left|\frac{Ax_1 + By_1 + C}{\sqrt{A^2 + B^2}}\right|$$

- సరళరేఖ $Ax + By + C = 0$ కు సమాంతరంగా గల సరళరేఖ సమీకరణం $Ax + By + K = 0$
- సరళరేఖ $Ax + By + C = 0$ కు లంబంగా ఉన్న సరళరేఖ సమీకరణం $Bx - Ay + K = 0$

I. అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు (1 మార్కు)

1. X -అక్షం ధనదిశలో 45^0 కోణం చేసే సరళరేఖ వాలు ఎంత?

సాధన : వాలు = m = $\tan 45^0 = 1$

$\therefore$ వాలు = 1

2. Y -అక్షం ధనదిశలో 45^0 కోణం చేసే సరళరేఖ వాలు ఎంత?

సాధన : Y -అక్షములో అనగా $m = -\tan 45^0$

$\therefore$ వాలు $m = -1$

3. (2, −3) మరియు (3, 4) బిందువులను కలిపే సరళరేఖ వాలు ఎంత?

సాధన : వాలు = $\dfrac{y_2 - y_1}{x_2 - x_1} = \dfrac{y \text{ నిరూపకాల భేదం}}{x \text{ నిరూపకాల భేగం}} = \dfrac{4+3}{3-2}$

$m = 7$.

II. స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

1. (2,5) మరియు (7, x) బిందువులను కలిపే రేఖ వాలు 3 అయితే x విలువ ఎంత?

సాధన : $\dfrac{y \text{ నిరూపకాల భేదం}}{x \text{ నిరూపకాల భేగం}} = \dfrac{x-5}{7-2} = \dfrac{x-5}{5}$

$\therefore \dfrac{x-5}{5} = 3 \Rightarrow x-5 = 15 \Rightarrow x = 20$

2. X -అక్షానికి సమాంతరంగా ఉంటూ (−3, −4) బిందువు గుండా పోయే సరళరేఖ సమీకరణం కనుగొనుము.

సాధన : X -అక్షానికి సమాంతరం ఉన్న సరళరేఖ సమీకరణం $y = C$ ఇది (−3, −4) గుండా పోతుంది. కావున $C = -4$

$\therefore$ కావలసిన సమీకరణం $y = -4$ or $y + 4 = 0$ అవుతుంది.

3. X -అక్షానికి లంబంగా ఉంటూ (5, −3) బిందువు గుండా పోయే సరళరేఖ సమీకరణం కనుగొనుము.

సాధన : X -అక్షం అనగా y నిరూపకం సున్నా

$y - y_1 = m(x - x_1)$

$$y-0=\frac{-3}{0}(x-5)$$

$$-3(x-5)=0 \Rightarrow x-5=0 \Rightarrow x=5$$

కావలసిన సమీకరణం $x-5=0$

4. $y-$**అంతరఖండం −2, వాలు '2' గా గల సరళరేఖ సమీకరణంను కనుగొనుము.**

సాధన : $y=mx+c \quad \therefore m=2; \quad C=-2$

$$y=2x-2$$

5. $4x+3y=6$ **సరళరేఖకు వాలు మరియు** $y-$**అంతరఖండంను కనుగొనుము.**

సాధన : $4x+3y=6 \quad \ldots(1)$

$$3y=-4x+6$$

$$y=\frac{-4}{3}x+6$$

$\therefore$ వాలు $= -\frac{4}{3}$

(1)ని కింది విధంగా వ్రాయవచ్చు

$$\frac{x}{\frac{6}{4}}+\frac{y}{\frac{6}{3}}=1$$

$\therefore y-$ అంతరఖండం $= \frac{6}{3}=2$.

6. **వాలు** $\frac{-3}{7}$ **గా, (−7, 4) బిందువు గుండా పోయే సరళరేఖ సమీకరణంను కనుగొనుము.**

సాధన : $y-y_1=m(x-x_1)$

$m=\frac{-3}{7}$; బిందువు $(-7,4)$

$$y-4=\frac{-3}{7}(x+7)$$

$$3x+7y=7$$

7. (3, −4) మరియు (−4, 3) బిందువుల గుండా పోయే సరళరేఖ సమీకరణంను కనుగొనుము.

సాధన : $(x_1, y_1), (x_2, y_2)$ బిందువుల గుండా పోయే సరళరేఖ సమీకరణం

$$y - y_1 = \frac{y_2 - y_1}{x_2 - x_1}(x - x_1)$$

$$y + 4 = \frac{3+4}{-4-3}(x-3)$$

$$-y - 4 = x - 3 \rightarrow \Rightarrow x + y + 1 = 0$$

8. $2x + 5y + 3 = 0$ సమీకరణంను అంతరఖండ రూపంలోకి వ్రాయండి లేదా మార్చండి.

సాధన :

$$2x + 5y = -3$$

$$\frac{2x}{-3} + \frac{5y}{-3} = 1$$

$$\frac{x}{(-3/2)} + \frac{y}{(-3/5)} = 1$$

$x -$ అంతరఖండం = $\frac{-3}{2}$

$y -$ అంతరఖండం = $\frac{-3}{5}$

9. $3x - 2y + 12 = 0$ అనే సరళరేఖ నిరూపకాక్షాల మధ్య A,B అంతరఖండాల రేఖాఖండం పొడవును కనుగొనుము.

సాధన : $x -$ అక్షంపై y నిరూపకం సున్నా

అనగా $3x - 2(0) = -12$

$$x = -4$$

$y -$ అక్షంపై x నిరూపకం సున్నా

$$3(0) - 2y = -12 \Rightarrow y = 6$$

$(-4, 0), (0, 6)$ ల మధ్య ఉన్న AB రేఖ పొడవు $= \sqrt{(4)^2 + (6)^2} = 2\sqrt{13}$

10. $3x-4y+10=0$ **సమీకరణాన్ని అభిలంబ రూపంలోకి మార్చండి.**

సాధన : $ax+by+c=0$ ను అభిలంబ రూపంలోకి మార్చగా

$ax+by=-c$

$$\frac{a}{\sqrt{a^2+b^2}}x+\frac{b}{\sqrt{a^2+b^2}}=\frac{-c}{\sqrt{a^2+b^2}}$$

అదేవిధంగా $3x-4y=-10$

$$\sqrt{a^2+b^2}=\sqrt{3^2+4^2}=5$$

$$\frac{3}{5}x-\frac{4}{5}y=\frac{-10}{5}$$

లేదా $\frac{-3}{5}x+\frac{4}{5}y-2=0$

11. $4x+y=3$ **మరియు** $\frac{x}{2}+y=\frac{4}{7}$ **సరళరేఖల మధ్య కోణం కనుగొనుము.**

సాధన : $4x+y=3 \quad \ldots(1)$

$y=-4x+3$ ఇక్కడ $A_1=-4,\ B_1=1,\ C_1=3$

$\frac{x}{2}+y=\frac{4}{7} \quad \ldots(2)$

$$y=\frac{-x}{2}+\frac{4}{7}$$

ఇక్కడ $A_2=\frac{-1}{2};\ B_2=1;\ C_2=\frac{4}{7}$

సరళరేఖల మధ్య కోణం

$$Tan\theta=\frac{A_2B_1-A_1B_2}{A_1A_2+B_1B_2}$$

$$Tan\ \theta = \frac{-\frac{1}{2}+\frac{4}{1}}{+\frac{4}{2}+\frac{1}{1}} = \frac{-1+8}{+4+2} = \frac{7}{6} = \frac{7}{6}$$

$$\theta = Tan^{-1}\left(\frac{7}{6}\right)$$

12. $A_1x+B_1y+C_1=0;\ A_2x+B_2y+C_2=0$ **అనే రెండు సరళరేఖలు**

$i)$ **సమాంతరం** $ii)$ **లంబంగా ఉండడానికి నియమాలు వ్రాయండి.**

సాధన : $i)$ సమాంతరంగా ఉండడానికి వాలు సమానంగా ఉండాలి అనగా $\frac{A_1}{B_1}=\frac{A_2}{B_2}$

$ii)$ లంబంగా ఉండడానికి వాలుల లబ్ధం -1 కి సమానంగా ఉండాలి అనగా $A_1A_2+B_1B_2=0$.

13. $x-3y=7$ **మరియు** $2x-6y-16=0$ **అనే సరళరేఖలు సమాంతరాలా?**

సాధన : వాలులు సమానమైతే అవి సమాంతరాలు

$$x-3y=7 \Rightarrow y=\frac{-x}{-3}-\frac{7}{3}$$

$$y=\frac{1}{3}x-\frac{7}{3}$$

ఇక్కడ $m_1=\frac{1}{3}$

$$2x-6y-16=0$$

$$2x-6y=16$$

$$x-3y=8$$

$$-3y=-x+8$$

$$y=\frac{-1}{-3}x-\frac{8}{3}$$

$y = \frac{1}{3}x - \frac{8}{3}$

$\therefore$ ఇక్కడ $m_2 = \frac{1}{3}$

$\therefore m_1 = m_2$ కావున అవి సమాంతరాలు.

14. $x = y + 1$ **మరియు** $x = -y + 1$ **అనే సరళరేఖలు లంబాలా?**

సాధన : సరళరేఖలు లంబం కావడానికి

వాలుల లబ్ధం -1 కావలెను లేదా $A_1A_2 + B_1B_2 = 0$ కావలెను.

$x - y - 1 = 0 \quad \ldots(1)$

$A_1 = 1;\ B_1 = -1;\ C = -1$

$x + y - 1 = 0 \quad \ldots(2)$

$A_2 = 1;\ B_2 = 1;\ C = -1$

$\therefore A_1A_2 + B_1B_2 = 1 - 1 = 0$

$\therefore$ కావున ఇచ్చిన సరళరేఖలు లంబాలు.

15. **(2,3) బిందువు నుండి** $3x + 2y + 4 = 0$ **సరళరేఖకు గల లంబదూరంను కనుగొనుము.**

సాధన : లంబదూరం $d = \left| \frac{Ax_1 + By_1 + C}{\sqrt{A^2 + B^2}} \right|$

$$d = \left| \frac{3(2) + 2(3) + 4}{\sqrt{3^2 + 2^2}} \right| = \left| \frac{6 + 6 + 4}{\sqrt{9 + 4}} \right|$$

$d = \frac{16}{\sqrt{13}}$ యూనిట్లు.

16. Y **– అక్షం మీది ఏ బిందువల నుండి సరళరేఖ** $\frac{x}{a} + \frac{y}{b} = 1$ **కు గల లంబదూరం** 'b' **అవుతుంది.**

సాధన : బిందువు Y – అక్షంమీద ఉంటే x నిరూపకం సున్నా అవుతుంది.

లంబదూరం $b = \left|\dfrac{bx + ay - ab}{\sqrt{b^2 + a^2}}\right|$

$$b = \frac{b.0 + a(y - b)}{\sqrt{a^2 + b^2}}$$

$$a(y - b) = \pm b\sqrt{a^2 + b^2}$$

$$y = \frac{b}{a}\left(a \pm \sqrt{a^2 + b^2}\right)$$

$\therefore$ బిందువు = $\left[0, \dfrac{b}{a}\left(a \pm \sqrt{a^2 + b^2}\right)\right]$

17. **Y – అక్షం మీది ఏ బిందువుల నుండి సరళరేఖ $4x + 3y = 12$ గల లంబదూరం 4 అవుతుంది.**

సాధన : Y – అక్షం మీద x నిరూపకం సున్నా కావున

$$4 = \left|\frac{4.0 + 3y - 12}{\sqrt{4^2 + 3^2}}\right|$$

$$4 = \left|\frac{3y - 12}{5}\right|$$

$$3y - 12 = 20 \Rightarrow y = \frac{32}{3}$$

$\therefore$ బిందువు = $\left(0, \dfrac{32}{3}\right)$

18. **X – అక్షం మీది ఏ బిందువుల నుండి సరళరేఖ $\dfrac{x}{4} + \dfrac{y}{4} = 1$ కు గల లంబదూరం '3' అవుతుంది.**

సాధన : X – అక్షం మీద y నిరూపకం సున్నా

$$3 = \left|\frac{x + y - 4}{\sqrt{4^2 + 4^2}}\right|$$

$$3 = \left|\frac{x+0-4}{\sqrt{32}}\right|$$

$$3\sqrt{32} = x - 4$$

$$x = 4 \pm 3\sqrt{32}$$

$$\therefore\ x = 4 \pm 3\sqrt{12}$$

19. రేఖ (0,−2) బిందువు గుండా పోతూ $3x + y = 2$ సరళరేఖకు సమాంతరంగా ఉన్న సరళరేఖ సమీకరణంను కనుగొనుము.

సాధన : $3x + y = 2 \rightarrow (1)$ కి సమాంతరంగా ఉన్న సరళరేఖ సమీకరణం $3x + y = C$ రూపంలో ఉండును. ఇది $(0,-2)$ గుండా పోయినచో $3(0) - 2 = C \Rightarrow\ C = -2$

$\therefore$ సమాంతరంగా ఉన్న సరళరేఖ సమీకరణం $3x + y = -2$

20. బిందువు (0,−3) గుండా పోతూ $x + y + 1 = 0$ సరళరేఖకు లంబంగా ఉన్న సరళరేఖ సమీకరణంను కనుగొనుము.

సాధన : $x + y + 1 = 0 \rightarrow (1)$ కి లంబంగా ఉన్న సరళరేఖ సమీకరణం $x + b + k = 0$ రూపంలో ఉండును.

ఇది $(0,-3)$ గుండా పోతుంది. $\therefore k = -3$

$$x - y - 3 = 0$$

21. సరళరేఖ $A(2,1)$ బిందువు ద్వారా పోతూ ధన $X-$ అక్షంతో అపసవ్య దిశలో $\frac{\pi}{6}$ కోణం చేసే సరళరేఖ సమీకరణంను కనుగొనుము.

సాధన : వాలు = $m = \tan\theta \Rightarrow \tan\frac{\pi}{6} = \frac{1}{\sqrt{3}}$

$\therefore$ వాలు, బిందువు గుండా పోయే సమీకరణం

బిందువు $A(2,1)$ $\qquad y - y_1 = m(x - x_1)$

$$y - 1 = \frac{1}{\sqrt{3}}(x - 2)$$

$$x - \sqrt{3}y - 2 - \sqrt{3} = 0$$

22. $x-$ అంతరఖండం 'a' మరియు $x-$ అంతరఖండం 'b' అయితే సరళరేఖ సమీకరణంను కనుగొనుము.

సాధన : $x-$ అంతరఖండం = a

$y-$ అంతరఖండం = b గా గల సరళరేఖ సమీకరణం

$$\frac{x}{a}+\frac{y}{b}=1 \Rightarrow bx+ay=ab$$

23. $2x+3y=4$ మరియు $4x+6y=20$ సరళరేఖల మధ్య దూరం కనుగొనుము.

సాధన : $ax+by+c_1=0;\ ax+by+c_2=0$ అనే సరళరేఖల మధ్య దూరం

$$=\left|\frac{c_2-c_4}{\sqrt{a^2+b^2}}\right|=\left|\frac{10-4}{\sqrt{2^2+3^2}}\right|=\frac{6}{\sqrt{13}}$$

III. దీర్ఘసమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

1. $x-$ అక్షం ధనదిశలో 120^0 కోణం చేసే ఒక సరళరేఖ $y-$ అక్షం రుణ దిశలో $\frac{1}{\sqrt{3}}$ అంతరఖండం చేసే సరళరేఖ సమీకరణంను కనుగొనుము.

సాధన : $y-$ అంతరఖండం $=\frac{1}{\sqrt{3}}=c$

వాలు $=m=\tan=120^0=\tan\left(90+30^0\right)$

$$m=-\tan 30^0=-\sqrt{3}$$

$$m=-\sqrt{3}$$

రేఖా సమీకరణం $y=mx+c$

$$y=-\sqrt{3}x+c$$

$$\sqrt{3}x+y=c$$

$$\frac{\sqrt{3}}{c}x+\frac{y}{c}=1$$

$y-$ అంతరఖండం $= c = \frac{1}{\sqrt{3}}$

$y = -\sqrt{3}x + \frac{1}{\sqrt{3}}$

కావలసిన సమీకరణం $3x + \sqrt{3}y = 1$

2. సరళరేఖ (1,2) గుండా పోతూ నిరూపకాక్షలమీద సమాన అంతరఖండాలు చేసే సరళరేఖల సమీకరణాలను కనుగొనుము.

సాధన : $m = \tan 45^0 = 1 \Rightarrow m = 1$

బిందువు (1,2)గా గలిగిన సరళరేఖ సమీకరణం

$$y - y_1 = m(x - x_1)$$

$$y - 2 = 1(x - 1)$$

$$y - x = 1 \rightarrow (1)$$

$$m = \tan 135^0 = \tan\left(90 + 45^0\right) = -1$$

$$m = -1$$

బిందువు (1,2) గా కలిగిన సరళరేఖ సమీకరణం

$$y - 2 = -1(x - 1)$$

$$x + y = 3.$$

3. (2,0), (0,2) మరియు (4,6) లు త్రిభుజ శీర్షాలు అయితే త్రిభుజ మధ్యగత రేఖల సమీకరణాలను కనుగొనుము.

సాధన : AD మధ్యగతరేఖ సమీకరణం

$A(4,6),\ D(1,1)$

$$\frac{y-6}{1-6} = \frac{x-4}{1-4}$$

$$\frac{y-6}{-5}=\frac{x-4}{-3}\Rightarrow 5x-3y-2=0$$

BE మధ్యగతరేఖ సమీకరణం

$$\frac{y-0}{4-0}=\frac{x-2}{2-2}$$

$$x=2$$

CF మధ్యగత రేఖ సమీకరణం $C(0,2)$ $F(3,3)$

$$\frac{y-2}{3-2}=\frac{x-0}{3-0}$$

$$x-3y+6=0$$

4. ఒక సరళరేఖ మూలబిందువు నుండి '2' యూనిట్ల దూరంలో ఉండి, మూల బిందువు నుంచి ఆ రేఖకు గీసిన లంబం X – అక్షం ధనదిశలో 45^0 కోణం చేస్తే ఆ సరళరేఖ సమీకరణంను కనుగొనుము.

సాధన : దూరం $d=2;\ \ m=\tan 45^0=1$

$$y=mx+c$$

$$y=1.x+c \ \Rightarrow\ y=x+c$$

$$d=\left|\frac{x-y+c}{\sqrt{1^2+1^2}}\right|=\left|\frac{x-y+c}{\sqrt{2}}\right|$$

$$2=\left|\frac{x-y+c}{\sqrt{2}}\right|$$

$(0,0)$ నుండి

$$2=\left|\frac{0-0+c}{\sqrt{2}}\right|\Rightarrow c=2\sqrt{2}$$

కావలసిన సమీకరణం $y=1.x+2\sqrt{2}$

$$\Rightarrow x-y+2\sqrt{2}=0$$

5. నిరూపకాక్షల మీద a,b లు అంతరఖండాలు చేస్తే మూలబిందువు నుంచి సరళరేఖకు గల లంబదూరం $'p'$ అయితే $\frac{1}{p^2}=\frac{1}{a^2}+\frac{1}{b^2}$ అని చూపండి.

సాధన : సరళరేఖ సమీకరణం

$$\frac{x}{a}+\frac{y}{b}=1$$

$$bx+ay-ab=0$$

మూలబిందువు నుడి దూరం $p=\left|\frac{bx+ay-ab}{\sqrt{a^2+b^2}}\right|$

$$p=\left|\frac{b.0+a.0-ab}{\sqrt{a^2+b^2}}\right|$$

$$p^2=\frac{a^2b^2}{a^2+b^2}\Rightarrow\frac{a^2}{a^2+b^2}$$

$$\frac{1}{p^2}=\frac{a^2}{a^2b^2}+\frac{b^2}{a^2b^2}$$

$$\frac{1}{p^2}=\frac{1}{a^2}+\frac{1}{b^2}$$

6. రేఖ (2,–3) బిందువు గుండా పోతూ $2a(x+2)+3y=0$ సరళరేఖకు లంబంగా ఉన్న సరళరేఖ సమీకరణంను కనుగొనుము.

సాధన : $2a(x+2)+3y=0$

$2ax+3y+4a=0\rightarrow(1)$ కి లంబంగా ఉన్న సరళరేఖ సమీకరణం

$3x-2ay+k=0$

ఇది (2,–3) బిందువు గుండా పోతే $k=-(6+6a)$

$\therefore$ కావలసిన సమీకరణం $3x-2ay=6(a+1)$

7. సరళరేఖ $2x-3y+7=0$ కు సమాంతరంగా ఉంటూ Y – అంతరఖండం '2'గా గల సరళరేఖ సమీకరణంను కనుగొనుము.

సాధన : Y – అంతరఖండం = 2

$2x-3y+7=0 \rightarrow (1)$ కి

సమాంతరంగా ఉన్న సరళరేఖ సమీకరణం

$2x-3y+k=0$ రూపంలో ఉంటుంది.

$$2x-3y=-k$$

$$\frac{2x}{-k}-\frac{3y}{-k}=1$$

$$\frac{x}{\left(-\frac{k}{2}\right)}+\frac{y}{\left(\frac{k}{3}\right)}=1$$

దత్తాంశం ప్రకారం $y-$అంతరఖండం = 2

లెక్కలో $y-$అంతరఖండం = $\frac{k}{3}$

$$\therefore \frac{k}{3}=2$$

$$\Rightarrow k=6.$$

కావలసిన సమీకరణం $2x-3y+6=0$.

8. $y-$అంతరఖండం −3గా కలిగి (−2,3) మరియు (4,−5) బిందువులను కలిపే సరళరేఖకు సమాంతరంగా ఉన్న సరళరేఖ సమీకరణం కనుగొనుము.

సాధన : $y-$అంతరఖండం = −3

$(-2,3)$, $(4,-5)$ బిందువుల గుండా పోయే సరళరేఖ సమీకరణం

$$y-y_1=\frac{y_2-y_1}{x_2-x_1}(x-x_1)$$

$$y-3=\frac{-5-3}{4+2}(x+2)$$

$$6y-18=-8x-16$$

$$\therefore 8x+6y-2=0 \qquad \ldots(1)$$

(1)కి సమాంతరం ఉన్న సరళరేఖ సమీకరణం

$4x+3y=k$ రూపంలో ఉంటుంది.

$$\frac{x}{\left(\frac{k}{4}\right)}+\frac{y}{\left(\frac{k}{3}\right)}=1$$

దత్తాంశం ప్రకారం $y-$అంతరఖండం = -3

$\therefore$ ఇక్కడ $y-$అంతరఖండం = $\frac{k}{3}$

$$\therefore \frac{k}{3}=-3 \Rightarrow k=-9$$

$\therefore$ కావలసిన సమీకరణం $4x+3y=-9$

$$\therefore 4x+3y+9=0$$

9. సరళరేఖ (4,−5) బిందువు గుండా పోతూ (−1,2) మరియు (4,6) బిందువులను కలిపే రేఖకు లంబంగా ఉన్న సరళరేఖ సమీకరణంను కనుగొనుము.

సాధన : $(-1,2)$ మరియు $(4,6)$ బిందువుల గుండా పోయే సరళరేఖ సమీకరణం

$$y-y_1=\frac{y_2-y_1}{x_2-x_1}(x-x_1)$$

$$y-2=\frac{6-2}{4+1}(x+1)$$

$$5y-10=4x+4$$

$\Rightarrow 4x-5y+14=0 \quad \ldots(1)$

(1)కి లంబంగా ఉన్న సరళరేఖా సమీకరణం

$5x+4y+k=0$ రూపంలో ఉండును.

ఇది $(4,\ -5)$ గుండా పోతుంది.

$$5(4)+4(-5)+k=0$$

$$k=0$$

కావలసిన సమీకరణం $5x+4y=0$

10. సరళరేఖలు $y=\left(2-\sqrt{3}\right)x+5$ మరియు $y=\left(2+\sqrt{3}\right)x+5$ ల మధ్య కోణం కనుగొనుము.

సాధన : $y=\left(2-\sqrt{3}\right)x+5 \quad \ldots(1)$

$y=\left(2+\sqrt{3}\right)x+5 \quad \ldots(2)$

పై సరళరేఖలు $y=m_1x+c$ మరియు $y=m_2x+c$ రూపంలో కలవు. కావున

$$m_1=2-\sqrt{3};\ \ m_2=2+\sqrt{3}$$

$\therefore$ మధ్యకోణం $\tan\theta=\left|\dfrac{m_1-m_2}{1+m_1m_2}\right|$

$$\tan\theta=\left|\frac{2-\sqrt{3}-2-\sqrt{3}}{1+\left(2-\sqrt{3}\right)\left(2+\sqrt{3}\right)}\right|$$

$$\tan\theta=\left|\frac{-2\sqrt{3}}{1+1}\right|=\sqrt{3}$$

$$\tan\theta=\sqrt{3}\Rightarrow\theta=\frac{\pi}{3}.$$

11. బిందువు (3,4) నుండి సరళరేఖ $12\left(x+6\right)=5\left(y-2\right)$ కు గీచిన లంబదూరమును కనుగొనుము.

సాధన : $\left(x_1,y_1\right)$ బిందువు నుండి $ax+by+c=0$ సరళరేఖకు గల లంబదూరం d అయితే

$$d=\left|\frac{ax_1+by_1+c}{\sqrt{a^2+b^2}}\right|$$ అని తెలుసు.

కావున $12x+72-5y+10=0$

$12x-5y+82=0$ సరళరేఖకు $(3,4)$ నుండి లంబదూరం

$$d=\left|\frac{12(3)-5(4)+82}{\sqrt{(12)^2+(5)^2}}\right|$$

$$d = \left|\frac{36-20+82}{13}\right|$$

$$d = \left|\frac{98}{13}\right|$$ యూనిట్లు.

IV. వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు)

1. సరళరేఖ (−1, −2) బిందువు గుండా పోతూ X− అక్షంతో 45^0 కోణం చేస్తుంది. $2x - 3y + 9 = 0$ రేఖ నుండి బిందువుకు గల దూరాన్ని కనుగొనుము.

సాధన: సరళరేఖ (1, 2) బిందువు గుండాపోతూ X− అక్షంతో 45 కోణం చేసే సరళరేఖ సమీకరణం

$$\frac{x-1}{\cos 45^0} = \frac{y-2}{\sin 45^0} = r$$

$$\frac{x-1}{\frac{1}{\sqrt{2}}} = \frac{y-2}{\frac{1}{\sqrt{2}}} = r$$

ఏదైన బిందువు $\left(1+\frac{r}{\sqrt{2}}, 2+\frac{r}{\sqrt{2}}\right)$ గా ఉంటుంది.

ఇది $2x - 3y + 9 = 0$ రేఖ మీద ఉంటుంది.

$$2\left(1+\frac{r}{\sqrt{2}}\right) - 3\left(2+\frac{r}{\sqrt{2}}\right) + 9 = 0$$

లేదా $2-6+9-\frac{r}{\sqrt{2}} = 0$

లేదా $r = 5\sqrt{2}$

కావున కావలసిన దూరం $5\sqrt{2}$ యూనిట్లు.

2. సరళరేఖ (3, 1) బిందువు గుండాపోతూ, $3x + 4y = 12$ ను ఖండిస్తుంది. అయితే ఆ సరళరేఖ సమీకరణంను కనుగొని దత్త రేఖ నిరూపకాక్షలతో చేసే అంతరఖండాలను కనుగొనుము.

సాధన: మొదట $3x + 4y = 12$ అనే సరళరేఖ నిరూపకాక్షలతో చేసే అంతరఖండాలను కనుగొందాం.



దత్తరేఖ: $3x + 4y = 12$

లేదా $$\frac{x}{\frac{12}{3}} + \frac{y}{\frac{12}{4}} = 1$$

$\therefore$ కావున వరుసగా x – అంతరఖండం 4; y – అంతరఖండం –3 అని తెలుస్తుంది.

సరళరేఖ నిరూపకాక్షాలపై బిందువులు A(4, 0) మరియు B(0, 3) వద్ద కలుస్తుంది.

$\therefore$ AB మధ్యబిందువు $\left(2, \frac{3}{2}\right)$ కావున బిందువులు (3, 1) మరియు $\left(2, \frac{3}{2}\right)$ ల గుండా పోయే సరళరేఖ సమీకరణం

$$y - y_1 = m(x - x_1)$$

$$y - y_1 = \frac{\frac{3}{2} - 1}{2 - 3} \ (x - 3)$$

$$y - 1 = -\frac{1}{2} \ (x - 3)$$

లేదా $2(y - 1) + (x - 3) = 0$

లేదా $2y - 2 + x - 3 = 0$

లేదా $x + 2y - 5 = 0$

3. (–5, 1) మరియు (1, –3) బిందువుల గుండా పోయే సరళరేఖ (3, 4) మరియు (7, 8) బిందువులను కలిపే రేఖాఖండాన్ని ఏ నిష్పత్తి విభజిస్తుందో కనుగొనుము.

సాధన: C(–5, 1) మరియు D(1, –3) బిందువుల గుండాపోయే సరళరేఖ సమీకరణం

$$y - 1 = \frac{-3 - 1}{1 + 5} \ (x + 5)$$



లేదా $\quad y-1=\dfrac{-4}{6}\ (x+5)$

లేదా $\quad 3y-3=-2x-10$

లేదా $\quad 2y+3y+7=0$

A(3, 4) మరియు B(7, 8) బిందువులను కలిపే రేఖా ఖండాన్ని రేఖ (i) విభజించే బిందువు అనుకొనుము.

A(3, 4) మరియు B(7, 8) బిందువులను కలిపే రేఖను సరళరేఖ (i) $\lambda : 1$ నిష్పత్తిలో విభజించే బిందువు P నిరూపకాలు

$$\left(\frac{7\lambda+3}{\lambda+1}, \frac{8\lambda+4}{\lambda+1}\right)$$

P బిందువు సరళరేఖ (i) మీద ఉంది కావున

$$2\left(\frac{7\lambda+3}{\lambda+1}\right)+3\left(\frac{8\lambda+4}{\lambda+1}\right)+7=0$$

$$\Rightarrow\ 14\lambda+6+24\lambda+12+7\lambda+7=0$$

$$\Rightarrow\ 45\lambda+25=0 \Rightarrow\ \lambda=-\frac{5}{9}$$

$\therefore$ (−5, 1) మరియు (1, −3) బిందువులను కలిపే సరళరేఖ, (3, 4) మరియు (7, 8) బిందువులను కలిపే రేఖాఖండాన్ని బాహ్యంగా 5:9 నిష్పత్తిలో విభజిస్తుంది.

4. అర్ధవృత్తంలోని కోణం లంబకోణము అని చూపుము.

సాధన: O(0, 0) వృత్తకేంద్రం అనుకొనుము. $(-a, 0)$ మరియు $(a, 0)$ బిందువులు వ్యాసం చివరి బిందువులు వృత్తం Y− అక్షాన్ని $(0, a)$ బిందువు వద్ద ఖండిస్తుంది అనుకొనుము (పటం 10.13 చూపండి)

BQ వాలు $=\dfrac{a-0}{0-a}=1=m_1$

AQ వాలు $=\dfrac{0-a}{a-0}=-1=m_2$

కాని $m_1 m_2 = -1$

$\Rightarrow$ AQ అనేది BQ కు లంబంగా ఉంది.

మరల P($a\cos\theta, a\sin\theta$) అనే బిందువు వృత్తం మీద ఉంది అనుకొనుము.

PB వాలు $= \dfrac{a\sin\theta}{a\cos\theta + a} = \dfrac{\sin\theta}{1+\cos\theta} = m_1$ అనుకొనుము.

PA వాలు $= \dfrac{0 - a\sin\theta}{a - a\cos\theta} = \dfrac{-\sin\theta}{1-\cos\theta} = m_2$ అనుకొనుము.



మరియు $m_1.m_2 = \left(\dfrac{\sin\theta}{1+\cos\theta}\right)\left(\dfrac{-\sin\theta}{1-\cos\theta}\right)$

$$= \frac{-\sin^2\theta}{1-\cos^2\theta}$$

$$= -1.$$

$\therefore$ PA అనేది PB కి లంబంగా ఉంది.

$\therefore$ $\angle$BPA అనేది లంబకోణం.

5. ఒక సమద్విబాహు త్రిభుజంలో రెండు శీర్షాల నుండి గీచిన మధ్యగత రేఖలు రెండు సమానం.

సాధన: OAB అనేది ఒక సమద్విబాహు త్రిభుజం అనుకొనుము. వాటి శీర్షాలు (0, 0) (a, 0) మరియు $\left(\dfrac{a}{2}, a\right)$

C మరియు Dలు AB మరియు OB ల మధ్య బిందువులు అనుకొనుము.

అపుడు C నిరూపకాలు $\left(\frac{3a}{4}, \frac{a}{2}\right)$

మరియు D నిరూపకాలు $\left(\frac{a}{4}, \frac{a}{2}\right)$

OC పొడవు $= \sqrt{\left(\frac{3a}{4}\right)^2 + \left(\frac{a}{2}\right)^2}$

$$= \sqrt{\frac{9a}{16} + \frac{a^2}{4}} = \frac{a}{4}\sqrt{13}$$



Fig. 10.14

మరియు AD పొడవు $= \sqrt{\left(a - \frac{a}{4}\right)^2 + \left(a - \frac{a}{2}\right)^2}$

$$= \frac{a}{4}\sqrt{13}$$

కావున OC పొడవు = AD పొడవు.

అలా రెండు మధ్యగత రేఖలు సమానం.

6. ఒక త్రిభుజంలోని రెండు భుజాల మధ్యబిందువులను కలిపే రేఖాఖండం మూడవ భుజానికి సమాంతరంగాను, మరియు అందులో సగం ఉంటుంది.

శీర్షాల నిరూపకాలు O(0, 0), A(a, 0) మరియు B(b, c) అనుకొనుము

C మరియు Dలు OB మరియు AB ల మధ్యబిందువులు అనుకొనుము.

$\therefore$ అపుడు C నిరూపకాలు $\left(\frac{b}{2}, \frac{c}{2}\right)$

D నిరూపకాలు $\left(\frac{a+b}{2}, \frac{c}{2}\right)$



CD వాలు $\dfrac{\frac{c}{2}-\frac{c}{2}}{\frac{a+b}{2}-\frac{b}{2}} = 0$

OA వాలు X−అక్షం $= 0$

$\therefore$ CD అనేది OA కు సమాంతరం.

CD పొడవు $= \sqrt{\left(\frac{a+b}{2}-\frac{b}{2}\right)^2} + \sqrt{\left(\frac{c}{2}-\frac{c}{2}\right)^2} = \frac{a}{2}$

OA పొడవు $= a$

$$\therefore \text{ CD} = \frac{1}{2}\text{OA}.$$

ఇది పై ఫలితాన్ని ఋజువు చేస్తుంది.

7. చతుర్భుజములో కర్ణాలు ఒకదానికొకటి లంబసమద్విఖండన చేసుకుంటే చతుర్భుజము సమలంబ చతుర్భుజం అవుతుంది.

సాధన: పటం 10.16 చూపిన విధంగా కర్ణాలు OX మరియు OY ల వెంబడి సూచించబడినవి.

(కర్ణాలు) వాటి పొడవులు వరుసగా

$2a$ మరియు $2b$



OA = OC = a మరియు OD = OB = b

$\text{AD} = \sqrt{\text{OA}^2 + \text{OD}^2} = \sqrt{a^2+b^2}$

$\text{AB} = \sqrt{\text{OB}^2 + \text{OA}^2}$

$= \sqrt{a^2+b^2}$

అదేవిధంగా $\text{BC} = \sqrt{a^2+b^2} = \text{CD}$

కాని AB = BC = CD = DA

$\therefore$ కావున ABCD ఒక సమలంబ చతుర్భుజం.

11

వృత్తాలు

గడియారం ముల్లు కొన పోవుచున్న మార్గమును గమనించు (పటం 11.1 ను చూడండి)





మరలా, ఒక బిందువు వద్ద ఒక మేకును స్థిరంగా ఉంచి దాని చుట్టూ తిప్పడానికి వీలుగా నిర్ధారిత పొడవుగల దారం కట్టి దాని రెండో కొనకు ఒక పెన్సిల్‌ను కట్టి దారం ఆధారంగా పెన్సిల్‌ను మేకు చుట్టూ త్రిప్పగా ఏర్పడే వక్రాన్ని గమనించండి. (పటం 11.2 చూపండి.)

కచ్చితంగా, పై ఉదాహరణలలో ఏర్పడే వక్రాలు ఒకే ఆకారంగా ఉన్నాయి. మరియు ఈ రకంగా ఏర్పడిన వక్రం వృత్తమని తెలుసు

పెన్సిల్ మొన మరియు మేకును ఉంచిన బిందువుల మధ్యదూరం ఆవృత్త వ్యాసార్థంగా తెలుసు.

పై ఉదాహరణలలో ఏర్పడిన వక్రాల గురించి ఇంకా ఎక్కువగా మనం చర్చిద్దాం.

లక్ష్యాలు:

ఈ పాఠ్యభాగమును చదివిన తర్వాత మీరు గ్రహించదగినవి

- ఇచ్చిన వృత్త కేంద్రం, వ్యాసార్థంలో వృత్త సమీకరణమును ఉత్పాదించుట.
- రెండు చలరాశులు ఉన్న రెండో తరగతి సాధారణ సమీకరణం వృత్తాన్ని సూచించడానికి నియమాన్ని రాబట్టుట
- దత్త వృత్త సమీకరణ సాధారణ రూపం ఇచ్చినపుడు కేంద్రము, వ్యాసార్ధాన్ని కనుగొనుట
- వృత్తం
  (i) సరేఖీయాలు కాని మూడు బిందువుల గుండా పోయినపుడు
  (ii) గా ఇచ్చిన రెండు బిందువుల గుండా పోతూ, ఒక నిరూపకాన్ని తాకుతున్నపుడు ఆ వృత్త సమీకరణమును కనుగొనుము.
- వ్యాసం రూపంలో గల వృత్త సమీకరణంను ఉత్పాదించుట
- వ్యాసం చివరి బిందువులు బిందువు ఇచ్చినపుడు వృత్తసమీకరణంను కనుగొనుట
- కేంద్రము, వ్యాసార్థం ఇచ్చినపుడు పరామితీయ రూపంలో వృత్త సమీకరణంను కనుగొనుట

I. అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు (1 మార్కు)

1. క్రింది నియమాలను తృప్తి పరిచే వృత్తాల సమీకరణాలు కనుక్కోండి.

1) కేంద్రం $(0,0)$ మరియు వ్యాసార్థం $r=3$

2) కేంద్రం $(-2,3)$ మరియు $r=4$

సాధన :

1) వృత్త కేంద్రం $C(0,0)$ వ్యాసార్థం r గా వుండే వృత్త సమీకరణం $x^2+y^2=r^2$

$\therefore (0,0)$ కేంద్రం $r=3$ గా గల వృత్తం.

$x^2+y^2=9$

2) కేంద్రం $C(h,K), r$ వ్యాసార్థంగా గల వృత్తం $(x-h)^2+(y-K)^2=r^2$

$\therefore C(-2,3), r=4$

$(x+2)^2+(y-3)^2=16$

$x^2+y^2+4x-6y+13-16=0$

$\Rightarrow x^2+y^2+4x-6y-3=0$

2. వృత్త కేంద్రం $(4,-6)$ మరియు వ్యాసార్థం $r=7$ గా గల వృత్త సమీకరణం కనుక్కోండి.

సాధన :

$c(h,K)=(4,-6)$, వ్యాసార్థం $r=7$ గా గల వృత్త సమీకరణం.

$(x-4)^2+(y+6)^2=49 \Rightarrow x^2+16-8x+y^2+36+12y=49$

$x^2+y^2-8x+12y+3=0$

II. స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

1. ఇచ్చిన ప్రతి వృత్తపు కేంద్రం, వ్యాసార్థం కనుక్కోండి.

1) $x^2+y^2+3x-y=6$ **2)** $4x^2+4y^2-2x+3y-6=0$

సాధన :

1) వృత్త సమీకరణం: $x^2 + y^2 + 3x - y - 6 = 0$

దీనిని $x^2 + y^2 + 2gx + 2fy + c = 0$ చే పోల్చగా

$2g = 3;\ g = \frac{3}{2} \qquad 2f = -1 \Rightarrow f = \frac{-1}{2};\ C = -6$

$\therefore$ వృత్త కేంద్రం $(-g, -f) = \left(\frac{-3}{2}, \frac{1}{2}\right)$

వ్యాసార్థం $r = \sqrt{g^2 + f^2 - c} = \sqrt{\frac{9}{4} + \frac{1}{4} + 6} = \sqrt{\frac{9+1+24}{4}} = \frac{\sqrt{34}}{2}$ యూనిట్లు

2) $4x^2 + 4y^2 - 2x + 3y - 6 = 0$ ను ప్రామాణిక రూపంలో వ్రాయడానికి 4చే భాగించగా

$x^2 + y^2 - \frac{1}{2}x + \frac{3}{4}y - \frac{6}{4} = 0$

ఇక్కడ $2g = \frac{-1}{2} \Rightarrow g = \frac{-1}{4}; 2f = \frac{3}{4} \Rightarrow f = \frac{3}{8}; c = \frac{-3}{2}$

$\therefore$ వృత్త కేంద్రం $(-g, -f) = \left(\frac{1}{4}, \frac{-3}{8}\right)$

వ్యాసార్థం $r = \sqrt{g^2 + f^2 - c} = \sqrt{\frac{9}{16} + \frac{9}{64} + \frac{3}{2}} = \sqrt{\frac{36+9+96}{64}}$

$\therefore r = \frac{\sqrt{141}}{8}$

2. $(2,3)$ మరియు $(-2,6)$ బిందువులను కలిపే సరళరేఖ వ్యాసంగా గల వృత్త సమీకరణం కనుక్కోండి.

సాధన : $(x_1, y_1)(x_2, y_2)$ లను కలిపే రేఖ వ్యాసంగా గల

వృత్త సమీకరణం : $(x - x_1)(x - x_2) + (y - y_1)(y - y_2) = 0$

$\therefore$ వృత్తం : $(x-2)(x+2) + (y-3)(y-6) = 0$

$x^2 - 4 + y^2 - 9y + 18 = 0$

$\Rightarrow x^2 + y^2 - 9y + 14 = 0$

3. క్రింద ఇచ్చిన వృత్తాల నుంచి ప్రతి వృత్తానికి పరామితీయ సమీకరణాలు వ్రాయండి.

1) $(x+1)^2 + (y+1)^2 = 4$ **2)** $4x^2 + 4y^2 + 2x + 2y - 3 = 0$

3) $(x-1)(x+1) + (y-1)(y+1) = 0$

సాధన :

1) $(x+1)^2 + (y+1)^2 = 4$

ఇక్కడ $(h, K) = (-1, -1), r = 2$

$\therefore$ పరామితీయ సమీకరణాలు : $x = h + r\cos\theta,\ y = K + r\sin\theta$

$\Rightarrow x = -1 + 2\cos\theta,\ \ y = -1 + 2\sin\theta$

2) ప్రామాణిక రూపంలో సమీ: $x^2 + y^2 + \frac{1}{2}x + \frac{1}{2}y - \frac{3}{4} = 0$

$2g = \frac{1}{2} \Rightarrow g = \frac{1}{4};\ 2f = \frac{1}{2} \Rightarrow f = \frac{1}{4}, c = \frac{-3}{4}$

$(h, K) = (-g, -f) = \left(\frac{-1}{4}, \frac{-1}{4}\right);\ r = \sqrt{g^2 + f^2 - c}$

$\Rightarrow r = \sqrt{\frac{1}{16} + \frac{1}{16} + \frac{3}{4}} = \sqrt{\frac{1+1+12}{16}} = \frac{\sqrt{14}}{4}\ (or) \sqrt{\frac{7}{8}}$

$\therefore$ పరామితీయ సమీ: $x = h + r\cos\theta,\ \ y = K + r\sin\theta$

$x = \frac{-1}{4} + \sqrt{\frac{7}{8}}\cos\theta,\ y = \frac{-1}{4} + \sqrt{\frac{7}{8}}\sin\theta$

3) $(x-1)(x+1) + (y-1)(y+1) = 0$

$x^2 - 1 + y^2 - 1 = 0 \Rightarrow x^2 + y^2 = 2 \Rightarrow x^2 + y^2 = \left(\sqrt{2}\right)^2$

ఇక్కడ $(h, K) = (0, 0), r = \sqrt{2}$

పరామితీయ సమీకరణాలు $x = h + r\cos\theta,\ y = K + r\sin\theta$

$\Rightarrow x = 0 + \sqrt{2}\cos\theta;\ y = 0 + \sqrt{2}\sin\theta$

$\Rightarrow x = \sqrt{2}\cos\theta;\ y = \sqrt{2}\sin\theta$

4. $x^2 + y^2 + 4x - 6y = 0$ **వృత్తానికి కేంద్రం, వ్యాసార్థం కనుక్కోండి.**

సాధన :

$2g = 4 \Rightarrow g = 2;\ 2f = -6 \Rightarrow f = -3,\ c = 0$

కేంద్రం $(-g, -f) = (-2, 3)$

వ్యాసార్థం $r = \sqrt{g^2 + f^2 - c} = \sqrt{4+9} = \sqrt{13}$

5. **ఇచ్చిన వృత్తాలలోని ప్రతి వృత్తానికి పరామితీయ సమీకరణాలను కనుక్కోండి.**

1) $x^2 + y^2 = 3$ **2)** $x^2 + y^2 - 4x + 6y - 12 = 0$

సాధన :

1) $x^2 + y^2 = \left(\sqrt{3}\right)^2$

ఇక్కడ $(h, K) = (0, 0)$ వ్యాసార్థం $r = \sqrt{3}$

$\therefore$ పరామితీయ సమీకరణాలు

$x = h + r\cos\theta \Rightarrow x = 0 + \sqrt{3}\cos\theta \Rightarrow x = \sqrt{3}\cos\theta$

$y = K + r\sin\theta \Rightarrow y = 0 + \sqrt{3}\sin\theta \Rightarrow y = \sqrt{3}\sin\theta$

2) $x^2 + y^2 - 4x + 6y - 12 = 0$ నుండి

$2g = -4 \Rightarrow g = -2;\ 2f = 6 \Rightarrow f = 3;\ c = -12$

$\therefore$ కేంద్రం $(h, K) = (-g, -f) = (2, -3)$

వ్యాసార్థం $r = \sqrt{4+9+12} = \sqrt{25} = 5$

$\therefore$ పరామితీయ సమీకరణాలు $x = h + r\cos\theta;\ y = K + r\sin\theta$

$x = 2 + 5\cos\theta;\ y = -3 + 5\sin\theta$

III. దీర్ఘసమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

1. $(1,-2)$ **మరియు** $(3,-4)$ **బిందువుల గుండా పోతూ** $X-$**అక్షాన్ని స్పృశించే వృత్త సమీకరణం కనుక్కోండి.**

సాధన :

కావలసిన వృత్తాన్ని $s = x^2 + y^2 + 2gx + 2fy + c = 0$ ...(1)

అనుకొనిన వృత్తం $X-$అక్షాన్ని స్పృశిస్తే $g^2 = c$ అగును.

సూచన: $X-$అక్షాన్ని స్పృశిస్తే $g^2 = c$ మరియు $Y-$అక్షాన్ని స్పృశిస్తే $f^2 = c$ రెండు అక్షాలను స్పృశిస్తే $g^2 = f^2 = c$ అగును.

$g^2 = c$ మరియు వృత్తం (1)

$(1,-2)$ గుండా పోవును కావున $1 + 4 + 2g(1) + 2f(-2) + c = 0$

$\therefore 2g - 4f + c = -5$ ...(3), ఇదే విధంగా వృత్తం (1)

$(3,4)$ గుండా పోతే $9 + 16 + 6g - 8f + c = 0$

$\therefore 6g - 8f + c = -25$ ... (4)

(3), (4) ల నుండి

$$\begin{array}{l} 2g - 4f + c = -5 \\ 6g - 8f + c = -25 \\ -\quad +\quad -\quad + \\ \hline -4g + 4f = 20 \Rightarrow g - f + 5 = 0 \end{array} \quad \ldots (5)$$

(2), (3)ల నుండి

$$\begin{array}{l} g^2 - c = 0 \\ 2g - 4f + c = -5 \\ \hline g^2 + 2g - 4f = -5 \end{array} \quad \ldots(6)$$

(5), (6)ల నుండి

$$\begin{array}{l} 4g - 4f + 20 = 0 \\ g^2 + 2g - 4f + 5 = 0 \\ -\quad -\quad +\quad - \\ \hline -g^2 + 2g = -15 \end{array}$$

$\therefore g^2 - 2g - 15 = 0 \Rightarrow g = -3, 5$

(5) నుండి $g - f + 5 = 0$

1) $g = -3$ అయితే $f = 2$

2) $g = 5$ అయితే $f = 10$

3) $c = g^2 \Rightarrow c = 9\ (or)\ 25$

$\therefore$ కావలసిన వృత్తం (1) నుండి

1) $x^2 + y^2 - 6x + 4y + 9 = 0$ మరియు

2) $x^2 + y^2 + 10x + 20y + 25 = 0$ అగును.

2. $(1,0),(0,-6)$ **మరియు** $(3,4)$ **బిందువుల గుండా పోయే వృత్త సమీకరణం కనుగొనుము.**

సాధన :

కావలసిన వృత్తాన్ని $s = x^2 + y^2 + 2gx + 2fg + c = 0$ .. (1)

అనుకొనిన ఇది $(1,0)(0,-6)$ మరియు $(3,4)$ల గుండా పోవుట వలన క్రింది సమీకరణాలు వచ్చును.

$1 + 0 + 2g + c = 0 \Rightarrow 2g + c = -1$ ... (2)

$0 + 36 + 12f + c = 0 \Rightarrow -12f + c = -36$ ... (3)

$9 + 16 + 6g + 8f + c = 0 \Rightarrow 6g + 8f + c = -25$ .. (4)

(2), (3) ల నుండి

$$\begin{array}{r} 2g + c = -1 \\ -12f + c = -36 \\ + \quad - \quad + \\ \hline 2g + 12f = 35 \end{array} \Rightarrow 2g + 12f = 35 \quad .. (5)$$

(3), (4) ల నుండి

$$\begin{array}{r} -12f + c = -36 \\ 6g + 8f + c = -25 \\ - \quad - \quad - \quad + \\ \hline -6g - 20f = -11 \end{array}$$

$$\therefore 6g + 20f = 11 \qquad .. \ (6)$$

$$2g + 12f = 35 \Rightarrow 6g + 36f = 105$$

(5), (6) ల నుండి

$$\begin{array}{l} 6g + 20f = 11 \\ 6g + 36f = 105 \\ - \quad - \qquad - \\ \hline -16f = -97 \Rightarrow f = \dfrac{94}{16} = \dfrac{47}{8} = f \end{array}$$

(5) నుండి

$$2g + 12\left(\frac{47}{8}\right) = 35 \Rightarrow 2g + \frac{141}{2} = 35$$

$$\therefore 2g = 35 - \frac{141}{2} = \frac{-71}{2} \Rightarrow g = \frac{-71}{4}$$

(2) నుండి $2g + c = -1$

$$2\left(\frac{-71}{4}\right) + c = -1 \Rightarrow c = -1 + \frac{71}{2} = \frac{69}{2}$$

g, f, c లను (1)లో వ్రాయగా

కావలసిన సమీకరణం: $x^2 + y^2 + 2\left(\frac{-71}{4}\right)x + 2\left(\frac{47}{8}\right)y + \frac{69}{2} = 0$

$$\Rightarrow x^2 + y^2 - \frac{71}{2}x + \frac{47}{4}y + \frac{69}{2} = 0$$

లేదా $4\left(x^2 + y^2\right) - 142x + 47y + 138 = 0$

3. $(0,0), (0,2), (2,0)$ **గుండా పోయే వృత్త సమీకరణం కనుక్కోండి.**

సాధన :

కావలసిన వృత్తాన్ని $s = x^2 + y^2 + 2gx + 2fy + c = 0 \qquad .. \ (1)$

అనుకొనిన ఇది $(0,0)$ గుండా పోతే $c = 0$ అగును $\qquad .. \ (2)$

మరియు వృత్తం (1) $(0,2),(2,0)$ ల గుండా పోతే

$4+4f+c=0 \Rightarrow 4+4f=0 \qquad \because c=0$ కావున

$\therefore 4f=-4 \Rightarrow f=-1$

వృత్తం (1) $(2,0)$ గుండా పోతే $4+4g+c=0$

$4+4g=0,\ -c=0$ కావున

$\therefore g=-1$ అగును.

g,f,c లను (1)లో వ్రాయగా

$x^2+y^2-2x-2y=0$

4. $(-1,2),(-2,1)$ బిందువుల గుండా పోతూ Y – అక్షాన్ని స్పృశించే వృత్తం సమీకరణం కనుక్కోండి.

సాధన : కావలసిన వృత్తాన్ని $s=x^2+y^2+2gx+2fy+c=0 \cdots$ (1)

అనుకొనిన ఇది $(-1,2)$ మరియు $(-2,1)$ ల గుండా పోతే

$1+4-2g+4f+c=0$

$-2g+4f+c=-5 \qquad ..$ (2)

$4+1-4g+2f+c=0$

$\therefore -4g+2f+c=-5 \qquad ..$ (3)

(2), (3)ల నుండి

$$\begin{array}{l} -2g+4f+c=-5 \\ -4g+2f+c=-5 \\ +\quad -\quad -\quad + \\ \hline 2g+2f=0 \Rightarrow g+f=0 \end{array} \qquad .. \ (4)$$

కాని వృత్తం(1) Y – అక్షాన్ని స్పృశిస్తే $f^2=c$ అగును. .. (5)

(2), (5)ల నుండి $-2g+4f+c=-5$

$f^2-c=0$

$-2g+4f+f^2=-5 \qquad ..$ (6)

(4), (6) ల నుండి

$$2g + 2f = 0$$
$$-2g + 4f + f^2 = -5$$

$f^2 + 6f + 5 = 0 \Rightarrow f = -1$ మరియు $f = -5$

$g + f = 0$ నుండి $g = -f$ కావున

$g = -(-1) = 1$ మరియు $g = -(-5) = 5$ అగును.

$\because f^2 = c$ మరియు $c = (-1)^2 = 1$ లేదా $c = (-5)^2 = 25$ అగును.

$\therefore g = 1, f = -1, c = 1$ అయితే వృత్తం సమీకరణం.

1) $x^2 + y^2 + 2x - 2y + 1 = 0$ మరియు

$g = 5, f = -5, c = 25$ అయితే వృత్తం సమీకరణం.

2) $x^2 + y^2 + 10x - 10y + 25 = 0$ అగును.

5. $(1,0),(-1,0)$ **మరియు** $(0,1)$ **బిందువుల గుండా పోవు వృత్త సమీకరణం కనుక్కోండి.**

సాధన : వృత్తాన్ని $s = x^2 + y^2 + 2gx + 2fy + c = 0$ ... (1)

ఇది $(1,0),(-1,0)$ మరియు $(0,1)$ ల గుండా పోతే

$1 + 2g + c = 0 \Rightarrow 2g + c = -1$ ... (2)

$1 - 2g + c = 0 \Rightarrow -2g + c = -1$ ... (3)

$1 + 0 + 2f + c = 0 \Rightarrow 2f + c = -1$ ... (4)

(2), (3) లనుండి

$$2g + c = -1$$
$$-2g + c = -1$$
$$+ \quad - \quad +$$

$\Rightarrow 4g = 0$

$g = 0$

(2) నుండి $2g + c = -1 \Rightarrow c = -1$

(4) నుండి $2f + c = -1 \Rightarrow 2f = 0 \Rightarrow f = 0$

$\therefore g = 0,\ f = 0,\ c = -1$ లను (1)లో వ్రాయగా

కావలసిన వృత్తం $x^2 + y^2 - 1 = 0$ లేదా $x^2 + y^2 = 1$ అగును.

12

శాంకవ ఛేదములు

మనము క్యారెట్‌ను కోస్తున్నప్పుడు దాని అంచులు వివిధ రకాల ఆకారాలలో ఉన్నట్లు గమనిస్తాం.

క్యారెట్‌ను మూడు విధాలుగా కోయడం (ఖండించడం) వలన వాటికి 3 రకాల ఆకారాలు ఏర్పడుతాయి. విశ్లేషణాత్మకంగా అవి :

i) పటం 12.1లో చూపిన విధంగా క్యారెట్‌ను భూమికి సమాంతరంగా ఉండేటట్లు ఖండించడం జరిగింది.



పటం 12.1 పటం 12.2 పటం 12.3

ii) పటం 12.2లో చూపిన విధంగా క్యారెట్‌ను ఏటవాలుగా ఖండించడం జరిగింది. ఇది భూమి ద్వారా పోవడం లేదు.

iii) పటం 12.3లో చూపిన విధంగా క్యారెట్‌ను ఏటవాలుగా ఖండించడం జరిగింది. అది భూమి ద్వారా పోతుంది.

వివిధ పద్ధతుల్లో కోసిన ముక్కలు (క్యారెట్ ముక్కలు) వివిధ "ఆకార రూపాలు" కలిగి ఉన్నవి.

సందర్భం 1 నుండి క్యారెట్ ముక్క వృత్తాన్ని సూచిస్తుంది. దీన్ని గురించి ముందు పాఠ్యభాగంనందు చదువుకొని ఉన్నారు.

సందర్భం 2 మరియు సందర్భం 3ల ద్వారా కోసిన ముక్కలు వేర్వేరు జ్యామితీయ వక్రాలను సూచిస్తున్నాయి. మనము వీటి గురించి ఈ పాఠ్యభాగమునందు చదువుకొంటాము.

లక్ష్యాలు :

ఈ పాఠ్యభాగమును చదివిన తర్వాత మీరు గమనించే విషయాలు

- వృత్తం, పరావలయం, దీర్ఘవృత్తంలను శాంకవ ఛేదాలుగా గుర్తిస్తారు.
- పరావలయం, దీర్ఘవృత్తాలను ప్రత్యేక బిందు పథాలుగా గుర్తిస్తారు.
- శాంకవాలలో ఉత్కేంద్రత భావము, నియత రేఖ, నాభులు, శీర్షాలను గుర్తించటము
- పరావలయం, దీర్ఘవృత్త సమీకరణాలను ప్రామాణిక రూపంలో గుర్తించటము
- నాభి, నియత రేఖ ఇచ్చినపుడు పరావలయ సమీకరణాన్ని కనుగొనుట

ముఖ్యాంశాలు :

1. శాంకవం నిర్వచనం : ఒక సమతలంపై చలించే బిందువు దూరాలు ఒక స్థిర బిందువు నుంచి, ఒక స్థిర సరళరేఖ నుంచి స్థిర నిష్పత్తి లో ఉంటే ఆ బిందుపథాన్ని ఒక శాంకవ ఛేదంగా నిర్వచిస్తాం.
2. స్థిరబిందువును నాభి అంటాము.
3. స్థిర సరళ రేఖను నియత రేఖ అంటాము.
4. స్థిర నిష్పత్తి 'e' ని ఉత్కేంద్రత అంటాము.
5. నియత రేఖకు లంబంగా ఉంటూ నాభి గుండా పోయే రేఖను అక్షరేఖ అంటాము.
6. నాభి గుండా పోయే $y-$నిరూపకాన్ని నాభిలంబం అంటాం.
7. ప్రామాణిక రూపంలో దీర్ఘవృత్త సమీకరణం $\frac{x^2}{a^2}+\frac{y^2}{b^2}=1$
8. దీర్ఘాక్షం $=2a$
9. హ్రస్వాక్షం $=2b$
10. నియత రేఖాసమీకరణం $x=\pm\frac{a}{c}$
11. నాభులు $(\pm ae, 0)$
12. ఉత్కేంద్రత $e^2=1-\frac{b^2}{a^2}$
13. ప్రామాణిక రూపంలో పరావలయ సమీకరణం $y^2=4ax$

    (i) శీర్షం $(0, 0)$ (ii) నాభి $(a, 0)$

    (iii) పరావలయం అక్షము $y=0$

    (iv) పరావలయ నియత రేఖా సమీకరణం $x+a=0$

    (v) నాభిలంబం $=4a$

I. దీర్ఘసమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

1. కేంద్రము (0,0) గా, నాభిలంబం 5 మరియు ఉత్కేంద్రత $\frac{2}{3}$ గా గల దీర్ఘవృత్త సమీకరణమును కనుగొనండి.

సాధన : నాభిలంబం $\frac{2b^2}{a} = 5$ ...(1)

ఉత్కేంద్రత $e = \frac{2}{3}$ ...(2)

కానీ $e = \frac{\sqrt{a^2 - b^2}}{a}$

$$\frac{2}{3} = \frac{\sqrt{a^2 - b^2}}{a}$$

ఇరువైపుల వర్గం చేయగా

$$\frac{4}{9} = \frac{a^2 - b^2}{a^2} \Rightarrow 4a^2 = 9a^2 - 9b^2$$

$$9b^2 = 5a^2 \quad ...(2)$$

(1) నుండి $2b^2 = 5a \Rightarrow b^2 = \frac{5}{2}a$ ...(3)

b^2 విలువను (2) లో ప్రతిక్షేపించగా

$$9.\frac{5}{2}.a = 5a^2$$

$$\frac{9}{2} = a \Rightarrow a^2 = \frac{81}{4}$$

$b^2 = \frac{5}{2}a$ కావున

$$b^2 = \frac{5}{2} \times \frac{9}{2} = \frac{45}{4}$$

$\therefore (0,0)$ కేంద్రంగా ఉన్న దీర్ఘవృత్త సమీకరణం

$\frac{(x-0)^2}{a^2} + \frac{(y-0)^2}{b^2} = 1$ రూపంలో ఉండును.

$$\frac{x^2}{\frac{81}{4}}+\frac{y^2}{\frac{45}{4}}=1$$

$$\frac{4x^2}{81}+\frac{4b^2}{45}=1$$

$$20x^2+36y^2=405$$

$\therefore$ కావలసిన దీర్ఘవృత్త సమీకరణం $20x^2+36y^2=405$.

2. కేంద్రం (0,0)గా, ఉత్కేంద్రత $e=\frac{1}{3}$ మరియు నాభుల నిరూపకాలు (4,0), (−4,0)గా గల దీర్ఘ వృత్త సమీకరణంను కనుగొనుము.

సాధన : నాభుల మధ్య దూరం $= \sqrt{(4+4)^2+(0-0)^2}$

$=\sqrt{64}$

$= 8$

$\therefore$ దత్తాంశ ప్రకారం నాభుల మధ్య దూరం $2ae=8$

కానీ $e=\frac{1}{3}$ కావున

$$2a.\frac{1}{3}=8 \Rightarrow 2a=24 \Rightarrow a=12$$

$b^2=a^2\left(1-e^2\right)$ కావున

$$b^2=144\left(1-\frac{1}{9}\right)$$

$$b^2=144\times\frac{8}{9}=\frac{1152}{9}$$

కావలసిన దీర్ఘవృత్త సమీకరణం $\frac{(x-0)^2}{a^2}+\frac{(y-0)^2}{b^2}=1$

$$\frac{x^2}{144}+\frac{b^2}{\frac{1152}{9}}=1$$

$$\frac{x^2}{144}+\frac{9y^2}{1152}=1$$

$$8x^2+9y^2=1152$$

3. నాభిలంబం పొడవు, హ్రస్వాక్షం పొడవులో సగం ఉండే దీర్ఘవృత్తం (ప్రామాణిక రూపంలో) ఉత్కేంద్రత కనుక్కోండి.

సాధన : ప్రామాణిక రూపంలో దీర్ఘవృత్త సమీకరణం

$$\frac{x^2}{a^2}+\frac{b^2}{b^2}=1 \quad (a>b)$$

(నాభిలంబ పొడవు) = $\frac{1}{2}$ (హ్రస్వాక్షం పొడవు)

$$\frac{2b^2}{a}=\frac{1}{2}(2b)\Rightarrow 2b=a$$

$$\therefore 4b^2=a^2\Rightarrow 4a^2\left(1-e^2\right)=a^2$$

$$1-e^2=\frac{1}{4}\Rightarrow e^2=\frac{3}{4}\Rightarrow e=\frac{\sqrt{3}}{2}$$

$\therefore$ ఉత్కేంద్రత $e=\frac{\sqrt{3}}{2}$

4. $3x^2+4y^2=12$ దీర్ఘవృత్తానికి ఉత్కేంద్రత, నాభుల నిరూపకాలు, దీర్ఘాక్షం, హ్రస్వాక్షం పొడవులను కనుగొనుము.

సాధన : $3x^2+4y^2=12$ ను ప్రామాణిక రూపంలో వ్రాయగా

$$\frac{x^2}{4}+\frac{y^2}{3}=1$$

దీనికి $\frac{x^2}{a^2}+\frac{y^2}{b^2}=1$ తో పోల్చగా

$a^2=4$ మరియు $b^2=3$

i) $e^2=1-\frac{b^2}{a^2}=1-\frac{3}{4}=\frac{1}{4}\Rightarrow e=\frac{1}{2}$

ii) నాభుల నిరూపకాలు = $(\pm ae,0)$

$$=\left(\pm 2\times\frac{1}{2},0\right)$$

$$=(\pm 1,0)$$

$\therefore$ నాభుల నిరూపకాలు $(1,0)$ మరియు $(-1,0)$

$iii)$ దీర్ఘాక్షము పొడవు = $2a = 2\times 2 = 4$ మరియు

హ్రస్వాక్షం పొడవు = $2b = 2\times\sqrt{3} = 2\sqrt{3}$

5. నియతరేఖ $x-y-3=0$ గాను, $e=\frac{1}{2}$, ఒక నాభి (1,-1) వద్ద గల దీర్ఘవృత్త సమీకరణం కనుక్కోండి.

సాధన : నిర్వచనం ప్రకారం, దీర్ఘవృత్తంపై $p(h,k)$ ఏదేని బిందువు అనుకొనుము.

$$\frac{sp}{pm} = e \Rightarrow sp = epm$$

$$\Rightarrow sp^2 = e^2 pm^2$$

$$(h-1)^2 + (k+1)^2 = \frac{1}{4}\left[\frac{h-k-3}{\sqrt{1+1}}\right]^2$$

$$7\left(h^2+k^2\right) + 2hk - 10h + 10k + 7 = 0$$

p వద్ద బిందుపథ సమీకరణం

$$7\left(x^2+y^2\right) + 2xy - 10x + 10y + 7 = 0$$

6. $2x+y-1=0$ నియతరేఖగా, నాభి మూలబిందువుగా గల పరావలయ సమీకణం కనుక్కోండి.

సాధన : నిర్వచనం ప్రకారం $\frac{sp}{pm} = 1$ అయితే అది పరావలయం అవుతుంది

$$sp = pm$$

$s=(0,0)$, $p=(x,y)$ M అనేది పరావలయంపై బిందువు p నుండి నియత రేఖకు గల లంబదూరం

$$(x-0)^2 + (y-0)^2 = \left(\frac{2x+y-1}{\sqrt{2^2+1^2}}\right)^2$$

$$x^2+y^2 = \frac{(2x+y-1)^2}{5}$$

$$5x^2+5y^2 = 4x^2+y^2+1+4xy-2y-4x$$

$\therefore$ కావలసిన పరావలయ సమీకరణం

$$x^2+4y^2-4xy+4x+2y-1=0.$$

7. నాభి (2,3), నియతరేఖ $x-4y+3=0$ గా గల పరావలయ సమీకరణం కనుక్కోండి.

సాధన : $\frac{SP}{PM}=1$

$$SP=PM \Rightarrow SP^2=PM^2$$

$$(x-2)^2+(y-3)^2=\left[\frac{x-4y+3}{\sqrt{1^2+4^2}}\right]^2$$

$$x^2+4-4x+y^2+9-6y=\frac{(x-4y+3)^2}{17}$$

$$x^2+y^2-4x-6y+13=\frac{(x-4y+3)^2}{17}$$

$$17x^2+17y^2-68x-102y+221=x^2+16y^2+9-8xy-24y+6x$$

$$16x^2+y^2+8xy-74x-78y+212=0$$

8. నియతరేఖ $\frac{x}{a}+\frac{y}{b}=1$ మరియు నాభి (a,b) గా గల పరావలయ సమీకరణం కనుక్కోండి.

సాధన : నియతరేఖ సమీకరణం $\frac{x}{a}+\frac{y}{b}=1$

$$\Rightarrow bx+ay-ab=0$$

$$s=(a,b)$$

$$\frac{SP}{PM}=1 \Rightarrow SP=PM$$

$$\Rightarrow SP^2=PM^2$$

$$(x-a)^2+(y-b)^2=\left(\frac{bx+ay-ab}{\sqrt{b^2+a^2}}\right)^2$$

$$x^2+a^2-2ax+y^2+b^2-2by=\frac{(bx+ay-ab)^2}{a^2+b^2}$$

$$\left(a^2+b^2\right)\left[x^2+a^2-2ax+y^2+b^2-2by\right]=b^2x^2+a^2y^2+a^2b^2+2abxy-2a^2by-2ab^2x$$

$\therefore$ కావలసిన పరావలయ సమీకరణం.

9. నియతరేఖ $3x+4y=1$ మరియు నాభి (2,3) గా గల పరావలయ సమీకరణం కనుక్కోండి.

సాధన : నియతరేఖ సమీకరణం $3x+4y-1=0$

నాభి $S=(2,3)$

$\frac{SP}{PM}=1$ కావున $SP=PM \Rightarrow SP^2=PM^2$

$$(x-2)^2+(y-3)^2=\left[\frac{3x+4y-1}{\sqrt{3^2+4^2}}\right]^2$$

$$x^2+4-4x+y^2+9-6y=\frac{(3x+4y-1)^2}{25}$$

$$25x^2+100-100x+25y^2+225-150y$$

$$=9x^2+16y^2+1+24xy-8y-6x$$

$\therefore$ కావలసిన పరావలయ సమీకరణం

$$16x^2+9y^2-24xy-94x-142y+224=0$$

10. నియతరేఖ $x+y=0$, ఉత్కేంద్రత $e=\frac{1}{2}$, ఒక నాభి (0,1) వద్ద దీర్ఘవృత్త సమీకరణం కనుగొనుము.

సాధన : నియత రేఖ సమీకరణం $x+y=0$

$$e=\frac{1}{2}$$

$$S=0,1$$

$$\therefore \frac{SP}{PM}=e \Rightarrow SP=ePM$$

$$SP^2=e^2PM^2$$

$$(x-0)^2+(y-1)^2=\frac{1}{4}\left[\frac{x+y}{\sqrt{1^2+1^2}}\right]^2$$

$$x^2+y^2+1-2y=\frac{1}{4}\left[\frac{(x+y)^2}{2}\right]$$

$$8x^2+8y^2+8-16y=x^2+y^2+2xy$$

$$7x^2+7y^2-2xy-16y+8=0$$

మాడ్యూల్ -III

అనుక్రమాలు మరియు శ్రేణులు

13

అంకశ్రేఢి మరియు గుణశ్రేఢి

ఇవ్వబడిన సంఖ్యలలో ఒక సంఖ్యను మొదటి సంఖ్యగాను, ఇంకొక సంఖ్యను రెండవ సంఖ్యగాను, మరియొక సంఖ్యను మూడవ సంఖ్యగాను అలాగే నాల్గవ సంఖ్యను, ఐదవ సంఖ్యను, ... అని చెప్పగలిగిన ఇవ్వబడిన సంఖ్యలను శ్రేఢి అంటారు. చాలా విషయములలో శ్రేఢులను ఉపయోగిస్తారు.

ఈ పాఠ్యాంశములో మనము అంకశేఢి, గుణశ్రేఢి, అంకమధ్యమము, గుణమధ్యమముల గురించి తెలుసుకొందాము.

ఈ కింది ఉదాహరణలు పరిశీలిద్దాము.

(a) ఒకతను కుందేళ్ళ సంఖ్య ఎలా పెరుగుతుందో తెలుసు కోవాలనే ఉత్సాహముతో అప్పుడే పుట్టిన రెండు కుందేళ్ళను తెచ్చి పెంచుతున్నాడు. కుందేళ్ళు పుట్టిన రెండు మాసములకు ప్రత్యుత్పత్తి చేయడం మొదలు పెట్టి ఆ తరువాత ప్రతి నెల ఒక జత కుందేళ్ళకు పుట్టుకను యిస్తాయి. మొదటి నెల మరియు రెండవ నెల ఒక జత కుందేళ్ళు ఉంటాయి. మూడవ నెల 2 జతలు, 4వ నెల 3 జతలు ఆ విధముగా వృద్ధి చెందుతాయి. పై విషయమును ఇలా వ్రాయవచ్చును.

1, 1, 2, 3, 5, 8, 13, ...

(b) అనంత ఆవర్త దశాంశ సంఖ్య 0.3333 ... ను $0.\overline{3}$ గా వ్రాస్తాము. దీనిని ఒక అకరణీయ సంఖ్యగా వ్రాయవచ్చును.

(c) ఒకతను మొదటి రోజున రూ॥లు 10/– సంపాదించినాడు. రెండవ రోజున రూ॥లు 30/–, మూడవ రోజున రూ॥లు 50/–, ... సంపాదించినాడు. అతని యొక్క సంపాదన ఈ విధముగ నున్నది.

రూ॥ 10/–, రూ॥ 30/–, రూ॥ 50/– ....

ఇప్పుడు మనము 10వ రోజున అతని సంపాదన ఎంత అన్నది కనుగొనవచ్చును.

(d) ఈ క్రింది శ్రేఢులను పరిశీలించండి

(i) 2, 4, 8, 16, ...

(ii) $\frac{1}{9}, -\frac{1}{27}, \frac{1}{81}, -\frac{1}{243}, ...$

(iii) 0.01, 0.0001, 0.000001, ...

ప్రతి శ్రేఢిలోను, మొదటి పదము తప్ప, ప్రతి పదము ఒక నిర్ధిష్ట క్రమంలో వచ్చుటను పరిశీలించవచ్చు.

లక్ష్యాలు

1. శ్రేణుల నిర్వచనం.
2. అంకశ్రేణి, సామాన్య బేధం లేదా పదాంతరం, సామాన్యపదం లేక n వ పదము.
3. a, d, n మరియు t_n లలో మూడు విషయములు తెలిసిన నాల్గవ దానిని కనుగొనుట.
4. అంకశ్రేణిలోని ఏవైనా రెండు పదములు తెలిసిన ఆ $A.P$ యొక్క పదాంతరం గాని, ఏదైనా పదమును గాని తెలుసుకొనుట.
5. $A.P$ లోని మొదటి n పదముల మొత్తమును తెలుసుకొనుట.
6. ఇచ్చిన రెండు సంఖ్యల మధ్య అంక మధ్యమములను కూర్చుట.
7. గుణశ్రేణిలో a, r, n మరియు t_n లలో మూడింటి విలువలు తెలిసినపుడు నాల్గవ దాని విలువ కనుగొనుట.
8. $G.P$ లో మొదటి n పదముల మొత్తమును కనుగొనుట.

ముఖ్యాంశాలు :

1. అంకశ్రేణిలో సామాన్య పదం $t_n = a + (n-1)d$ అయితే ఆ శ్రేణి $a, a+d, a+2d, a+3d...$
2. అంకశ్రేణిలో మొదటి n పదాల మొత్తం S_n అయితే

   $S_n = \frac{n}{2}\left[2a + (n-1)d\right]$ ఆ శ్రేణి $a, a+d, a+2d....$

   $= \frac{n}{2}[a + l],\ l = a + (n-1)d$
3. ఒక శ్రేఢిలో రెండు వరుస పదాల బేధం స్థిరము అయితే ఆ శ్రేఢిని అంకశ్రేఢి అంటాము.

   $t_n = S_n - S_{n-1}$
4. $1 + 2 + 3 + ... + n = \frac{n(n+1)}{2}$
5. a, b ల అంక మధ్యమము $\frac{a+b}{2}$
6. ఒక శ్రేఢిలో రెండు వరుస పదాల నిష్పత్తి స్థిరము అయితే ఆ శ్రేఢిని గుణశ్రేఢి అంటాము.
7. గుణ శ్రేఢిలో n వ పదము $a, ar, ar^2.....ar^{n-1}$

8. $a, ar, ar^2 .....ar^{n-1}$ గుణ శ్రేఢిలో మొదటి n పదాల మొత్తం

$$S_n = a\left(\frac{r^n - 1}{r - 1}\right) for \ |r| > 1$$

$$= a\left(\frac{1 - r^n}{1 - r}\right) for \ |r| < 1$$

9. అనంత గుణ శ్రేఢి మొత్తం $S_\alpha = \frac{a}{1-r} for |r| < 1$

10. a, b ల గుణ మధ్యమము $\sqrt{ab}$

11. a, b ల మధ్య ఉన్న అంకమధ్యమము A, గుణ మాధ్యమము G కన్నా ఎక్కువ $A > G$.

I. అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు (1 మార్కు)

1. అంకశ్రేఢి n వ పదానికి సూత్రాన్ని వ్రాయండి.

సాధన: $t_n = a + (n-1)d$

2. $3, 4, 5....$ అంకశ్రేఢిలో పదాంతరం ఎంత?

సాధన: పదాంతరం $d = 4 - 3$ లేదా $5 - 4$

$d = 1$

II. స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

1. $1, 3, 5, 7.....$ అంకశ్రేణిలో n వ పదం వ్రాయండి.

సాధన: $a = 1;\ d = 3 - 1 = 2$

$t_n = a + (n-1)d = 1 + (n-1)2 = 1 + 2n - 2$

$t_n = 2n - 1$

2. $3, 5, 7, 9.....$ అంకశ్రేఢిలో ఉంటే n వ పదం కనుగొనండి.

సాధన: $a = 3;\ d = 5 - 3 = 2$

$t_n = a + (n-1)d$

$= 3 + (n-1)2$

$= 3 + 2n - 2$

$t_n = 2n + 1$

3. $t_n = 2n + 1$ **అయితే అంకశ్రేఢిని కనుగొనండి.**

సాధన: $n = 1, 2, 3.....$ లను ప్రతిక్షేపించగా

$t_1 = 2.1 + 1 = 3$

$t_2 = 2.2 + 1 = 5$

$t_3 = 2.3 + 1 = 7$

కావున అంకశ్రేఢి $3, 5, 7.....$

4. $5, 11, 17.....119$ **లు అంకశ్రేఢిలో ఉంటే** 119 **అనే పదం ఎన్నవది?**

సాధన: $a = 5;\ d = 11 - 5 = 6;\ t_n = 119$

$\therefore t_n = a + (n-1)d = 5 + (n-1)6$

$119 = 5 + 6n - 6$

$119 = 6n - 1$

$6n = 120 \Rightarrow n = 20$

$\therefore n = 20$

5. $2, 4, 6....$ **అంకశ్రేఢిలో ఉంటే 10వ పదంను కనుగొనండి.**

సాధన: $a = 2;\ \ d = 4 - 2 = 2;\ n = 10$

$t_n = 1 + (n-1)d$

$t_n = 2 + (10-1)2$

$t_n = 2 + 20 - 2$

$t_n = 20$

$\therefore$ కావున అంకశ్రేఢిలో 10వ పదం 20

6. $8, 11, 14, 17....15$ **పదాల వరకు అంకశ్రేఢి మొత్తాన్ని కనుగొనండి.**

సాధన: $a = 8,\ d = 3$

$n = 15$

$S_n = \frac{n}{2}\left[2a + (n-1)d\right]$

$= \frac{15}{2}\left[16 + (15-1)3\right]$

$= \frac{15}{2}[58]$

$= 435$

7. $8, 3, -2, -7, -12.....n$ **పదాల వరకు అంకశ్రేఢి మొత్తాన్ని కనుగొనండి.**

సాధన: $a = 8,\ d = -5$

$S_n = \frac{n}{2}\left[2a + (n-1)d\right]$

$= \frac{n}{2}\left[2.8 + (n-1)(-5)\right]$

$= \frac{n}{2}[16 - 5n + 5]$

$S_n = \frac{n}{2}[21 - 5n]$

8. $4, 8, 16....$ **గుణ శ్రేఢిలో 6వ పదము కనుగొనండి.**

సాధన: మొదటి పదం $a = 4$

సామాన్య నిష్పత్తి $r = 8 \div 4 = 2;\ n = 6$

$t_n = ar^{n-1}$

$t_6 = 4(2)^{6-1} = 4 \times 2^5 = 4 \times 32$

$t_6 = 128$

గుణశ్రేఢిలో 6వ పదం 18

9. **గుణశ్రేఢిలో మొదటిపదం మరియు సామాన్య నిష్పత్తి వరుసగా 3 మరియు** $\frac{-1}{2}$ **అయితే మొదటి 5**

పదాలను వ్రాయండి.

సాధన: $a = 3;\ r = \frac{-1}{2}$

గుణశ్రేఢిలో మొదటి 5 పదాలు

a, ar, ar^2, ar^3, ar^4

కావున $a = 3$

$ar = 3 \times \frac{-1}{2} = \frac{-3}{2}$

$ar^2 = 3 \times \left(\frac{-1}{2}\right)^2 = \frac{3}{4}$

$ar^3 = 3 \times \left(\frac{-1}{2}\right)^3 = \frac{-3}{8}$

$ar^4 = 3 \times \left(\frac{-1}{2}\right)^4 = \frac{-3}{16}$

$\therefore 3, \frac{-3}{2}, \frac{3}{4}, \frac{-3}{8}, \frac{3}{16}$

10. $6, 12, 24....$ **(10 పదాల వరకు) గుణశ్రేఢిలోని పదాల మొత్తంను కనుగొనుము.**

సాధన: ఇక్కడ మొదటి పదము $a = 6;\ n = 10$

సామాన్య నిష్పత్తి $(r) = \frac{12}{6} = 2$

n పదాల మొత్తం $S_n = \frac{a\left(r^n - 1\right)}{r - 1} (r > 1)$

$S_n = \frac{6\left(2^{10} - 1\right)}{2 - 1}$

$S_n = 6(1024 - 1) = 6138$

11. $1, -\frac{1}{2}, \frac{1}{4}, \frac{-1}{8}, \frac{1}{16}....$ **(20 పదాల వరకు) గుణశ్రేఢిలోని పదాల మొత్తంను కనుగొనుము.**

సాధన: ఇక్కడ మొదటి పదము $a = 1$

సామాన్య నిష్పత్తి $r = \frac{\frac{-1}{2}}{1} = \frac{-1}{2}$

$n = 20$

పదాల మొత్తం $S_n = \frac{a\left(1 - r^n\right)}{1 - r} (r < 1)$

$$S_n = \frac{1\left(1 - \left(\frac{-1}{2}\right)^{20}\right)}{1 + \frac{1}{2}} = \frac{2}{3}\left(1 - \frac{1}{2^{20}}\right)$$

12. $8, 16, 32, 64.....$ **గుణశ్రేణిలో ఉంటే, ఎన్ని పదాల మొత్తము 8184 అగును?**

సాధన: మొదటి పదం $a = 8$; సామాన్య నిష్పత్తి $r = \frac{16}{8} = 2$

పదాల మొత్తము $S_n = 8184$

$$S_n = \frac{a\left(r^n - 1\right)}{r - 1}$$

$$8184 = \frac{8\left(2^n - 1\right)}{2 - 1} = 8\left(2^n - 1\right)$$

$\Rightarrow 2^n - 1 = 1023$

$2^n = 1024 = 2^{10}$

$\Rightarrow n = 10 \cdot$

13. $1+\frac{1}{3}+\frac{1}{9}+\frac{1}{27}+...+\propto$ **అనంత గుణశ్రేఢి మొత్తంను కనుగొనము.**

సాధన: $a=1$, సామాన్య నిష్పత్తి $r=\frac{\frac{1}{3}}{1}=\frac{1}{3}r<1$

$$S_\alpha=\frac{a}{1-r}=\frac{1}{1-\frac{1}{3}}=\frac{2}{3}$$

14. $\frac{1}{3},\frac{-2}{9},\frac{4}{27},\frac{-8}{81}.....$ **అనంత గుణశ్రేఢి మొత్తంను కనుగొనుము.**

సాధన: $a=\frac{1}{3}$ మరియు $r=\frac{\frac{-2}{9}}{\frac{1}{3}}=\frac{-2}{3}r<1$

$$S_\alpha=\frac{a}{1-r}=\frac{\frac{1}{3}}{1+\frac{2}{3}}=\frac{1}{5}$$

III. దీర్ఘ సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

1. అంకశ్రేణిలో 10వ పదం −15 మరియు 31వ పదం −57 అయితే 15వ పదంను కనుగొనండి.

సాధన: మొదటి పదం 'a'

పదాంతరం 'd'గా గల అంకశ్రేఢి

సూత్రం $t_n=a+(n-1)d$

కావున $t_{10}=a+(10-1)d=a+9d$

$t_{31}=a+(31-1)d=a+30d$

$\therefore$ దత్తాంశ ప్రకారము

$a+9d=-15 \quad ... \ (1)$

$a+30d=-57 \ldots$ (2)

(1), (2) లను సాధించగా

సమీకరణం (2) నుండి (1)ని తీసివేయగా

$21d=-42$

$d=-2$

(1) నుండి

$a+9(-2)=-15$

$a-18=-15$

$a=3$

కావున $t_{15}=a+(15-1)d$

$t_{15}=3+14(-2)$

$t_{15}=-25$

2. అంకశ్రేణిలో పదాంతరం 3 మరియు 15వ పదం 37 అయితే మొదటి పదమును కనుగొనండి.

సాధన: ఇక్కడ $d=3$

$t_{15}=37$ మరియు $n=15$

మొదటి పదం 'a' అనుకొనము.

$t_n=a+(n-1)d$

$37=a+(15-1)3$

$37=a+42$

$a=-5$

$\therefore$ కావున అంకశ్రేఢిలో మొదటి పదం -5.

3. $a+b+c\neq 0$ మరియు $\frac{a}{b+c},\frac{b}{c+a},\frac{c}{a+b}$ అంకశ్రేఢిలో ఉంటే $\frac{1}{b+c},\frac{1}{c+a},\frac{1}{a+b}$లు కూడా అంకశ్రేఢిలో ఉంటాయని చూపండి.

సాధన: $\frac{a}{b+c}, \frac{b}{c+a}, \frac{c}{a+b}$ లు $A.P$ లో ఉన్నాయి.

కావున $\frac{b}{c+a} - \frac{a}{b+c} = \frac{c}{a+b} - \frac{b}{c+a}$

లేదా $\left(\frac{b}{c+a}+1\right) - \left(\frac{a}{b+c}+1\right) = \left(\frac{c}{a+b}+1\right) - \left(\frac{b}{c+a}+1\right)$

లేదా $\frac{a+b+c}{c+a} - \frac{a+b+c}{b+c} = \frac{a+b+c}{a+b} - \frac{a+b+c}{a+c}$

లేదా $\frac{1}{c+a} - \frac{1}{b+c} = \frac{1}{a+b} - \frac{1}{c+a} (a+b+c \neq 0)$

లేదా $\frac{1}{b+c}, \frac{1}{c+a}, \frac{1}{a+b}$ లు $A.P$ లో ఉండును.

4. $2\frac{1}{2}, 4, 5\frac{1}{2} .....31$ **లు అంకశ్రేఢిలో ఉంటే 31 అనేది ఎన్నవ పదము మరియు 10వ పదంను కనుగొనము.**

సాధన: $a = \frac{5}{2}; d = \frac{4}{1} - \frac{5}{2} = \frac{3}{2}$

$t_n = 31$

$\therefore t_n = a + (n-1)d$

$31 = \frac{5}{2} + (n-1)\frac{3}{2}$

$31 = \frac{5}{2} + \frac{3}{2}n - \frac{3}{2}$

$31 = 1 + \frac{3}{2}n$

$\frac{3}{2}n = 30$

$n = 20$

$\therefore$ అంకశ్రేణిలో 31 అనేది 20వ పదం.

ii) 10వ పదం :

$$t_{10} = \frac{5}{2} + (10-1)\frac{3}{2}$$

$$t_{10} = \frac{5}{2} + 9.\frac{3}{2}$$

$$t_{10} = \frac{32}{2}$$

$$t_{10} = 16$$

$\therefore$ 10వ పదం 16 అవుతుంది.

5. $7, 4, 1, -2.....$ **అంకశ్రేఢిలో ఉంటే −292 అనేది అంకశ్రేఢిలో ఉందా?**

సాధన: $a = 7;\ d = 4 - 7 = -3$

$$t_n = -292$$

$$t_n = a + (n-1)d$$

$$-292 = 7 + (n-1)(n-3)$$

$$-292 = 7 - 3n + 3$$

$$-3n = -302$$

$$n = \frac{302}{3} = 100\frac{2}{3}$$

$'n'$ అనేది భిన్నంక భాగం.

కావున ఇది అంకశ్రేణిలో ఉండదు. −292 పదం ఇచ్చిన అంకశ్రేఢిలో లేదు.

6. అంకశ్రేణిలో మూడు పదాలు ఉన్నాయి. చివరి మరియు మొదటి పదానికి బేధం 8 మరియు వాటి లబ్ధం 20 అయితే ఆ పదాలను కనుగొనండి.

సాధన: a, b, c లు $A.P$ లో ఉంటే

దత్తాంశ ప్రకారం $c - a = 8 \rightarrow (1)$

$ca = 20$

కావున $(c+a)^2 = (c-a)^2 + 4ac$

$(c+a)^2 = 64 + 80$

$(c+a)^2 = 144$

$c + a = 12 \rightarrow (2)$

(1), (2) లను సాధించగా

$c - a = 8$
$c + a = 12$
$2c = 20 \Rightarrow c = 10$

$\therefore c = 10$ అయితే $a = 2$

a, b, c లు $A.P$ లో ఉన్నాయి. కావున

$b - a = c - b$

$2b = a + c$

$2b = 12$

$b = 6$

$\therefore$ పదాలు 2, 6, 10

7. ఒక అంకశ్రేణిలో n వ పదం $na + b$ అయితే పదాంతరం 'a' ఉండునని రుజువు చేయుము.

సాధన: $t_n = na + b \Rightarrow t_1 = a + b$

$\Rightarrow t_2 = 2a + b$

$\Rightarrow t_3 = 3a + b$

$\Rightarrow t_n = na + b$

దత్త శ్రేఢి $a + b, 2a + b, 3a + b ... na + b$

పదాంతరం $d = 2a + b - (a + b)$

$d = a$

8. $27, 23, 19, 15.....$ **అంకశ్రేఢి మొత్తం 95 అయిన ఆ శ్రేఢిలో పదములెన్ని?**

సాధన: $a = 27;\ d = -4$ మరియు $S_n = 95$

$$S_n = \frac{n}{2}\left[2a + (n-1)d\right]$$

$$\Rightarrow \frac{n}{2}\left[54 + (n-1) - 4\right] = 95$$

$$\Rightarrow \frac{n}{2}\left[54 - 4n + 4\right] = 95$$

$$\Rightarrow 54n - 4n^2 + 4n = 190$$

$$58n - 4n^2 - 190 = 0$$

$$-2n^2 + 29n - 95 = 0$$

$$2n^2 - 29n + 95 = 0$$

$$2n^2 - 10n - 19n + 95 = 0$$

$$2n(n-5) - 19(n-5) = 0$$

$$(2n-19)(n-5) = 0$$

$n = \frac{19}{2}$ లేదా $n = 5$

$\therefore n = \frac{19}{2}$ భిన్నము కనుక కానేరదు. $\therefore n = 5$

$\therefore$ శ్రేఢిలో పదములు 5.

9. $2, 3, 5, 9, 8, 15, 11....(2n+1)$ **పదాలవరకు అంకశ్రేఢి మొత్తాన్ని కనుగొనండి.**

సాధన: మొత్తంను 's' తో సూచిస్తే

$S = 2 + 3 + 5 + 9 + 8 + 15 + 11 + ... + (2n+1)$ పదాలు.

$= \left[2 + 5 + 8 + 11 + ...(n+1)\ \text{పదాలు}\right] + \left[3 + 9 + 15 + 21 + ...n\,\text{పదాలు}\right]$

$$=\frac{n+1}{2}\left[2\times2+(n+1-1)3\right]+\frac{n}{2}\left((2\times3)+(n-1)6\right)$$

$$=\frac{n+1}{2}\left[4+3n\right]+\frac{n}{2}\left[6+6n-6\right]$$

$$=\frac{(n+1)(3n+4)}{2}+3n^2$$

$$=\frac{1}{2}\left[3n^2+7n+4+6n^2\right]$$

$$=\frac{1}{2}\left[9n^2+7n+4\right]$$

10. అంకశ్రేఢిలో మొదటి పదం 10 మరియు చివరి పదం 50 అయితే ఆ శ్రేణిలో పదాల మొత్తంను, పదాల సంఖ్యను కనుగొనండి?

సాధన: $a=10,\ l=t_n=50,\ S_n=480$

పై విలువలను ఈ క్రింద సూత్రంలో ప్రతిక్షేపించగా

$S_n=\frac{n}{2}\left[2a+(n-1)d\right]$ మరియు $t_n=a+(n-1)d$

$$480=\frac{n}{2}\left[20+(n-1)d\right] \qquad \ldots (1)$$

$$50=10(n-1)d \qquad \ldots (2)$$

$$(n-1)d=40 \qquad \ldots (3)$$

(1) నుండి

$$480=\frac{n}{2}(20+40)$$

$$60n=2\times480$$

$$n=16$$

(3) నుండి

$$d = \frac{40}{15} = \frac{8}{3}$$

$$\therefore n - 1 = 16 - 1 = 15$$

11. ఒకతను తన స్నేహితుని నుండి రూ॥లు 1740.00 అప్పుగా (వడ్డీ లేదు) తీసుకొని నెలరి వాయిదా పద్ధతిలో తిరిగి చెల్లించవలెను, అని అంగీకరించినాడు. మొదటి నెల రూ.లు 200లు తరువాత నెలల్లో ప్రతినెల రూ.10లు తగ్గిస్తూ చెల్లించిన యెడల అతనికి ఆ అప్పు ఎన్ని నెలల్లో పూర్తి అగునో కనుగొనండి.

సాధన: స్నేహితుని నుండి తీసుకొన్ని రూపాయలను S_n అనుకుంటే

$$S_n = 1740 = 00$$

మొదటి నెల ఇచ్చిన రూపాయలను 'a' అనుకుంటే

$$a = 200$$

ప్రతినెల రూ.10లు తగ్గించడము 'd'తో పోలిస్తే (పదాంతరం)

$$d = -10$$

అయితే ఆ శ్రేణి 200, 190, 180, 170, 160.....

$$S_n = \frac{n}{2}\left[2a + (n-1)d\right]$$

$$1740 = \frac{n}{2}\left[2 \times 200 + (n-1)(-10)\right]$$

$$3480 = n\left[400 - 10n + 10\right]$$

$$3480 = 410n - 10n^2$$

$$\Rightarrow 10n^2 - 410n + 3480 = 0$$

$$n^2 - 41n + 348 = 0$$

$$n^2 - 29n - 12n + 348 = 0$$

$$n(n-29) - 12(n-29) = 0$$

$$(n-29)(n-12) = 0$$

$$n = 12 \ (or) \ 29$$

అతడు స్నేహితుని నుండి తీసుకొన్న రూ.లు 12నెలలో చెల్లిస్తాడు.

12. పిల్లలు ఆడుకొనే బంగాళాదుంపల పందెంలో, n బంగాళా దుంపలలో ఒక్కొక్కటి 1మీ దూరములో సరళ రేఖలో అమర్చినారు. పందెంలో పాల్గొనే పిల్లవాడు దగ్గరగా వున్న బంగాళా దుంపకు 5మీ.ల దూరం నుండి బయలుదేరి ఒకసారి ఒక్క బంగాళా దుంపను మాత్రమే తీసుకొని బయలుదేరిన చోట వేసి మరళ ఇంకొక దుంపను తీసుకొని బయలు దేరిన చోటనే వేసి ఈ విధముగా దుంపలను తీసుకొని వచ్చినప్పుడు ఒక పిల్లవాడు తిరిగి మొత్తం దూరం 162మీ.లు అయిన ఆ పిల్లవాడు తీసుకొని వచ్చిన దుంపలు ఎన్ని?

సాధన:

ఇక్కడ సరళరేఖపై $A, B.....$ లను బంగాళా దుంపలు

అనుకుంటే A, B ల మధ్య దూరం 1మీ.

B, C ల మధ్య దూరం 1మీ.

C, D ల మధ్య దూరం 1మీ.

అయితే A అనే స్థానము నుండి 5మీ. దూరంలోనున్న P అనే బిందువు నుండి పిల్లవాడు, P నుండి బయలుదేరి A దగ్గర ఉన్న బంగాళా దుంపను తీసుకురావడానికి మొత్తం 10.మీ.

అదే విధంగా P నుండి B దగ్గర ఉన్న బంగాళాదుంప తీసుకురావడానికి మొత్తం దూరం 12 మీ.

అదేవిధంగా P నుండి C దగ్గర ఉన్న దానిని తీసుకోవడానికి మొత్తం దూరం. 14మి.

అయితే ఆ శ్రేణి 10, 12, 14.....

ఇక్కడ $a = 10;\ d = 12 - 10 = 2$

మొత్తం దూరం $S_n = 162$ మీ.

$$\therefore S_n = \frac{n}{2}\left[2a + (n-1)d\right]$$

$$162 = \frac{n}{2}\left[2 \times 10 + (n-1)2\right]$$

$$324 = n\left[20 + 2n - 2\right]$$

$$324 = n(18 + 2n)$$

$$324 = 2n^2 + 18n$$

$$2n^2 + 18n - 324 = 0$$

$n^2 + 9n - 162 = 0$

$n^2 + 18n - 9n - 162 = 0$

$n(n+18) - 9(n+18) = 0$

$(n+18)(n-9) = 0$

$\therefore n = 9$ లేదా $n = -18$ (తీసుకోదు).

పిల్లవాడు తీసుకొని వచ్చిన దుంపలు '9'.

13. ఒక శ్రేణిలో n పదముల మొత్తం $an^2 + bn$ అయిన, ఆ శ్రేణి అంకశ్రేణి అని చూపి పదాంతరమును కూడా కనుక్కోండి.

సాధన: అంకశ్రేణిలో n పదాల మొత్తం S_n అనుకుంటే

దత్తాంశ ప్రకారం $S_n = an^2 + bn$

$n = 1, 2, 3....$ ప్రతిక్షేపించిన

$S_1 = a + b$

$S_2 = 4a + 2b$

$S_3 = 9a + 3b$

$S_4 = 16a + 4b$

.....

.....

.....

$S_n = an^2 + bn$

$\therefore t_1 = S_2 - S_1 = (4a + 2b) - (a + b) = 3a + b$

$t_2 = S_3 - S_2 = (9a + 3b) - (4a + 2b) = 5a + b$

$t_3 = S_4 - S_3 = (16a + 4b) - (9a + 3b) = 7a + b$

$\therefore t_1, t_2, t_3....A.P$ లో ఉంటే $3a + b, 5a + b, 7a + b$ లు కూడా $A.P.$ లో ఉండును.

$\therefore$ పదాంతరం $d = 5a + b - 3a - b = 2a$

14. $8, 26$ **ల మధ్య 5 అంక మధ్యమములనుంచుము.**

సాధన: A_1, A_2, A_3, A_4, A_5 అంక మధ్యములు $8, 26$ మధ్య ఉండును.

కావున $8, A_1, A_2, A_3, A_4, A_5, 26$ లు $A.P$ లో ఉండును.

మొదటి పదం $a = 8,\ t_n = 26;\ n = 7$

కావున $t_n = a + (n-1)d$

$26 = 8 + (7-1)d$

$26 = 8 + 6d$

$\therefore d = 3$

$\therefore A_1 = a + d = 8 + 3 = 11$

$A_2 = a + 2d = 8 + 2 \times 3 = 14$

$A_3 = a + 3d = 8 + 3 \times 3 = 17$

$A_4 = a + 4d = 8 + 4 \times 3 = 20$

$A_5 = a + 5d = 8 + 5 \times 3 = 23$

$\therefore 8$ మరియు 26 ల మధ్య 5 అంక మాధ్యమాలు $11,\ 14, 17, 20, 23$

15. x, y, z **లు అంకశ్రేణిలో ఉంటే** $(x + 2y - z)(2y + z - x)(z + x - y) = 4xyz$ **అని నిరూపించండి.**

సాధన: x, y, z లు $A.P$ లో ఉంటే

$y - x = z - y$

$2y = x + z$

$y = \dfrac{x+z}{2}$ ... (1)

Take LHS:

$= (x + 2y - z)(2y + z - x)(z + x - y)$

$= (x + x + z - z)(x + z + z - x)(2y - y)$

$= (2x)(2z)y$

$= 4xyz$

$= RHS$.

16. గుణశ్రేఢిలో 4వ మరియు 9వ పదాలు వరుసగా 8 మరియు 256 అయితే ఈ గుణశ్రేఢిని కనుగొనుము.

సాధన: మొదటి పదాన్ని a మరియు సామాన్య నిష్పత్తి r అనుకొనుము.

$t_4 = ar^{4-1} = ar^3$

$t_9 = ar^{9-1} = ar^8$

దత్తాంశ ప్రకారం $ar^8 = 256$ ... (1)

$ar^3 = 8$ ... (2)

$\therefore \frac{ar^8}{ar^3} = \frac{256}{8}$

లేదా $r^5 = 32 = 2^5 \Rightarrow r = 2$

(2) నుండి $ar^3 = a \times 2^3 = 8$

$\Rightarrow a = \frac{8}{8} = 1$

$\therefore$ కావున గుణశ్రేఢిలోని పదాలు $1, 2, 4, 8, 16...$

17. $5, -10, 20, -40....$ **గుణశ్రేఢిలో ఎన్నవ దము 320 అగును?**

సాధన: $a = 5;\ r = \frac{-10}{5} = -2$

320 అనేది గుణశ్రేఢిలో n వ పదము అనుకొనుము.

$\therefore t_n = ar^{n-1}$

$t_n = 5(-2)^{n-1}$

$5(-2)^{n-1} = 320$

$(-2)^{n-1} = 64 = (-2)^6$

$n-1=6$

$n=7$

$\therefore$ 320 అనేది గుణశ్రేఢిలో 7వ పదం అగును.

18. $1,2,4,8,16...$ **1024 గుణశ్రేఢిలో ఎన్నవ పదము 1024 అగును? మరియు 520 అనేపదం గుణశ్రేఢిలో ఉందా?**

సాధన: మొదటి పదం $a=1$

సామాన్య నిష్పత్తి $r=\frac{2}{1}=\frac{4}{2}=\frac{8}{4}=...2$

గుణశ్రేఢిలో n వ పదం t_n అవుతుంది.

$t_n = ar^{n-1},\ t_n = 1024$

$a=1, r=2$ కావున

$ar^{1-1}=1024$

$1.(2)^{n-1}=1024$

$(2)^{n-1}=2^{10} \Rightarrow n-1=10$

$\Rightarrow n=11$

ఇచ్చిన శ్రేఢిలో 520 అనే పదం ఉండదు.

కారణం : $2^8=256;\ 2^9=512$ కాని 520 అనే పదం ఉండదు.

19. మూడు సంఖ్యలు గుణశ్రేఢిలోనున్నవి. వాని మొత్తం 43 లబ్ధం 216 అయిన ఆ సంఖ్యలు ఏవి?

సాధన: మూడు సంఖ్యలు $\frac{a}{r}, a, ar$ అనుకొనుము

సంఖ్యల మొత్తం $\frac{a}{r}+a+ar=43$

$a+ar+ar^2=43r \qquad \ldots (1)$

లబ్ధం $= \frac{a}{r}.a.ar$

$\Rightarrow \frac{a}{r}.a.ar = 216$

$a^3 = 216$

$a = \sqrt[3]{216} = 6 \quad \ldots (2)$

a విలువను (1) లో ప్రతిక్షేపించగా

$6 + 6r + 6r^2 = 43r$

$6r^2 - 37r + 6 = 0$

$6r(r-6) - 1(r-6) = 0$

$(r-6)(6r-1) = 0$

$r = 6$ లేదా $r = \frac{1}{6}$

ఆ సంఖ్యలు $\frac{a}{r}, a, ar$

$1, 6, 36$ లేదా $36, 6, 1$ అగును.

20. గుణశ్రేఢిలో n వ పదము 2×3^n అయితే

1) మొదటి పదం

2) సామాన్య నిష్పత్తిని కనుగొనుము.

సాధన: $ar^{n-1} = t_n = 2 \times 3^n$

$t_1 = ar^{1-1} = 2 \times 3^1 = 6$

$t_2 = ar^{2-1} = 2 \times 3^2 = 18$

$t_3 = ar^{3-1} = 2 \times 3^3 = 54$

$t_4 = ar^{4-1} = 2 \times 3^4 = 162$

.....

.....

.....

$t_n = ar^{n-1} = 2\times 3^n = ---$

$\therefore$ గుణ శ్రేణిలో పదాలు $6, 18, 54, 162.....$

1) మొదటి పదం $a = 6$

2) సామాన్య నిష్పత్తి $\frac{18}{6} = \frac{54}{18} = \frac{162}{54} = 3$

$\therefore r = 3$

21. $8, 88, 888.....$ **శ్రేఢిలో** n **పదాల మొత్తంను కనుగొనుము.**

సాధన: పదాల మొత్తంను S తో సూచిస్తే

$S = 8 + 88 + 888 + ...n$ పదాల వరకు

$= 8(1 + 11 + 111 + ...n$ పదాల వరకు$)$

$= \frac{8}{9}(9 + 99 + 999 + ...n$ పదాల వరకు $)$

$= \frac{8}{9}\left[(10-1) + \left(10^2 - 1\right) + \left(10^3 - 1\right) + ...\right.$ పదాల వరకు $\left.\right]$

$= \frac{8}{9}\left[\left(10 + 10^2 + 10^3 + ...n\right) - (1 + 1 + 1 + ...n\right.$ పదాల వరకు$\left.)\right]$

$= \frac{8}{9}\left[\frac{10^n - 1}{10 - 1} - n\right]$

$= \frac{8}{9}\left[\frac{10^n - 1 - 9n}{9}\right]$

$= \frac{8}{81}\left(10^n - 1 - 9n\right)$

22. $0.2, 0.22, 0.222, ...$ (n **పదాల వరకు) పదాల మొత్తంను కనుగొనుము.**

సాధన: పదాల మొత్తం S అనుకొనుము

$S = (0.2 + 0.22 + 0.222 + ...n$ పదాల వరకు)

$S = 2(0.1 + 0.11 + 0.111 + ...n$ పదాల వరకు)

$S = \frac{2}{9}(0.9 + 0.99 + 0.999 + ...n$ పదాల వరకు)

$S = \frac{2}{9}\{(1-0.1) + (1-0.01) + (1-0.001) + ...n$ పదాల వరకు) $\}$

$= \frac{2}{9}\{(1+1+1+...n) - (0.1 + 0.01 + 0.001 + ...n$ పదాల వరకు) $\}$

$$= \frac{2}{9}\left\{n - \left(\frac{1}{10} + \frac{1}{10^2} + \frac{1}{10^3} + ... + n\right)\right\}$$

$$= \frac{2}{9}\left\{n - \frac{\frac{1}{10}\left[1 - \frac{1}{10^n}\right]}{1 - \frac{1}{10}}\right\}(r < 1)$$

$$= \frac{2}{9}\left\{n - \frac{1}{9}\left(1 - \frac{1}{10^n}\right)\right\}$$

$$= \frac{2}{9}\left[\frac{9n - 1 + 10^{-n}}{9}\right]$$

$$= \frac{2}{81}\left[9n - 1 + 10^{-n}\right]$$

23. $0.6, 0.06, 0.006, 0.0006....$ (n) **పదాల వరకు గుణశ్రేఢిలో పదాల మొత్తంను కనుగొనుము.**

సాధన: ఇక్కడ $a = 0.6;\ r = \frac{0.06}{0.6} = \frac{1}{10}$

$$S_n = \frac{a\left(1-r^n\right)}{1-r} r<1$$

$$S_n = \frac{\frac{6}{10}\left\{1-\left(\frac{1}{10}\right)^n\right\}}{1-\frac{1}{10}} = \frac{6}{9}\left(1-\frac{1}{10^n}\right)$$

$$S_n = \frac{2}{3}\left(1-\frac{1}{10^n}\right)$$

24. $0.7, 0.77, 0.777....$ **శ్రేఢిలో** n **పదాల మొత్తంను కనుగొనుము.**

సాధన: పదాల మొత్తం S అనుకొనుము.

$S = 0.7 + 0.7 + 0.777 + ... + n$ పదాల వరకు

$S = 7(0.1 + 0.11 + 0.111 + ... + n$ పదాల వరకు)

$$S = \frac{7}{9}(0.9 + 0.99 + 0.999 + ... + n)$$

$$= \frac{7}{9}\{(1-0.1) + (1-0.01) + (1-0.001) + ... + n\}$$

$$= \frac{7}{9}\{(1+1+1+....+n) - (0.1+0.01+0.001+.....n)\}$$

$$= \frac{7}{9}\left\{n - \left(\frac{1}{10} + \frac{1}{10^2} + \frac{1}{10^3} + ... + n\right)\right\}$$

$$= \frac{7}{9}\left\{n - \frac{\frac{1}{10}\left(1-\frac{1}{10^n}\right)}{1-\frac{1}{10}}\right\}$$

$$= \frac{7}{9}\left\{n - \frac{1}{9}\left(1-\frac{1}{10^n}\right)\right\}$$

$$= \frac{7}{9}\left\{\frac{9n-1+10^{-n}}{9}\right\}$$

$$= \frac{7}{81}\left\{9n-1+10^{-n}\right\}$$

25. $0.\bar{7}$ **యొక్క అనంత గుణశ్రేఢి మొత్తాన్ని కనుగొనుము.**

సాధన: $0.\bar{7} = 0.777777....$

$$= 0.7 + 0.07 + 0.007 + 0.0007 + ...$$

$$= \frac{7}{10} + \frac{7}{10^2} + \frac{7}{10^3} + \frac{7}{10^4} + ...$$

పై శ్రేఢి అనంత గుణ శ్రేఢి కావున

$$a = \frac{7}{10}; r = \frac{\frac{7}{10^2}}{\frac{7}{10}} = \frac{1}{10}$$

$$S_\alpha = \frac{a}{1-r} = \frac{\frac{7}{10}}{1-\frac{1}{10}} = \frac{\frac{7}{10}}{\frac{9}{10}} = \frac{7}{9}$$

26. **అనంత గుణశ్రేఢి మొత్తం 3 మరియు మొదటి, రెండు పదాల మొత్తం** $\frac{8}{3}$ **అయితే మొదట పదమును కనుగొనము.**

సాధన: $S_\alpha = 3$

మొదటి పదము a, మరియు సామాన్య నిష్పత్తి r గా అనంత గుణశ్రేఢి

దత్తాంశ ప్రకాశము $a + ar = \frac{8}{3}$

$$3(a+ar) = 8$$

$$3a(1+r) = 8 \qquad ... \ (1)$$

$S = \frac{a}{1-r}$ కావున

$S = 3;\ S = \frac{a}{1-r}$

$3 = \frac{a}{1-r} \Rightarrow a = 3(1-r) \quad \ldots (2)$

(1), (2)ల నుండి a విలువను (1)లో ప్రతిక్షేపించగా

$3.3(1-r)(1+r) = 8$

$9(1-r^2) = 8$

$1 - r^2 = \frac{8}{9}$

$r^2 = 1 - \frac{8}{9} = \frac{1}{9}$

$r = \pm\frac{1}{3}$

(2)నుండి $a = 3(1-r)$

$a = 3\left(1 \pm \frac{1}{3}\right) = 2\ (or)\ 4$

27. అనంత గుణశ్రేఢి మొత్తం $\frac{1}{3}$ మరియు మొదటి పదం $\frac{1}{4}$ అయితే గుణశ్రేఢిని కనుగొనుము.

సాధన: దత్తాంశ ప్రకాశం $S = \frac{1}{3}$

$a = \frac{1}{4}$

కాని $S = \frac{a}{1-r} \quad \ldots (1)$

(1)లో s, a విలువలను ప్రతిక్షేపించగా

$$\frac{1}{3}=\frac{\frac{1}{4}}{1-r}$$

$$\frac{1}{3}(1-r)=\frac{1}{4}$$

$$\frac{1}{3}-\frac{r}{3}=\frac{1}{4}$$

$$\frac{1}{3}-\frac{1}{4}=\frac{r}{4}$$

$$\frac{4-3}{12}=\frac{r}{3} \Rightarrow \frac{1}{12}=\frac{r}{3}$$

$$r=\frac{1}{4}$$

$\therefore$ గుణ శ్రేఢి $\frac{1}{4},\frac{1}{4^2},\frac{1}{4^3},.....\alpha$

28. 8 మరియు $\frac{1}{64}$ ల మధ్య 8 గుణ మధ్యమాలను ఉంచండి.

సాధన: $G_1,G_2,G_3,G_4,G_5,G_6,G_7,G_8$ లను 8 గుణమధ్యమాలు అనుకొనుము.

$$8, G_1,G_2,G_3,G_4,G_5,G_6,G_7,G_8\ \frac{1}{64}$$

$a=8;\ n=10$ పదాలు $t_n=\frac{1}{64}$

$$t_n=ar^{n-1}$$

$$8.ar^{n-1}=\frac{1}{64}\Rightarrow 8.r^a=\frac{1}{64}$$

$$r^9=\frac{1}{512}=\frac{1}{2^9}=\left(\frac{1}{2}\right)^9$$

$r = \frac{1}{2}$

$G_1 = ar = 8.\frac{1}{2} = 4$

$G_2 = ar^2 = 8.\frac{1}{4} = 2$

$G_3 = ar^3 = 8.\frac{1}{8} = 1$

$G_4 = ar^4 = 8.\frac{1}{16} = \frac{1}{2}$

$G_5 = ar^5 = 8.\frac{1}{22} = \frac{1}{4}$

$G_6 = ar^6 = 8.\frac{1}{64} = \frac{1}{8}$

$G_7 = ar^7 = 8.\frac{1}{128} = \frac{1}{16}$

$G_8 = ar^8 = 8.\frac{1}{256} = \frac{1}{32}$

$\therefore$ గుణ మధ్యమాలు $4, 2, 1, \frac{1}{2}, \frac{1}{4}, \frac{1}{8}, \frac{1}{16}, \frac{1}{32}$.

29. a **మరియు** b**ల మధ్య గుణ మధ్యమము** G **అయితే** $\frac{1}{G^2 - a^2} + \frac{1}{G^2 - b^2} = \frac{1}{G^2}$ **అనిచూపుము.**

సాధన: a, bల మధ్య గుణ మధ్యమము G అయితే

$G^2 = ab \Rightarrow G = \sqrt{ab}$ అవుతుంది.

LHS దత్తాంశములో

$= \frac{1}{G^2 - a^2} + \frac{1}{ab - b^2}$

$$= \frac{ab - b^2 + ab - a^2}{\left(ab - a^2\right)\left(ab - b^2\right)}$$

$$= \frac{2ab - \left(a^2 + b^2\right)}{a(b-a)b(a-b)}$$

$$= \frac{\left(\left(2ab - \left(a^2 + b^2\right)\right)\right)}{(ab)(a-b)^2}$$

$$= \frac{a^2 + b^2 - 2ab}{(ab)(a-b)^2}$$

$$= \frac{(a-b)^2}{(ab)(a-b)^2}$$

$$= \frac{1}{ab} \qquad = \frac{1}{G^2} = RHS$$

$$LHS = RHS$$

30. a మరియు b ల మధ్య వరుసగా అంకమధ్యమము A మరియు గుణమధ్యమము G లు ఉంటే $A > G$ అని చూపుము.

సాధన: a, b ల మధ్య వరుసగా అంకమధ్యమము A, గుణమాధ్యమము G లు ఉంటే

$A = \frac{a+b}{2}, G = \sqrt{ab}$ అగును.

$$A - G = \frac{a+b}{2} - \sqrt{ab}$$

$$A - G = \frac{\left(\sqrt{a}\right)^2 + \left(\sqrt{b}\right)^2 - 2\sqrt{ab}}{2}$$

$$A - G = \frac{1}{2}\left(\sqrt{a} - \sqrt{b}\right)^2 > 0$$

$\therefore A > G$ అగును.

31. గుణశ్రేఢిలో మూడు పదాల మొత్తం $\frac{13}{12}$ మరియు వాటి లబ్ధం **−1** అయితే ఆ శ్రేఢిని కనుగొనుము.

సాధన: మూడు పదాలు $\frac{a}{r}, a, ar$ అనుకొనుము

దత్తాంశ ప్రకారం

$$\frac{a}{r} + a + ar = \frac{1}{12} \quad .. \ (1)$$

$$\frac{a}{r}.a.ar = -1 \quad .. \ (2)$$

$$a^3 = -1 \Rightarrow a = -1$$

(1) నుండి

$$a\left(\frac{1}{r} + 1 + r\right) = \frac{13}{12}$$

$a = -1$ ప్రతిక్షేపించిన

$$\frac{1 + r + r^2}{r} = \frac{-13}{12}$$

$$12 + 12r + 12r^2 = -13r$$

$$12r^2 + 25r + 12 = 0$$

$$\therefore r = \frac{-25 \pm \sqrt{(25)^2 - 4(12)(12)}}{212}$$

$$r = \frac{-25 \pm \sqrt{49}}{24} = \frac{-25 \pm 7}{24}$$

$r = \frac{-25 - 2}{24}$ లేదా $r = \frac{-25 + 7}{24}$

$r = \frac{-4}{3}$ లేదా $r = \frac{-3}{4}$ అగును.

ఆ శ్రేఢి $\frac{a}{r}, a, ar$

$\therefore \frac{3}{4}, -1, \frac{4}{3}$ లేదా $\frac{4}{3}, -1, \frac{3}{4}$

32. గుణశ్రేఢిలోని మూడు పదాల లబ్ధం 512.. అయితే మొదటి పదానికి 8 మరియు రెండో పదానికి 6 కలిపితే ఆ సంఖ్యలను కనుగొనుము.

సాధన: $\frac{a}{r}.a.ar = 512$

$a^3 = 512 = 8^3$

$a = 8$

దత్తాంశ ప్రకారం $t_1 + 8, t_2 + 6, t_3$ లు $A.P.$ లో ఉండును ...(1)

కావున $\frac{a}{r} + 8, a + 6, ar$ లు $A.P.$ లో ఉండును.

$$(a+6) - \left(\frac{a}{r} + 8\right) = ar - (a+6)$$

$$(8+6) - \left(\frac{8}{r} + 8\right) = 8r - (8+6)$$

$$14 - \left(\frac{8+8r}{r}\right) = 8r - 14$$

$$8r + \frac{8+8r}{r} = 28$$

$8r^2 + 8 + 8r = 28r$ *or* $8r^2 - 20r + 8 = 0$

$2r^2 - 5r + 2 = 0$ *or* $2r(r-2) - 1(r-2) = 0$

$(r-2)(2r-1) = 0$

$r = 2$ లేదా $r = \frac{1}{2}$ అగును.

శ్రేఢి $\frac{a}{r}, a, ar \left(r = \frac{1}{2} \text{ అయితే } \right)$

$\frac{8}{\frac{1}{2}}, 8, 8 \times \frac{1}{2}$

16, 8, 4

$r = 2$ అయితే $4, 8, 16$ అవుతాయి.

14

ప్రత్యేక రకాల శ్రేణులు

మొదటి రోజున ఒక ముత్యము, రెండవ రోజున మొదటి రోజున ముత్యముల సంఖ్యకు రెట్టింపు, మూడవ రోజున రెండవ రోజు ముత్యముల సంఖ్యకు రెట్టింపు ఆ విధముగ నాల్గవ రోజు, మరుసటి రోజు, ఆమరుసటి రోజు, అలా ముత్యముల సంఖ్యను పెంచుతూ ముత్యములు సంపాదించవలెను.

అప్పుడు ముత్యముల సంఖ్య రోజు వారీ ఈ అనుక్రమములో నుండును.

$$1,\ 2,\ 2^2,\ 2^3,\ \ldots$$

ఈ అనుక్రమము నుండి మనము ఒక శ్రేణిని రాబట్టవచ్చును.

$$1 + 2 + 2^2 + 2^3 + \ldots$$

ఫిబోనస్సి శ్రేణి (FIBONACCI)

$$1 + 1 + 2 + 3 + 5 + 8 + 13 + \ldots$$

ఈ పాఠమునందు మనము కొన్ని ప్రత్యేక రూపంలో నున్న శ్రేణులను గూర్చి తెలుసుకొంటాము.

లక్ష్యాలు :

1. శ్రేణుల నిర్వచనం.
2. n మరియు t_n విలువలు ఇచ్చినప్పుడుశ్రేణిలోని పదాలను గణించుట.
3. గణితాను గమన సూత్రాన్ని ఉపయోగించి $\Sigma n, \Sigma n^2, \Sigma n^3$ విలువలను గణించుట.
4. $1.3 + 3.5 + 5.7 + \ldots\ldots n$ పదాల వరకు సామాన్య శ్రేణిని గణించవచ్చు.

ముఖ్యాంశాలు :

1. $u_1 + u_2 + u_3 + \ldots . u_n$ అనే రూపంలో ఉన్న దానిని శ్రేణి అంటాము. మరియు $u_1, u_2 \ldots . u_n$ శ్రేణిలోని సంఖ్యలు.

$$\sum_{n=1}^{\alpha} n = \frac{n(n+1)}{2}$$

$$\sum_{n=1}^{\alpha} n^2 = \frac{n(n+1)(2n+1)}{6}$$

$$\sum_{n=1}^{\alpha} n^3 = \left[\frac{n(n+1)}{2}\right]^2$$

$$\therefore S_n = \sum t_n$$

I. అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు (1 మార్కు)

1. $1-1+1-1+1....$ **శ్రేణి యొక్క** n **వ పదాన్ని వ్రాయండి.**

సాధన: దత్త శ్రేణి $1-1+1-1+1....$

$$\therefore T_n = (-1)^{n+1}$$

2. $-2+4-6+8-....$ **శ్రేణి యొక్క** n **వ పదాన్ని వ్రాయండి.**

సాధన: దత్త శ్రేణి $-2+4-6+8.....$

ఇందులో సరి పదాలు ధనాత్మకం, బేసి పదాలు ఋణాత్మకం.

$2,4,6,8,...$లు సరి సంఖ్యలు

$$\therefore T_n = (-1)^n\, 2n$$

3. $4+16+64+256+....$ **శ్రేణి యొక్క** n **వ పదాన్ని వ్రాయండి.**

సాధన: దత్త శ్రేణి $4+16+64+256+...$

$$= 4+4^2+4^3+4^4+....$$

$\therefore n$ వ పదము $T_n = 4^n$

4. $\sqrt{2}+\sqrt{3}+2+\sqrt{5}+...$ **శ్రేణి యొక్క** n **వ పదాన్ని వ్రాయండి.**

సాధన: దత్త శ్రేణి $= \sqrt{2}+\sqrt{3}+\sqrt{4}+\sqrt{5}+...$

$\therefore n$ వ పదము $T_n = 4^n$

5. $-1+\frac{1}{2}-\frac{1}{3}+\frac{1}{4}.....$ శ్రేణి యొక్క n వ పదాన్ని వ్రాయండి.

సాధన: దత్త శ్రేణి $-1+\frac{1}{2}-\frac{1}{3}+\frac{1}{4}.....$

$\therefore n$ వ పదము $=(-1)^n\frac{1}{n}$

6. $3-6+9-12+....$ శ్రేణి యొక్క n వ పదమును కనుగొనండి.

సాధన: దత్త శ్రేణి $3-6+9-12+....$

$=3-2.3+3.3+4.3+...$

$\therefore n$ వ పదము $(-1)^{n+1}3n$

7. $1+2+3+4...+n$ మొదటి n సహజ సంఖ్యలు మొత్తం ఎంత?

సాధన: $S_n=1+2+3+4+...+n$ అనుకొనిన

$$S_n=\sum n=\frac{n(n+1)}{2}$$

8. $1^2+2^2+3^2+4^2+...+n^2$ మొదటి n సహజ సంఖ్యల వర్గాల మొత్తం ఎంత?

సాధన: $S_n=\sum n^2=\frac{n(n+1)(2n+1)}{4}$

9. $1^3+2^3+3^3+...+n^3$ మొదటి 'n' సహస సంఖ్యల ఘనాల మొత్తం ఎంత?

సాధన: $S_n=\Sigma n^3=\frac{n^2(n+1)^2}{4}=(\Sigma n)^2$

II. స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

1. $\therefore n$ వ పదము $a_n=n^2-n+1$ గా గల అను క్రమము యొక్క మొదటి '6' పదాలను కనుగొనండి.

సాధన: $a_n=n^2-n+1$

$n=1$ అయిన, $a_1 = 1^2 - 1 + 1 = 1$

$n=2$ అయిన, $a_2 = 2^2 - 2 + 1 = 3$

$n=3$ అయిన, $a_3 = 3^2 - 3 + 1 = 7$

$n=4$ అయిన, $a_4 = 4^2 - 4 + 1 = 13$

$n=5$ అయిన, $a_5 = 5^2 - 5 + 1 = 21$

$n=6$ అయిన, $a_6 = 6^2 - 6 + 1 = 31$

$\therefore$ మొదటి 6 పదాలు $1+3+7+13+21+31+\ldots$

2. n వ పదము $f_n = (-1)^n 5^n$ గా గల అనుక్రమము యొక్క మొదటి **6** పదాలను కనుగొనండి.

సాధన: $f_n = (-1)^n 5^n$

$n=1$ అయిన $f_1 = (-1)^1 5^1 = -5$

$n=2$ అయిన $f_2 = (-1)^2 5^2 = 25$

$n=3$ అయిన $f_3 = (-1)^3 5^3 = -125$

$n=4$ అయిన $f_4 = (-1)^4 5^4 = 625$

$n=5$ అయిన $f_5 = (-1)^5 5^5 = -3125$

$n=6$ అయిన $f_6 = (-1)^6 5^6 = 15625$

$\therefore f_n = (-1)^n 5^n$ అనుక్రమానికి, మొదటి 6 పదాలు

$-5+25-125+625-3125+15625+\ldots$

3. n వ పదము $T_n = \dfrac{n(n+1)(n+2)}{6}$ గా గల అనుక్రమము యొక్క మొదటి **6** పదాలు కనుగొనండి.

సాధన: $n=1$ అయిన, $T_1 = \dfrac{1(1+1)(1+2)}{6} = \dfrac{2\times 3}{6} = 1$

$n=2$ అయిన, $T_2=\frac{2(2+1)(2+2)}{6}=\frac{2\times3\times4}{6}=4$

$n=3$ అయిన, $T_3=\frac{3(3+1)(3+2)}{6}=\frac{3\times4\times5}{6}=10$

$n=4$ అయిన, $T_4=\frac{4(4+1)(4+2)}{6}=\frac{4\times5\times6}{6}=20$

$n=5$ అయిన, $T_5=\frac{5(5+1)(5+2)}{6}=\frac{5\times6\times7}{6}=35$

$n=6$ అయిన, $T_6=\frac{6(6+1)(6+2)}{6}=\frac{6\times7\times8}{6}=56$

$\therefore$ దత్త క్రమంలోని మొదటి 6 పదాలు $1+4+10+20+35+56+.....$

4. n వ పదము $a_n=\frac{n^2-1}{2n-3}$ **అనుక్రమము యొక్క మొదటి '6' పదాలు కనుగొనండి.**

సాధన: $n=1$ అయిన, $a_1=\frac{1^2-1}{2\times1-3}=0$

$n=2$ అయిన, $a_2=\frac{2^2-1}{2\times2-3}=\frac{3}{1}=3$

$n=3$ అయిన, $a_3=\frac{3^2-1}{2\times3-3}=\frac{8}{3}$

$n=4$ అయిన, $a_4=\frac{4^2-1}{2\times4-3}=\frac{15}{5}=5$

$n=5$ అయిన, $a_5=\frac{5^2-1}{2\times5-3}=\frac{24}{7}$

$n=6$ అయిన, $a_6=\frac{6^2-1}{2\times6-3}=\frac{35}{9}$

$\therefore$ దత్త అనుక్రమము యొక్క మొదటి 6 పదాలు $0+3+\frac{8}{3}+3+\frac{27}{4}+\frac{35}{9}+...$

5. $A_1 = 1$ **మరియు** $A_2 = 2, A_n = \frac{A_{n-1}}{A_{n-2}}, (n > 2)$ **అయినా** A_6 **ను కనుగొనండి.**

సాధన: $A_1 = 1, A_2 = 2$

$$A_n = \frac{A_{n-1}}{A_{n-2}} (n > 2)$$

$$A_3 = \frac{A_2}{A_1} = \frac{2}{1} = 2$$

$$A_4 = \frac{A_3}{A_2} = \frac{2}{2} = 1$$

$$A_5 = \frac{A_4}{A_3} = \frac{1}{2};$$

$$\therefore A_6 = \frac{A_5}{A_4} = \frac{\frac{1}{2}}{1} = \frac{1}{2}$$

6. **ఈ క్రింది శ్రేణిలోని 40 పదాల మొత్తాన్ని కనుగొనండి.**

$2 + 4 + 6 + ... + 40$ పదాల వరకు

సాధన: $2 + 4 + 6 + ... + 40$ పదాలు

$a = 2;\ d = 2,\ n = 10$

పై శ్రేణి అంక శ్రేఢిలో ఉంది.

$\therefore n$ పదాల మొత్తం $= S_n = \frac{n}{2}\left[2a + (n-1)d\right]$

$$= \frac{40}{2}\left[2 \times 2 + (40-1) \times 2\right]$$

$$= 20(4 + 78) = 20 \times 82 = 1640$$

7. **ఈ క్రింది శ్రేణిలోని 6 పదాల మొత్తాన్ని కనుగొనండి.**

సాధన: $2 + 6 + 18 + ... + 6$ పదాల వరకు.

ఈ శ్రేణి గుణశ్రేఢిలో ఉంది.

$a = 2,\ r = 3 > 1,\ n = 6$

$\therefore n$ పదాల మొత్తం

$$S_n = \frac{a\left(r^n - 1\right)}{r-1} = \frac{2\left(3^6 - 1\right)}{3-1}$$

$$= \frac{2(729-1)}{2} = 728$$

III. దీర్ఘ సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

1. $\dfrac{1\times 2^2 + 2\times 3^2 + \ldots . n\times(n+1)^2}{1^2\times 2 + 2^2\times 3 + \ldots . + n^2\times(n+1)} = \dfrac{3n+5}{3n+1}$ **అని చూపండి.**

సాధన: దత్త శ్రేణిలోని పదాల మొత్తం

$$S_n = \frac{\sum n(n+1)^2}{\sum n^2(n+1)} = \frac{\sum\left(n^3 + 2n^2 + n\right)}{\sum\left(n^3 + n^2\right)}$$

$$S_n = \frac{\dfrac{n^2(n+1)^2}{4} + \dfrac{2n(n+1)(2n+1)}{6} + \dfrac{n(n+1)}{2}}{\dfrac{n^2(n+1)^2}{4} + \dfrac{n(n+1)(2n+1)}{6}}$$

$$S_n = \frac{\dfrac{n(n+1)}{2}\left(\dfrac{n(n+1)}{2} + \dfrac{2(2n+1)}{3} + 1\right)}{\dfrac{n(n+1)}{2}\left(\dfrac{n(n+1)}{2} + \dfrac{(2n+1)}{3}\right)}$$

$$S_n = \frac{\dfrac{3\left(n^2+n\right)+4\left(2n+1\right)+6}{6}}{\dfrac{3\left(n^2+n\right)+2\left(2n+1\right)}{6}} = \frac{3n^2+11n+10}{3n^2+7n+2}$$

$$= \frac{\left(3n+5\right)\left(n+2\right)}{\left(3n+1\right)\left(n+2\right)} = \frac{3n+5}{3n+1}$$

III. వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు)

1. $1.3+3.5+5.7+....$ **శ్రేఢి యొక్క మొదటి** n **పదాల మొత్తమును కనుగొనండి.**

సాధన: $S_n = 1.3+3.5+5.7+....$ అనుకొనుము.

n వ పదము = $t_n = 1,3,5...$ యొక్క n వ పదము)× $(3,5,7....$ యొక్క n వ పదము)

$$= \left(2n-1\right)\left(2n+1\right)$$

$$\therefore t_n = 4n^2-1$$

$$\therefore S_n = \sum t_n$$

$$= \sum\left(4n^2-1\right)$$

$$= 4\sum n^2 - \sum 1$$

$$= 4.\frac{n\left(n+1\right)\left(2n+1\right)}{6} - n$$

$$= \frac{2n\left(n+1\right)\left(2n+1\right)-3n}{3} - n$$

$$= \frac{2n\left(n+1\right)\left(2n+1\right)-3n}{3}$$

$$= \frac{n}{3}\left[2\left(2n^2+3n+1\right)-3\right]$$

$$\therefore S_n = \frac{n}{3}\left[4n^2 + 6n - 1\right]$$

2. $1.2^2 + 2.3^2 + 3.4^2 + ...$ **– శ్రేణి యొక్క మొదటి n పదాల మొత్తం కనుగొనండి.**

సాధన: దత్త శ్రేణి $1.2^2 + 2.3^2 + 3.4^2 + ...$

$$\therefore t_n = n\left(2 + (n-1)\right)^2$$

$$= n(n+1)^2 = n\left(n^2 + 2n + 1\right)$$

$$t_n = n^3 + 2n^2 + n$$

$$\therefore S_n = 1.2^2 + 2.3^2 + 3.4^2 + ... + n(n+1)^2$$

$$\therefore S_n = \sum t_n = \sum\left(n^3 + 2n^2 + n\right)$$

$$= \sum n^3 + 2\sum n^2 + \sum n$$

$$= \left[\frac{n(n+1)}{2}\right]^2 + 2\left(\frac{n(n+1)(2n+1)}{6}\right) + \frac{n(n+1)}{2}$$

$$= n(n+1)\left[\frac{n(n+1)}{4} + \frac{2n+1}{3} + \frac{1}{2}\right]$$

$$= n(n+1)\left[\frac{3n(n+1) + 4(2n+1) + 6}{12}\right]$$

$$= \frac{n(n+1)}{2}\left(3n^2 + 11n + 10\right)$$

$$= \frac{1}{12}n(n+1)(n+2)(3n+5)$$

3. $2.3.5 + 3.5.7 + 4.7.9 + ...$ **శ్రేణిలోని మొదటి n పదాల మొత్తమును కనుగొనండి.**

సాధన: $S_n = 2.3.5 + 3.5.7 + 4.7.9 + ...$

ఈ శ్రేణిలోని n వ పదము

$t_n = (2,3,4....n$వ పదము) × $(3,5,7.....n$వ పదము)× $(5,7,9.....n$వ పదము)

$= (n+1)\times(2n+1)\times(2n+3)$

$= (n+1)\left(4n^2+8n+3\right)$

$= 4n^3+12n^2+11n+3$

$\therefore S_n = \sum t_n = \sum\left(4n^3+12n^2+11n+3\right)$

$= 4\sum n^3 + 12\sum n^2 + 11\sum n + 3\sum 1$

$= \frac{4.n^2(n+1)^2}{4} + \frac{12n(n+1)(2n+1)}{6} + \frac{11n(n+1)}{2} + 3n$

$= n^2(n+1)^2 + 2n(n+1)(2n+1) + \frac{11n(n+1)}{2} + 3n$

$= \frac{n}{2}\left[2n(n+1)^2 + 4(n+1)(2n+1) + 11(n+1) + 6\right]$

$= \frac{n}{2}\left[2n\left(n^2+2n+1\right) + 4\left(2n^2+3n+1\right) + 11n + 17\right]$

$= \frac{n}{2}\left[2n^2+12n^2+25n+21\right]$

4. $\frac{1}{1.3}+\frac{1}{3.5}+\frac{1}{5.7}+....$ **శ్రేణిలోని మొదటి n పదాల మొత్తమును కనుగొనండి.**

సాధన: $t_n = \frac{1}{(2n-1)(2n+1)}$

$= \frac{1}{2}\left[\frac{1}{2n-1} - \frac{1}{2n+1}\right]$

$n = 1,2,3.....$లను ప్రతిక్షేపించగా

$t_1 = \frac{1}{2}\left(1-\frac{1}{3}\right)$

$$t_2 = \frac{1}{2}\left(\frac{1}{3} - \frac{1}{5}\right)$$

$$t_3 = \frac{1}{2}\left(\frac{1}{5} - \frac{1}{7}\right)$$

.....

.....

$$t_n = \frac{1}{2}\left(\frac{1}{2n-1} - \frac{1}{2n+1}\right)$$

కూడగా.. $t_1 + t_2 + ... + t_n = \frac{1}{2}\left[1 - \frac{1}{2n+1}\right]$

$$= \frac{1}{2}\left[\frac{2n}{2n+1}\right]$$

$$= \frac{n}{2n+1}$$

5. $1 + (1+3) + (1+3+5) + ...$ **శ్రేణి యొక్క మొదటి** n **పదాల మొత్తం కనుగొనండి?**

సాధన: దత్త శ్రేణిలోని n వ పదము.

$$t_n = 1 + 3 + 5 + ... + (2n-1)$$

$\therefore t_0 = \frac{n}{2}(1 + 2n - 1)$ ($\because$ n పదాల మొత్తం $S_n = \frac{n}{2}(a+l)$)

$$= \frac{n}{2} 2n$$

$$t_n = n^2$$

$$\therefore S_n = \sum t_n$$

$$= \sum n^2$$

$$= \frac{n(n+1)(2n+1)}{6}$$

6. $\frac{1}{1.4}+\frac{1}{4.7}+\frac{1}{7.10}+.....$ **శ్రేణిలోని మొదటి** n **పదాల మొత్తమును కనుగొనండి.**

సాధన: దత్తశ్రేణిలోని n వ పదము

$$t_n=\frac{1}{(3n-2)(3n+1)}$$

$$t_n=\frac{1}{3}\left[\frac{1}{3n-2}-\frac{1}{3n+1}\right]$$

$n=1,2,3,.....$ లను వరుసగా ప్రతిక్షేపించగా

$$t_1=\frac{1}{3}\left[1-\frac{1}{4}\right]$$

$$t_2=\frac{1}{3}\left[\frac{1}{4}-\frac{1}{7}\right]$$

$$t_3=\frac{1}{3}\left[\frac{1}{7}-\frac{1}{10}\right]$$

.....

.....

$$t_n=\frac{1}{3}\left[\frac{1}{3n-2}-\frac{1}{3n+1}\right]$$

కూడగా.. $t_1+t_2+....+t_n=\frac{1}{3}\left[1-\frac{1}{3n+1}\right]$

$$=\frac{1}{3}\left(\frac{3n}{3n+1}\right)=\frac{n}{3n+1}$$

7. n **వ పదము** $n(n+1)(n+4)$ **గా గల శ్రేణి యొక్క** n **పదాల మొత్తమును కనుగొనండి.**

సాధన: $t_n=n(n+1)(n+4)=n^3+5n^2+4n$

$$\therefore S_n=\sum t_n=\sum\left(n^3+5n^2+4n\right)$$

$$= \sum n^3 + 5\sum n^2 + 4\sum n$$

$$= \frac{n^2(n+1)^2}{2} + \frac{5n(n+1)(2n+1)}{6} + \frac{4n(n+1)}{2}$$

$$= \frac{n(n+1)}{2}\left[\frac{n(n+1)}{2} + \frac{5(2n+1)}{3} + 4\right]$$

$$= \frac{n(n+1)}{2}\left[\frac{3\left(n^2+n\right)+10(2n+1)+24}{6}\right]$$

$$\therefore S_n = \frac{n(n+1)}{12}\left(3n^2+23n+34\right)$$

8. $1.2.3 + 2.3.4 + 3.4.5 + ...n$ **పదాల వరకు గల శ్రేణిలోని పదాల మొత్తాన్ని కనుగొనండి.**

సాధన: $1.2.3 + 2.3.4 + 3.4.5 + ...$ శ్రేణిలోని

n వ పదము = $t_n = n(n+1)(n+2) = n^3 + 3n^2 + 2n$

n వ పదాల మొత్తం

$$\therefore S_n = \sum t_n = \sum n^3 + 3n^2 + 2n$$

$$= \sum n^3 + 3\sum n^2 + 2\sum n$$

$$= \frac{n^2(n+1)}{2} + \frac{3n(n+1)(2n+1)}{6} + \frac{2n(n+1)}{2}$$

$$= \frac{n(n+1)}{2}\left[\frac{n(n+1)}{2} + (2n+1) + 2\right]$$

$$= \frac{n(n+1)}{2}\left(\frac{n^2+n+4n+2+4}{2}\right)$$

$$\therefore S_n = \frac{n(n+1)\left(n^2+5n+6\right)}{4} = \frac{n(n+1)(n+2)(n+3)}{4}$$

15

సమితులు, సంబంధాలు మరియు ప్రమేయాలు

లక్ష్యాలు :

- సమితిని నిర్వచించడం – వివిధ రకాల సమితులు, వాటి ఉదాహరణ.
- రెండు సమితుల యొక్క సమ్మేళనం, క్షీధనలను నిర్వచించడం.
- వెన్ చిత్రాల ద్వారా గుర్తించడం.
- సంబంధం, ప్రమేయాలను ఉదాహరణలతో నిర్వచించడం.
- ప్రమేయ ప్రదేశాన్ని, వ్యాప్తిని కనుక్కోవడం, వివిధ రకాల ప్రమేయాలను నిర్వచించడం.
- బేసి మరియు సరి ప్రమేయాలను ఉదాహరణలతో నిర్వచించడం.

ముఖ్యాంశాలు :

1. నిర్దిష్ట ధర్మాన్ని కలిగివున్న వస్తువుల సముదాయం సమితి.
2. సమితి A లోని ప్రతి మూలకం సమితి B లో ఉంటే A ని B కి ఉపసమితి అందురు.
3. రెండు సమితులలోని ఉమ్మడి మూలకాలచే ఏర్పడిన సమితిని ఛేదన సమితి అందురు. రెండు సమితులలోని మూలకాలచే ఏర్పడిన సమితిని వాటి సమ్మేళనము అంటారు.
4. A, B లలోని మూలకాలచే ఏర్పడిన క్రమయుగ్మాల సమితిని A, B ల కార్టీజియన్ లబ్ధం అందురు. దీనిని $A \times B$ తో సూచిస్తారు.
5. $f : A \to B$ ప్రమేయం అనేది A నుండి B కి సంబంధం. f అనేది A నుండి B కి ప్రమేయం అయితే

   ప్రదేశం : f లోని క్రమయుగ్మాల యొక్క ప్రథమ నిరూపకాల సమితి

   వ్యాప్తి : f లోని క్రమయుగ్మాల యొక్క ద్వితీయ నిరూపకాల సమితి.
6. $f : A \to B$ అయితే A ను f కి ప్రదేశం అని, B ని f కి సహప్రదేశం అని అంటాం. A లోని మూలకాల f- ప్రతిబింబాల సమితి $f(A)$ ని, f వ్యాప్తి అంటాం. వ్యాప్తి సహ ప్రదేశానికి ఉపసమితి అంటే $f(A) \subseteq B$.
7. A లోని విభిన్న మూలకాలకు B లో విభిన్న ప్రతిబింబాలు ఉంటే f ను అన్యేక ప్రమేయం అని అంటారు.

8. A లోని (ప్రదేశం) మూలకాలకు వ్యాప్తిలో ఒకే ఒక మూలకం వుంటే f ను బహు-ఏక ప్రమేయం అంటారు.

9. సంగ్రస్త ప్రమేయం : $f : \mathrm{A} \to \mathrm{B}$. B లోని ప్రతి మూలకం A లోని కనీసం ఒక మూలకానికైనా ప్రతిబింబమయితే f ను సంగ్రస్త ప్రమేయం అంటారు.

   $f : \mathrm{A} \to \mathrm{B}$ సంగ్రస్త ప్రమేయం $\Leftrightarrow$ ప్రతి $b \in \mathrm{B}$ కి $f(a) = b$ అయ్యేలా $a \in \mathrm{A}$ ఉంటుంది.

10. ద్విగుణ ప్రమేయం : $f : \mathrm{A} \to \mathrm{B}$ అన్వేకం, సంగ్రస్తం రెండూ అయితే f ను A నుంచి B కి ద్విగుణ ప్రమేయం అంటారు.

11. స్థిర ప్రమేయం : $f : \mathrm{A} \to \mathrm{B}$. f వ్యాప్తిలో ఒకే ఒక మూలకం ఉంటే f ను స్థిర ప్రమేయం అంటారు.

12. తత్సమ ప్రమేయం : A ఒక శూన్యేతర సమితి. A నుంచి A కు f ప్రమేయాన్ని ప్రతి $x \in \mathrm{A}$ కు $f(x) = x$ గా నిర్వచిస్తే ఆ ప్రమేయాన్ని తత్సమ ప్రమేయం అంటాం. దీనిని $\mathrm{I_A}$ తో సూచిస్తాం.

    గమనిక : ప్రతి తత్సమ ప్రమేయం ద్విగుణ ప్రమేయం.

13. విలోమ ప్రమేయం : A నుంచి B కి f ఒక సంబంధం.

    $\{(b,a)/(a,b) \in f\}$ అనే సంబంధాన్ని f^{-1} తో సూచిస్తాం.

    $f : \mathrm{A} \to \mathrm{B}$ కి ద్విగుణ ప్రమేయమైతే $f^{-1} = \{(b,a)/(a,b) \in f\}$ అనే సంబంధం B నుంచి A కి ప్రమేయం అవుతుంది. దీనిని f విలోమ ప్రమేయం అంటాం.

14. సంయుక్త ప్రమేయం : $f : \mathrm{A} \to \mathrm{B}$, $g : \mathrm{B} \to \mathrm{C}$ అయితే $\{a, g(f(a))/a \in \mathrm{A}\}$ ని f, g ల సంయుక్త ప్రమేయం అంటాం. దీనిని gof తో సూచిస్తాం $gof : \mathrm{A} \to \mathrm{C}$.

15. ఒక ప్రమేయం అది ఇచ్చిన అంతరంలో ఆరోహణ లేదా అవరోహణ అయితే దానిని ఏకదిష్ఠ ప్రమేయం అందురు.

16. $f(-x) = f(x)$ అయితే f ను సరిప్రమేయం అని అంటారు.

17. $f(-x) = -f(x)$ అయితే f ను బేసి ప్రమేయం అంటారు.

18. ఒక ప్రమేయం అన్యేకం మరియు సంగ్రస్తం అయితేనే దానికి విలోమం ఉంటుంది.

I. అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు (1 మార్కు)

1. 7 కంటే తక్కువ గల సహజ సంఖ్యల సమితిని వ్రాయుము.

జ. $A = \{1, 2, 3, 4, 5, 6\}$

2. $A = \{-3, -2, -1, 0, 1, 2, 3\}$ ని సమితి నిర్మాణ రూపంలో వ్రాయండి.

జ. $A = \{x : x \in Z$ మరియు $-3 \le x \le 3\}$

3. $A = \{x : x \in N$ మరియు $50 \le x \le 60\}$ రోష్టర్ లేదా జాబితా పద్ధతిలో వ్రాయండి.

జ. $A = \{50, 51, 52, 53, 54, 55, 56, 57, 58, 59, 60\}$

4. పరిమిత మరియు అపరిమిత సమితులను నిర్వచించండి.

జ. మూలకాలను లెక్కించడానికి వీలుగా ఉంటే ఆ సమితిని పరిమిత సమితి లేదా లెక్కించడానికి వీలుకాకుంటే ఆ సమితిని "అపరిమిత" సమితి అంటారు.

5. తుల్య సమితిని నిర్వచించండి?

జ. $A = \{1, 2, 3\}$, $B = \{a, b, c\}$ ఇక్కడ మూలకాల సంఖ్య సమానం కానీ ఒకే మూలకాలు కావు. ఇలాంటి సమితులను తుల్య సమితులు అంటారు.

6. కింది వాటిలో ఏవి సమితులు

i) S తో మొదలయ్యే వారంలోని రోజులు

జ. సమితి అవుతుంది.

ii) 50 వరకు గల సహజ సంఖ్య

జ. ఒక సమితి అవుతుంది.

iii) మీ పాఠశాలలోని లావుగా ఉండే విద్యార్థులు

జ. సమితి కాదు

7. కింది సమితులను రోష్టర్ పద్ధతిలోకి మార్చి వ్రాయండి.

i) $A = \{x : x \in Z$ మరియు $-5 \le x \le 0\}$

జ. $A = \{-5, -4, -3, -2, -1, 0\}$

ii) $D = \{x : x$ అనునది ప్రధాన సంఖ్య మరియు 60 ని భాగించేది $\}$

జ. $D = \{2, 3, 5\}$

8. కింది సమితులను సమితి నిర్మాణ రూపంలో వ్రాయండి.

i) $A = \{2, 4, 6, 8, 10\}$

జ. $A = \{x : x$ అనేది 10 కంటే తక్కువ లేదా సమానంగా గల సరి సహజ సంఖ్య$\}$

ii) $B = \{3, 6, 9, ..., \infty\}$

జ. $\{x : x \in N$ మరియు x అనేది 3 యొక్క గుణిజం$\}$

iii) $C = \{2, 3, 5, 7\}$

జ. $\{x : x$ అనేది 10 కంటే తక్కువ గల ప్రధాన సంఖ్య$\}$

iv) $D = \left(-\sqrt{2}, \sqrt{2}\right)$

జ. $D = \{x : x$ మరియు $x^2 - 2 = 0$ కు సాధన$\}$

9. కింది దానిలో ఏవి పరిమిత మరియు ఏవి అపరిమిత సమితులు?

i) ఇచ్చిన రేఖకు సమాంతరం ఉండే రేఖల సమితి

జ. అపరిమితం

ii) భూమిపై గల జంతువుల సమితి

జ. పరిమితం

iii) వృత్తంపై బిందువుల సమితి

జ. అపరిమితం

10. కింది వానిలో ఏవి శూన్య సమితులు లేదా ఏక మూలక సమితులు

i) $A = \{x : x \in R$ మరియు x అనేది $x^2 + 2 = 0$ సాధన$\}$

జ. A కు సాధన ఉండదు కావున శూన్య సమితి.

ii) $B = \{x : x \in Z$ మరియు x అనునది $x - 3 = 0$ సాధన$\}$

జ. సాధన ఉంది. ఇది ఏకమూలక సమితి.

iii) $C = \{x : x \in R$ మరియు x అనునది $x^2 - 3 = 0$ సాధన$\}$

జ. $x^2 - 3 = 0 \Rightarrow x = \pm\sqrt{3}$ x పూర్ణ సంఖ్యల సమితికి చెందింది కావున ఇది శూన్య సమితి.

11. కింది వాటిని $A = B$ లేదా $A \simeq B$ లను గుర్తించండి.

i) $A = \{a\}$. $B = \{x : x$ అనేది సరిపదన సంఖ్య$\}$

జ. $A = B$ అవుతుంది.

ii) $A = \{1,2,3,4\}$, $B = \{x : x$ అనేది guava పదంలోని అక్షరం$\}$

జ. $A \simeq B$ అవుతుంది.

iii) $A = \{x : x$ అనేది $x^2 - 5x + 6 = 0$ సాధన$\}$ $B = \{2,3\}$

జ. $A = B$ అవుతుంది.

గమనిక : $x^2 - 5x + 6 = 0 \Rightarrow (x-2)(x-3) = 0$

$\Rightarrow x = 2,3$

$\therefore B = \{2,3\}$

12. ఉన్నత సమితిని నిర్వచించుము?

జ. $A \subseteq B$ మరియు $A \neq B$ అయితే అపుడు సమితి A ను B కి క్రమ ఉపసమితి అని, సమితి B ని సమితి A కు ఉన్నత సమితి అని అందురు.

$$f'(c) = 0 \Rightarrow c^2 - \frac{10c}{3} + 2 = 0$$

$$3c^2 - 10c + 6 = 0$$

$$c = \frac{10 \pm \sqrt{10^2 - 4\times 3\times 6}}{2\times 3}$$

$$= \frac{10 \pm \sqrt{28}}{6} = \frac{5 \pm \sqrt{7}}{3}$$

$\therefore c$ యొక్క రెండు విలువలు వివృతాంతరం $(0,3)$లో ఉన్నవి.

2. $f(x) = \sin x + \cos x - 1,\ x \in \left[0, \frac{\pi}{2}\right]$ **ప్రమేయమునకు రోల్ సిద్ధాంతమును సరిచూడండి.**

సాధన : దత్త ప్రమేయము త్రికోణమితీయ ప్రమేయము.

$\therefore$ ఇది $\left[0, \frac{\pi}{2}\right]$ పై అవిచ్ఛిన్నము మరియు $\left[0, \frac{\pi}{2}\right]$ పై అవకలనీయము.

$f(0) = \sin 0 + \cos 0 - 1 = 1 - 1 = 0$

$f\left(\frac{\pi}{2}\right) = \sin\frac{\pi}{2} + \cos\frac{\pi}{2} - 1 = 1 - 1 = 0$

$\therefore f(0) = f\left(\frac{\pi}{2}\right)$

రోల్ సిద్ధాంతములోని అన్ని నియమములు తృప్తి చెందినవి.

$\therefore f'(x) = \cos x - \sin x$

$f'(c) = 0 \Rightarrow \cos c - \sin c = 0$

$\sin c = \cos c$

$\tan c = 1$

$\therefore c = \frac{\pi}{4}$

$c = \frac{\pi}{4} \in \left(0, \frac{\pi}{2}\right)$ లో ఉంటుంది.

$c \in \left(0, \frac{\pi}{2}\right)$ కావున

$f'(c) = 0$ అయ్యేటట్లు $c \in (0, \pi)$ లో ఉన్నది.

3. $y=(x-3)^2$ **పరావయలంపై (3,0), (4,1) లు రెండు బిందువులు. ఈ బిందువులను కలిపే జ్యా వక్రంపై ఏ బిందువు వద్ద స్పర్శరేఖకు సమాంతరంగా ఉంటుందో కనుక్కోండి.**

సాధన : $y=(x-3)^2$ ను అవకలనం చేయగా

$$\frac{dy}{dx}=2(x-3)$$

$$\therefore m_1=2(x-3)$$

(3,0), (4,1) లను కలిపే జ్యా వాలు $=\dfrac{y_2-y_1}{x_2-x_1}$

$$m_2=\frac{1-0}{4-3}=1$$

సమాంతర రేఖల వాలులు సమానము i.e., $m_1=m_2$

$$\therefore 2(x-3)=1$$

$$x-3=\frac{1}{2}$$

$$x=\frac{1}{2}+3=\frac{7}{2}=3.5$$

$\therefore x=3.5\in(3,4)$ (లెగ్రాంజ్ మధ్యమ మూల్య సిద్ధాంతము ప్రకారం)

$x=3.5$ అయిన

$$y=(x-3)^2$$

$$=(3.5-3)^2=(0.5)^2=0.25=\frac{1}{4}$$

$\therefore$ వక్రంపై $\left(\frac{7}{2},\frac{1}{4}\right)$ బిందువు వద్ద స్పర్శరేఖ సమాంతరంగా ఉండును.

25

గరిష్ఠ - కనిష్ఠ విలువలు

ఎలాంటి కొనుగోలులోనయినా, కొనే వస్తువుల సంఖ్య పెరిగిన కొలది చెల్లించాల్సిన మొత్తము పెరుగుతూ ఉంటుందని మనందరకు తెలుసు. $f(x) = 2x + 1,\ x > 0$ అనే ప్రమేయాన్ని పరిగణిద్దాం. 'x' కొనే వస్తువుల సంఖ్య అయినప్పుడు, $f(x)$ ప్రమేయము చెల్లించాల్సిన మొత్తాన్ని సూచిస్తుందనుకొందాం.

'x' విభిన్న విలువలకు $y = f(x) = 2x + 1, x > 0$ రేఖాచిత్రపటం పటం 25.1లో చూపబడింది.



పటం 25.1

పైరేఖాచిత్రాన్ని ఒకసారి పరిశీలిస్తే, x ధనాత్మక విలువలకు ప్రమేయం ఆరోహిస్తుండటాన్ని గమనించవచ్చు. x పెరిగినప్పుడు, ప్రమేయం విలువ తరగటాన్ని వేరే ఉదాహరణ ద్వారా ఊహించగలమా? అలాంటిదేదైనా కాలము, మానవశక్తికి సంబంధించినదై వుంటుంది. ఇవి విలోమానుపాతాన్ని సూచిస్తాయని మనం తెలుసుకోగలం. వేరే మాటల్లో చెప్పాలంటే పని చేసే వారి సంఖ్య తగ్గిపోతున్నప్పుడు, పని పూర్తయ్యే కాలం పెరుగుతుందని అర్థం చేసుకోగలం. అలాంటి ఒక ప్రమేయాన్ని $g(x) = \frac{2}{x},\ x > 0$ గా గ్రహించినప్పుడు 'x' విభిన్న విలువలకు $g(x)$ విలువలు పటం 25.2లో చిత్రీకరింపబడినాయి.



పటం 25.2

ఈ ఉదాహరణలను పరిశీలిస్తే, చలరాశులు విభిన్నములైనప్పటికీ ప్రమేయం ఆరోహిస్తుంది లేదా అవరోహిస్తుంది అనే ఉమ్మడి ధర్మాల గురించి తెలుసుకుంటాం. ఇంకా ప్రమేయాలు ఆరోహించే లేదా అధిరోహించే అంతరాలను చర్చిస్తూ, తద్వారా గరిష్ఠ మరియు కనిష్ఠ విలువలకు సంబంధించిన సమస్యలను సాధిస్తాం.

లక్ష్యాలు :

ఈ పాఠం చదివిన పిమ్మట మీరు నేర్చుకునే అంశాలు :

1. ఏకదిష్ట (ఆరోహణ మరియు అవరోహణ) ప్రమేయాన్ని నిర్వచించటం.
2. ఆరోహణ ప్రమేయానికి $\frac{dy}{dx} > 0$, అవరోహణ ప్రమేయానికి $\frac{dy}{dx} < 0$ అని తెలుసుకోవటం.
3. గరిష్ట, కనిష్ట బిందువులను నిర్వచించటం మరియు రేఖా చిత్రం ద్వారా ప్రమేయాల స్థానిక, గరిష్ట, కనిష్ట విలువల్ని గుర్తించటం.
4. మొదటి, రెండో తరగతి అవకలజాల ద్వారా ప్రమేయాలు గరిష్ట, కనిష్ట విలువలను రాబట్టే ప్రక్రియను కనుక్కోవటం.
5. గరిష్ట, కనిష్ట విలువలపై సరళమైన సమస్యల్ని సాధించటం.

ముఖ్యాంశాలు

1. ఆరోహణ ప్రమేయం : $f(x)$ ప్రమేయము (a,b) అంతరంలో ఆరోహణ చెందితే ప్రతి $x_2 > x_1$ కి $d(x_2) > f(x_1)$ అవుతుంది.
2. అవరోహణ ప్రమేయం : $f(x)$ ప్రమేయము (a,b) అంతరంలో అవరోహణం చెందితే ప్రతి $x_2 > x_1$ కి

$d(x_2) < f(x_1)$ అవుతుంది.

3. ఒక అంతరంలో $x = a$ బిందువుకు ఎడమవైపు $f^1(x) > 0$, కుడివైపు $f^1(x) < 0$ అయితే $x = a$, $f(x)$ ప్రమేయానికి స్థానిక గరిష్టం ఉంటుంది.

4. ఒక అంతరంలో $x = a$ బిందువుకు ఎడమవైపు $f^1(x) < 0$, కుడివైపు $f^1(x) > 0$ అయితే $x = a$ వద్ద $f(x)$ప్రమేయానికి స్థానిక కనిష్టం ఉంటుంది.

5. రెండో తరగతి అవకలన పరీక్ష :

1) $f^1(a) = 0, f^{11}(a) < 0$ అయితే $x = a$ వద్ద $f(x)$ ప్రమేయానికి స్థానిక గరిష్టం ఉంటుంది.

2) $f^1(a) = 0,\ f^{11}(a) > 0$ అయితే $x = a$ వద్ద $f(x)$ప్రమేయానికి స్థానిక కనిష్టం ఉంటుంది.

3) $f^1(a) = 0, f^{11}(a) = 0$ అయిన సందర్భంలో $x = a$ వద్ద గరిష్ట, కనిష్టలను నిర్ణయించడానికి x విలువ a ద్వారా పోయినప్పుడు $f^1(x)$ లో వచ్చే గుర్తు మార్పును పరిశీలిస్తాం.

II. స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

1. ప్రతి $x \in R$ లకు $f(x) = 4x + 7$ ఏక దిష్ట ప్రమేయమని చూపండి.

సాధన : x యొక్క రెండు విలువలు $x_1, x_2 \in R$ లు

$x_2 > x_1$ అయ్యేలా ఉన్నయనుకుందాం. ... (1)

(1)ని 4చే గుణించగా, $4x_2 > 4x_1$ ... (2)

(2)కు ఇరువైపులా 7 కూడగా $4x_2 + 7 > 4x_1 + 7$

అంటే $f(x_2) > f(x_1)$

అంటే $x_1 > x_1$ కి $f(x_2) > f(x_1)$ అయిందన్నమాట.

$\therefore f(x) = 4x + 7$ ఏకదిష్ట ప్రమేయం (ఆరోహిత ప్రమేయం.)

2. అన్ని $x \in R$ లకు $f(x) = 7 - 2x$ ప్రమేయము ఏకదిష్ట అవరోహణమవుతుందని చూపండి

సాధన: x యొక్క రెండు విలువలు $x_1, x_2 \in R$ లు

$x_2 > x_1$ అయ్యేలా ఉన్నాయనుకుందాం ... (1)

(1) ని -2చే గుణించగా $-2x_2 < -2x_1$ .. (2)

(2) కు ఇరువైపులా 7 కలుపగా $7-2x_2 < 7-2x_1$

అంటే $f(x_2) < f(x_1)$

అంటే $x_2 > x_1$ కి $f(x_2) < f(x_1)$ అయిందన్నమాట.

$\therefore f(x) = 7-2x$ ఏకదిష్ట అవరోహణ ప్రమేయం.

3. అన్ని $x < 0$ లకు $f(x) = x^2$ కచ్చిత అవరోహణ ప్రమేయమని చూపండి.

సాధన: x యొక్క ఏ రెండు విలువలకు అయిన, $x_1 > x_2$ గా గ్రహించి.. (1)

$x_2.x_2 < x_1, x_2$ (x^2 చే ఇరువైపులా గుణిస్తే)

$x_2{}^2 < x_1.x_2$ ...(2)

ఇంకనూ $x_1.x_2 < x_1.x_1$ (x_1 చే ఇరువైపులా గుణిస్తే)

$x_1x_2 < x_1{}^2$ ... (3)

(2), (3)ల నుండి $x_2{}^2 < x_1x_2 < x_1{}^2$

$\Rightarrow x_2{}^2 < x_1{}^2 \Rightarrow f(x_2) < f(x_1)$

$\therefore$(1), (4)ల నుండి $x_2 > x_1$ కి $f(x_2) < f(x_1)$ కావున

అన్ని $x < 0$ లకు $f(x)$ కచ్చిత అవరోహణ ప్రమేయం.

III. దీర్ఘ సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

1. x యొక్క మే విలువల వద్ద $f(x) = x^2 - 6x + 8$ ప్రమేయం ఆరోహణం లేదా అవరోహణం అయ్యేది కనుక్కోండి.

సాధన: $f(x) = x^2 - 6x + 8$

$f^1(x) = 2x - 6$

ఆరోహణ ప్రమేయానికి $f^1(x) > 0$

$\Rightarrow 2x - 6 > 0$

$\Rightarrow 2(x-3)>0$

$\therefore x-3>0$ కి $\Rightarrow x-3>0$ లేదా $x>3$

$f^1(x)<0$ ఆరోహణం

అవరోహణ ప్రమేయానికి $\Rightarrow 2x-6<0$

$\Rightarrow 2(x-3)<0$

$\Rightarrow x-3<0$ లేదా $x<3$

$\therefore x<3$ లేదా $f(x)$ అవరోహణం

2. $f(x)=2x^3-3x^2-12x+6$ ప్రమేయం ఆరోహణం లేదా అవరోహణం కాగల అంతరాలను కనుక్కోండి.

సాధన: $f(x)=2x^3-3x^2-12x+6$

$f(x)=6x^2-6x-12$

$=6\left(x^2-x-2\right)$

$=6(x-2)(x+1)$

ఆరోహణ ప్రమేయానికి $f^1(x)>0$

$\Rightarrow 6(x-2)(x+1)>0$

$\Rightarrow (x-2)(x+1)>0$

రెండు కారణాంకాల లబ్ధం ధనాత్మకమైనపుడు, ఆ కారణాంకాలు రెండునూ ధనాత్మకం లేదా రుణాత్మకం అయి ఉండాలి.

అంటే $(x-2)>0$ మరియు $x+1>0$ మరియు $x-2<0$ మరియు $x<-1$

$\Rightarrow x>2, x>-1$ లేదా $x<2, x<-1$

$\Rightarrow x>2, x>-1$ లేదా $x<-1, x<2$

$\therefore x>2$ మరియు $x<-1$

$\therefore f(x)$ ఆరోహించే అంతరం $x>2, x<-1$

ఆరోహణ ప్రమేయానికి, $f^1(x) < 0$

$\Rightarrow 6(x-2)(x+1) < 0$

$\Rightarrow (x-2)(x+1) < 0$

రెండు కారణాంకాల లబ్ధం రుణాత్మకమైనపుడు, ఆ కారణాంకాల్లో ఒకటి ధనాత్మకం, రెండోది రుణాత్మకం అయి ఉండాలి.

$x-2>0$ మరియు $x+1<0$ లేదా

$x-2<$ మరియు $x+1>0$

$\Rightarrow x>2, x<-1$ లేదా $x<2, x>-1$

$x>2$ మరియు $x<-1$ అనేది ఒకేసారి సంభవం కాదు.

$x>2, x>-1$ అంటే $x<2, -1<x$

కాబట్టి దీనిని $-1<x<2$ గా రాయవచ్చు.

$\therefore f(x)$ అవరోహించే అంతరం : $-1<x<2$

3. ప్రమేయము $f(x) = x^3 - 6x^2 - 36x + 7$ ఆరోహించే లేదా అవరోహించే అంతరాలను కనుక్కోండి.

సాధన: $f(x) = x^3 - 6x^2 - 36x + 7$

$f^1(x) = 3x^3 - 12x^2 - 36x + 7 = 3\left(x^2 - 4x - 12\right)$

$= 3(x-6)(x+2)$

ఆరోహణ ప్రమేయానికి, $f^1(x) > 0$

$\Rightarrow 3(x-6)(x+2) > 0$

$\Rightarrow (x-6)(x+2) > 0$

రెండు కారణాంకాల లబ్ధం ధనాత్మకమైనప్పుడు, ఆ కారణాంకాలు రెండునూ ధనాత్మకం లేదా రుణాత్మకం అయి ఉండాలి.

$(x-6)>0$ మరియు $x+2>0$ లేదా $x-6<0$ మరియు $x+2<0$

$\Rightarrow x>6, x>-2$ లేదా $x<6, x<-2$

$\Rightarrow x > 6, x > -2$ లేదా $x < -2, x < 6$

$\therefore f(x)$ మరియు $x > 6, x < -2$

$\therefore x > 6$ మరియు $x < -2$

$\therefore f(x)$ ఆరోహించే అంతరము $x > 6, x < -2$

అవరోహణ ప్రమేయానికి $f^1(x) < 0$

$\Rightarrow 3(x-6)(x+2) < 0$

$\Rightarrow (x-6)(x+2) < 0$

రెండు కారణాంకాల లబ్ధం రుణాత్మమైనప్పుడు, ఆ కారణాంకాల్లో ఒకటి ధనాత్మకం, రెండోది రుణాత్మకం అయి ఉండాలి. అంటే

$x - 6 > 0$ మరియు $x + 2 < 0$ లేదా $x - 6 < 0$ మరియు $x > -2$

$x > 6$, $x < -2$ లేదా $x < 6$, $x > -2$

$\therefore x < 6, x < -2$ ఒకేసారి సంబవం కాదు.

$\Rightarrow -2 < x < 6$

$\therefore f(x)$ అవరోహించే అంతరం $-2 < x < 6$

4. $y = \frac{x}{2} + \frac{2}{x}, x \neq 0$ ప్రమేయం ఆరోహించే లేదా అవరోహించే అంతరాలను కనుక్కోండి.

సాధన: $y = \frac{x}{2} + \frac{2}{x}, x \neq 0$

$$\frac{dy}{dx} = \frac{1}{2} - \frac{2}{x^2} = \frac{x^2 - 4}{2x^2} = \frac{(x-2)(x+2)}{2x^2}$$

అన్ని వాస్తవ x లకు x^2 ధనాత్మకం.

ఆరోహణ ప్రమేయానికి $f^1(x) > 0$

$\Rightarrow (x-2)(x+2) > 0$

$\Rightarrow (x-2) > 0, x+2 > 0$ లేదా $\Rightarrow x - 2 < 0, x + 2 < 0$

$\Rightarrow x > 2, x > -2$ లేదా $x < 2, x < -2$

$\Rightarrow x > 2$ మరియు $x < -2$ లకు ప్రమేయం ఆరోహణం

అవరోహణ ప్రమేయానికి $f^1(x) < 0$

$(x-2)(x+2) < 0$

$\Rightarrow x-2 > 0, x+2 < 0$ లేదా $x-2 < 0, x+2 > 0$

$\Rightarrow x > 2, x < -2$ లేదా $x < 2, x > -2$

$\Rightarrow x > 2, x < -2$ లేదా $x < 2, -2 < x$

$\therefore -2 < x < 2$ లకు ప్రమేయం అవరోహణం

5. $f(x) = x^4 - 2x^2$ ప్రమేయం ఆరోహణ లేదా అవరోహణ అంతరాలను కనుక్కోండి.

సాధన: $f(x) = x^4 - 2x^2$

$f^1(x) = 4x^2 - 4x = 4x\left(x^2 - 1\right)$

$= 4x(x-1)(x+1)$

$x > 1 \Rightarrow f^1(x) > 0$

$-1 < x < 0 \Rightarrow f^1(x) > 0$

$\therefore x > 1, -1 < x < 0$ లో $f(x)$ ఆరోహణం

$x > -1 \Rightarrow f^1(x) < 0$

$0 < x < 1 \Rightarrow f^1(x) < 0$

$\therefore x > -1, 0 < x < 1$ లో $f(x)$ అవరోహణం.

6. $y = \frac{x}{4} + \frac{4}{x}, x \neq 0$ ప్రమేయం ఆరోహణ లేదా అవరోహణ అంతరాలను కనుక్కోండి.

సాధన: $f(x) = \frac{x}{4} + \frac{4}{x}$

$$f^1(x) = \frac{1}{4} - \frac{4}{x^2} = \frac{x^2 - 16}{4x^2}$$

అన్ని వాస్తవ x లక $4x^2$ ధనాత్మకం

ఆరోహణ ప్రమేయానికి $f^1(x) > 0$

$$\Rightarrow \left(x^2 - 16\right) > 0$$

$$(x-4)(x+4) > 0$$

$\Rightarrow x - 4 > 0, x + 4 > 0$ లేదా $x - 4 < 0, x + 4 < 0$

$\Rightarrow x > 4, x > -4$ లేదా $x < 4, x < -4$

$\Rightarrow x > 4$ మరియు $x < -4$ లకు ప్రమేయం ఆరోహణం

అవరోహణ ప్రమేయానికి $f^1(x) < 0$

$$\Rightarrow (x-4)(x+4) < 0$$

$\Rightarrow x - 4 > 0, x + 4 < 0$ లేదా $x - 4 < 0, x + 4 > 0$

$\Rightarrow x > 4, x < -4$ లేదా $x < 4, x > -4$

$\Rightarrow x > 4, x < -4$ లేదా $x < 4, -4 < x$

$\Rightarrow -4 < x < 4$ లకు ప్రమేయం అవరోహణం.

IV. వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు)

1. $f(x) = x^3 - 3x^2 - 9x$ ప్రమేయానికి గరిష్ట (స్థానిక గరిష్ట) మరియు కనిష్ట (స్థానిక కనిష్ట) విలువలను కనుక్కోండి.

సాధన: $f(x) = x^3 - 3x^2 - 9x$

$$f^1(x) = 3x^2 - 3x - 9$$

సోపానం 1: $f^1(x) = 0 \Rightarrow 3x^2 - 6x - 9 = 0$

$$\Rightarrow x^2 - 2x - 3 = 0$$

$\Rightarrow (x-3)(x-1)=0$

$\Rightarrow x=3,-1$

$\therefore$ నిశ్చల బిందువులు $x=3,-1$

సోపానం2: $x<3 \Rightarrow f^1(x)<0$ మరియు

$x>3 \Rightarrow f^1(x)>0$

$\therefore 3$ సమీపతలో $f^1(x)$ గుర్తు రుణాత్మకం నుండి ధనాత్మకం అవుతుంది.

$\therefore x=3$ వద్ద $f(x)$ కనిష్ఠ విలువ పొంది ఉన్నది.

సోపానం3: $x<-1 \Rightarrow f^1(x)>0$ మరియు

$x>-1 \Rightarrow f^1(x)<0$

$\therefore -1$ సమీపతలో $f^1(x)$ గుర్తు ధనాత్మకం నుండి రుణాత్మకం అవుతుంది.

$\therefore x=-1$ వద్ద $f(x)$ గరిష్ఠ విలువ పొంది ఉన్నది.

$\therefore x=-1, x=3$ లు ప్రమేయానికి గరిష్ఠ మరియు కనిష్ఠ బిందువులు.

$\therefore$ గరిష్ఠ విలువ $=f(-1)=(-1)^3-3(-1)^2-9(-1)$

$=-1-3+9=5$

కనిష్ఠ విలువ $f(3)=3^3-3(3)^2-9(3)=-27$

$\therefore (-1,5),(3,-27)$ లు స్థానిక గరిష్ఠ, కనిష్ఠ బిందువులై ఉన్నవి.

2. $f(x)=2x^3-3x^2-12x+8$ ప్రమేయానికి గల అన్ని స్థానిక గరిష్ఠ మరియు కనిష్ఠ విలువల్ని కనుక్కోండి.

సాధన: $f(x)=2x^3-3x^2-12x+8$

$f^1(x)=6x^2-6x-12$

$=6\left(x^2-x-2\right)$

$f^1(x)=6(x+1)(x-2)$

$f^1(x)=0 \Rightarrow 6(x+1)(x-2)=0$

$\Rightarrow x=-1, x=2$

$\therefore x=-1, x=2$ ల వద్ద $f^1(x)=0$

ఈ బిందువులు స్థానిక గరిష్ట లేదా స్థానిక కనిష్ట లేదా యేదీకాదు అనేది పరిశీలిద్దాం.

$x=-1$ ఎడమవైపు $x=-1.1$ మరియు కుడివైపు విలువ $x=-0.9$ వద్ద $f^1(x)=0$ పరిశీలిద్దాం.

$f^1(-1.1)=6(-1.1+1)(-1.1-2)$

$\Rightarrow f^1(x)>0$

$f^1(-0.9)=6(0.9+1)(-0.9-2) \Rightarrow f^1(x)<0$

$\therefore x=-1$ వద్ద స్థానిక గరిష్టం ఉన్నది.

$x=2$ కు ఎడమ వైపు విలువ $x=1.9$ మరియు కుడివైపు విలువ $x=2.1$ వద్ద

$f^1(1.9)=6(1.9+1)(1.9-2)<0$

$\therefore f^1(1.9)<0$

$f^1(2.1)=6(2.1+1)(2.1-2)>0$

$\Rightarrow f^1(2.1)>0$

ఈ రెండిటి నుంచి $x=2$ అనేది స్థానిక గరిష్ట బిందువు.

$f(-1)=-2-3+12+8=15$

$f(2)=2(8)-3(4)-12(2)+8=-12$

$f^1(x)$ గుర్తు

$x=-1$ బిందువు		$x=2$ బిందువు	
-1 కి ఎడమ ధనాత్మకం	-1 కి కుడి రుణాత్మకం	2 కి ఎడమ రుణాత్మకం	2 కి కుడి ధనాత్మకం
స్థానిక గరిష్టం		స్థానిక కనిష్టం.	

3. $-< x < \frac{\pi}{2}$ కి $f(x) = \sin x + \cos x$ ప్రమేయానికి స్థానిక గరిష్ట మరియు కనిష్ట విలువలను కనుక్కోండి.

సాధన: $f(x) = \sin x + \cos x$

$f^1(x) = \cos x - \sin x$

$f^1(x) = 0 \Rightarrow \cos x - \sin x = 0$

$\Rightarrow Tanx = 1$

$\Rightarrow x = \frac{\pi}{4}\left(0 < x < \frac{\pi}{2}\right)$

$x = \frac{\pi}{4}$ వద్ద $x < \frac{\pi}{4} \Rightarrow \cos x > \sin x$

$\Rightarrow f^1(x) = \cos x - \sin x > 0$

$x > \frac{\pi}{4} \Rightarrow \cos x - \sin x < 0$

$\Rightarrow f^1(x) = \cos x - \sin x < 0$

$\therefore \frac{\pi}{4}$ సమీపతలో $f^1(x)$ ధనాత్మకం నుండి రుణాత్మకంగా మారుతుంది. కావున $x = \frac{\pi}{4}$ అనేది స్థానిక గరిష్ట బిందువు మరియు

గరిష్ట విలువ $= f\left(\frac{\pi}{4}\right) = \frac{1}{\sqrt{2}} + \frac{1}{\sqrt{2}} = \sqrt{2}$

$\therefore$ స్థానిక గరిష్ట బిందువు $= \left(\frac{\pi}{4}, \sqrt{2}\right)$

4. $f(x) = (x-1)(x+2)^2$ ప్రమేయానికి స్థానిక గరిష్ట మరియు కనిష్ట బిందువులను గుర్తించి, ఆ బిందువుల వద్ద స్థానిక గరిష్ట మరియు కనిష్ట విలువల్ని కూడా కనుక్కోండి.

సాధన : $f(x) = (x-1)(x+2)^2$

$f'(x) = (x-1)2(x+2) + (x+2)^2_{.1}$

$= (x+2)(2x-2+x+2)$

$= 3x(x+2)$

సోపానం1: $f^1(x) = 0 \Rightarrow 3x(x+2) = 0$

$\Rightarrow x = 0, -2$

$\therefore$ నిశ్చల బిందువులు $x = 0, -2$

సోపానం 2: $x < 0 \Rightarrow f^1(x) < 0$

$x. > \Rightarrow f^1(x) > 0$

$\therefore$ 0 సమీపతలో $f(x)$ గుర్తు రుణాత్మకం నుండి ధనాత్మకం అవుతుంది.

$\therefore x = 0$ వద్ద $f(x)$ కనిష్ట విలువ పొంది ఉన్నది.

సోపానం 3: $x < -2 \Rightarrow f^1(x) > 0$

$x > -2 \Rightarrow f^1(x) < 0$

-2 సమీపతతో $f(x)$ గుర్తు ధనాత్మకం నుండి రుణాత్మకం అవుతుంది.

$\therefore -2$ వద్ద $f(x)$ గరిష్ట విలువ పొంది ఉన్నది.

$\therefore x = -2$, -2లు ప్రమేయానికి కనిష్ట మరియు కనిష్ట బిందువులై ఉన్నవి.

$\therefore$ కనిష్ట విలువ $= f(0) = -1(2)^2 = -4$

గరిష్ట విలువ $= f(-2) = -1(0) = 0$

$\therefore (0,-4), (-2,0)$ లు స్థానిక కనిష్ట, స్థానిక గరిష్ట బిందువులై ఉన్నవి.

5. $f(x) = 2x^3 - 21x^2 + 36x - 20$ ప్రమేయానికి స్థానిక కనిష్ట విలువను కనుక్కోండి.

సాధన: $f(x) = 2x^3 - 21x^2 + 36x - 20$ అనుకుందాం.

$f^1(x) = 6x^2 - 42x + 36$

$= 6\left(x^2 - 7x + 6\right)$

$= 6(x-1)(x-6)$

స్థానిక కనిష్ట లేదా గరిష్టకు $f^1(x) = 0$

$\Rightarrow 6(x-1)(x-6) = 0$

$\Rightarrow x = 1, 6$

$f^{11}(x) = \frac{d}{dx}\left(f^1(x)\right)$

$= \frac{d}{dx}\left[6\left(x^2 - 7x + 6\right)\right]$

$= 6(2x-7) = 12x - 42$

$x = 1 \Rightarrow f^{11}(1) = 6(2.1-7) = -30 < 0$

$\therefore x = 1$ అనేది స్థానిక గరిష్ట బిందువు.

$f(1) = 2(1)^3 + 21(1)^2 + 36(1) - 20 = 3$ స్థానిక గరిష్ట విలువ

$x = 6 \Rightarrow f^{11}(6) = 6(2.6-7) = 30 > 0$

$\therefore x = 6$ అనేది స్థానిక కనిష్ట బిందువు.

$\therefore f(6) = 2(6)^3 - 21(6)^2 + 36(6) - 20 = -128$ స్థానిక కనిష్ట విలువ

6. *a*) $[-3,-1]$ అంతరంలో $2x^3 - 24x + 107$ యొక్క గరిష్ట విలువను కనుక్కోండి.

b) $[1,3]$ అంతరంలో పై ప్రమేయానికి కనిష్ట విలువను కనుక్కోండి.

సాధన: *a*) $f(x) = 2x^3 - 24x + 107$ అనుకుంటే..

$f'(x) = 6x^2 - 24$

గరిష్ట, కనిష్టలక $f'(x) = 0$

$\Rightarrow 6x^2 - 24 = 0$

$\Rightarrow x^2 - 4 = 0$

$\Rightarrow x = -2, 2$

-2 విలువ $[-3,-1]$ అంతరంలో వుంటుంది. కావున $x = -2$ వద్ద మాత్రమే గరిష్టం వుంటుంది.

$f''(x) = 12x$

$f''(-2) = 12(-2) = -24 < 0$

$\therefore x = -2$ వద్ద గరిష్టం ఉంటుంది.

$\therefore$ గరిష్ట విలువ $= 2(-2)^3 - 24(-2) + 107 = 139$

ఈ విధంగా, గరిష్ట బిందువు -2 లేదా $[-3,-1]$ అంతరానికి చెందినవై, గరిష్ట విలువ 139కలిగి ఉన్నది.

$b)$ $f''(x) = 12x$

$[1,3]$ అంతరంలో 2వుంటుంది. కాబట్టి

$f''(2) = 12(2) = 24 > 0$

$\therefore x = 2$ వద్ద $f(x)$ కనిష్ట విలువను కలిగి ఉంటుంది.

కనిష్ట విలువ $= 2(2)^3 - 24(2) + 107 = 75$

7. $(0,\pi)$ లో $f(x) = \sin x(1+\cos x)$ ప్రమేయానికి గల గరిష్ట మరియు కనిష్ట విలువల్ని కనుక్కోండి.

సాధన: $f(x) = \sin x(1+\cos x)$

$f'(x) = \cos x(1+\cos x) + \sin x(-\sin x)$

$= \cos x + \cos^2 x - \sin^2 x$

$= \cos x + \cos^2 x - \left(1 - \cos^2 x\right)$

$= 2\cos^2 x + \cos x - 1\cdot$

నిశ్చల బిందువులకు $f'(x) = 0$

$\Rightarrow 2\cos^2 x + \cos x - 1 = 0$

$$\Rightarrow \cos x = \frac{-1 \pm \sqrt{1+8}}{4} = \frac{-1 \pm 3}{4} = -1.\frac{1}{2}$$

$$\therefore x = \pi, \frac{\pi}{3}$$

$$f''(x) = 4\cos x(-\sin x) - \sin x$$

$$= -4\cos x \sin x - \sin x$$

$$f''\left(\frac{\pi}{3}\right) = -4\cos\frac{\pi}{3}\sin\frac{\pi}{3} - \sin\frac{\pi}{3}$$

$$= 4.\frac{1}{2}.\frac{\sqrt{3}}{2} - \frac{\sqrt{3}}{2}$$

$$= -\sqrt{3} - \frac{\sqrt{3}}{2}$$

$$\therefore f''\left(\frac{\pi}{3}\right) < 0$$

$\therefore$ $x = \frac{\pi}{3}$ వద్ద గరిష్ట విలువ ఉంటుంది.

$$f\left(\frac{\pi}{3}\right) = \sin\frac{\pi}{3}\left(1 + \cos\frac{\pi}{3}\right) = \frac{\sqrt{3}}{2}\left(1 + \frac{1}{2}\right) = \frac{3\sqrt{3}}{4}$$

$$f''(0) = 0, f''(\pi) = 0$$

$$f(0) = 0, f(\pi) = 0$$

$\therefore x = \frac{\pi}{3}$ వద్ద $f(x)$ గరిష్ట విలువ $= \frac{3\sqrt{3}}{4}$

$x = 0, \pi$ ల వద్ద కనిష్ట విలువ $= 0$.

8. $f(x) = -x^3 + 12x^2 - 5$ ప్రమేయానికి రెండో తరగతి అవకలజాలను ఉపయోగించి స్థానిక గరిష్ట మరియు స్థానిక కనిష్ట విలువలను కనుక్కోండి.

సాధన: $f(x) = -x^3 + 12x^2 - 5$

$f'(x) = -3x^2 + 24x = -3x(x-8)$

స్థానిక గరిష్ట లేదా కనిష్టకు, $f'(x) = 0$.

$\Rightarrow -3x(x-8) = 0$

$\Rightarrow x = 0, 8$

$f''(x) = -6x + 24$

$x = 0 \Rightarrow f''(0) = 24 > 0$

$\therefore x = 0$ అనేది స్థానిక కనిష్ట బిందువు.

$f(0) = -0^3 + 12 \times 0^2 - 5 = -5$ స్థానిక కనిష్ట విలువ

$x = 8 \Rightarrow f''(8) = -6 \times 8 + 24 = -48 + 24 = -24 < 0$

$x = 8$ అనేది స్థానిక గరిష్ట విలువ

$f(8) = -8^3 + 12 \times 8^2 - 5 = -512 + 768 - 5 = 251$ స్థానిక గరిష్ట విలువ.

9. $f(x) = \sin x + \cos x, 0 < x < \frac{\pi}{2}$ రెండో తరగతి అవకలజాలను ఉపయోగించి స్థానిక గరిష్ట మరియు స్థానిక కనిష్ట విలువలను కనుక్కోండి.

సాధన: $f(x) = \sin x + \cos x$

$f'(x) = \cos x - \sin x$

నిశ్చల బిందువులకు, $f'(x) = 0$

$\Rightarrow \cos x - \sin x = 0$

$\Rightarrow Tanx = 1 \Rightarrow x = \frac{\pi}{4}$

$x = \frac{\pi}{4}$ ε $0 < x < \frac{\pi}{2}$

$f''(x) = \frac{d}{dx}(\cos x - \sin x)$

$= -\sin x - \cos x$

$x = \frac{\pi}{4} \Rightarrow f''\left(\frac{\pi}{4}\right) = -\sin\frac{\pi}{4} - \cos\frac{\pi}{4}$

$= \frac{-1}{\sqrt{2}} - \frac{1}{\sqrt{2}} = \frac{-2}{\sqrt{2}} < 0$

$x = \frac{\pi}{4}$ వద్ద స్థానిక గరిష్ట విలువ.

$f\left(\frac{\pi}{4}\right) = \sin\frac{\pi}{4} + \cos\frac{\pi}{4} = \frac{1}{\sqrt{2}} + \frac{1}{\sqrt{2}} = \frac{2}{\sqrt{2}} = \sqrt{2}$

$\therefore x = \frac{\pi}{4}$ వద్ద గరిష్ట విలువ $\sqrt{2}$.

10. మొత్తం 70 మరియు లబ్ధం గరిష్టం అయ్యే రెండు ధనరాశుల్ని కనుక్కోండి.

సాధన: ఒక రాశి x అనుకుందాం.

రెండు రాశుల మొత్తం 70 కాబట్టి రెండోరాశి $70 - x$ అవుతుంది. ఈ రెండునూ ధనరాశులు కావున అవి $x > 0, (70 - x) > 0$ అవుతాయి.

$70 - x > 0 \Rightarrow x < 70$

$0 < x < 70$

వీటి లబ్ధం $f(x)$ అనుకుంటే

$f(x) = x(70 - x) = 70x - x^2$

$\Rightarrow f'(x) = 70 \times 1 - 2x = 70 - 2x$

గరిష్టం కొరకు $f'(x) = 0$

$\Rightarrow 70 \times 1 - 2x = 0$

$\Rightarrow x = 35$

$f''(x) = \frac{d}{dx}(70 - 2x)$

$f''(x) = -2$

$f''(35) = -2 < 0$

$\therefore x = 35$ వద్ద $f(x)$కు గరిష్టం ఉంటుంది.

$70 - x = 70 - 35 = 35$ రెండో సంఖ్య అవుతుంది.

కావాల్సిన రాశులు లేదా సంఖ్యలు $35, 35$

11. రెండు సంఖ్యల మొత్తం 15 అయి, ఒక దాని వర్గము మరియు రెండో దాని ఘనముల లబ్ధము గరిష్టమైతే ఆ సంఖ్యలను కనుక్కోండి.

సాధన: ఒక రాశి x అనుకుందాం.

రెండు రాశుల మొత్తం 15 అయిన రెండవ రాశి $15 - x$ అవుతుంది.

$\therefore f(x) = x^2 (15 - x)^3$ అనుకొనుము

$$f'(x) = x^2.3 \times (15 - x)^2 (-1) + (15 - x)^3 .2x$$

$$= x(15 - x)^2 \left[-3x + 2(15 - x)\right]$$

$$= x(15 - x)^2 (30 - 5x)$$

నిశ్చల బిందువులకు $f'(x) = 0 \Rightarrow x(15 - x)^2 (30 - 5x) = 0$

$\Rightarrow x = 0, 15, 6$

$$f''(x) = \frac{d}{dx}\left[(15 - x)^2 \left(30x - 5x^2\right)\right]$$

$$= \left(15 - x^2\right)(30 - 10x) + \left(30x - 5x^2\right) \times 2(15 - x)(-1)$$

$$= 10\left(15 - x^2\right)(3 - x) - 2x(30 - 5x)(15 - x)$$

$x = 0 \Rightarrow f''(0) = 10 \times 15 \times 3 - 2 \times 0 = 450 > 0$

$\therefore x = 0$ వద్ద కనిష్ట విలువ

$x = 15 \Rightarrow f''(15) = 0$

$x = 15$ వద్ద కనిష్ట, గరిష్ట విలువలు రెండు లేవు.

$x = 6 \Rightarrow f''(6) = 10(15-6)^2(3-6) - 2\times 6(30-6)(15-6)$

$= 10\times 81\times(-3) - 12\times 24\times 9$

$= -2430 - 2592$

$= -5022$

$\therefore f''(6) < 0$

$x = 6$ వద్ద $f(x)$ గరిష్టం.

$x = 6$ అయిన $15 - x = 15 - 6 = 9$ రెండవ రాశి

ఆ రెండు సంఖ్యలు $6, 9$.

12. దత్త వైశాల్యం గల దీర్ఘచతురస్రానికి కనిష్ట చుట్టు కొలతను కలిగి ఉండేది. చతురస్రమని చూపండి.

సాధన: దీర్ఘ చతురస్రం పొడవు, వెడల్పులు x, y అనుకుందాం.

$\therefore$ వైశాల్యం $A = xy$

$$y = \frac{A}{x} \quad \ldots (1)$$

దీర్ఘ చతుర్రస్రం చుట్టు కొలత $P = 2(x+y)$

$$P = 2\left(x + \frac{A}{x}\right)$$

$$\therefore \frac{d}{dx} = 2\left(1 - \frac{A}{x^2}\right)$$

కనిష్టకు $\frac{dp}{dx} = 0$

$$\Rightarrow 2\left(1 - \frac{A}{x^2}\right) = 0$$

$\Rightarrow A = x^2$ లేదా $x = \sqrt{A}$

$$\frac{d^2P}{dx^2} = \frac{d}{dx}\left[2\left(1 - \frac{A}{x^2}\right)\right]$$

$$= 2 \times \frac{-(-2A)}{x^3}$$

$= \frac{4A}{x^3}$ ఇది ధనాత్మకం.

$\therefore x = \sqrt{A}$ అయినప్పుడు చుట్టుకొలత కనిష్టం.

$$y = \frac{A}{x} = \frac{x^2}{x} = x \qquad \left(\because A = x^2\right)$$

$\therefore$ దీర్ఘ చతురస్రం అనేది కనిష్ట చుట్టుకొలతకు చతురస్రం అవుతుంది.

13. దత్త వృత్తంలో అంతర్లిఖించబడిన గరిష్ట దీర్ఘ చతురస్రం చతురస్రం అవుతుందని చూపండి.

సాధన: 'r' వ్యాసార్థం గల వృత్తంలో $ABCD$ దీర్ఘ చతురస్రం అంతర్లిఖించబడిందనుకుందాం.

పటంలో, వృత్తవ్యాసం $AC = 2r$



$AB = x, BC = y$ అనుకుంటే

$AB^2 + BC^2 = AC^2$ లేదా $x^2 + y^2 = (2r)^2 = 4r^2 \ldots (1)$

దీర్ఘ చతురస్ర వైశాల్యం $A = xy$

$$A = x\sqrt{4r^2 - x^2}$$

$$\therefore \frac{dA}{dx} = \frac{x(-2x)}{2\sqrt{4r^2 - x^2}} + \sqrt{4r^2 - x^2} \times 1$$

$$\therefore \frac{dA}{dx} = \frac{4r^2 - 2x^2}{\sqrt{4r^2 - x^2}}$$

గరిష్ట, కనిష్టలకు $\frac{dA}{dx} = 0$.

$$\Rightarrow \frac{4r^2-2x^2}{\sqrt{4r^2-x^2}}=0 \Rightarrow 4r^2-2x^2=0$$

$$\Rightarrow x=\sqrt{2}-r$$

$$\frac{d^2A}{dx^2}=\frac{\sqrt{4r^2-x^2}\,(-4x)-\left(4r^2-2x^2\right)\dfrac{(-2x)}{2\sqrt{4r^2-x^2}}}{\left(\sqrt{\left(4r^2-x^2\right)}\right)^{-2}}$$

$$=\frac{-4x\left(4r^2-x^2\right)+x\left(4r^2-2x^2\right)}{\left(4r^2-x^2\right)^2}$$

$$=\frac{4\sqrt{2}\left(2r^2\right)+0}{\left(2r^2\right)^{\frac{3}{2}}}$$

$$=\frac{-8\sqrt{2}r^3}{2\sqrt{2}r^3}=-4<0$$

$\therefore x=\sqrt{2}r$ అయితే గరిష్టం.

(1) నుండి $y=\sqrt{4r^2-2r^2}=\sqrt{2}r$

$\therefore$ దీర్ఘచతురస్రం $ABCD$ ఒక చతురస్రము

14. కొంత ఉపరితలాన్ని మరియు గరిష్ట ఘనపరిమాణాన్ని కలిగిన మూతగల లంబ వృత్తాకార స్థూపం ఎత్తు, దాని భూవ్యాసానికి సమానమని చూపండి.

సాధన: స్థూపం ఉపరితలం 'S', ఘనపరిమాణం 'V', ఎత్తు 'h', భూవ్యాసార్థం 'r' అనుకొనుము.

$\therefore S=2\pi rh+2\pi r^2 \quad \ldots (1)$

$V=\pi r^2 h$

$$V = \pi r^2 \left(\frac{s - 2\pi r^2}{2\pi r} \right)$$

$$= \frac{r}{2}\left(s - 2\pi r^2\right)$$

$$V = \frac{sr}{2} - \pi r^3$$

$$\frac{dv}{dr} = \frac{s}{2} - \pi\left(3r^2\right)$$

గరిష్ట లేదా కనిష్టకు $\frac{dv}{dr} = 0$

$$\frac{s}{2} - \pi\left(3r^2\right) = 0$$

$$S = 6\pi r^2$$

(1) నుండి

$$6\pi r^2 = 2\pi rh + 2\pi r^2$$

$$4\pi r^2 = 2\pi rh$$

$$2r = h \ \ldots \ (2)$$

$$\frac{d^2v}{dr^2} = \frac{d}{dr}\left(\frac{s}{2} - 3\pi r^2\right)$$

$$= -6\pi r \qquad \left[\because \frac{d}{dr}\left(\frac{s}{2}\right) = 0\right]$$

$$\therefore \frac{d^2v}{dr^2} < 0$$

$\therefore$ లంబ వృత్తాకార స్థూప గరిష్ట ఘనపరిమాణానికి ఎత్తు = భూవ్యాసం. అంటే $h = 2r$

15. 48సెం.మీ. భుజము కొలత గల చతురస్రాకారపు రేకు ముక్క నాలుగు మూలల నుండి నాలుగు చతురస్రాకార ముక్కలను కత్తిరించి మిగిలిన రేకును మడిచి మూతలేని పెట్టెను తయారు చేశారు. ఆ పెట్టె ఘనపరిమాణం గరిష్టం అయితే కత్తిరించిన చతురస్రాకారపు ముక్క భుజం కొలత కనుక్కోండి.

సాధన: కత్తిరించిన ముక్క భుజం కొలత x అనుకుంటే, పెట్టె ప్రతి భుజము పొడవు $(48-2x)$ మరియు ఎత్తు x అవుతుంది.



$x>0, 48-2x>0 \Rightarrow x<24$

ఇంకా $0<x<24$

పెట్టె ఘనపరిమాణం $V = lbh$

$=(48-2x)(48-2x)(x)$

$V=(48-2x)^2 x$

$\frac{dv}{dx}=(48-2x)^2\times 1+x.2(48-2x)(-2)$

$=(48-2x)(48-6x)$

గరిష్ట లేదా కనిష్టకు, $\frac{dv}{dx}=0$

$\Rightarrow (48-2x)(48-6x)=0$

$\Rightarrow x=24$ లేదా $x=8$

$0<x<24$ కాబట్టి $x=8$ పరిగణిద్దాం.

$\frac{d^2v}{dx^2}=\frac{d}{dx}\left[(48-2x)(48-2x)\right]$

$=(48-2x)(-6)+(48-6x)(-2)$

$=24x-384$

$\left(\frac{d^2v}{dx^2}\right)_{x=8}=24\times 8-384$

$=-192<0$

$\therefore x=8$కు ఘనపరిమాణం గరిష్టం.

$\therefore$ కత్తిరించిన చతురస్రాకారపు ముక్క కొలత 8సెం.మీ.

16. r సెం.మీ. వ్యాసార్థం గల గోళంలో అంతర్లిఖించబడిన గరిష్ట స్థూపం ఘనపరిమాణం కనుక్కోండి.

సాధన: అంతర్లిఖించబడిన స్థూపం ఎత్తు 'h, భూ వ్యాసార్థం 'R', ఘనపరిమాణం 'V' అనుకుంటే

$V = \pi R^2 h \cdots$ (1)

త్రిభుజము OCB నుంచి

$r^2 = \left(\frac{h}{2}\right)^2 + R^2$ ... (2) $\left(\because OB^2 = OC^2 + BC^2\right)$



$R^2 = r^2 - \frac{h^2}{4}$

$V = \pi\left(r^2 - \frac{h^2}{4}\right)h = \pi r^2 h - \frac{\pi h^3}{4}$

$\therefore \frac{dv}{dh} = \pi r^2 - \frac{3\pi h^2}{4}$

గరిష్ట, కనిష్టకు $\frac{dv}{dh} = 0$.

$\pi r^2 - \frac{3\pi h^2}{4} = 0$

$\Rightarrow h^2 = \frac{4r^2}{3} \Rightarrow h = \frac{2r}{\sqrt{3}}$

$\frac{d^2v}{dh^2} = \frac{-3\pi h}{2}$

$\therefore \left(\frac{d^2v}{dh^2}\right)_{\left(h=\frac{2r}{\sqrt{3}}\right)} = \frac{-3\pi \times 2r}{2 \times \sqrt{3}}$

$= -\sqrt{3}\pi r < 0$

$h = \frac{2r}{\sqrt{3}}$ అయితే V గరిష్టం.

$h = \frac{2r}{\sqrt{3}}$ ను (2) లో ప్రతిక్షేపిస్తే,

$$R^2 = r^2 - \frac{4r^2}{4 \times 3} = \frac{2r^2}{3}$$

$$\therefore R = \sqrt{\frac{2}{3}}\, r$$

$\therefore$ స్థూపం గరిష్ట ఘనపరిమాణం $= \pi R^2 h$

$$= \pi\left(\frac{2}{3}r^2\right)\frac{2r}{\sqrt{3}} = \frac{4\pi r^3}{3\sqrt{3}}\, cm^3$$

17. 100 ఘ.సెం.మీ. ఘనపరిమాణం ఉన్న మూత గల లంబ వృత్తాకార స్థూపానికి కనిష్ట సంపూర్ణతల వైశాల్యం ఉంటే భూవ్యాసార్థం కనుక్కోండి.

సాధన: స్థూప ఘనపరిమాణం $= \pi r^2 h = 100$

$$h = \frac{100}{\pi r^2}$$

మూతగల స్థూప సంపూర్ణతల వైశాల్యం $= T = 2\pi r(r + h)$

$$\therefore T = 2\pi r\left(r + \frac{100}{\pi r^2}\right)$$

$$= 2\pi r\left(\frac{\pi r^3 + 100}{\pi r^2}\right)$$

$$= \frac{2}{r}\left(\pi r^3 + 100\right)$$

$$T = 2\pi r^2 + \frac{200}{r}$$

$$\frac{dT}{dr} = 4\pi r - \frac{200}{r^2}$$

గరిష్ట / కనిష్ట విలువలకు $\frac{dT}{dr} = 0$

$$4\pi r - \frac{200}{r^2} = 0$$

$$\Rightarrow 4\left(\pi r^3 - 50\right) = 0$$

$$\Rightarrow r^3 = \frac{50}{\pi} = \left(\frac{50}{\pi}\right)^{\frac{1}{3}}$$

$$\frac{d^2T}{dr^2} = \frac{d}{dr}\left(4\pi r - \frac{200}{r^2}\right) = 4\pi - \frac{2\times 200}{r^3}$$

$$= 4\pi - \frac{400}{\frac{50}{\pi}} = 4\pi - 8\pi = -4\pi < 0$$

$\therefore$ సంపూర్ణతల వైశాల్యం గరిష్టం.

$\therefore$ భూ వ్యాసార్థం $= r = \left(\frac{50}{\pi}\right)^{\frac{1}{3}}$, ఎత్తు $= 2\left(\frac{50}{\pi}\right)^{\frac{1}{3}}$,

---

26

సమాకలనం

అవకలన ప్రమేయం యొక్క భావనను పూర్వ పాఠ్య భాగాంశాలలో నేర్చుకొన్నాం. అవకలజాల అనువర్తనాలను వివిధ సందర్భాలలో నేర్చుకొన్నాం.

అవకలజం ఇవ్వబడినప్పుడు (ప్రమేయ రూపంలో ఆ ప్రమేయం యొక్క విలోమ పద్ధతిని పరిశీలిద్దాం. అవకలనానికి విలోమ ప్రక్రియయే సమాకలనం. సమాకలన వివిధ పద్ధతులను, ప్రమాణిక రూపాలను చదువుకొందాం

లక్ష్యాలు :

ఈ పాఠ్యాంశము అభ్యసించిన తరువాత, నీవు గమనించగల విషయాలు :

- అవకలనానికి విలోమ ప్రక్రియ (ప్రత్యవకలజం)గా సమాకలనం అని విశదపరచగలవు.
- $x^n, \sin x, \cos x, \sec^2 x, \operatorname{cosec}^2 x, \tan x, \operatorname{cosec} x \cot x, \frac{1}{x} e^x$
- మొ॥ సరళ ప్రమేయాల సమాకలనాలను తెలుసుకొనెదవు.
- ఈ క్రింది ఫలితాలను వివరించడం

  (i) $\int [f(x) \pm g(x)]dx = \int f(x)dx \pm \int g(x)dx$

  (ii) $\int [\pm kf(x)]dx = \pm k \int f(x)dx$
- బీజీయ, త్రికోణమితీయ, విలోమ త్రికోణమితీయ, ఘాతిక ప్రమేయాల సమాకలనులను కనుక్కోవడం.
- ప్రతిక్షేపణ పద్ధతి ద్వారా ప్రమేయాల సమాకలనం కనుక్కోవడం.
- ఈ మాదిరి సమాకలనులను గణించండి

$$\int \frac{dx}{x^2 \pm a^2}, \int \frac{dx}{a^2 - x^2}, \int \frac{dx}{\sqrt{x^2 \pm a^2}}, \int \frac{dx}{\sqrt{a^2 - x^2}}, \int \frac{dx}{ax^2 + bx + c},$$

$$\int \frac{dx}{\sqrt{ax^2 + bx + c}}, \int \frac{(px+q)dx}{ax^2 + bx + c}, \int \frac{(px+q)}{\sqrt{ax^2 + bx + c}} = dx$$

- వ్యుత్పన్న ఫలితాన్ని ఉపయోగించడం

$$\int \frac{f'(x)}{f(x)} dx = \log|f(x)| + c$$

- విభాగ సమాకలన పద్ధతిని వివరించి, ఉపయోగించడం.
- ఈ క్రింది రూపంలో ఉన్న సమాకలనులను గణించటం

$$\int \sqrt{x^2 \pm a^2}\, dx,\ \int \sqrt{a^2 - x^2}\, dx,\ \int e^{ax} \sin bx\, dx,\ \int e^{ax} \cos\ bx\, dx,$$

$$\int (px+q)\sqrt{ax^2+bx+c}\ dx,\ \int \sin^{-1} x\, dx,\ \int \cos^{-1} x\, dx,$$

$$\int \sin^n x\ \cos^m x\, dx,\ \int \frac{dx}{a+b\sin x},\ \int \frac{dx}{a+b\cos x}$$

- వ్యుత్పన్నం చేసిన ఫలితాన్ని ఉపయోగించడం

$\int e^x [f(x) + f'(x)]\, dx = e^x . f(x) + c$ మరియు పాక్షిక భిన్నాలను ఉపయోగించి అకరణీయ సమాసాల సమాకలనం చేయడం.

ముఖ్యాంశాలు :

అవకలనానికి విలోమ ప్రక్రియగా సమాకలనం.

అనిశ్చిత సమాకలనుల కొన్ని ప్రాథమిక రూపాలు.

1. $\int x^n dx = \frac{x^{n+1}}{n+1} + c\ (n \neq -1)$
2. $\int \frac{1}{x} dx = \log|x| + c$
3. $\int \sin x\ dx = -\cos x + c$
4. $\int \cos x\ dx = \sin x + c$
5. $\int \sec^2 x\ dx = \tan x + c$
6. $\int \operatorname{cosec}^2 x\ dx = -\cot x + c$
7. $\int \sec x \tan x\ dx = \sec x + c$
8. $\int \operatorname{cosec} x \cot x\ dx = -\operatorname{cosec} x + c$

9. $\int \frac{1}{\sqrt{1-x^2}} dx = \sin^{-1} x + c$

10. $\int \frac{1}{1+x^2} dx = \tan^{-1} x + c$

11. $\int \frac{1}{x\sqrt{x^2-1}} dx = \sec^{-1} x + c$

12. $\int e^x dx = e^x + c$

13. $\int a^x dx = \frac{a^x}{\log a} + c \qquad (a > 0, \text{ and } a \neq 1)$

అనిశ్చిత సమాకలనుల ధర్మాలు

1. $\int [f(x) \pm g(x)] dx = \int f(x) dx \pm \int g(x) dx$

2. $\int kf(x) dx = k \int f(x) dx$

3. $\int (ax+b)^n dx = \frac{1}{a} \frac{(ax+b)^{n+1}}{(n+1)} + c \qquad (n \neq -1)$

4. $\int \frac{1}{ax+b} dx = \frac{1}{a} \log|ax+b| + c$

5. $\int \sin(ax+b) dx = \frac{-1}{a} \cos(ax+b) + c$

6. $\int \cos(ax+b) dx = \frac{1}{a} \sin(ax+b) + c$

7. $\int \sec^2(ax+b) dx = \frac{1}{a} \tan(ax+b) + c$

8. $\int \operatorname{cosec}^2(ax+b) dx = \frac{-1}{a} \cot(ax+b) + c$

9. $\int \sec(ax+b) \tan(ax+b) dx = \frac{1}{a} \sec(ax+b) + c$

10. $\int \operatorname{cosec}(ax+b)\cot(ax+b)\,dx = \frac{-1}{a}\operatorname{cosec}(ax+b)+c$

11. $\int e^{ax+b}dx = \frac{1}{a}e^{ax+b}+c$

12. $\int \frac{f'(x)}{f(x)}dx = \log|f(x)|+c$

13. $\int \tan x\ dx = -\log|\cos x|+c = \log|\sec x|+c$

14. $\int \cot x\ dx = \log|\sin x|+c$

15. $\int \sec x\ dx = \log|\sec x+\tan x|+c$

16. $\int \operatorname{cosec} x\ dx = \log|\operatorname{cosec} x-\cot x|+c$

17. $\int \frac{1}{a^2-x^2}dx = \frac{1}{2a}\log\left|\frac{a+x}{a-x}\right|+c$

18. $\int \frac{1}{x^2-a^2}dx = \frac{1}{2a}\log\left|\frac{x-a}{x+a}\right|+c$

19. $\int \frac{1}{x^2+a^2}dx = \frac{1}{a}\tan^{-1}\left(\frac{x}{a}\right)+c$

20. $\int \frac{1}{\sqrt{a^2-x^2}}dx = \sin^{-1}\left(\frac{x}{a}\right)+c$

21. $\int \frac{1}{\sqrt{x^2-a^2}}dx = \log\left|x+\sqrt{x^2-a^2}\right|+c$

22. $\int \frac{1}{\sqrt{x^2+a^2}}dx = \log\left|x+\sqrt{x^2+a^2}\right|+c$

23. $\int \sqrt{a^2-x^2}\,dx = \frac{x\sqrt{a^2-x^2}}{2}+\frac{a^2}{2}\sin^{-1}\left(\frac{x}{a}\right)+c$

24. $\int \sqrt{x^2-a^2}\,dx = \frac{x\sqrt{x^2-a^2}}{2} - \frac{a^2}{2}\log\left|x+\sqrt{x^2-a^2}\right| + c$

25. $\int \sqrt{a^2+x^2}\,dx = \frac{x\sqrt{a^2+x^2}}{2} + \frac{a^2}{2}\log\left|x+\sqrt{a^2-x^2}\right| + c$

26. $\int e^x\left[f(x)+f'(x)\right]dx = e^x f(x) + c$

I. అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు (1 మార్కు)

1. $\int \sqrt[3]{x}\ dx$ **గణించండి.**

సాధన : $\int \sqrt[3]{x}\ dx = \int x^{\frac{1}{3}} dx = \frac{x^{\frac{1}{3}+1}}{\frac{1}{3}+1} + c$ $\left(\because \int x^n dx = \frac{x^{n+1}}{n+1}\right)$

$= \frac{x^{4/3}}{\left(\frac{4}{3}\right)} + c = \frac{3}{4}x^{4/3} + c$

2. $\int \frac{\cos\theta}{\sin^2\theta} d\theta$ **గణించండి.**

సాధన : $\int \frac{\cos\theta}{\sin^2\theta} d\theta = \int \cot\theta.\text{cosec}\theta.d\theta$

$= -\text{cosec}\ \theta + c$

3. $\int \frac{1}{\sqrt{x}} dx$ **గణించండి.**

సాధన : $\int \frac{1}{\sqrt{x}} dx = \int x^{\frac{-1}{2}} dx = \frac{x^{\frac{-1}{2}+1}}{\frac{-1}{2}+1} + c$

$$= \frac{x^{\frac{1}{2}}}{\frac{1}{2}} + c = 2\sqrt{x} + c$$

4. $\int \frac{1}{\sin^2\theta} d\theta$ **గణించండి.**

సాధన : $\int \frac{1}{\sin^2\theta} d\theta = \int \operatorname{cosec}^2\theta \, d\theta = -\cot\theta + c$

5. $\int x^{-7} dx$ **గణించండి.**

సాధన : $\int x^{-7} dx = \frac{x^{-7+1}}{-7+1} + c = \frac{x^{-6}}{-6} + c$

6. $\int \sin(4-5x)\, dx$ **గణించండి.**

సాధన : $\int \sin(4-5x)\, dx = \frac{-\cos(4-5x)}{5} + c$

7. $\int \sec(3x+5)\tan(3x+5)\, dx$ **గణించండి.**

సాధన : $\int \sec(3x+5)\tan(3x+5)\, dx = \frac{\sec(3x+5)}{3} + c$

8. $\int e^{5x+7} dx$ **గణించండి.**

సాధన : $\int e^{5x+7} dx = \int e^t \frac{dt}{5}$ $\quad (\because 5x+7 = t \Rightarrow 5dx = dt \quad dx = \frac{dt}{5})$

$$= \frac{1}{5} e^t + c$$

$$= \frac{1}{5} e^{5x+7} + c$$

9. $\int \frac{1}{x+1} dx$ **గణించండి.**

సాధన : $\int \frac{1}{x+1} dx = \log(x+1) + c$

II. స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

1. $\int \frac{1-x}{\sqrt{x}} dx$ గణించండి.

సాధన : $\int \frac{1-x}{\sqrt{x}} dx = \int \frac{1}{\sqrt{x}} dx - \int \sqrt{x}\ dx$

$$= \int x^{\frac{-1}{2}} dx - \int x^{\frac{1}{2}} dx$$

$$= \frac{x^{\frac{-1}{2}+1}}{\frac{-1}{2}+1} - \frac{x^{\frac{1}{2}+1}}{\frac{1}{2}+1} + c$$

$$= \frac{x^{\frac{1}{2}}}{\frac{1}{2}} - \frac{x^{\frac{3}{2}}}{\frac{3}{2}} + c$$

$$= 2\sqrt{x} - \frac{2}{3} x^{\frac{3}{2}} + c$$

2. $\int \left(\frac{1}{1+x^2} - \frac{1}{\sqrt{1-x^2}} \right) dx$ గణించండి.

సాధన : $\int \left(\frac{1}{1+x^2} - \frac{1}{\sqrt{1-x^2}} \right) dx = \int \frac{1}{1+x^2} dx - \int \frac{1}{\sqrt{1-x^2}} dx$

$$= \tan^{-1} x - \sin^{-1} x + c$$

3. $\int \frac{1}{1+\cos 2x} dx$ గణించండి.

సాధన : $\int \frac{1}{1+\cos 2x} dx = \int \frac{1}{2\cos^2 x} dx$ $\left(\begin{array}{l} \because \cos 2x = 2\cos^2 x - 1 \\ 1+\cos 2x = 2\cos^2 x \end{array} \right)$

$$= \frac{1}{2}\int \sec^2 x\, dx \qquad \left(\because \int \sec^2 x\, dx = \tan x\right)$$

$$= \frac{1}{2}\tan x + c$$

4. $\int \frac{1}{1-\cos 2x} dx$ **గణించండి.**

సాధన : $\int \frac{1}{1-\cos 2x} dx = \int \frac{1}{2\sin^2 x} dx \qquad \left(\because \cos 2x = 1 - 2\sin^2 x\right)$

$$= \frac{1}{2}\int \operatorname{cosec}^2 x\, dx = \frac{-1}{2}\cot x + c \qquad \left(\because \int \operatorname{cosec}^2 x\, dx = -\cot x\right)$$

5. $\int \sqrt{1+\cos 2x}\, dx$ **గణించండి.**

సాధన : $\int \sqrt{1+\cos 2x}\, dx = \int \sqrt{2\cos^2 x}\, dx$

$$= \sqrt{2}.\int \cos x\, dx$$

$$= \sqrt{2}\sin x + c$$

6. $\int \tan^2 x\, dx$ **గణించండి.**

సాధన : $\int \tan^2 x\, dx = \int \left(\sec^2 x - 1\right) dx$

$$= \int \sec^2 x\, dx - \int dx$$

$$= \tan x - x + c$$

7. $\int \frac{x^4}{1+x^2} dx$

సాధన : $\int \frac{x^4}{1+x^2} dx = \int \frac{x^4 - 1 + 1}{1+x^2} dx \qquad \left(\begin{aligned} \because x^4 - 1 &= \left(x^2\right)^2 - 1^2 \\ &= \left(x^2+1\right)\left(x^2-1\right) \end{aligned}\right)$

$$= \int \frac{\left(x^2+1\right)\left(x^2-1\right)}{1+x^2} dx + \int \frac{1}{1+x^2} dx$$

$$= \int \left(x^2 - 1\right) dx + \int \frac{1}{1+x^2} dx$$

$$= \frac{x^3}{3} - x + \tan^{-1} x + c$$

8. $\int \cos^2 x \, dx$ **గణించండి.**

సాధన : $\int \cos^2 x \, dx = \int \frac{1+\cos 2x}{2} dx$

$$= \frac{1}{2}\int 1 dx + \frac{1}{2}\int \cos 2x \, dx$$

$$= \frac{1}{2}x + \frac{1}{2}.\frac{\sin 2x}{2} + c$$

$$= \frac{x}{2} + \frac{\sin 2x}{4} + c$$

9. $\int \sec^2 x \operatorname{cosec}^2 x \, dx$ **గణించండి.**

సాధన : $\int \sec^2 x \operatorname{cosec}^2 x \, dx = \int \left(1+\tan^2 x\right)\left(1+\cot^2 x\right) dx$ $\left(\begin{array}{l} \because \sec^2 x = 1+\tan^2 x \\ \operatorname{cosec}^2 x = 1+\cot^2 x \end{array}\right)$

$$= \int \left(1+\tan^2 x + \cot^2 x + \tan^2 x \cot^2 x\right) dx$$

$$= \int \left(1+\tan^2 x + \cot^2 x + 1\right) dx$$

$$= \int \left(\sec^2 x + \operatorname{cosec}^2 x\right) dx$$

$$= \tan x - \cot x + c$$

10. $\int \sin 3x \sin 2x \, dx$ **గణించండి.**

సాధన : $\int \sin 3x \sin 2x \, dx = \frac{1}{2}\int \left[\cos\left(3x-2x\right) - \cos\left(3x+2x\right)\right] dx$

$$\left[\because 2\sin A \sin B = \cos\left(A-B\right) - \cos\left(A+B\right)\right]$$

$$= \frac{1}{2}\int (\cos x - \cos 5x)\, dx$$

$$= \frac{1}{2}\left[\sin x - \frac{\sin 5x}{5}\right] + c$$

11. $\int \frac{x^2+1}{x^3+3x+3} dx$ **గణించండి.**

సాధన : $x^3+3x+3 = t \Rightarrow (3x^2+3)dx = dt$

$$(x^2+1)dx = \frac{dt}{3}$$

$$\therefore \int \frac{x^2+1}{x^3+3x+3} dx = \int \frac{1}{t} \times \frac{dt}{3} = \frac{1}{3}\log t + c$$

$$= \frac{1}{3}\log\left(x^3+3x+3\right) + c$$

12. $\int \frac{1}{\sqrt{x}\left(5+\sqrt{x}\right)} dx$ **గణించండి.**

సాధన : $5+\sqrt{x} = t \Rightarrow \frac{1}{2\sqrt{x}} dx = dt \Rightarrow \frac{1}{\sqrt{x}} dx = 2dt$

$$\therefore \int \frac{1}{\sqrt{x}\left(5+\sqrt{x}\right)} dx = \int \frac{1}{t}.2dt = 2\int \frac{1}{t} dt$$

$$= 2\log t + c = 2\log\left(5+\sqrt{x}\right) + c$$

13. $\int \frac{e^x+e^{-x}}{e^x-e^{-x}} dx$ **గణించండి.**

సాధన : $e^x - e^{-x} = t \Rightarrow \left(e^x+e^{-x}\right)dx = dt$

$$\therefore \int \frac{e^x + e^{-x}}{e^x - e^{-x}} dx = \int \frac{1}{t} dt = \log t + c$$

$$= \log\left(e^x - e^{-x}\right) + c$$

14. $\int \frac{e^{2x} - 1}{e^{2x} + 1} dx$ **గణించండి.**

సాధన : $\frac{e^{2x} - 1}{e^{2x} + 1} = \frac{e^{-x}\left(e^{2x} - 1\right)}{e^{-x}\left(e^{2x} + 1\right)} = \frac{e^x - e^{-x}}{e^x + e^{-x}}$

$$e^x + e^{-x} = t \Rightarrow \left(e^x - e^{-x}\right) dx = dt$$

$$\therefore \int \frac{e^{2x} - 1}{e^{2x} + 1} dx = \int \left(\frac{e^x - e^{-x}}{e^x + e^{-x}}\right) dx$$

$$= \int \frac{1}{t} dt = \log t + c$$

$$= \log\left(e^x + e^{-x}\right) + c$$

15. $\int \sec x \, dx$ **గణించండి.**

సాధన : $\int \sec x \, dx = \int \frac{\sec x\left(\sec x + \tan x\right)}{\sec x + \tan x} dx$

$$= \int \frac{\sec^2 x + \sec x \ \tan x}{\sec x + \tan x} .dx$$

$$\sec x + \tan x = t \Rightarrow \left(\sec x \tan x + \sec^2 x\right) dx = dt$$

$$\therefore \int \sec x \, dx = \int \frac{1}{t} dt$$

$$= \log t + c$$

$$= \log(\sec x + \tan x) + c$$

16. $\int \frac{1-\tan x}{1+\tan x} dx$ **గణించండి.**

సాధన : $\int \frac{1-\tan x}{1+\tan x} dx = \int \frac{\cos x - \sin x}{\cos x + \sin x} dx$

$\cos x + \sin x = t$ అనుకొనిన $(-\sin x + \cos x) dx = dt$

$$\therefore \int \frac{1-\tan x}{1+\tan x} dx = \int \frac{1}{t} dt$$

$$= \log|t| + c$$

$$= \log|\cos x + \sin x| + c$$

17. $\int \frac{e^x}{e^{2x}+1} dx$ **గణించండి.**

సాధన : $\int \frac{e^x}{e^{2x}+1} dx = \int \frac{1}{t^2+1} dt$ $(e^x = t$ అనుకొనిన $e^x.dx = dt)$

$$= \tan^{-1} t + c$$

$$= \tan^{-1} e^x + c$$

18. $\int \frac{dx}{\sqrt{16-9x^2}}$ **గణించండి.**

సాధన : $\int \frac{dx}{\sqrt{16-9x^2}} = \int \frac{1}{3\sqrt{\left(\frac{4}{3}\right)^2 - x^2}} dx$

$$= \frac{1}{3}.\sin^{-1}\left(\frac{x}{\frac{4}{3}}\right) + c$$

$$= \frac{1}{3}.\sin^{-1}\left(\frac{3x}{4}\right) + c$$

19. $\int \frac{x}{1+x^4}dx$ **గణించండి.**

సాధన : $\int \frac{x}{1+x^4}dx = \int \frac{1}{1+t^2}.\frac{dt}{2}$ $\left(\because x^2 = t \Rightarrow 2x\ dx = dt\right.$

$= \frac{1}{2}\int \frac{1}{1+t^2}dt$ $\left. xdx = \frac{dt}{2}\right)$

$= \frac{1}{2}\tan^{-1} t + c$

$\therefore \int \frac{x}{1+x^4}dx = \frac{1}{2}\tan^{-1}\left(x^2\right) + c$

20. $\int e^x \left[\frac{1+x\log x}{x}\right]dx$ **గణించండి.**

సాధన : $\int e^x \left[\frac{1+x\log x}{x}\right]dx = \int e^x \left[\frac{1}{x} + \log x\right]dx$

$= \int e^x \left[\log x + \frac{d}{dx}(\log x)\right]dx$

$\left[\because \int e^x \left[f(x) + f'(x)\right]dx = e^x f(x) + c\right]$

$= e^x \log x + c$

21. $\int e^x \sec x\left[1+\tan x\right]dx$ **గణించండి.**

సాధన : $\int e^x \sec x\left[1+\tan x\right]dx = \int e^x \left[\sec x + \sec x \tan x\right]dx$

$= \int e^x \left[\sec x + \frac{d}{dx}(\sec x)\right]dx$

$= e^x \sec x + c$

III. దీర్ఘ సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

1. $\int\left(\sqrt{\tan x}+\sqrt{\cot x}\right)dx$ **గణించండి.**

సాధన : $\int\left(\sqrt{\tan x}+\sqrt{\cot x}\right)dx=\int\left(\sqrt{\frac{\sin x}{\cos x}}+\sqrt{\frac{\cos x}{\sin x}}\right)dx$

$$=\int\frac{\sin x+\cos x}{\sqrt{\cos x\sin x}}dx$$

$\sin x-\cos x=t\Rightarrow\left(\cos x+\sin x\right)dx=dt$

$\left(\sin x-\cos x\right)^2=t^2\Rightarrow\sin^2 x+\cos^2 x-2\sin x\cos x=t^2$

$$1-2\sin x\cos x=t^2$$

$$1-t^2=2\sin x\cos x$$

$$\Rightarrow\frac{1-t^2}{2}=\sin x\cos x$$

$$\therefore\int\frac{\sin x+\cos x}{\sqrt{\sin x\cos x}}dx=\int\frac{1}{\sqrt{\frac{1-t^2}{2}}}dt$$

$$=\sqrt{2}\int\frac{1}{\sqrt{1-t^2}}dt$$

$$=\sqrt{2}\sin^{-1}|t|+c$$

$\int\left(\sqrt{\tan x}+\sqrt{\cot x}\right)dx=\sqrt{2}\sin^{-1}\left|\sin x-\cos x\right|+c$

2. $\int\frac{dx}{\sqrt{3-2x-x^2}}$ **గణించండి.**

సాధన : $3-2x-x^2=3-\left(2x+x^2\right)$

$$=3-\left(x^2+2.x.1+1-1\right)$$

$$= 4-(x+1)^2$$

$$= 2^2-(x+1)^2$$

$$\int \frac{dx}{\sqrt{3-2x-x^2}} = \int \frac{1}{\sqrt{2^2-(x+1)^2}}dx$$

$$= \sin^{-1}\left(\frac{x+1}{2}\right)+c \qquad \left(\because \int \frac{1}{\sqrt{a^2-x^2}}dx = \sin^{-1}\left(\frac{x}{a}\right)\right)$$

3. $\int \frac{1}{\sqrt{2ax-x^2}}dx$ **సాధించండి.**

సాధన : $\int \frac{1}{\sqrt{2ax-x^2}}dx = \int \frac{1}{\sqrt{-(x^2-2ax)}}dx$

$$= \int \frac{1}{\sqrt{a^2-a^2-(x^2-2ax)}}dx$$

$$= \int \frac{1}{\sqrt{a^2-(x-a)^2}}dx$$

$$= \sin^{-1}\left(\frac{x-a}{a}\right)+c \qquad \left(\because \int \frac{1}{\sqrt{a^2-x^2}}dx = \sin^{-1}\frac{x}{a}\right)$$

4. $\int \frac{1}{\sqrt{8+3x-x^2}}dx$ **గణించండి.**

సాధన : $8+3x-x^2 = 8-(x^2-3x)$

$$= 8-\left(x^2-2.x.\frac{3}{2}+\frac{9}{4}-\frac{9}{4}\right)$$

$$=8-\left(x-\frac{3}{2}\right)^2+\frac{9}{4}$$

$$=\frac{41}{4}-\left(x-\frac{3}{2}\right)^2$$

$$=\left(\frac{\sqrt{41}}{2}\right)^2-\left(x-\frac{3}{2}\right)^2$$

$$\therefore \int \frac{1}{\sqrt{8+3x-x^2}}dx=\int \frac{1}{\sqrt{\left(\frac{\sqrt{41}}{2}\right)^2-\left(x-\frac{3}{2}\right)^2}}dx$$

$$=\sin^{-1}\left[\frac{\left(x-\frac{3}{2}\right)}{\frac{\sqrt{41}}{2}}\right]+c$$

$$=\sin^{-1}\left(\frac{2x-3}{\sqrt{41}}\right)+c$$

5. $\int \frac{x+1}{\sqrt{x^2+1}}dx$ **గణించండి.**

సాధన : $\int \frac{x+1}{\sqrt{x^2+1}}dx=\int \frac{x}{\sqrt{x^2+1}}dx+\int \frac{1}{\sqrt{x^2+1}}dx$

$$=\int \frac{1}{\sqrt{t}}.\frac{dt}{2}+\log\left(x+\sqrt{x^2+1}\right)+c \qquad (\because x^2+1=t \Rightarrow 2x\,dx=dt$$

$$xdx=\frac{dt}{2})$$

$$=\frac{1}{2}\int t^{-\frac{1}{2}dt}+\log\left(x+\sqrt{x^2+1}\right)+c$$

$$=\frac{1}{2}.\frac{t^{\frac{-1}{2}+1}}{\frac{-1}{2}+1}+\log\left(x+\sqrt{x^2+1}\right)+c$$

$$=\frac{1}{2}.\frac{t^{\frac{1}{2}}}{\frac{1}{2}}+\log\left(x+\sqrt{x^2+1}\right)+c$$

$$\therefore \int\frac{x+1}{\sqrt{x^2+1}}dx=\sqrt{x^2+1}+\log\left(x+\sqrt{x^2+1}\right)+c$$

6. $\int x\sin x\ dx$ **గణించండి.**

సాధన : $\int x\sin x\ dx=x\int\sin x\ dx-\int\left(\frac{d}{dx}(x).\int\sin x\ dx\right)dx+c$

$$=x(-\cos x)-\int-\cos x\ dx+c$$

$$=-x\cos x+\int\cos x\ dx+c$$

$$\therefore \int x\sin x\ dx=-x\cos x+\sin x+c$$

7. $\therefore \int\frac{\log x}{x^n}dx$ **గణించండి.**

సాధన : $\int\frac{\log x}{x^n}dx=\int(\log x)x^{-n}dx$

$$=\log x.\int x^{-n}dx-\int\left(\frac{d}{dx}(\log x)\int x^{-n}dx\right)dx$$

$$=\log x.\frac{x^{-n+1}}{-n+1}-\int\frac{1}{x}.\frac{x^{-n+1}}{-n+1}dx$$

$$=\frac{x^{1-n}}{1-n}.\log x-\left(\frac{1}{1-n}\right).\int x^{-n}dx$$

$$= \frac{x^{1-n}}{1-n}.\log x - \left(\frac{1}{1-n}\right).\frac{x^{-n+1}}{(-n+1)} + c$$

$$\therefore \int \frac{\log x}{x^n} dx = \frac{x^{1-n}}{1-n}.\log x - \frac{x^{1-n}}{(1-n)^2} + c$$

8. $\int x(\log x)^2 \, dx$ **గణించండి.**

సాధన : $\int x(\log x)^2 \, dx = \int (\log x)^2 .x \, dx$

$$= (\log x)^2 .\int x \, dx - \int \left[\frac{d}{dx}(\log x)^2 \int x dx\right] dx + c$$

$$= (\log x)^2 .\frac{x^2}{2} - \int 2\log x \times \frac{1}{x}.\frac{x^2}{2} dx + c$$

$$= \frac{x^2}{2}(\log x)^2 - \int x \log x \, dx + c$$

$$= \frac{x^2}{2}(\log x)^2 - \log x.\int x \, dx - \int \left[\frac{d}{dx}(\log x)\int x \, dx\right] dx + c$$

$$= \frac{x^2}{2}(\log x)^2 - (\log x)\frac{x^2}{2}\int \frac{1}{x}.\frac{x^2}{2} dx + c$$

$$= \frac{x^2}{2}(\log x)^2 - \frac{x^2}{2}\log x - \frac{1}{2}\int x \, dx + c$$

$$\therefore \int x(\log x)^2 \, dx = \frac{x^2}{2}(\log x)^2 - \frac{x^2}{2}\log x - \frac{x^2}{4} + c$$

9. $\int \sec^3 x \, dx$ **గణించండి.**

సాధన : $\mathrm{I} = \int \sec^3 x \, dx = \int \sec x.\sec^2 x \, dx$

$$\mathrm{I} = \sec x.\int \sec^2 x \, dx - \int \left(\frac{d}{dx}(\sec x)\int \sec^2 x \, dx\right) dx$$

$$= \sec x.\tan x - \int \sec x \tan x.\tan x \, dx$$

$$= \sec x.\tan x - \int \sec x \tan^2 x\, dx$$

$$= \sec x.\tan x - \int \sec x\left(\sec^2 x - 1\right)\, dx$$

$$= \sec x.\tan x - \int \sec^3 x\, dx + \int \sec x\, dx$$

$$\mathrm{I} = \sec x \tan x - \mathrm{I} + \log|\sec x + \tan x| + c$$

$$\therefore \mathrm{I} + \mathrm{I} = 2\,\mathrm{I} = \sec x \tan x + \log|\sec x + \tan x| + c$$

$$\therefore\ \mathrm{I} = \frac{1}{2}\left[\sec x \tan x + \log|\sec x + \tan x|\right] + c$$

10. $\int e^x \sin 2x\, dx$ **గణించండి.**

సాధన : $\mathrm{I} = \int e^x \sin 2x\, dx = e^x.\int \sin 2x\, dx - \int\left(e^x.\int \sin 2x\, dx\right)dx + c$

$$\mathrm{I} = e^x.\left(\frac{-\cos 2x}{2}\right) - \int e^x.\left(\frac{-\cos 2x}{2}\right)dx + c$$

$$= -\frac{e^x \cos 2x}{2} + \frac{1}{2}\int e^x \cos 2x\, dx + c$$

$$= -\frac{e^x \cos 2x}{2} + \frac{1}{2}\left[e^x.\int \cos 2x\, dx - \int\left(e^x.\int \cos 2x\, dx\right)dx\right] + c$$

$$= -\frac{e^x \cos 2x}{2} + \frac{1}{2}\left[e^x.\frac{\sin 2x}{2} - \int \frac{e^x.\sin 2x}{2}dx\right] + c$$

$$= -\frac{e^x \cos 2x}{2} + \frac{1}{2}\left[\frac{e^x \sin 2x}{2} - \frac{1}{2}.\mathrm{I}\right] + c$$

$$\mathrm{I} = -\frac{e^x \cos 2x}{2} + \frac{e^x \sin 2x}{2} - \frac{1}{4}\mathrm{I} + c$$

$$\mathrm{I} + \frac{1}{4}\mathrm{I} = \frac{-e^x \cos 2x}{2} + \frac{e^x \sin 2x}{2} + c$$

$$\frac{5I}{4} = -\frac{e^x \cos 2x}{2} + \frac{e^x \sin 2x}{2} + c$$

$$\therefore I = \frac{4}{5}\left[\frac{-e^x \cos 2x}{2} + \frac{e^x \sin 2x}{2}\right] + c$$

$$= \frac{2}{5}\left[-e^x \cos 2x + e^x \sin 2x\right] + c$$

$$\therefore I = \frac{2e^x}{5}\left[\sin 2x - \cos 2x\right] + c$$

11. $\int \sqrt{1+x-2x^2}\,dx$ **గణించండి.**

సాధన : $\int \sqrt{1+x-2x^2} = \sqrt{2}\int \sqrt{\frac{1}{2}+\frac{x}{2}-x^2 dx}$

$$= \sqrt{2}\int \sqrt{\frac{1}{2}-\left(x^2-\frac{x}{2}+\frac{1}{16}\right)+\frac{1}{16}}\,dx$$

$$= \sqrt{2}\int \sqrt{\left(\frac{3}{4}\right)^2-\left(x-\frac{1}{4}\right)^2}\,dx$$

$$= \sqrt{2}.\left(\frac{x-\frac{1}{4}}{2}\right)\sqrt{\left(\frac{3}{4}\right)^2-\left(x-\frac{1}{4}\right)^2} + \frac{9}{16\times 2}\sin^{-1}\left(\frac{x-\frac{1}{4}}{\frac{3}{4}}\right) + c$$

$$\left(\because \int \sqrt{a^2-x^2}\,dx = \frac{x}{2}\sqrt{a^2-x^2} + \frac{a^2}{2}\sin^{-1}\left(\frac{x}{a}\right)\right)$$

$$= \sqrt{2}\left[\frac{4x-1}{8}\sqrt{\frac{9}{16}-\left(x-\frac{1}{4}\right)^2} + \frac{9}{32}\sin^{-1}\left(\frac{4x-1}{3}\right)\right] + c$$

$$= \sqrt{2}\left[\frac{4x-1}{8}\times\frac{1}{\sqrt{2}}\sqrt{1+x-2x^2} + \frac{9}{32}\sin^{-1}\left(\frac{4x-1}{3}\right)\right] + c$$

$$= \frac{4x-1}{8}\sqrt{1+x-2x^2} + \frac{9\sqrt{2}}{32}\sin^{-1}\left(\frac{4x-1}{3}\right) + c$$

12. $\dfrac{\sin^3 x + \cos^3 x}{\sin^2 x \cos^2 x}$ **ను** x **దృష్ట్యా సమాకలనం చేయండి.**

సాధన : $\displaystyle\int \frac{\sin^3 x + \cos^3 x}{\sin^2 x \cos^2 x} dx = \int \left(\frac{\sin x}{\cos^2 x} + \frac{\cos x}{\sin^2 x}\right) dx$

$$= \int (\sec x \tan x + \operatorname{cosec} x \ \cot x)\, dx$$

$$= \sec x - \operatorname{cosec} x + C$$

13. $\dfrac{2\cos^2 x}{1-\cos 2x}$ **ను** x **దృష్ట్యా సమాకలనం చేయండి.**

సాధన : $\displaystyle\int \frac{2\cos^2 x}{1-\cos 2x} dx = \int \frac{2\cos^2 x}{2\sin^2 x} dx = \int \cot^2 x \, dx$

$$= \int \left(\operatorname{cosec}^2 x - 1\right) dx$$

$$= -\cot x - x + C$$

14. $\displaystyle\int \frac{\sec^2 x}{\sqrt{\tan x}} dx$ **గణించండి.**

సాధన : $\displaystyle\int \frac{\sec^2 x}{\sqrt{\tan x}} dx = \int \frac{1}{\sqrt{t}} dt \qquad \left(\begin{array}{l} \because \tan x = t \\ \Rightarrow \sec^2 x \, dx = dt \end{array}\right)$

$$= \int t^{-1/2} dt$$

$$= \frac{t^{\frac{1}{2}}}{\frac{1}{2}} + C = 2\sqrt{t} + C$$

$$= 2\sqrt{\tan x} + C$$

15. $\int \sqrt{25-9x^2}\,dx$ **గణించండి.**

సాధన : $\int \sqrt{25-9x^2}\,dx = \frac{1}{3}\int \sqrt{\left(\frac{5}{3}\right)^2 - x^2}\;dx$

$$= \frac{1}{3}.\frac{x\sqrt{\left(\frac{5}{3}\right)^2 - x^2}}{2} + \frac{\left(\frac{5}{3}\right)^2}{2}\sin^{-1}\left(\frac{x}{\frac{5}{3}}\right) + C$$

$$= \frac{1}{3}.\frac{x\times 3\sqrt{25-9x^2}}{2} + \frac{25}{18}\sin^{-1}\left(\frac{3x}{5}\right) + C$$

$$= \frac{x\sqrt{25-9x^2}}{2} + \frac{25}{18}\sin^{-1}\left(\frac{3x}{5}\right) + C$$

16. $\int \frac{x^2}{x^2-a^2}\,dx$ **గణించండి.**

సాధన : $\int \frac{x^2}{x^2-a^2}\,dx = \int \frac{x^2-a^2+a^2}{x^2-a^2}dx$

$$= \int 1dx + a^2\int \frac{1}{x^2-a^2}\,dx$$

$$= x + a^2.\frac{1}{2a}\log\left|\frac{x-a}{x+a}\right| + C$$

$$= x + \frac{a}{2}\log\left|\frac{x-a}{x+a}\right| + C$$

17. $\int \frac{\cos x - \sin x}{1+\sin 2x}\,dx$ **గణించండి.**

సాధన : $\int \frac{\cos x - \sin x}{1+\sin 2x}\,dx = \int \frac{\cos x - \sin x}{(\sin x + \cos x)^2}\,dx$

$$\left(\because 1+\sin 2x = \sin^2 x + \cos^2 x + 2\sin x\cos x = (\sin x + \cos x)^2\right)$$

$$= \int \frac{1}{t^2} dt \qquad \begin{pmatrix} \because \sin x + \cos x = t \\ \Rightarrow (\cos x - \sin x)\, dx = dt \end{pmatrix}$$

$$= -\frac{1}{t} + C$$

$$= -\frac{1}{(\sin x + \cos x)} + C$$

18. $\int e^x \left[\cos^{-1} x - \frac{1}{\sqrt{1-x^2}} \right] dx$ **గణించండి.**

సాధన : $\int e^x \left[\cos^{-1} x - \frac{1}{\sqrt{1-x^2}} \right] dx = \int e^x \left[\cos^{-1} x + \frac{d}{dx}\left(\cos^{-1} x\right) \right] dx$

$$= e^x \cos^{-1} x + c \qquad \left[\because \int e^x \left(f(x) + f'(x) \right) dx = e^x f(x) \right]$$

19. $\int e^x (1+x) \log(xe^x) dx$ **గణించండి.**

సాధన : $\int e^x (1+x) \log(xe^x) dx$

$$\begin{bmatrix} \because xe^x = t \\ \left(xe^x + e^x\right) dx = dt \\ e^x (1+x)\, dx = dt \end{bmatrix}$$

$$= \int \log t . dt = \int (\log t) . 1 dt$$

$$= \log t \int 1 dt - \int \left(\frac{1}{t} . \int 1 dt \right) dt$$

$$= (\log t) t - \int \frac{1}{t} . t \; dt$$

$$= t \log t - \int 1 \; dt = t \log t - t + C$$

$$= xe^x \left[\log\left(xe^x\right) - 1 \right] + C$$

20. $\int \sqrt{x} . \log x \; dx$ **గణించండి.**

సాధన : $\int \sqrt{x} . \log x \; dx = \log x . \int \sqrt{x} dx - \int \left(\frac{1}{x} . \int \sqrt{x} dx \right) dx$

$$= \log x.\left(\frac{x^{\frac{3}{2}}}{\frac{3}{2}}\right) - \int \frac{1}{x}.\frac{x^{\frac{3}{2}}}{\frac{3}{2}}dx$$

$$= \frac{2}{3}(\log x)x^{\frac{3}{2}} - \frac{2}{3}\int x^{\frac{1}{2}}dx$$

$$= \frac{2}{3}\left(x^{\frac{3}{2}}\log x\right) - \frac{2}{3}.\frac{x^{\frac{3}{2}}}{\frac{3}{2}} + C$$

$$= \frac{2}{3}\left(x^{\frac{3}{2}}\log x\right) - \frac{4}{9}x^{\frac{3}{2}} + C$$

21. $\int \frac{\sec^2 x}{a+b\tan x}dx$ **గణించండి.**

సాధన : $\int \frac{\sec^2 x}{a+b\tan x}dx = \int \frac{1}{t}\frac{dt}{b}$ $\left(\because a+b\tan x = t,\ b\sec^2 x\, dx = dt,\ \sec^2 x\, dx = \frac{dt}{b}\right)$

$$= \frac{1}{b}\log t + C$$

$$= \frac{1}{b}\log(a+b\tan x) + C$$

IV. వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు)

1. $\int \sqrt{3-2x-2x^2}\,dx$ **గణించండి.**

సాధన : $3-2x-2x^2 = 2\left(\frac{3}{2}-\left(x^2+x\right)\right)$

$$= 2\left[\frac{3}{2}-\left(x^2+2.x.\frac{1}{2}+\frac{1}{4}-\frac{1}{4}\right)\right]$$

$$=2\left[\frac{3}{2}-\left(x+\frac{1}{2}\right)^2+\frac{1}{4}\right]$$

$$=2\left[\frac{7}{4}-\left(x+\frac{1}{2}\right)^2\right]$$

$$=2\left[\left(\frac{\sqrt{7}}{2}\right)^2-\left(x+\frac{1}{2}\right)^2\right]$$

$$\therefore \int\sqrt{3-2x-2x^2}\,dx=\int\sqrt{2\left[\left(\frac{\sqrt{7}}{2}\right)^2-\left(x+\frac{1}{2}\right)^2\right]}\,dx$$

$$=\sqrt{2}\int\sqrt{\left(\frac{\sqrt{7}}{2}\right)^2-\left(x+\frac{1}{2}\right)^2}\,dx$$

$$=\sqrt{2}\left[\frac{\left(x+\frac{1}{2}\right)\sqrt{\left(\frac{\sqrt{7}}{2}\right)^2-\left(x+\frac{1}{2}\right)^2}}{2}+\frac{\left(\frac{\sqrt{7}}{2}\right)^2}{2}\sin^{-1}\left(\frac{x+\frac{1}{2}}{\frac{\sqrt{7}}{2}}\right)\right]+c$$

$$=\sqrt{2}\left[\left(\frac{2x+1}{4}\right).\frac{\sqrt{3-2x-2x^2}}{\sqrt{2}}+\frac{7}{8}\sin^{-1}\left(\frac{2x+1}{\sqrt{7}}\right)\right]+c$$

$$=\frac{(2x+1)}{4}\sqrt{3-2x-2x^2}+\frac{7}{4\sqrt{2}}\sin^{-1}\left(\frac{2x+1}{\sqrt{7}}\right)+c$$

2. $\int\frac{x}{x^2-16}\,dx$ **గణించండి.**

సాధన : $\frac{x}{x^2-16}=\frac{x}{(x+4)(x-4)}=\frac{A}{x+4}+\frac{B}{x-4}$ ...(1)

$$\therefore \quad x = A(x-4) + B(x+4)$$

$x = 4$ అయిన $4 = A \times 0 + B \times 8$

$$8B = 4$$

$$B = \frac{4}{8} = \frac{1}{2}$$

$x = -4$ అయిన $-4 = A(-4-4) + B \times 0$

$$-4 = -8A$$

$$\therefore A = \frac{-4}{-8} = \frac{1}{2}$$

$A = \frac{1}{2},\ B = \frac{1}{2}$ విలువలను (1)లో ప్రతిక్షేపించగా

$$\frac{x}{(x+4)(x-4)} = \frac{1}{2(x+4)} + \frac{1}{2(x-4)}$$

$$\therefore \int \frac{x}{x^2-16}dx = \frac{1}{2}\int \frac{1}{x+4}dx + \frac{1}{2}\int \frac{1}{x-4}dx$$

$$= \frac{1}{2}\log(x+4) + \frac{1}{2}\log(x-4) + c$$

$$= \frac{1}{2}\left[\log(x+4) + \log(x-4)\right] + c$$

3. $\int \frac{2x^2+x+1}{(x-1)^2(x+2)}dx$ **గణించండి.**

సాధన : $\frac{2x^2+x+1}{(x-1)^2(x+2)} = \frac{A}{x-1} + \frac{B}{(x-1)^2} + \frac{C}{x+2} \qquad \ldots(1)$

$$\frac{2x^2+x+1}{(x-1)^2(x+2)} = \frac{A(x-1)(x+2) + B(x+2) + C(x-1)^2}{(x-1)^2(x+2)}$$

$$\therefore 2x^2+x+1 = A(x-1)(x+2) + B(x+2) + C(x-1)^2$$

$x=1$ అయిన, $2.1^2+1+1=A\times 0+B(1+2)+C\times 0$

$$4=3B\Rightarrow B=\frac{4}{3}$$

$x=-2$ అయిన

$$2(-2)^2+(-2)+1=A\times 0+B\times 0+C(-2-1)^2$$

$$8-1=C\times 9$$

$$7=9C$$

$$C=\frac{7}{9}$$

x^2 గుణకాలను పోల్చగా,

$$A+C=2$$

$$A+\frac{7}{9}=2\Rightarrow A=2-\frac{7}{9}=\frac{11}{9}$$

$\therefore$ (1) నుండి

$$\frac{2x^2+x+1}{(x-1)^2(x+2)}=\frac{11}{9(x-1)}+\frac{4}{3(x-1)^2}+\frac{7}{9(x+2)}$$

$$\int\frac{2x^2+x+1}{(x-1)^2(x+2)}dx=\frac{11}{9}\int\frac{1}{x-1}dx+\frac{4}{3}\int\frac{1}{(x-1)^2}dx+\frac{7}{9}\int\frac{1}{x+2}dx$$

$$=\frac{11}{9}\log(x-1)-\frac{4}{3}\times\frac{1}{(x-1)}+\frac{7}{9}\log(x+2)+C$$

4. $\int\frac{1-\cos x}{\cos x(1+\cos x)}dx$

సాధన : $\frac{1-\cos x}{\cos x(1+\cos x)}=\frac{A}{\cos x}+\frac{B}{1+\cos x}$

$$1-\cos x=A(1+\cos x)+B\ \cos x$$

గుణకాలను పోల్చగా

$A = 1, \quad A + B = -1$

$1 + B = -1$

$B = -2$

$$\therefore \frac{1-\cos x}{\cos x(1+\cos x)} = \frac{1}{\cos x} - \frac{2}{1+\cos x}$$

$$\int \frac{1-\cos x}{\cos x(1+\cos x)} dx = \int \frac{1}{\cos x} dx - 2\int \frac{1}{1+\cos x} dx$$

$$= \int \sec x \, dx - 2\int \frac{1}{2\cos^2 x/2} dx$$

$$= \log|\sec x + \tan x| - \int \sec^2 \frac{x}{2} dx$$

$$= \log|\sec x + \tan x| - \frac{\tan\left(\frac{x}{2}\right)}{\frac{1}{2}} + C$$

$$= \log|\sec x + \tan x| - 2\tan\left(\frac{x}{2}\right) + C$$

5. $\int \frac{\tan\theta + \tan^3\theta}{1+\tan^3\theta} d\theta$ **గణించండి.**

సాధన : $I = \int \frac{\tan\theta + \tan^3\theta}{1+\tan^3\theta} = \int \frac{\tan\theta(1+\tan^2\theta)}{1+\tan^3\theta} d\theta = \int \frac{\tan\theta \sec^2\theta}{1+\tan^3\theta} d\theta$

$\tan\theta = t$ అయిన $\sec^2\theta \, d\theta = dt$

$$\therefore I = \int \frac{t \, dt}{1+t^3} = \int \frac{t \, dt}{(1+t)(1-t+t^2)}$$

$$\frac{t}{(1+t)(1-t+t^2)} = \frac{A}{1+t} + \frac{Bt+C}{1-t+t^2}$$

అయితే $t = A\left(1-t+t^2\right)+\left(Bt+C\right)\left(1+t\right)$

t యొక్క గుణకాలను పోలిస్తే,

$A + B = 0,\ -A + B + C = 1,\ \ A + C = 0$

$\Rightarrow A = -\frac{1}{3},\ B = \frac{1}{3},\ C = \frac{1}{3}$

$$\therefore I = \frac{1}{3}\int \frac{1}{1+t}dt + \frac{1}{3}\int \frac{t+1}{1-t+t^2}dt$$

$$= \frac{1}{3}\int \frac{1}{1+t}dt + \frac{1}{6}\int \frac{2t+2}{t^2-t+1}dt$$

$$= \frac{1}{3}\int \frac{1}{1+t}dt + \frac{1}{6}\int \frac{(2t-1)+3}{t^2-t+1}dt$$

$$= \frac{1}{3}\int \frac{1}{1+t}dt + \frac{1}{6}\int \frac{2t-1}{t^2-t+1}dt + \frac{1}{2}\int \frac{1}{\left(t-\frac{1}{2}\right)^2+\left(\frac{\sqrt{3}}{2}\right)^2}dt$$

$$= \frac{1}{3}\log|1+t| + \frac{1}{2}\log\left|t^2-t+1\right| + \frac{1}{2}.\frac{2}{\sqrt{3}}\tan^{-1}\left(\frac{t-\frac{1}{2}}{\frac{\sqrt{3}}{2}}\right)$$

$$= \frac{1}{3}\log|1+t| + \frac{1}{2}\log\left|t^2-t+1\right| + \frac{1}{\sqrt{3}}\tan^{-1}\left(\frac{2t-1}{\sqrt{3}}\right) + C$$

$$\therefore \int \frac{\tan\theta+\tan^3\theta}{1+\tan^3\theta} = \frac{1}{3}\log|1+\tan\theta| + \frac{1}{2}\log\left|\tan^2\theta-\tan\theta+1\right| + \frac{1}{\sqrt{3}}\tan^{-1}\left(\frac{2\tan\theta-1}{\sqrt{3}}\right) + C$$

27

నిశ్చిత సమాకలనం

పూర్వ పాఠ్యాంశము నందు ప్రత్యవకలజం అంటే ఒక ప్రమేయం యొక్క సమాకలనం గురించి చర్చించియున్నాం. సమాకలనం అనే పదం యొక్క అర్థము ఫలితాల కూడిక లేదా మొత్తము చేయుట.

ఇక్కడ గణిత శాస్త్రములోని ఈ విభాగాన్ని ఎందుకు చదవాలి అనే ప్రశ్న ఉదయిస్తుంది. వైశాల్యాల మొత్తం తాలూకు అవధి యొక్క సమాకలనం కనుగొనుటకు ఇది ఉపకరించును. అదే విధంగా సాంఖ్యక శాస్త్రము, భౌతిక శాస్త్రము, జీవ శాస్త్రము, వాణిజ్య శాస్త్రము మొదలగు అనేక శాస్త్రముల అనువర్తనముల యందు ఉత్పన్నమయ్యే వివిధ సమస్యల పరిష్కారానికి ఈ శాస్త్రము ఎంతగానో ఉపకరిస్తుంది.

ఈ పాఠ్యాంశంనందు నిశ్చిత సమాకలనం, రేఖాగణిత ఆధారంగా, నిర్వచించి విశదీకరిస్తాం. అదే విధంగా వాటి యొక్క ధర్మాలననుసరించి, మరియు వాటిని ఉపయోగించి నిశ్చిత సమాకలనం ద్వారా వైశాల్యాలను గణించవచ్చు.

లక్ష్యాలు :

ఈ పాఠ్యాంశము చదివిన తరువాత, తెలుసుకోగలిగిన విషయాలు.

1. రేఖీయంగా నిశ్చిత సమీకలనం అనగా వైశాల్యాలు మొత్తం తాలుకు అవధిగా నిర్వచిస్తాం.
2. సమీకలన ప్రాథమిక సిద్ధాంతాన్ని వివరించవచ్చు.

   నిశ్చిత సమాకలన ధర్మాలను గణించడానికి ఈ క్రింది వాటిని ఉపయోగించి వ్రాయండి.

   i) $\int_a^b f(x)\,dx = -\int_b^a f(x)\,dx$

   ii) $\int_a^c f(x)\,dx = \int_a^b f(x)\,dx + \int_b^c f(x)\,dx$

   iii) $\int_0^{2a} f(x)\,dx = \int_0^a f(x)\,dx + \int_0^a f(x)\,dx$

   iv) $\int_a^b f(x)\,dx = \int_a^b f(a+b-x)\,dx$

v) $\int_0^{2a} f(x)\,dx = \int_0^{a} f(a-x)\,dx$

vi) $\int_0^{2a} f(x)\,dx = 2\int_0^{a} f(x),\ \text{if}\,(2a-x) = f(x)$

$= 0, if\ \ f(2a-x) = -f(x)$

vii) $\int_{-a}^{2a} f(x)\,dx = 2\int_0^{a} f(x)\,dx, x$ యొక్క సరి ప్రమేయం f అయితే

$0 = 0, f$ బేసి ప్రమేయమయితే.

పరిబద్ధ ప్రదేశం (భాగం) యొక్క వైశాల్యం కనుక్కోవడానికి నిశ్చిత సమాకలనాన్ని ఉపయోగించండి.

ముఖ్యాంశాలు:

1. $[a,b]$లో f అవిచ్ఛిన్నం మరియు F ని f కి ప్రత్యవకలజం ఉంటాం. అప్పుడు

   $\int_a^b f(x)\,dx = F(b) - F(a)$

2. $[a,b]$లో f, g లు అవిచ్ఛిన్నాలు మరియు C స్థిర సంఖ్య అప్పుడు

   i) $\int_a^b cf(x)\,dx = C\int_a^b f(x)\,dx$

   ii) $\int_a^b \left[f(x) \pm g(x)\right]dx = \int_a^b f(x)\,dx \pm \int_a^b g(x)\,dx$

3. వక్రం $y = f(x), x$ అక్షం, $x = a, x = b$ లతో పరిబద్ధమైన ప్రదేశం వైశాల్యం

   $\int_a^b f(x)\,dx\ or\ \int_a^b y\,dx$

I. అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు (1 మార్కు)

1. $\int_{-1}^{1} e^x dx$ గణించండి.

సాధన: $\int_{-1}^{1} e^x dx = \left|e^x\right|_{-1}^{1} = e^1 - e^{-1} = e - \frac{1}{e} = \frac{e^2-1}{e}$

2. $\int_0^{\frac{\pi}{2}} \cos x\, dx$ గణించండి.

సాధన: $\int_0^{\frac{\pi}{2}} \cos x\, dx = |\sin x|_0^{\frac{\pi}{2}} = \sin\frac{\pi}{2} - \sin 0 = 1 - 0 = 1$

3. $\int_0^1 \frac{1}{1+x^2}\, dx$ గణించండి.

సాధన: $\int_0^1 \frac{1}{1+x^2}\, dx = \left|\tan^{-1} x\right|_0^1 = Tan^{-1}1 - Tan^{-1}0$

$= \frac{\pi}{4} - 0 = \frac{\pi}{4}$

II. స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

1. $\int_0^{\frac{\pi}{2}} (\sin x + \cos x)\, dx$ గణించండి.

సాధన: $\int_0^{\frac{\pi}{2}} (\sin x + \cos x)\, dx = \int_0^{\frac{\pi}{2}} \sin x dx + \int_0^{\frac{\pi}{2}} \cos x dx$

$= |-\cos x|_0^{\frac{\pi}{2}} + |\sin x|_0^{\frac{\pi}{2}}$

$= -\left(\cos\frac{\pi}{2} - \cos 0\right) + \left(\sin\frac{\pi}{2} - \sin 0\right)$

$= -(0-1) + (1-0)$

$= 1 + 1 = 2$

2. $\int_0^5 (x+1)\, dx$ గణించండి.

సాధన: $\int_0^5 (x+1)\, dx = \left|\frac{x^2}{2}\right|_0^5 + |x|_0^5$

$$=\frac{1}{2}\left(5^2-0\right)+(5-0)$$

$$=\frac{25}{2}+5=\frac{35}{2}$$

3. $y=x$ వక్రంతోను, x – అక్షం, $x=0, x=2$ రేఖలతోను పరిబద్ధమైన ప్రదేశం వైశాల్యం కనుక్కోండి.

సాధన: దత్త వక్రంతోను x – అక్షం, $x=0, x=2$ రేఖలతోను పరిబద్ధమైన ప్రదేశం వైశాల్యం $=\int_0^2 xdx$

$$=\left|\frac{x^2}{2}\right|_0^2$$

$=2-0=2$ చ.యూ.

4. $y=e^{2x}$ వక్రంతోనూ, x – అక్షం, $x=0, x=a, a>0$ రేఖలతోను పరిబద్ధమైన ప్రదేశము వైశాల్యం కనుక్కోండి.

సాధన: కావలసిన ప్రదేశ వైశాల్యం $=\int_0^a e^{2x}dx$

$$=\left|\frac{e^{2x}}{2}\right|_0^a$$

$$=\left(\frac{e^{2a}-e^0}{2}\right)=\left(\frac{e^{2a}-1}{2}\right)$$

5. $\int_0^{\frac{\pi}{2}}\cos^2 xdx$ ను గణించండి.

సాధన : $\int_0^{\frac{\pi}{2}}\cos^2 xdx=\int_0^{\frac{\pi}{2}}\left(\frac{1+\cos 2x}{2}\right)dx$

$$=\frac{1}{2}\left(\int_0^{\frac{\pi}{2}}1dx+\int_0^{\frac{\pi}{2}}\cos 2xdx\right)$$

$$= \frac{1}{2}\left(x + \frac{\sin 2x}{2}\right)_0^{\frac{\pi}{2}}$$

$$= \frac{1}{2}\left(\frac{\pi}{2} - 0 + \frac{1}{2}(\sin\pi - \sin o)\right)$$

$$= \frac{1}{2}\left(\frac{\pi}{2}\right) = \frac{\pi}{4}$$

$$\therefore \int_0^{\frac{\pi}{2}} \cos^2 x dx = \frac{\pi}{4}$$

6. $\int_0^2 \sqrt{a^2 - x^2}\, dx$ గణించండి.

సాధన: $$\int_0^2 \sqrt{a^2 - x^2}\, dx = \left| \frac{x\sqrt{a^2 - x^2}}{2} + \frac{a^2}{2}\sin^{-1}\frac{x}{a} \right|^2$$

$$= 0 + \frac{a^2}{2}\sin^{-1} 1 - 0 - \frac{a^2}{2}\sin^{-1} 0$$

$$= \frac{a^2}{2} \times \frac{\pi}{2} - 0$$

$$= \frac{\pi a^2}{4}$$

III. దీర్ఘ సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

1. $\int_{-3}^{3} |x+1|\, dx$ గణించండి.

సాధన: $$|x+1| = \begin{cases} x+1 & if \quad x \geq -1 \\ -x-1 & if \quad x < -1 \end{cases}$$

$$\therefore \int_{-3}^{3} |x+1|\, dx = \int_{-3}^{-1} |x+1|\, dx + \int_{-1}^{3} |x+1|\, dx$$

$$= \int_{-3}^{-1}(-x-1)\,dx + \int_{-1}^{3}(x+1)\,dx$$

$$= \left|\frac{-x^2}{2} - x\right|_{-3}^{-1} + \left|\frac{-x^2}{2} - x\right|_{-1}^{3}$$

$$= -\frac{1}{2} + 1 + \frac{9}{2} - 3 + \frac{9}{2} + 3 - \frac{1}{2} + 1$$

$$= 10$$

2. $\int_{-a}^{a} \frac{xe^{x^2}}{1+x^2}\,dx$ గణించండి.

సాధన: $f(x) = \frac{xe^{x^2}}{1+x^2}$

$$f(-x) = \frac{-xe^{x^2}}{1+x^2} = -f(x)$$

$f(x), x$ యొక్క బేసి ప్రమేయము.

$$\therefore \int_{-a}^{a} \frac{xe^{x^2}}{1+x^2}\,dx = 0$$

3. $\int_{0}^{\frac{\pi}{2}} \frac{\sin x}{1+cox^2 x}\,dx$

సాధన: $\cos x = t$ అనుకొనిన $-\sin x dx = dt$ $\Rightarrow \sin x dx = -dt$

$x = 0$ అయితే $t = \cos 0 = 1$

మరియు $x = \frac{\pi}{2}$ అయితే $t = \cos\frac{\pi}{2} = 0$

$$\therefore \int_{0}^{\frac{\pi}{2}} \frac{\sin x}{1+cox^2 x}\,dx = \int_{1}^{0} \frac{1}{1+t^2} \times (-dt)$$

$$= -\int_1^0 \frac{1}{1+t^2}\,dt$$

$$= -\left|Tan^{-1}t\right|_1^0$$

$$= -\left|Tan_0^{-1} - Tan^{-1}1\right|$$

$$= -\left(0 - \frac{\pi}{4}\right) = \frac{\pi}{4}$$

$$\therefore \int_0^{\frac{\pi}{2}} \frac{\sin x}{1+cox^2 x}\,dx = \frac{\pi}{4}$$

4. $xy = c^2, x = a, x = b, a > b > 0$ $X-$అక్షం నిరూపకాలతోను పరిబద్ధమైన ప్రదేశము వైశాల్యం కనుక్కోండి.

సాధన: దత్త వక్రము $xy = c^2 \Rightarrow y = \frac{c^2}{x}; x = a, x = b, a > b$

కావలసిన వైశాల్యం $= \int_b^a y\,dx \qquad (\because a > b)$

$$= \int_b^a \frac{c^2}{x}\,dx$$

$$= c^2 \int_b^a \frac{1}{x}\,dx$$

$$= c^2 \left|\log x\right|_b^a$$

$$= c^2 \left|\log a - \log b\right|$$

$$= c^2 \log\left(\frac{a}{b}\right)$$

5. మొదటి పాదంలో $X-$అక్షం, $x^2 + y^2 = a^2$ వృత్తాలతో ఆ వృత్తమైన ప్రదేశం వైశాల్యం కనుక్కోండి.

సాధన: దత్త వక్రం $x^2 + y^2 = a^2$ ఒక వృత్తాన్ని సూచిస్తుంది. దాని కేంద్రం, వ్యాసార్థాలు వరసుగా $(0,0)$ మరియు $'a'$

కావలసిన వైశాల్యం $= \int_0^a y dx$

$= \int_0^a \sqrt{a^2 - x^2} dx$ ($\because$ మొదటి పాదంలో y ధనాత్మకం)

$= \left| \frac{x\sqrt{a^2 - x^2}}{2} + \frac{a^2}{2} \sin^{-1} \frac{x}{a} \right|_0^a$

$= 0 + \frac{a^2}{2} \sin_1^{-1} - 0 - \frac{a^2}{2} \sin^{-1} 0$ $\left(\because \sin^{-1} 1 = \frac{\pi}{2}, \sin^{-1} 0 = 0 \right)$

$= \frac{a^2}{2} . \frac{\pi}{2} = \frac{\pi a^2}{4}$ చ.యూ.

6. $x = y$ వక్రంతోనూ Y – అక్షం $y = 0, y = 3$ రేఖలతోను పరిబద్ధమైన ప్రదేశము వైశాల్యం కనుక్కోండి.

సాధన: దత్త వక్రము $x = y$,

ఆ వక్రం, Y – అక్షం $y = 0, y = 3$ సరళరేఖలతో పరిబద్ధమైన వైశాల్యం.

$= \int_0^3 x dy$

$= \int_0^3 y dy$

$= \left| \frac{y^2}{2} \right|_0^3$

$= \frac{9}{2} - 0 = \frac{9}{2}$ చ.యూ.

7. $x = y^2$ వక్రంతోనూ Y – అక్షం $y = 0, y = 2$ రేఖలతోను పరిబద్ధమైన ప్రదేశం వైశాల్యం కనుక్కోండి.

సాధన: వక్రం సమీకరణం $x = y^2$.

ఆ వక్రం, Y – అక్షం, $y = 0, y = 2$ రేఖల మధ్య పరిబద్ధమైన వైశాల్యం $= \int_0^2 x dy$

$= \int_0^2 y^2 dy$

$$= \left| \frac{y^3}{3} \right|_0^2$$

$$= \frac{8}{3} - 0 = \frac{8}{3}$$ చ.యూ.

8. $x^2 + y^2 = a^2$ అనువృత్తంతోను, మొదటి పాదంలో Y – అక్షంతోను పరిబద్ధమైన ప్రదేశం వైశాల్యం కనుక్కోండి.

సాధన: దత్త వక్రం $x^2 + y^2 = a^2$ వృత్తాన్ని సూచిస్తుంది. దాని కేంద్రం $(0,0)$ మరియు వ్యాసార్థం 'a'

$\therefore$ కావలసిన వైశాల్యం $= \int_0^a x dy$

$$= \int_0^a \sqrt{a^2 - y^2}\, dy$$

(మొదటి పాదంలో x ధనాత్మకం)

$$= \left(\frac{y\sqrt{a^2 - y^2}}{2} + \frac{a^2}{2} \sin^{-1}\left(\frac{y}{a}\right) \right)_0^a$$

$$= 0 + \frac{a^2}{2} \sin^{-1} 1 - 0 - \frac{a^2}{2} \sin^{-1} 0$$

$$= \frac{\pi a^2}{4}$$ చ.యూ.

9. $\int_0^1 \sin^{-1} x dx$ గణించండి.

సాధన: $\int_0^1 \sin^{-1} x dx = \int_0^1 \left(\sin^{-1} x\right).1 dx$

$$= \left| \sin^{-1} x . \int 1 dx - \left(\int \frac{d}{dx}\left(\sin^{-1} x\right) . \int 1 dx \right) dx \right|_0^1$$

$$= \left| x \sin^{-1} x - \int \frac{1}{\sqrt{1 - x^2}} \times x dx \right|_0^1$$

$$= \left| x\sin^{-1}x - \int \frac{1}{\sqrt{t}} \times \frac{dt}{-2} \right|_0^1 \qquad 1-x^2 = t \text{ అనుకొనిన } -2xdx = dt \therefore \; xdx = \frac{-dt}{2}$$

$$= \left| x\sin^{-1}x + \frac{1}{2}\int t^{\frac{-1}{2}} \right|_0^1$$

$$= \left| x\sin^{-1}x + \frac{1}{2}.\frac{t^{\frac{1}{2}}}{\frac{1}{2}} \right|_0^1$$

$$= \left| x\sin^{-1}x + \left(1-x^2\right)^{\frac{1}{2}} \right|_0^1 = \sin^{-1}1 - \sin^{-1}0 + 0 - 1 = \frac{\pi}{2} - 1$$

10. $\int_0^{\frac{\pi}{4}} \log(1+Tanx)\,dx$ గణించండి.

సాధన: $I = \int_0^{\frac{\pi}{4}} \log(1+Tanx)\,dx$

$$= \int_0^{\frac{\pi}{4}} \log\left(1+Tan\left(\frac{\pi}{4}-x\right)\right)dx$$

$$= \int_0^{\frac{\pi}{4}} \log\left(1+\frac{1-Tanx}{1+Tanx}\right)dx$$

$$= \int_0^{\frac{\pi}{4}} \log\left(\frac{2}{1+Tanx}\right)dx$$

$$= \int_0^{\frac{\pi}{4}} \log 2dx - \int_0^{\frac{\pi}{4}} \log(1+Tanx)\,dx$$

$$I = \log 2\int_0^{\frac{\pi}{4}} 1dx - I$$

$$2I = \log 2\left|x\right|_0^{\frac{\pi}{4}} = \log 2\left(\frac{\pi}{4}-0\right)$$

$$\therefore I = \frac{\pi}{8}\log 2$$

11. $\int_0^{\pi} \frac{x\sin x}{1+\cos^2 x}dx$ గణించండి.

సాధన: $I = \int_0^{\pi} \frac{x\sin x}{1+\cos^2 x}dx$

$$= \int_0^{\pi} \frac{(\pi - x)\sin(\pi - x)}{1+\cos^2(\pi - x)}dx$$

$$= \int_0^{\pi} \frac{(\pi - x)\sin x}{1+\cos^2 x}dx \qquad (\because \sin(\pi - x) = \sin x,\ \cos(\pi - x) = -\cos x)$$

$$= \int_0^{\pi} \frac{\pi\sin x}{1+\cos^2 x}dx - \int_0^{\pi} \frac{x\sin x}{1+\cos^2 x}dx$$

$$I = \pi\int_0^{\pi} \frac{\sin x}{1+\cos^2 x}dx - I$$

$$2I = \pi\int_1^{-1} \frac{1}{1+t^2}(-dt) \qquad \cos x = t \Rightarrow -\sin x dx = dt$$

$$x = 0 \Rightarrow t = \cos 0 = 1$$

$$x = \pi \Rightarrow t = \cos\pi = -1$$

$$\therefore I = \frac{-\pi}{2}\int_1^{-1} \frac{1}{1+t^2}dt$$

$$= \frac{-\pi}{2}\left|Tan^{-1}t\right|_1^{-1}$$

$$= \frac{-\pi}{2}\left(Tan^{-1}(-1) - Tan^{-1}1\right)$$

$$= \frac{-\pi}{2}\left(-\frac{\pi}{4} - \frac{\pi}{4}\right) = \frac{\pi}{2}\times\frac{2\pi}{4} = \frac{\pi^2}{4}$$

$$\therefore \int_0^{\pi} \frac{x\sin x}{1+\cos^x}dx = \frac{\pi^2}{4}$$

IV. వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు)

1. దీర్ఘవృత్తం $\frac{x^2}{a^2}+\frac{y^2}{b^2}=1$ యొక్క మొత్తం (సంపూర్ణ) ప్రదేశం వైశాల్యాన్ని కనుక్కోండి.

సాధన: దీర్ఘవృత్తం సమీకరణం $\frac{x^2}{a^2}+\frac{y^2}{b^2}=1$

దీర్ఘవృత్తం రెండు అక్షాలకు సౌష్టవంగా ఉంది.

$\therefore$ మొదటి పాదంలోని వైశాల్యాన్ని 4 రెట్లుగా పెంచితే దీర్ఘవృత్తం మొత్తం ప్రదేశం వైశాల్యం వస్తుంది.

$\therefore$ దీర్ఘవృత్తం మొత్తం ప్రదేశ వైశాల్యం

$= 4\times OAB$ వై॥



మొదటి పాదంలో

$$\frac{y^2}{b^2}=1-\frac{x^2}{a^2}$$

OAB వైశాల్యంలో, x హద్దు 0 నుంటి a కు,

$$\therefore OAB \text{ వై॥} = \int_0^a y\,dx$$

$$=\frac{b}{a}\int_0^a \sqrt{a^2-x^2}\,dx$$

$$=\frac{b}{a}\left[\frac{x\sqrt{a^2-x^2}}{2}+\frac{a^2}{2}\sin^{-1}\left(\frac{x}{a}\right)\right]_0^a$$

$$=\frac{b}{a}\left[0+\frac{a^2}{2}\sin^{-1}1-0-\frac{a^2}{2}\sin^{-1}0\right]$$

$$=\frac{b}{a}\times\frac{a^2}{2}\times\frac{\pi}{2} \qquad \left(\because \sin^{-1}1=\frac{\pi}{2},\ \sin^{-1}0=0\right)$$

$$=\frac{\pi ab}{4}$$

$\therefore$ దీర్ఘ వృత్తం మొత్తం వైశాల్యం

$= 4 \times \frac{\pi ab}{4}$

$= \pi ab$ చ.యూ.

2. $y = x^2, y = x + 6$ వక్రాలతో ఆ వృత్తమైన ప్రదేశం వైశాల్యం కనుక్కోండి.

సాధన: $y = x + 6$ సరళరేఖా సమీకరణం $y = x^2$ పరావలయాన్ని Y – అక్షం మరియు మూల బిందువు వద్ద సౌష్ఠవంగా ఉన్నది. మరియు X – అక్షంతో 45^0 కోణం చేస్తూ x, y అక్షాలతో వరుసగా -6 మరియు 6ల మధ్య అంతర ఖండం చేస్తున్నది.

దిగువ హద్దు $y = x^2$ మరియు ఎగువ హద్దు $y = x + 6$ ల ల మధ్య ఆ ప్రదేశము ఉన్నది.

A, B ల వద్ద రెండు వక్రాలు ఖండించుకొంటాయి. ఆ రెండు సమీకరణాలు సాధించగా

$x^2 = x + 6 \Rightarrow x^2 - x - 6 = 0$

$\Rightarrow (x-3)(x+2) = 0$

$\Rightarrow x = 3, -2$



$x = 3$ అయిన $y = a$ మరియు

$x = -2$ అయితే $y = 4$

$\therefore$ కావలసిన వైశాల్యం $= \int_{-2}^{3} \left[(x+6) - x^2 \right] dx$

$= \left[\frac{x^2}{2} + 6x - \frac{x^3}{3} \right]_{-2}^{3}$

$= \left(\frac{9}{2} + 18 - 9 \right) - \left(2 - 12 + \frac{8}{3} \right)$

$= \frac{27}{2} - \left(\frac{-22}{3} \right)$

$= \frac{81 + 44}{6} = \frac{125}{6}$ చ.యూ.

3. $y^2 = 4x$ మరియు $y = x$ వక్రాలతో పరిబద్ధమైన వైశాల్యం కనుక్కోండి.

సాధన: $y^2 = 4x$ పరావలయ సమీకరణం మూలబిందువు వద్ద X – అక్షం వద్ద సౌష్టవంగా ఉన్నది.

సరళరేఖా సమీకరణం $y = x$ మూల బిందువు గుండా పోతూ, X – అక్షంతో 45^0 కోణం చేస్తున్నది.

పటంలో $y = x$ దిగువ హద్దును, $y^2 = 4x$ ఎగువ హద్దును సూచిస్తున్నది.

ఈ రెండు వక్రాలు O మరియు A వద్ద ఖండించుకొంటున్నాయి. ఈ రెండు సమీకరణాలు సాధించగా



$$\frac{y^2}{4} - y = 0$$

$$y(y-4) = 0$$

$$y = 0, 4$$

$y = 0$ అయిన $x = 0$

మరియు $y = 4$ అయిన $x = 4$

$$f(x) = (4x)^{\frac{1}{2}}, g(x) = x.a = 0, b = 4$$

$\therefore$ కావలసిన వైశాల్యం $= \int_0^4 \left(2x^{\frac{1}{2}} - x\right) dx$

$$= \left| 2.\frac{x^{\frac{3}{2}}}{\frac{3}{2}} - \frac{x^2}{2} \right|_0^4$$

$$= \frac{4}{3}\left(4^{\frac{3}{2}} - 0\right) - \frac{1}{2}\left(4^2 - 0\right)$$

$$= \frac{4}{3} \times 8 - 8$$

$= \frac{8}{3}$ చ.యూ.

4. $x^2 = 4ay$ మరియు $y^2 = 4ax$ రెండు పరావలయాల మధ్య ఉమ్మడి ప్రదేశం వైశాల్యం కనుక్కోండి.

సాధన: $y^2 = 4ax$ మరియు $x^2 = 4ay$ లు పరావలయ సమీకరణాలు. అవి X – అక్షం, Y – అక్షాల వద్ద సౌష్ఠవంగా ఉన్నాయి. ఆ రెండు పరావలయాల శీర్షాలు మూల బిందువు వద్ద ఉంటాయి.

దిగువ హద్దు $x^2 = 4ay$,

ఎగువ హద్దు $y^2 = 4ax$ లుగా గల్గిన ప్రదేశాన్ని పటంలో చూడగలం.

ఆ రెండు వక్రాలు O, A అను రెండు బిందువుల వద్ద ఖండించుకొంటాయి.

ఈ రెండు సమీకరనాలను సాధించగా



$$\frac{x^2}{16a^2} = 4ax$$

$$\Rightarrow x\left(x^3 - 64a^3\right) = 0$$

$$\Rightarrow x = 0, 4a$$

$$x = 0 \Rightarrow y = 0$$

$$x = 4a \Rightarrow y = 4a$$

బిందువులు $(0,0)$ మరియు $(4a, 4a)$

$$f(x) = \sqrt{4ax}, g(x) = \frac{x^2}{4a}, a = 0, b = 4a$$

కావలసిన వైశాల్యం $= \int_0^{4a} \left(\sqrt{4ax} - \frac{x^2}{4a}\right) dx$

$$= \left| 2\sqrt{a}.\frac{x^{\frac{3}{2}}}{\frac{3}{2}} - \frac{1}{4a}.\frac{x^3}{3} \right|_0^{4a}$$

$$= \left| \frac{4\sqrt{a}}{3} x^{\frac{3}{2}} - \frac{1}{12a} x^3 \right|_0^{4a}$$

$$= \frac{32a^2}{3} - \frac{16a^2}{3}$$

$$= \frac{16}{3} a^2 \text{ చ.యూ.}$$

28

అవకలన సమీకరణాలు

అవకలనం, సమాకలనం భావనను బాగుగా చదివిన స్థితిలో, వాటి అనువర్తనాలను ఏవిధంగా ఉపయోగించవలెననే ప్రశ్న మనకు ఎదురవుతుంది.

అంతరిక్షం (ఆకాశం)లో రాకెట్‌ను కక్ష్యలోకి ప్రవేశపెట్టుటకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానమునకు, ఖచ్చితమైన కక్ష్యలో పయనించు వేగము, ప్రవేశపెట్టు కోణము,

అభిబలము లాంటి వాటికి ఈ భావాలు వాస్తవంగా మనకు సహాయపడుతుంది.

అంతేగాక భౌతిక శాస్త్రము, జీవశాస్త్రమునకు సంబంధించిన కొన్ని సమస్యలు, అందులో వచ్చు (వ్యుత్పన్నాలు)అవకలనాలు ఈ పాఠ్యాంశంలో వస్తాయి.

తత్సంబంధమైనది $\frac{ds}{dt}=4.9t^2$. ఇందులో s దూరమును, t కాలమును తెలియచేయును. కావున $\frac{ds}{dt}$ ఒక t కాలంలో వేగమును (దూరములో మార్పురేటు) సూచించును.

అవకలజాలు పదాలుగా కలిగిన సమీకరణములను, పదములను, అవకలన సమీకరణములని పిలుస్తాం. ఈ పాఠ్యాంశము నందు అటువంటి సమీకరణాలకు సంబంధించిన ఫలితాలు, ఉపయోగించు విధానాలు నేర్చుకుందాం.

లక్ష్యాలు :

ఈ పాఠ్యాంశము చదివిన తరువాత, తెలుసుకోగలిగిన విషయాలు.

1. అవకలన సమీకరణ నిర్వచనం, దాని పరిమాణం మరియు తరగతి.
2. అవకలన సమీకరణాల పరిమాణం మరియు తరగతిని కనుగొనము.
3. అవకలన సమీకరణాల "సాధారణ సాధన" మరియు "ప్రత్యేక సాధన"లు ఉదాహరణల ద్వారా వివరించుట.
4. క్రింది రూపంలో ఉన్న అవకలన సమీకరణాలను విశదపరచండి.

$i)\quad \frac{dy}{dx}=f(x)$ $\qquad ii)\quad \frac{dy}{dx}=f(x)g(y)$ $\qquad iii)\quad \frac{dy}{dx}=\frac{f(x)}{d(x)}$

$iv)\quad \frac{dy}{dx}+P(x)y=Q(x)$ $\qquad v)\quad \frac{d^2y}{dx^2}=f(x)$

ముఖ్యాంశాలు

1. ఒక అస్వతంత్ర చలరాశి, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ స్వతంత్ర చలరాశుల దృష్ట్యా కలిగిన దాని అవకలజాలతో ఏర్పడిన సమీకరణాన్ని అవకలన సమీకరణం అంటాం.

2. ఒక అవకలన సమీకరణంలోని అత్యధిక పరిమాణం ఉన్న అవకలజ పరిమాణాన్నే అవకలన సమీకరణ పరిమాణం అంటాం.

3. బహుపది సమీకరణంలో గరిష్ట పరమాణువు అవకలజపు గరిష్ట ఘాతాన్ని ఆ అవకలన సమీకరణపు తరగతి అంటాం.

4. అవకలన సమీకరణ సాధనలో యాధృచ్ఛిక స్థిర సంఖ్య అవకలన సమీకరణ పరిమాణానికి సమానమైన ఆ సాధనను సాధారణ సాధన అంటాం.

5. సాధారణ సాధనలో యాదృచ్ఛిక స్థిరసంఖ్యలకు ప్రత్యేక విలువలు ప్రతిక్షేపించడం వల్ల వచ్చే సాధనను ప్రత్యేక సాధన అంటాం.

6. $\frac{dy}{dx} = f(x)$ రూపంలో ఉండే అవకలన సమీకరణాన్ని రెండు వైపులా సమాకలనం చేస్తే దాని సాధనను రాబట్టవచ్చు.

7. సమాజాతీయ అవకలన సమీకరణం సాధించడానికి $y = vx$ లేదా $x = vy$ ని ప్రతిక్షేపించి, చలరాశులను విభజించి, సమాకలనం చేస్తే దాని సాధన వస్తుంది.

8. ప్రథమ పరిమాణా ఏకజాతీయ సమీకరణం $\frac{dy}{dx} + Py = Q$ రూపంలో ఉంటే దాని సాధన.

   $ye^{\int pdx} = \int \left(Qe^{\int pdx}\right)dx + c$, ఇచ్చట C ఒక యాదృచ్ఛిక స్థిర సంఖ్య.

9. $\frac{d^2y}{dx^2} = f(x)$ రూపంలో ఉండే 2వ పరిమాణం గల అవకలన సమీకరణాన్ని సాధించాలంటే, ఆ సమీకరణాన్ని 2 సార్లు సమాకలనం చేయాలి మరియు దాని సాధారణ సాధనలోకి రెండు యాదృచ్ఛిక స్థిర సంఖ్యలు ఉంటాయి.

I. స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

1. క్రింది అవకలన సమీకరణం పరిమాణం మరియు తరగతి కనుక్కోండి.

$$\frac{d^2y}{dx^2}+\left[1+\left(\frac{dy}{dx}\right)^2\right]^{\frac{3}{2}}=0$$

సాధన: ఇచ్చిన అవకలన సమీకరణం

$$\frac{d^2y}{dx^2}+\left[1+\left(\frac{dy}{dx}\right)^2\right]^{\frac{3}{2}}=0 \text{ లేదా}$$

$$\frac{d^2y}{dx^2}=-\left[1+\left(\frac{dy}{dx}\right)^2\right]^{\frac{3}{2}}$$

$\left[1+\left(\frac{dy}{dx}\right)^2\right]^{\frac{3}{2}}$ పదం భిన్నాంక సూచికను కలిగి ఉన్నది.

$\therefore$ భిన్నాంక సూచికను తొలగించడానికి మొట్టమొదటగా ఇరువైపులా వర్గము చేయగా

$$\left(\frac{d^2y}{dx^2}\right)^2=\left[1+\left(\frac{dy}{dx}\right)^2\right]^3$$

$\therefore$ అవకలన సమీకరణం పరిమాణం $=2$, తరగతి $=2$

2. $y=2x\frac{dy}{dx}+x\sqrt{1+\left(\frac{dy}{dx}\right)^2}$ అవకలన సమీకరణ పరిమాణం. తరగతి కనుక్కోండి.

సాధన: $y=2x\frac{dy}{dx}+x\sqrt{1+\left(\frac{dy}{dx}\right)^2}$

$$y-2x\frac{dy}{dx}=x\sqrt{1+\left(\frac{dy}{dx}\right)^2}$$

ఇరువైపులా వర్గం చేయగా

$$\left(y-2x\frac{dy}{dx}\right)^2=x^2\left(1+\left(\frac{dy}{dx}\right)^2\right)$$

$\therefore$ పరిమాణం $=1$ $\therefore$ తరగతి $=2$

3. అవకలన సమీకరణం $y=x\frac{dy}{dx}+\frac{1}{\left(\frac{dy}{dx}\right)}$ పరిమాణం, తరగతి కనుక్కోండి.

సాధన: $y=x\frac{dy}{dx}+\frac{1}{\left(\frac{dy}{dx}\right)}$

$$y=\frac{x\left(\frac{dy}{dx}\right)^2+1}{\frac{dy}{dx}}$$

$$y\frac{dy}{dx}=x\left(\frac{dy}{dx}\right)^2+1$$

$\therefore$ పరిమాణం $=1$

$\therefore$ తరగతి $=2.$

4. $\left(1+x^2\right)\frac{dy}{dx}=x$ సాధించండి.

సాధన: $\left(1+x^2\right)\frac{dy}{dx}=x$

$$\frac{dy}{dx}=\frac{x}{1+x^2}$$

$$dy = \frac{x}{1+x^2}dx$$

సమకలనం చేయగా

$$\int dy = \int \frac{x}{1+x^2}dx \qquad \left(\because 1+x^2 = t,\ 2xdx = dt,\ xdx = \frac{dt}{2}\right)$$

$$= \int \frac{1}{t}.\frac{dt}{2}$$

$$y = \frac{1}{2}\log t + C$$

$$\therefore y = \frac{1}{2}\log\left(1+x^2\right) + C$$

5. $\frac{dy}{dx} = e^{x-y} + e^{-y}.x^2$ సాధించండి.

సాధన: $\frac{dy}{dx} = e^{x-y} + e^{-y}.x^2$

$$= e^x e^{-y} + e^{-y}.x^2$$

$$\frac{dy}{dx} = e^{-y}\left(e^x + x^2\right)$$

$$\frac{dy}{e^{-y}} = \left(e^x + x^2\right)dx$$

$$e^y dy = e^x dx + x^2 dx$$

సమకలనం చేయగా

$$\int e^y dy = \int e^x dx + \int x^2 dx$$

$$\therefore e^y = e^x + \frac{x^3}{3} + C$$

6. $\left(\frac{d^2y}{dx^2}\right)^2 + x^2\left(\frac{dy}{dx}\right)^4 = 0$ అవకలన సమీకరణ పరిమాణం, తరగతి కనుక్కోండి.

సాధన: $\left(\frac{d^2y}{dx^2}\right)^2 + x^2\left(\frac{dy}{dx}\right)^4 = 0$

పరిమాణం $=2$, తరగతి $=2$

7. $\left(1+\left(\frac{dy}{dx}\right)^2\right)^{\frac{3}{2}} = a\frac{d^2y}{dx^2}$

సాధన: $\left(1+\left(\frac{dy}{dx}\right)^2\right)^{\frac{3}{2}} = a\frac{d^2y}{dx^2}$

ఇరువైపుల వర్గం చేయగా

$$\left(1+\left(\frac{dy}{dx}\right)^2\right)^3 = \left(a\frac{d^2y}{dx^2}\right)^2$$

$$\left(1+\left(\frac{dy}{dx}\right)^2\right)^3 = a^2\left(\frac{d^2y}{dx^2}\right)^2$$

పరిమాణం $=2$, తరగతి $=2$

8. $y = x\frac{dy}{dx} + a\sqrt{1+\left(\frac{dy}{dx}\right)^2}$ అవకలన సమీకరణ పరిమాణం, తరగతి కనుక్కోండి.

సాధన: $y = x\frac{dy}{dx} + a\sqrt{1+\left(\frac{dy}{dx}\right)^2}$

$$y - x\frac{dy}{dx} = a\sqrt{1+\left(\frac{dy}{dx}\right)^2}$$

ఇరువైపుల వర్గం చేయగా

$$\left(y - x\frac{dy}{dx}\right)^2 = a^2\left(1 + \left(\frac{dy}{dx}\right)^2\right)$$

పరిమాణం $= 1$, తరగతి $= 2$

9. $y = ax^2 + bx + c$ లో a, b, c లను తొలగిస్తు కావలసిన అవకలన సమీకరణాన్ని కనుక్కోండి. దాని పరిమాణాన్ని తరగతిని కనుక్కోండి.

సాధన: $y = ax^2 + bx + c$ అవకలం చేయగా a, b, c లు యాదృచ్ఛిక స్థిర రాశులు

$$\therefore \frac{dy}{dx} = 2ax + b$$

తిరిగి అవకలనం చేయగా

$$\frac{d^2y}{dx^2} = 2a$$

మళ్ళీ అవకలనం చేయగా

$$\frac{d^3y}{dx^3} = 0$$

ఇది కావలసిన అవకలన సమీకరణం

దీని పరిమాణం $= 3$, తరగతి $= 1$

II. దీర్ఘ సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

1. $y = a\cos(x + b)$ అను వక్రాల కుటుంబానికి అనుగుణంగా అవకలన సమీకరణాన్ని రాబట్టండి.

సాధన: $y = a\cos(x + b)$ ... (1)

రెండు వైపులా అవకలనం చేయగా

$$\frac{dy}{dx} = -a\sin(x + b) \quad \ldots (2)$$

మళ్ళీ అవకలనం చేస్తే

$$\frac{d^2y}{dx^2} = -a\cos(x+b) \qquad \ldots (3)$$

(1), (3) ల నుండి

$$\frac{d^2y}{dx^2} = -y \quad \text{లేదా}$$

$$\frac{d^2y}{dx^2} + y = 0$$ మనకు కావలసిన అవకలన సమీకరణం.

2. a ఒక యాదృచ్ఛిక స్థిర సంఖ్య అయితే $y^2 - 2ay + x^2 = a^2$ కు అనుగుణంగా వచ్చే అవకలన సమీకరణం కనుక్కోండి.

సాధన: $y^2 - 2ay + x^2 = a^2 \qquad \ldots (1)$

a యాదృచ్ఛిక స్థిర సంఖ్య అవకలనం చేయగా

$$2y\frac{dy}{dx} - 2a\frac{dy}{dx} + 2x = 0$$

$$(y-a)\frac{dy}{dx} + x = 0$$

$$y - a = \frac{-x}{\frac{dy}{dx}}$$

$$\therefore a = y + \frac{x}{\left(\frac{dy}{dx}\right)}$$

$$a = \frac{y\left(\frac{dy}{dx}\right) + x}{\left(\frac{dy}{dx}\right)}$$

a విలువను (1)లో ప్రతిక్షేపించగా,

$$y^2 - 2\left(\frac{y\frac{dy}{dx}+x}{\frac{dy}{dx}}\right)y + x^2 = \left(\frac{y\frac{dy}{dx}+x}{\frac{dy}{dx}}\right)^2$$

$$\frac{y^2\frac{dy}{dx} - 2y^2\frac{dy}{dx} - 2xy + x^2\frac{dy}{dx}}{\frac{dy}{dx}} = \frac{y^2\left(\frac{dy}{dx}\right)^2 + x^2 + 2xy\frac{dy}{dx}}{\left(\frac{dy}{dx}\right)^2}$$

$$\left[-y^2\frac{dy}{dx} - 2xy + x^2\frac{dy}{dx}\right]\frac{dy}{dx} = y^2\left(\frac{dy}{dx}\right)^2 + x^2 + 2xy\frac{dy}{dx}$$

$$\left(x^2 - 2y^2\right)\left(\frac{dy}{dx}\right)^2 - 4xy\frac{dy}{dx} - x^2 = 0.$$

3. A, B లు యాదృచ్ఛిక స్థిరసంఖ్యలు అయితే $y = Ae^{2x} + Be^{-3x}$ కు అనుగుణంగా ఉన్న అవకలన సమీకరణాన్ని కనుక్కోండి.

సాధన: $y = Ae^{2x} + Be^{-3x}$ --- (1)

A, B లు యాదృచ్ఛిక స్థిర సంఖ్యలు అవకలనం చేయగా,

$$\frac{dy}{dx} = 2Ae^{2x} - 3Be^{-3x} \quad \ldots (2)$$

మళ్ళీ అవకలనం చేయగా,

$$\frac{d^2y}{dx^2} = 4Ae^{2x} + 9Be^{-3x} \quad .. (3)$$

(1), (2), (3) సమీకరణాలను సాధించగా

$$\begin{vmatrix} 1 & 1 & -y \\ 2 & -3 & \frac{-dy}{dx} \\ 4 & 9 & -\frac{d^2y}{dx^2} \end{vmatrix} = 0$$

$$1\left(3\frac{d^2y}{dx^2}+9\frac{dy}{dx}\right)-1\left(-2\frac{d^2y}{dx^2}+4\frac{dy}{dx}\right)-y(18+12)=0$$

$$5\frac{d^2y}{dx^2}+5\frac{dy}{dx}-30y=0$$

$\therefore \frac{d^2y}{dx^2}+\frac{dy}{dx}-6y=0$, కావలసిన అవకలన సమీకరణం.

4. $\left(x^2+y^2\right)dx-2xydy=0$

సాధన $\left(x^2+y^2\right)dx-2xydy=0$

$$\left(x^2+y^2\right)dx=2xydy$$

$$\therefore \frac{dy}{dx}=\frac{x^2+y^2}{2xy}$$

ఇది ఒక సమఘాత సమాసము

$\therefore y=vx$ అనుకొనిన

$$\frac{dy}{dx}=v+x.\frac{dv}{dx}$$

$$v+x\frac{dv}{dx}=\frac{x^2+v^2x^2}{2x^2v}$$

$$v+x\frac{dv}{dx}=\frac{1+v^2}{2v}$$

$$x\frac{dv}{dx}=\frac{1+v^2}{2v}-v$$

$$x\frac{dv}{dx}=\frac{1-v^2}{2v}$$

$$\frac{2v}{1-v^2}dv=\frac{dx}{x}$$

సమకలనం చేయగా

$$\int\frac{2v}{1-v^2}dv=\rightarrow\int\frac{dx}{x}$$

$$-\log\left(1-v^2\right)=\log x+\log c$$

$$\log x+\log\left(1-v^2\right)+\log c=0$$

$$\log\left(x\left(1-v^2\right)c\right)=0$$

$$x\left(1-\frac{y^2}{x^2}\right)C=e^0$$

$$\frac{\left(x^2-y^2\right)}{x}C=1$$

$$\therefore\left(x^2-y^2\right)c=x$$

5. $\left(x^2-yx^2\right)\frac{dy}{dx}+y^2+xy^2=0$ ను సాధించండి.

సాధన: $\left(x^2-yx^2\right)\frac{dy}{dx}+y^2+xy^2=0$

$$x^2(1-y)\frac{dy}{dx}+y^2+xy^2=0$$

$$x^2(1-y)\frac{dy}{dx}+y^2(1+x)=0$$

$$\left(\frac{1-y}{y^2}\right)dy+\left(\frac{1+x}{x^2}\right)dx=0$$

$$\left(\frac{1}{y^2}-\frac{1}{y}\right)dy-\left(\frac{1}{x^2}+\frac{1}{x}\right)dx=0$$

సమకాలనం చేయగా

$$\int\left(\frac{1}{y^2}-\frac{1}{y}\right)dy+\int\left(\frac{1}{x^2}-\frac{1}{x}\right)dx=0$$

$$-\frac{1}{y}-\log y-\frac{1}{x}+\log x=c$$

$\therefore \log\left(\frac{x}{y}\right)=\frac{1}{x}+\frac{1}{y}+c$, కావలసిన సాధారణ సమీకరణం.

6. $\frac{dy}{dx}+\frac{y}{x}=e^{-x}$ ను సాధించండి.

సాధన: $\frac{dy}{dx}+\frac{y}{x}=e^{-x}$ ... (1)

$$\Rightarrow \frac{dy}{dx}+P.y=Q$$

ఇచ్చట $P=\frac{1}{x}, Q=e^{-x}$

$$\therefore \text{I.F.}=e^{\int pdx}=\int e^{1/x}dx=e^{\log x}=x\,(x>0)$$

(1) కి ఇరువైపులా సమీకరణాన్ని I.F. తో గుణిస్తే

$$x\frac{dy}{dx}+9y=xe^{-x}$$

$$d(yx)=xe^{-x}$$

సమకలనం చేయగా

$$\int d(yx) = \int xe^{-x}dx + c$$

$$xy = x.\int e^{-x}dx - .\int\left(1.\int e^{-x}dx\right)dx$$

$$= -xe^{-x} + \int e^{-x}dx + c$$

$\therefore xy = -xe^{-x} - e^{-x} + c$ లేదా

$$y = -\frac{(x+1)}{x}e^{-x} + \frac{c}{x}$$

7. $\sin x\frac{dy}{dx} + y\cos x = 2\sin^2 x\cos x$ ను సాధించండి.

సాధన: దత్త అవకలన సమీకరణం

$$\sin x\frac{dy}{dx} + y\cos x = 2\sin^2 x\cos x$$

$$\frac{dy}{dx} + y\cot x = 2\sin x\cos x \qquad \ldots (1)$$

$$\Rightarrow \frac{dy}{dx} + Py = Q$$

$$P = \cot x,\ Q = 2\sin x\cos x$$

$$\therefore \text{I.F.} = e^{\int pdx} = e^{\int \cot xdx} = e^{\log\sin x} = \sin x$$

(1) ని ఇరువైపులా IF తో గుణిస్తే

$$\sin x\left(\frac{dy}{dx} + y\cot x\right) = 2\sin^2 x\cos x$$

$$\sin x\frac{dy}{dx} + y\cos x = 2\sin^2 x\cos x$$

$$\frac{d}{dx}(y\cos x) = 2\sin^2 x\cos x$$

ఇరువైపులా సమకాలనం చేస్తే

$$\int \frac{d}{dx}(y\sin x) = \int 2\sin^2 x\cos x dx + c$$

$$\therefore y\sin x = \frac{2\sin^3 x}{3} + c$$

ఇది దత్త సమీకరణానికి సాధన.

8. $\left(1+y^2\right)\frac{dx}{dy} = Tan^{-1}y - x$ ను సాధించండి.

సాధన: $\left(1+y^2\right)\frac{dx}{dy} = Tan^{-1}y - x$

$$\frac{dx}{dy} = \frac{Tan^{-1}y}{1+y^2} - \frac{x}{1+y^2}$$

$$\therefore \frac{dx}{dy} + \frac{x}{1+y^2} = \frac{Tan^{-1}y}{1+y^2} \quad \ldots \quad (1)$$

$$\Rightarrow \frac{dx}{dy} + Px = Q.$$

$$\therefore \text{I.F.} = e^{\int p dy} = e^{\int \frac{1}{1+y^2}dy} = e^{Tan^{-1}y}$$

(1)ని ఇరువైపులా $IF = e^{Tan^{-1}y}$ తో గుణిస్తే

$$e^{Tan^{-1}y}\frac{dx}{dy} + e^{Tan^{-1}y}\frac{x}{1+y^2} = \frac{Tan^{-1}y}{1+y^2}.e^{Tan^{-1}y}$$

$$\frac{d}{dy}\left(xe^{Tan^{-1}y}\right) = \frac{Tan^{-1}y}{1+y^2}.e^{Tan^{-1}y}$$

ఇరువైపులా సమకలనం చేయగా

$$e^{Tan^{-1}y}.x = \int e^t.tdt + c \qquad \left(\because t = Tan^{-1}y,\ dt = \frac{1}{1+y^2}dy\right)$$

$$e^{Tan^{-1}y}x = te^t - \int e^t.dt + c$$

$$= te^t - e^t + c$$

$$= e^t(t-1) + c$$

$$e^{Tan^{-1}y}x = e^{Tan^{-1}y}\left(Tan^{-1}y - 1\right) + c$$

లేదా $x = Tan^{-1}y - 1 + c\ e^{Tan^{-1}y}$

9. $\left(1+x^2\right)\frac{dy}{dx} + y = Tan^{-1}x$ ను సాధించండి.

సాధన: $\left(1+x^2\right)\frac{dy}{dx} + y = Tan^{-1}x$

$$\frac{dy}{dx} + \frac{1}{x^2+1}y = \frac{Tan^{-1}x}{1+x^2} \quad \ldots (1)$$

$$\Rightarrow \frac{dy}{dx} + Py = Q$$

$$P = \frac{1}{1+x^2}, Q = \frac{Tan^{-1}x}{1+x^2}$$

$$IF = e^{\int pdx} = e^{\int \frac{1}{1+x^2}dx} = e^{Tan^{-1}x}$$

(1)ని $IF = e^{Tan^{-1}x}$ తో గుణించగా

$$e^{Tan^{-1}x}\frac{dy}{dx} + e^{Tan^{-1}x}\frac{y}{1+x^2} = e^{Tan^{-1}x}.\frac{Tan^{-1}x}{1+x^2}$$

$$d\left(ye^{Tan^{-1}x}\right) = e^{Tan^{-1}x}.\frac{Tan^{-1}x}{1+x^2}$$

ఇరువైపులా సమాకలనం చేయగా

$$\int d\left(y\tan^{-1}x\right) = \int e^{\tan^{-1}x}\frac{\tan^{-1}x}{1+x^2}dx + c$$

$$ye^{Tan^{-1}x} = \int e^t.tdt + c \qquad \left(\because t = Tan^{-1}x,\ dt = \frac{1}{1+x^2}dx\right)$$

$$ye^{Tan^{-1}x} = t.\int e^t dt - \int\left(1.\int e^t dt\right)dt + c$$

$$= t.e^t - \int e^t dt + c$$

$$= t.e^t - e^t + c$$

$$= e^t\left(t-1\right) + c$$

$$ye^{Tan^{-1}x} = e^{Tan^{-1}x}\left(Tan^{-1}x - 1\right) + c$$

లేదా $y = Tan^{-1}x - 1 + Ce^{-Tan^{-1}x}$

10. $(1-\cos 2x)\dfrac{d^2y}{dx^2} = 1+\cos 2x$ అవకలన సమీకరణాన్ని సాధించండి.

సాధన: $(1-\cos 2x)\dfrac{d^2y}{dx^2} = 1+\cos 2x$

$$\frac{d^2y}{dx^2} = \frac{1+\cos 2x}{1-\cos 2x}$$

$$= \frac{2\cos^2 x}{2\sin^2 x}$$

$$\frac{d^2y}{dx^2} = \cot^2 x \qquad \ldots (1)$$

(1)ని ఇరువైపుల సమకాలనం చేయగా

$$\frac{dy}{dx} = \int \cot^2 x dx + C_1$$

$$= \int\left(\cos ec^2 x - 1\right)dx + C_1$$

$$\frac{dy}{dx} = -\cot x - x + C_1 \qquad \ldots (2)$$

(2)ను ఇరువైపులా సమకలనం చేయగా

$$y = \int (-\cot x - x + c_1)\, dx + c_2$$

$$= -\int \cot x dx - \int x dx + c_1 \int 1 dx + c_2$$

$$\therefore y = -\log \sin x - \frac{x^2}{2} + c_1 x + c_2$$

కావలసిన సాధారణ సాధన.

11. $\frac{d^3y}{dx^3} = x^2 + e^x$ అవకలన సమీకరణాన్ని సాధించండి.

సాధన: $$\frac{d^3y}{dx^3} = x^2 + e^x \qquad \ldots (1)$$

(1)ని ఇరువైపుల సమాకలనం చేయగా

$$\frac{d^2y}{dx^2} = \int \left(x^2 + e^x\right) dx + c_1$$

$$\frac{d^2y}{dx^2} = \frac{x^3}{3} + e^x + c_1 \qquad \ldots (2)$$

(2)ని ఇరువైపుల సమకాలనం చేయగా

$$\frac{dy}{dx} = \int \left(\frac{x^3}{3} + e^x + c_1\right) dx + c_2$$

$$\frac{dy}{dx} = \frac{x^4}{12} + e^x + c_1 x + c_2 \quad .. (3)$$

(3) ని ఇరువైపులా సమకాలనం చేయగా

$$y = \int \left(\frac{x^4}{12} + e^x + c_1 x + c_2\right) dx + c_3$$

$$y = \frac{x^5}{60} + e^x + \frac{c_1 x^2}{2} + c_2 x + c_3$$

కావలసిన సాధారణ సాధన.

12. $y = Tan^{-1}x$ అయితే $\left(1+x^2\right)\frac{d^2y}{dx^2} + 2x\frac{dy}{dx} = 0$ అని నిరూపించండి.

సాధన: $y = Tan^{-1}x$

x దృష్ట్యా అవకలనం చేస్తే

$$\frac{dy}{dx} = \frac{1}{1+x^2}$$

$$\left(1+x^2\right)\frac{dy}{dx} = 0$$

ఇరువైపులా అవకలనం చేస్తే

$$\left(1+x^2\right)\frac{d^2y}{dx^2} + 2x\frac{dy}{dx} = 0$$

13. $\left(1+x^2\right)\frac{dy}{dx} - 4x = 3\cot^{-1}x$ ను సాధించండి.

సాధన: $\left(1+x^2\right)\frac{dy}{dx} - 4x = 3\cot^{-1}x$

$$\frac{dy}{dx} = \frac{3\cot^{-1}x + 4x}{1+x^2}$$

$$dy = \left(\frac{3\cot^{-1}x}{1+x^2} + \frac{4x}{1+x^2}\right)dx$$

ఇరువైపుల సమకాలనం చేయగా,

$$\int dy = 3\int \frac{\cot^{-1}x}{1+x^2}dx + \int \frac{4x}{1+x^2}dx$$

$$y = 3\int \theta \times (-d\theta) + \int \frac{2}{\phi}.d\phi$$

$$\left(\because \theta = \cot^{-1}x \Rightarrow d\theta = \frac{-1}{1+x^2}dx,\ \phi = 1+x^2 \Rightarrow d\phi = 2xdx\right)$$

$$= -3\frac{\theta^2}{2} + 2\log\phi + c$$

$$\therefore y == \frac{-3}{2}\left(\cot^{-1}x\right)^2 + 2\log\left(1+x^2\right) + c$$

14. $(1+y)\,xydy = \left(1-x^2\right)(1-y)\,dx$

సాధన: $$\frac{(1+y)\,ydy}{1-y} = \left(\frac{1-x^2}{x}\right)dx$$

$$\left[\frac{y}{1-y} + \frac{y^2}{1-y}\right]dy = \left(\frac{1}{x} - x\right)dx$$

$$-\left[\frac{(1-y-1)}{1-y} + \frac{1-y^2-1}{1-y}\right]dy = \left(\frac{1}{x} - x\right)dx$$

$$\left[1 - \frac{1}{1-y} + 1 + y - \frac{1}{1-y}\right]dy = \left(-\frac{1}{x} + x\right)dx$$

$$\left[2 + y - \frac{2}{1-y}\right]dy = \left(\frac{-1}{x} + x\right)dx$$

ఇరువైపులా సమకాలనం చేయగా,

$$\int\left(2 + y - \frac{2}{1-y}\right)dy = \int\left(\frac{-1}{x} + x\right)dx + c$$

$$2y + \frac{y^2}{2} - \frac{2\log(1-y)}{-1} = -\log x + \frac{x^2}{2} + c$$

$$2y + \frac{y^2}{2} - 2\log(1-y) = -\log x + \frac{x^2}{2} + c$$

$$\therefore \log x + 2\log(1-y) = \frac{x^2}{2} - \frac{y^2}{2} - 2y + c$$

15. $\frac{dy}{dx} = e^{x-y} + x^2e^{-y}$ సాధించండి.

సాధన: $\frac{dy}{dx} = e^{x-y} + x^2 e^{-y}$

$= e^{-y}\left(e^x + x^2\right)$

$\frac{dy}{e^{-y}} = \left(e^x + x^2\right)dx$

$e^y dy = \left(e^x + x^2\right)dx$

ఇరువైపుల సమకాలనం చేయగా,

$\int e^y dy = \int \left(e^x + x^2\right)dx$

$\therefore e^y = e^x + \frac{x^3}{3} + c$

16. $\frac{dy}{dx} + \frac{\cos x \sin y}{\cos y} = 0$ సాధించండి.

సాధన: $\frac{dy}{dx} + \frac{\cos x \sin y}{\cos y} = 0$

$\frac{\cos y}{\sin y} dy + \cos x dx = 0$

$\cot y dy + \cos x dx = 0$

ఇరువైపుల సమాకలనం చేయగా,

$\int \cot y dy + \int \cos x dx = 0$

$\therefore \log \sin y + \sin x = \log c$

$\log \sin y - \log c = -\sin x$

$\log\left(\frac{\sin y}{c}\right) = -\sin c$

$\frac{\sin y}{c} = e^{-\sin x}$

$\therefore \sin y = ce^{-\sin x}$

III. వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు)

1. $\left(1-x^2\right)\frac{d^2y}{dx^2}-\frac{dy}{dx}-m^2y=0$ యొక్క సాధన $y=e^{m\sin^{-1}x}$ అని ధృవీకరించండి.

సాధన: $y=e^{m\sin^{-1}x}$ అనుకొనుము .. (1)

(1)ని x దృష్ట్యా అవకలనం చేస్తే

$$\frac{dy}{dx}=\frac{me^{m\sin^{-1}x}}{\sqrt{1-x^2}}=\frac{my}{\sqrt{1-x^2}}$$

లేదా $\sqrt{1-x^2}\,\frac{dy}{dx}=my$

ఇరువైపులా వర్గం చేస్తే

$$\left(1-x^2\right)\left(\frac{dy}{dx}\right)^2=m^2y^2$$

ఇరువైపులా అవకలనం చేస్తే

$$-2x\left(\frac{dy}{dx}\right)^2+2\left(1-x^2\right)\frac{dy}{dx}.\frac{d^2y}{dx^2}=2m^2y\frac{dy}{dx}$$

$$-x\frac{dy}{dx}+\left(1-x^2\right)\frac{d^2y}{dx^2}=m^2y$$

$$\left(1-x^2\right)\frac{d^2y}{dx^2}-x\frac{dy}{dx}-m^2y=0$$

$\therefore\left(1-x^2\right)\frac{d^2y}{dx^2}-x\frac{dy}{dx}-m^2y=0$ యొక్క సాధన $y=e^{m\sin^{-1}x}$ అవుతుంది.

2. $x=1$ అయినప్పుడు $y=1,\frac{dy}{dx}=-1$ అయ్యే $\frac{d^2y}{dx^2}=\log x$ అనే అవకలన సమీకరణాన్ని సాధించండి.

సాధన: దత్త అవకలన సమీకరణం

$$\frac{d^2y}{dx^2} = \log x \qquad .. \ (1)$$

ఇరువైపుల సమకలనం చేయగా

$$\frac{dy}{dx} = \int (\log x) 1 dx$$

$$= \log x . \int 1 dx - \int \frac{1}{x} . x dx + c_1$$

$$\frac{dy}{dx} = x \log x - x + c_1 \qquad .. \ (2)$$

ఇరువైపులా తిరిగి సమకలనం చేయగా

$$y = \int (x \log x - x + c_1) dx + c_2$$

$$= \log x \int x dx - \frac{1}{2} \int x dx - \frac{x^2}{2} + c_1 x + c_2$$

$$\frac{x^2}{2} \log x - \frac{1}{2} \frac{x^2}{2} - \frac{x^2}{2} + c_1 x + c_2$$

$$y = \frac{x^2}{2} \log x - \frac{3}{4} x^2 + c_1 x + c_2 \qquad .. \ (3)$$

$x = 1, \frac{dy}{dx} = -1$ లను (2)లో ప్రతిక్షేపించగా $c_1 = 0$

$c_1 = 0, x = 1, y = 1$ లను (3)లో ప్రతిక్షేపించగా $c_2 = \frac{7}{4}$

$\therefore y = \frac{x^2}{2} \log x - \frac{3}{4} x^2 + \frac{7}{4}$ ప్రత్యేక సాధన అవుతుంది.

మాడ్యూల్ - VI

29

విభజన కొలతలు

మనము ఇంతకు ముందు కేంద్ర స్థాన కొలతల గురించి నేర్చుకొని యున్నాము. కేంద్ర స్థాన కొలతల యొక్క సూత్రాల వల్ల ఇచ్చిన దత్తాంశము ఒకే ఒక విలువ లాగా సూచింపవీలవుతుంది.

కేంద్ర స్థాన కొలతలు ఇవ్వబడ్డ దత్తాంశాన్ని సంపూర్ణంగా వివరిస్తాయా? లేదా?

పై విషయాన్ని అర్థం చేసుకోవడానికి ఈ కింది ఉదాహరణను పరిశీలిద్దాం.

ఉదా : రెండు కర్మాగారాలలోని కార్మికుల వేతనాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

కర్మాగారము A:	35	45	50	65	70	90	100
కర్మాగారము B :	60	65	65	65	65	65	70

పై రెండు దత్తాంశాలను పరిశీలించగా రెండు గ్రూపుల మధ్యమాలు (సరాసరులు) సమానము, అది 65.

1. గ్రూపు A లోని విషయాలు మధ్యమానికి దూరంగా నున్నవి.
2. గ్రూపు B లోని విషయాలు మధ్యమానికి దాదాపుగా సమీపంలో నున్నవి.

కావున పై రెండు గ్రూపుల మధ్యమాలు సమానంగా నున్ననూ, ఆ రెండు గ్రూపుల వేతనాలలో బేధము కలదు.

అందువల్ల, పై రెండు గ్రూపుల వ్యత్యాసాలు తొలగించుటకు మరియు మధ్యమానికి దూరంగా నున్న విషయాలను పరిగణనలోకి తీసుకొనుటకు ఇంకొక కొలతలు (సూత్రాలు) లేదా పద్ధతులు అవసరమవుతాయి. వీటినే 'విభజన కొలతలు' అంటారు.

లక్ష్యాలు :

ఈ పాఠ్యాంశము చదివిన పిమ్మట నీకు ఈ క్రింది విషయాలు అవగతమవుతాయి.

1. ఉదాహరణల ద్వారా విభజన అర్థమును వివరించగలుగుతావు.

2. వేరు వేరు విభజన కొలతలను నిర్వచించగలుగుతావు. అవే వ్యాప్తిమధ్యమ విచలనము, విస్తృతి మరియు క్రమ విచలనములు.

3. వర్గీకరించని మరియు వర్గీకరించిన దత్తాంశములకు మధ్యమ విచలనములు కనుగొంటావు.

4. అదేవిధంగా విస్తృతి మరియు క్రమ విచలనాల ధర్మాలను ఉదహరిస్తావు.

ముఖ్యాంశాలు

1. వ్యాప్తి : ఇచ్చిన దత్తాంశములో అతిపెద్ద, అతి చిన్న విలువల భేదము.

2. మధ్యమము యొక్క మధ్యమ విచలనము $(MD) = \dfrac{\sum_{i=1}^{n}\left[f_i\left|xi - \bar{x}\right|\right]}{N}$,

$\because N = \sum_{i=1}^{n} f_i$, $\bar{x} = \dfrac{1}{N}\sum_{i=1}^{n}(f_i x_i)$

3. విస్తృతి : $\sigma^2 = \dfrac{\sum_{i=1}^{n}\left(xi - \bar{x}\right)^2}{n}$ (వర్గీకరించని దత్తాంశమునకు)

4. క్రమ విచలనము $(\sigma) = +\sqrt{\sigma^2} = +\sqrt{\dfrac{\sum_{i=1}^{n}\left(x_i - \bar{x}\right)^2}{n}}$

5. వర్గీకరించిన దత్తాంశమునకు విస్తృతి $\sigma^2_g == \dfrac{\sum_{i=1}^{n}\left(f_i\left(x_i - \bar{x}\right)\right)^2}{N}$, $x_i =$ తరగతి మధ్య విలువ.

అలాగే $\sigma^2 x = h^2\sigma_u^2$ మరియు $\sigma_u^2 = \dfrac{1}{N}\sum_{i=1}^{K}\left(f_i\left(u_i - \bar{u}\right)^2\right)$,

$\because N = \sum_{i=1}^{K} f_i$ లేదా $\sigma^2_u = \dfrac{\sum\left[f_i u_i^2\right] - \left[\sum_{i=1}^{K}(f_i u_i)\right]}{N} : N = \sum_{i=1}^{K} f_i$

వర్గీకరించిన దత్తాంశమునకు క్రమవిచలనము $\sigma g = \sqrt[+]{\sigma g^2}$

I. అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు (1 మార్కు)

1. 10 మంది విద్యార్థినుల వయస్సులు ఈ కింద ఇవ్వబడినవి.

3 5 7 8 9 10 12 14 17 18 అయిన వ్యాప్తి ఎంత?

సాధన : వ్యాప్తి = గరిష్ట సంఖ్య − కనిష్ట సంఖ్య

$= 18 - 3 = 15$

2. 9 మంది XII తరగతి విద్యార్థుల బరువులు (కేజీలలో) ఈ కింద ఇవ్వబడినవి.

45 49 55 52 40 62 47 61 58 అయిన వ్యాప్తి ఎంత?

సాధన: వ్యాప్తి = గరిష్ఠ సంఖ్య − కనిష్ఠ సంఖ్య

$= 62 - 40 = 22$

II. దీర్ఘ సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

1. ఈ కింది వర్గీకరణ యొక్క మధ్యమము నుండి మధ్యమ విచలనమును కనుగొనము.

అంశాల సైజులు	(x_i):	4	6	8	10	12	14	18
పౌన: పున్యం	(f_i):	2	5	5	3	2	1	4

సాధన : (మధ్యమము $= 10$)

x_i	f_i	$x_i - \bar{x}$	$\lvert x_i - \bar{x} \rvert$	$f_i\left(x_i - \bar{x}\right)$
4	2	−5.7	5.7	11.4
6	5	−3.7	3.7	14.8
8	5	−1.7	1.7	8.5
10	3	0.3	0.3	0.9
12	2	2.3	2.3	4.6
14	1	4.3	4.3	4.3
18	4	6.3	6.3	25.2
	22			69.7

మధ్యయము యొక్క మధ్యమ విచలనము

$$\frac{\sum\left[f_i\left|x_i-\bar{x}\right|\right]}{N}=\frac{69.7}{22}=3.319$$

2. ఈ కింది వర్గీకరణ యొక్క మధ్యమము నుండి మధ్యమ విచలనమును కనుగొనము?

మార్కులు :	0 – 10	10 – 20	20 – 30	30 – 40	40 – 50
విద్యార్థుల సంఖ్య :	5	8	15	16	6

(మధ్యమము $=27$)

సాధన:

మార్కులు	మధ్యమ విచలనం x_i	f_i	$x_i-\bar{x}$	$\left\|x_i-\bar{x}\right\|$	$f_i\left\|x_i-\bar{x}\right\|$
0–10	5	5	–22	22	110
10–20	15	8	–12	12	96
20–30	25	15	–2	2	30
30–40	35	16	8	8	128
40–50	45	6	15	15	108
		50			472

మధ్యమము యొక్క మధ్యమ విచలనము $=\frac{\sum\left[f_i\left|x_i-\bar{x}\right|\right]}{N}=\frac{472}{50}=9.44$

3. ఈ క్రింద ఇవ్వబడిన దత్తాంశము యొక్క మధ్యమము నుండి మధ్యమ విచలనమును కనుగొనము?

జీతము (రూ॥లలో)	20–30	30–40	40–50	50–60	60–70	70–80	80–90	90–100
ఉద్యోగుల సంఖ్య :	4	6	8	12	7	6	4	3

(మధ్యమము రూ. 57.2గా ఇవ్వబడినది).

సాధన:

మార్కులు	మధ్యమ విచలనం x_i	f_i	$x_i - \bar{x}$	$\lvert x_i - \bar{x} \rvert$	$f_i \lvert x_i - \bar{x} \rvert$
20–30	25	4	−32.2	32.2	128.8
30–40	35	6	−22.2	22.2	133.2
40–50	45	8	−12.2	12.2	97.6
50–60	55	12	−2.2	2.2	26.4
60–70	65	7	7.8	7.8	54.6
70–80	75	6	17.8	17.8	106.8
80–90	85	4	27.5	27.8	111.2
90–100	95	3	37.8	37.8	113.4
		50			772.0

$\therefore$ మాధ్యమము యొక్క మధ్యమ విచలనము $= \dfrac{\sum\left[f_i \left|x_i - \bar{x}\right|\right]}{N} = \dfrac{772}{50} = 15.44$

4. 100 మంది విద్యార్థుల బరువుల వివరాలు పట్టికలో ఇవ్వబడినవి? వాని మధ్యమ విచలనము కనుగొనము.

బరువులు (కి.గ్రా.లలో):	50–55	55–60	60–65	65–70	70–75	75–80
విద్యార్థుల సంఖ్య :	5	13	35	25	17	5

సాధన:

బరువులు(కి.గ్రాలలో)	x_i	f_i	$x_i - \bar{x}$	$\lvert x_i - \bar{x} \rvert$	$f_i \lvert x_i - \bar{x} \rvert$
50–55	52.5	5	−12.5	12.5	62.5
55–60	57.8	13	−7.5	7.5	84.5
60–65	35	−2.5	2.5	2.5	87.5
65–70	67.5	2.5	2.5	2.5	62.5
70–75	72.5	17	7.5	7.5	127.5
75–80	77.5	5	12.5	12.5	62.5
	390	100			487.0

$$\bar{x} = \frac{\sum x_i}{6} = \frac{390}{6} = 65$$

మధ్యమ విచలనము $= \dfrac{\sum\left[f_i\left|x_i - \bar{x}\right|\right]}{N} = \dfrac{487}{100} = 4.87$

5. కింద ఇవ్వబడిన దత్తాంశపు మధ్యమము యొక్క మధ్యమ విచలనమును కనుగొనుము (వర్గీకరించని).

45 55 63 76 67 84 75 48 62 65

(మధ్యమములు 64గా ఇవ్వబడినది)

సాధన:

x_i	$x_i - \bar{x}$	$\left\|x_i - \bar{x}\right\|$
45	−19	19
55	−9	9
63	−1	1
76	12	12
67	3	3
84	20	20
75	11	11
48	−16	16
62	−2	2
65	1	1
		94

$\bar{x} = 64;\ n = 10$

$\therefore$ మధ్యమ విచలనము $= \dfrac{\sum\left|x_i - \bar{x}\right|}{n} = \dfrac{94}{10} = 9.4$

6. సెక్షన్ A లోని 10 మంది విద్యార్థులకు ఇంగ్లీషు నికషలో వచ్చిన మార్కులు ఈ కింద ఇవ్వబడినవి. అవి

7 10 12 13 15 20 21 28 29 35

అయినా విస్తృతి మరియు క్రమవిచలనాలను కనుగొనము?

సాధన: ఇక్కడ $\bar{x} = \frac{\sum x_i}{10} = \frac{190}{10} = 19$

$$\sigma^2 = \frac{\sum\left(x_i - \bar{x}\right)^2}{n}$$

x_i	$x_i - \bar{x}$	$\left(x_i - \bar{x}\right)^2$
7	−12	144
10	−9	81
12	−7	49
13	−6	36
15	−4	13
20	2	4
28	9	81
29	10	100
35	16	256
	0	768

విస్తృతి $\sigma^2 = \frac{768}{10} = 76.8$

మరియు క్రమవిచలనం, $\sigma = \sqrt{76.8} = 8.76$ (సుమారుగా)

7. ఈ క్రింది దత్తాంశపు విస్తృతి మరియు క్రమ విచలనాలను కనుగొనము?

4 6 8 10 12 14 16

సాధన:

x_i	$x_i - \bar{x}$	$\left(x_i - \bar{x}\right)^2$
4	−6	36
6	−4	16
8	−2	4
10	0	0
12	2	4
14	4	16
16	6	36
	0	112

$$\bar{x} = \frac{\sum x_i}{n} = \frac{70}{7} = 10$$

విస్తృతి = $\sigma^2 = \frac{112}{7} = 16$

క్రమవిచలన = $\sigma = \sqrt{16} = 4$

8. ఈ కింది దత్తాంశపు విస్తృతి మరియు క్రమ విచలనాలు కనుగొనము?

4 7 9 10 11 13 16

సాధన:

x_i	$x_i - \bar{x}$	$\left(x_i - \bar{x}\right)^2$
4	−6	36
7	−3	9
9	−1	1
10	0	0
11	1	1
13	3	9
16	6	36
	0	92

$$\bar{x} = \frac{\sum x_i}{n} = \frac{70}{7} = 10$$

$$\sigma^2 = \frac{\sum\left(x_i - \bar{x}\right)^2}{n} = \frac{92}{7} = 13.14$$

$$\sigma = \sqrt{13.14} = 3.62$$

9. ఈ కింది దత్తాంశపు విస్తృతి మరియు క్రమవిచలనాలను కనుగొనము?

40 40 40 60 65 65 65 70 70 75 75 75

80 85 90 90 100

సాధన:

x_i	$x_i - \bar{x}$	$\left(x_i - \bar{x}\right)^2$
40	−30	900
40	−30	900
40	−30	900
60	−10	100
65	−5	25
65	−5	25
70	0	0
70	0	0
75	5	25
75	5	25
75	5	25
80	10	100
85	15	225
90	20	400
90	20	400
100	30	900
	0	4850

$$\bar{x} = \frac{\sum x_i}{n} = \frac{1120}{16} = 70$$

$$\therefore \sigma^2 = \frac{4856}{16} = 303.216$$

$$\sigma = \sqrt{303.216} = 17.6$$

10. ఒక కర్మాగారములోని 50 మంది కార్మికుల వేతనాలు ఈ కింది దత్తాంశములో ఇవ్వబడినవి. వాని మధ్యమ విచలనమును కనుగొనుము?

వేతనాలు (రూ॥లలో)	1200	1300	1400	1500	1600	1800
కార్మికుల సంఖ్య :	4	7	15	12	7	5

సాధన:

x_i	f_i	$x_i - \bar{x}$	$\lvert x_i - \bar{x} \rvert$	$f_i \lvert x_i - \bar{x} \rvert$
1200	4	−233	233	932
1300	7	−133	133	931
1400	15	−33	33	495
1500	12	67	67	804
1600	7	167	167	1169
1800	5	367	367	1835
8800	50			6166

$$\bar{x} = \frac{\sum x_i}{n} = \frac{8800}{6} = 1433.3 = 1433$$

$$N = 50$$

మధ్యమ విచలనము $= \dfrac{\sum f_i \lvert x_i - \bar{x} \rvert}{N} = \dfrac{6166}{50} = 123.32$

11. 10 మంది విద్యార్థులు లెక్కల పరీక్షలోని మార్కులు ఈ కింద ఇవ్వబడినవి అయిన వాని విస్తృతి మరియు క్రమ విచలనాలను కనుగొనము?

6 10 12 13 15 20 24 28 30 32

సాధన:

x_i	$x_i - \bar{x}$	$\left(x_i - \bar{x}\right)^2$
6	−13	169
10	−9	81
12	−7	49
13	−6	36
15	−4	16
20	1	1
24	5	25
28	9	81
30	11	121
32	13	169
190		748

$$\bar{x} = \frac{\sum x_i}{n} = \frac{190}{10} = 19$$

విస్తృతి $= \sigma^2 = \dfrac{\sum\left(x_i - \bar{x}\right)^2}{n} = \dfrac{748}{10} = 74.8$

క్రమ విచలనము $= \sigma = \sqrt{74.8} = 8.6$

III. వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు)

1. ఒక పరిశోధనలోని నూతన వంగడముపై జరిగిన పరీక్షలో 50 పరీక్షా క్షేత్రాలలో గోధుమలపై నిర్వహించిన అధ్యయనంలో ఈ కింది ఫలితాలు నమోదు అయినాయి.

ఒక హెక్టారుకు వచ్చిన దిగుబడి	క్షేత్రాల సంఖ్య
31–35	2
36–40	3
41–45	8
46–50	12
51–55	16
56–60	5
61–65	2
66–70	2

పై క్షేత్రాలలోని సరాసరిగా వచ్చిన దిగుబడి 50 క్వింటాళ్ళు అయిన వాని విస్తృతి మరియు క్రమవిచలనాలను కనుగొనండి.

సాధన:

హైక్టారుకు పొందిన దిగుబడి	క్షేత్రాల సంఖ్య	తరగతి మధ్య విలువ	$x_i - \bar{x}$	$\left(x_i - \bar{x}\right)^2$	$f_i\left(x_i - \bar{x}\right)^2$
31–35	2	33	−17	289	578
36–40	3	38	−12	144	432
41–45	8	43	−7	49	392
46–50	12	48	−2	4	48
51–55	16	53	3	9	144
56–60	5	58	8	64	320
61–65	2	63	13	169	338
66–70	2	68	18	324	648
	50				2900

$$\therefore \overset{\sigma^2}{g} == \frac{\sum_{i=1}^{n}\left(f_i\left(x_i - \bar{x}\right)^2\right)}{N} = \frac{2900}{50} = 58$$

మరియు $\overset{\sigma}{g} = +\sqrt{\overset{\sigma^2}{g}} = +\sqrt{58} = 7.61$

2. ఒక పరిశోధనలో ఒక రోగుల సమూహాముపై ఒకానొక ఔషధము యొక్క ప్రభావము, ఈ కింది విధమైన ఫలితాలనిచ్చింది.

ఉపశమనాల శాతము:	0–20	20–40	40–60	60–80	80–100
రోగుల సంఖ్య :	10	10	25	15	40

అయిన విస్తృతి మరియు క్రమవిచలనాలను కనుగొనము?

సాధన: **పద్ధతి** $\rightarrow$ **1**

ఉపశమనాల శాతము	రోగుల సంఖ్య f_i	x_i	$x_i - \bar{x}$	$\left\|x_i - \bar{x}\right\|$	$f_i\left(x_i - \bar{x}\right)$
0–20	10	10	–40	1600	16000
20–40	10	30	–20	400	4000
40–60	25	50	0	0	0
60–80	15	70	20	400	6000
80–100	40	90	40	1600	64000
	100		250		90000

$$\bar{x} = \frac{\sum x_i}{n} = \frac{250}{5} = 50,\ N = 100$$

$$\sigma^2 = \frac{\sum f_i\left(x_i - \bar{x}\right)}{N} = \frac{90000}{100} = 900$$

$$\sigma = \sqrt{900} = 30 \cdot$$

పద్ధతి $\rightarrow$ 2

ఉపశమనాల శాతము	రోగుల సంఖ్య f_i	x_i	$f_i x_i$	x_i^2	$f_i x_i^2$
0–20	10	10	100	100	1000
20–40	10	30	300	900	9000
40–60	25	50	1250	2500	62500
60–80	15	70	1050	4900	73500
80–100	40	90	3600	8100	324000
	$N = 100$		6300		470000

$$\therefore \sigma_g^2 == \frac{\sum_{i=1}^{n}\left(f_i x_i^2\left(\frac{\Sigma f_i x_i}{\mathrm{N}}\right)\right)^2}{N} = \frac{470000 - \frac{(6300)^2}{100}}{100}$$

$$\frac{470000 - 396900}{100} = \frac{73100}{100} = 731$$

$$\therefore \sigma = \sqrt{731} = 27$$

3. 30 మంది కార్మికుల రోజువారి వేతనాలు ఈ క్రింద ఇవ్వబడినవి.

రోజవారి వేతనం :	0–50	50–100	100–150	150–200	200–250	250–300
కార్మికుల సంఖ్య :	3	4	5	7	8	3

అయిన పై దత్తాంశపు విస్తృతి, క్రమ విచలనాలను కనుగొనుము?

సాధన: **పద్ధతి -1**

రోజువారి వేతనం	కార్మికుల సంఖ్య	x_i	$x_i - \bar{x}$	$\left(x_i - \bar{x}\right)^2$	$f_i\left(x_i - \bar{x}\right)^2$
0-50	3	25	-125	15625	46875
50-100	4	75	-75	5625	22500
100-150	5	125	-25	625	3125
150-200	7	175	25	625	4375
200-250	8	225	75	75	45000
250-300	3	275	125	15625	46875
	30			43750	168750

$$\bar{x} = \frac{\sum x_i}{n} = \frac{300}{6} = 150, N = 30$$

విస్తృతి $\sigma_g^2 = \dfrac{\sum f_i\left(x_i - \bar{x}\right)}{N} = \dfrac{168750}{30} = 5625$

క్రమవిచలనం $= \sigma_g = \sqrt{\sigma_g^2} = \sqrt{5625} = 75$

పద్ధతి - 2

రోజువారి	వేతనం కార్మికుల సంఖ్య	x_i	$f_i x_i$	x_i^2	$f_i x_i^2$
0-50	3	25	75	625	1875
50-100	4	75	300	5625	22500
100-150	5	125	625	15625	78125
150-200	7	175	1225	30625	214375
200-250	8	225	825	50625	405000
250-300	3	275	825	75625	226875
	$N = 30$		4850		948750

$$\sigma_g^2 = \frac{\sum_{i=1}^{n} f_i x_i^2 - \left(\sum_{i=1}^{n} f_i x_i\right)^2}{N} = \frac{948750 - \frac{(4850)^2}{30}}{30}$$

$$\sigma_g^2 = \frac{948750 - 784083.3}{30} = 5488.89 = 5489$$

$$\sigma_g = \sqrt{5489} = 74.1$$

4. ఒక పరిశోధనలోని నూతన వంగడముపై జరిగిన పరీక్షలో 50 పరీక్షా క్షేత్రాలలో గోధములపై నిర్వహించిన అధ్యయనంలో ఈ కింది ఫలితాలు నమోదు అయినాయి.

ఒక హెక్టారుకు వచ్చిన దిగుబడి	క్షేత్రాల సంఖ్య
31 - 35	2
36 - 40	3
40 - 45	8
46 - 50	12
50 - 55	16
56 - 60	5
60 - 65	2
65 - 70	2

పై క్షేత్రాలలోని సరాసరిగా వచ్చిన దిగుబడి 50 క్వింటాళ్ళు అయిన వాని విస్తృతి మరియు క్రమవిచలనాను కనుగొనుము.

సాధన:

హైక్టారుకు పొందిన దిగుబడి (క్విం.లలో)	క్షేత్రాల సంఖ్య	మధ్య విలువ	$u_i = \frac{x_i - a}{h}$	$f_i u_i$	u_i^2	$f_i u_i^2$
31 – 35	2	33	–3	–6	9	18
36 – 40	3	38	–2	–6	4	12
41 – 45	8	43	–1	–8	1	08
45 – 50	12	48	0	0	0	0
51 – 55	16	53	1	16	1	16
56 – 60	5	58	2	10	4	20
61 – 65	2	63	3	6	9	18
66 – 70	2	68	4	8	16	32
	50			20		124

$h = 5, a = 48$

$$\sigma_x^2 = \frac{\sum_{i=1}^{n}(f_i y_i)^2 - \frac{\left[\sum_{i=1}^{n}(f_i y_i)^2\right]}{N}}{N} = \frac{124 - \frac{(20)^2}{50}}{50} = \frac{124-8}{50} = \frac{58}{25}$$

$\therefore$ విస్తృతి $= \sigma_x^2 = h^2\sigma_y^2 = 25 \times \frac{58}{25} = 58$ (సుమారుగా)

క్రమ విచలనం $= \sigma_x = +\sqrt{\sigma_x^2} = \sqrt{58} = 7.61$ (సుమారుగా)

5. ఈ క్రింది విభజనలో ఇచ్చిన 230 వేతనాల విస్తృతి, క్రమ విచలనాలకు కనుగొనము?

వేతనాలు	వ్యక్తుల సంఖ్య
70 – 80	12
80 – 90	18
90 – 100	35
100 – 110	42
110 – 120	50
120 – 130	45
130 – 140	20
140 – 150	08

సాధన:

వేతనాలు (రూ॥లో)	వ్యక్తుల సంఖ్య f_i	తరగతి మధ్య x_i	$u_i = \frac{x_i - a}{h}$	$f_i u_i$	u_i^2	$f_i u_i^2$
70 – 80	12	75	–3	–36	9	108
80 – 90	18	85	–2	–36	4	72
90 – 100	35	95	–1	–01	1	35
100 – 110	42	105	0	0	0	0
110 – 120	50	115	1	50	1	50
120 – 130	45	125	2	90	4	180
130 – 140	20	135	3	60	9	180
140 – 150	08	145	4	32	16	128
	230			125		753

$h = 10, a = 105$

$$\therefore \sigma^2 = h^2\left(\frac{\sum f_i u_i^2 - \frac{\left(\sum f_i u_i\right)^2}{N}}{N}\right)$$

$$= 10^2\left[\frac{753 - \frac{(125)^2}{230}}{230}\right]$$

$$= 100\left[\frac{753}{230} - \left(\frac{125}{230}\right)^2\right]$$

$\therefore$ విస్తృతి $\sigma^2 = 100(3.27 - 0.29) = 298$

క్రమ విచలనం $= \sigma = +\sqrt{\sigma^2} = +\sqrt{298} = 17.3$ (సుమారుగా).

6. ఒక పట్టణములోని ఒక పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుల వయస్సుల పట్టిక ఈ కింద ఇవ్వబడినది.

వయస్సు(సం॥లలో):	20–25	25–30	30–35	35–40	40–45	45–50	50–55	55–60
ఉపాధ్యాయుల సంఖ్య:	25	110	75	120	100	90	50	30

అయినా సోపాన విచలన పద్ధతిన విస్తృతి మరియు క్రమ విచలనాలు కనుగొనము?

సాధన:

వయస్సు	ఉపాధ్యాయుల సంఖ్య	x_i	u_i	$f_i u_i$	u_i^2	$f_i u_i^2$
20 – 25	25	22.5	–3	–75	9	225
25 –30	110	27.5	–2	–220	4	440
30 – 35	75	32.5	–1	–75	1	75
35 – 40	120	37.5	0	0	0	0
40 – 45	100	42.5	1	100	1	100
45 – 50	90	47.5	2	180	4	360
50 – 55	50	52.5	3	150	9	450
55 – 60	30	57.5	4	120	16	480
	600			180		2130

$h = 5,\ a = 37.5$

$$\therefore \sigma^2 = h^2\left(\frac{\sum f_i u_i^2 - \frac{\left(\sum f_i u_i\right)^2}{N}}{N}\right)$$

$$= 5^2\left(\frac{2130 - \frac{(180)^2}{600}}{600}\right)$$

$$= 25\frac{(2130-54)}{600} = \frac{2016}{24} = 86.5$$

$\therefore$ విస్తృతి $= \sigma^2 = 86.5$

క్రమ విచలనము $= \sigma = +\sqrt{\sigma^2} = \sqrt{86.5} = 9.3$

7. ఈ కింది దత్తాంశమునకు సోపాన విచలన పద్ధతిన విస్తృతి మరియు క్రమ విచలనాలు గణించుము.

వయస్సు (సం॥లలో):	25–30	30–35	35–40	40–45	45–50	50–55
వ్యక్తుల సంఖ్య :	70	51	47	31	29	22

వయస్సు (సం॥లలో)	వ్యక్తుల సంఖ్య f_i	x_i	$u_i = \frac{x_i - a}{u}$	$f_i u_i$	u_i^2	$f_i u_i^2$
25 – 30	70	27.5	–2	–140	4	280
30 – 35	51	32.5	–1	–51	1	51
35 – 40	47	a	0	0	0	0
40 – 45	31	42.5	1	31	1	31
45 – 50	29	47.5	2	58	4	116
50 – 55	22	52.5	3	66	9	198
	250			–36		676

$h = 5, a = 37.5$

$$\sigma_u^2 = \frac{\sum f_i u_i^2 - \frac{\left(\sum f_i u_i\right)^2}{N}}{N}$$

$$= \frac{676 - \frac{(-36)^2}{250}}{250}$$

$$= \frac{676 - 5.184}{250} = \frac{670.816}{250} = 2.683$$

$\therefore \sigma_x^2 = h^2.\sigma_u^2 = 67.075 = 67.08$

$\therefore$ విస్తృతి $\sigma_x^2 = 67.075 = 67.08$

క్రమ విచలనము $\sigma_x = \pm\sqrt{\sigma_x^2} = +\sqrt{67.075} = 8.19$

30

యాదృచ్ఛిక ప్రయోగాలు మరియు ఘటనలు

దైనందిన జీవితములో క్రికెట్ మ్యాచ్‌లో ఇరువురు సారథులు టాస్ వేస్తారు. టాస్ వేయడం అనేది చర్యలో బొమ్మ, బొరుసు అనేది రెండు అవకాశాలు. ఇక్కడ నాణెము నిటారుగా పడడం జరగదు.

మరో ఉదాహరణగా పాచిక వేయడాన్ని తీసుకొందాము ఇక్కడ ఆరు అవకాశాలు వున్నాయి. అవి : 1, 2, 3, 4, 5 మరియు 6 (ఇక్కడ ప్రతి ముఖముపై ఒక్కొక్క సంఖ్య గలదు.)

ఏదైనా ఫలితము నిచ్చు పనిని ప్రయోగము అంటాము. సాధారణంగా ఒక ప్రయోగానికి వివిధ రకాల ఫలితములు రావడానికి అవకాశముంది. ప్రతి ఫలితము సంబవించడానికి సమాన అవకాశాలు గలవు. ఈ పాఠ్య భాగములో మనము వివిధ ప్రయోగాలు వాటి ఫలితాల గురించి విశ్లేషిస్తాము.

లక్ష్యాలు :

ఈ పాఠ్య భాగము చదివిన తర్వాత మీరు.

- యాదృచ్ఛిక ప్రయోగము యొక్క అర్థాన్ని మరియు ఉదాహరణలు ఇవ్వగలుగుతారు.
- యాదృచ్ఛిక ప్రయోగాలలో అవకాశాల యొక్క ప్రాముఖ్యతను వివరించగలుగుతారు.
- ఒక ప్రయోగం యొక్క శాంపుల్ ఆవరణను నిర్వచించగలుగుతారు.
- ఇచ్చిన ప్రయోగం యొక్క శాంపుల్ ఆవరణను రాయగలుగుతారు.
- వివిధ రకాల ఘటనలు అనగా పరస్పర వివర్జిత ఘటనలు, సమసంబన ఘటనలు, పూర్ణఘటనలు.
- స్వతంత్ర మరియు అస్వతంత్ర ఘటన మధ్య వ్యత్యాసాన్ని గుర్తించగలుగుతారు.

ముఖ్యాంశాలు :

- ఏదైనా ఫలితము నిచ్చే కృతములను ప్రయోగము అంటాము.
- ఒకే విధమైన పరిస్థితులలో ఆ ప్రయోగాన్ని ఎన్ని సార్లయిన చేయడానికి వీలుండి ఏ ఫలితము వస్తుందో ముందే చెప్పలేనిదై ఉండే ప్రయోగాన్ని యాదృచ్ఛిక ప్రయోగం అంటాము.
- యాదృచ్ఛిక ప్రయోగం యొక్క లఘు ఘటనల సమితిని శాంపుల్ ఆవరణ అంటాము. దాని మూలకాలను శాంపుల్ బిందువులు అంటాము.
- శాంపుల్ ఆవరణలోని కొన్ని లఘు ఘటనలు ఇచ్చిన నియమాలను తృప్తిపరిస్తే దానిని ఘటన అంటాము. రెండు లేదా అంతకంటే ఎక్కువ ఘటనలలో ఏదైన ఒక ఘటన మిగతా ఘటనల కంటే ఎక్కువగా సంభవిస్తుంది

అనడానికి కారణం ఏమిలేక పోతే అటువంటి ఘటనలను సమవిభజన ఘటనలు అంటాము.

- రెండు లేదా అంతకంటే ఎక్కువ ఘటనలలో ఏదైన ఒక ఘటన సంభవించడం మిగతా ఘటనల సంభవాన్ని నిరోధించేటట్లు ఉంటే అటువంటి ఘటనలకు పరస్పర వివర్జిత ఘటనలు అంటాము.
- ఒక యాదృచ్ఛిక ప్రయోగంలోని రెండు లేదా అంతకంటే ఎక్కువ ఘటనలలో ఆ ప్రయోగ ఫలితం వాటిలో ఒక దానికైన చెందేటట్లు ఉంటే అటువంటి ఘటనలను పూర్ణఘటనలు అంటాము.
- ఘటనల సముదాయంలో ఒక ఘటన ప్రభావము ఇతర ఘటనలపై లేనట్టయితే అలాంటి ఘటనలను స్వతంత్ర ఘటనలు అంటాము. లేనిచో అస్వతంత్ర ఘటనలు అంటాము.

I. అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు (1 మార్కు)

1. ఒక నాణాన్ని మూడుసార్లు ఎగురవేసి ప్రతిసారి ఫలితాన్ని శాంపుల్ ఆవరణ రాయండి.

సాధన: S = {TTT, TTH, THT, HTT, HHT, HTH, THH, HHH}

శాంపుల్ ఆవరణలోని మూలకాల సంఖ్య = 2 × 2 × 2 = 8

2. అయిదుగురు ఆటగాళ్ళు A, B, C, D మరియు E నుండి ఇద్దరు ఆటగాళ్ళను మ్యాచ్ కొరకు ఎన్నుకునే ప్రయోగపు శాంపుల్ ఆవరణ రాయండి.

సాధన: S = {AB, AC, AD, AE, BC, BD, BE, CD, CE, DE}

$\therefore n(S) = 10.$

3. ఆరు విత్తనాలు వేయండి ఎన్ని విత్తనాలు మొలకెత్తాయో రాయండి.

సాధన: S = {0, 1, 2, 3, 4, 5, 6}

$n(S) = 7$

4. మూడు నాణాలను ఒకేసారి ఎగురవేసే ప్రయోగం యొక్క శాంపుల్ ఆవరణను రాయండి.

బొమ్మ-H, బొరుసు-T

సాధన: S = {HHH, HHT, HTH, HTT, THH, THT, TTH, TTT}

$n(S) = 2 \times 2 \times 2 = 8$

5. 6 ఎర్ర బంతులు, 4 తెల్ల బంతులు మరియు 5 నీలి బంతులు కలిగిన పెట్టెలో నుండి ఒక బంతిని యాదృచ్ఛికంగా తీయబడినవి. ఈ ప్రయోగపు శాంపుల్ ఆవరణలో ఎన్ని మూలకాలు ఉంటాయి?

సాధన: మూలకాల సంఖ్య = బంతుల సంఖ్య

= 6+4+5 = 15

II. స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

1. పాఠశాల నుండి ఒక విద్యార్థిని నిష్పాక్షికంగా తీసుకోవడం ఒక యాదృచ్ఛిక ప్రయోగం అని నిరూపించండి.

సాధన: ఎ) ఈ ప్రయోగాన్ని ఎన్నిసార్లయినా చేయడానికి వీలుంది.

బి) ఒక విద్యార్థిని తీసుకునే ప్రయోగంలో ఏ విద్యార్థికైనా సమాన అవకాశం ఉంది. కావున ఫలితము ముందే చెప్పలేనిదై ఉంటుంది. కావున ఇది ఒక యాదృచ్ఛిక ప్రయోగం.

2. గణన పరికరము మీద రెండు సంఖ్యలను కూడడం యాదృచ్ఛిక ప్రయోగం కాదు. నిరూపించండి.

సాధన: రెండు సంఖ్యలు కూడడం ఎన్నిసార్లయినా చేయడానికి వీలున్నప్పటికీ దాని ఫలితము ఊహించబడగలదు. కావున ఇది యాదృచ్ఛిక ప్రయోగం కాదు.

3. ఒకేసారి రెండు పాచికలను దొర్లించే ప్రయోగపు శాంపుల్ ఆవరణ రాయండి.

సాధన: పాచికను దొర్లించినపుడు వచ్చే లఘు ఘటనలు 1, 2, 3, 4, 5, 6.

$\therefore$ రెండు పాచికలను దొర్లించే ప్రయోగపు శాంపుల్ ఆవరణ = {(1, 1), (1, 2), (1, 3), (1, 4), (1, 5), (1,6)
(2, 1), (2, 2), (2, 3), (2, 4), (2, 5), (2, 6)
(3, 1), (3, 2), (3, 3), (3, 4), (3, 5), (3, 6)
(4, 1), (4, 2), (4, 3), (4, 4), (4, 5), (4, 6)
(5, 1), (5, 2), (5, 3), (5, 4), (5, 5), (5, 6)
(6, 1), (6, 2), (6, 3), (6, 4), (6, 5), (6, 6)}

4. ఒక నాణాన్ని రెండుసార్లు ఎగురవేసే ప్రయోగంలో శాంపుల్ ఆవరణను రాయండి.

సాధన: H ను బొమ్మతో T ని బొరుసుతో సూచిస్తాము.



S = {(H, H), (H, T), (T, H), (T, T)}

5. ముగ్గురు పిల్లలున్న వేరు వేరు కుటుంబాలను తీసుకొందాము. ఈ ప్రయోగములో మొదటి, రెండవ మరియు మూడవ బిడ్డల లింగత్వాన్ని ప్రశ్నించే శాంపుల్ ఆవరణ రాయండి.

సాధన : అబ్బాయిని H మరియు అమ్మాయిని G అనుకుంటే ఈ కింది పటము నిర్మిద్దాము.



శాంపుల్ ఆవరణ

$$S = \{BBB, BBG, BGB, BGG, GBG, GGB, GGG\}$$

$$n(S) = 2 \times 2 \times 2 = 8$$

6. ఒక నాణాన్ని రెండు సార్లు ఎగురవేయండి రెండవ సారి బొమ్మ వచ్చినచో పాచికను దొర్లించండి లేనిచో మళ్ళీ నాణాన్ని ఎగుర వేయండి.

సాధన : ఈ ప్రయోగాన్ని వృక్షపటము ద్వారా ఈ కింది విధంగా చూపగా



$$S = \{HH1, HH2, HH3, HH4, HH5, HH6, HTH, HTT,$$
$$TH1, TH2, TH3, TH4, TH5, TH6, TTH, TTT\}$$

ఈ ప్రయోగానికి 16 లఘు ఘటనలు ఉన్నాయి.

7. ఒకే సమయంలో మూడు నాణాలను ఎగురవేసే ప్రయోగాన్ని E అనుకొందాము. ఈ కింది నియమాలను తృప్తిపరిచే ఘటనలను మరియు లఘు ఘటనలను రాయండి.

(i) బొరుసుల కంటే బొమ్మలు ఎక్కువగా ఉండటానికి

(ii) రెండు బొమ్మలు రావడానికి

సాధన :



$\therefore$ శాంపుల్ ఆవరణ S

$$S = \{HHH, HHT, HTH, HTT, THH, THT, TTH, TTT\}$$

బొమ్మలు, బొరుసుల కంటే ఎక్కువ ఉండే ఘటనను E_1 అనుకొంటే రెండు బొమ్మలు ఉండే ఘటనను E_2 అనుకొందాము.

$$E_1 = \{W1, W2, W3, W5\}$$

$$E_2 = \{W2, W3, W5\}$$

8. ఒక టీ పెట్టెలో 4 కప్పులు మరియు 4 సాసర్‌లు ఉన్నాయి. కప్పులను తీసుకెళ్ళి సాసర్‌లపై ఉంచే ప్రయోగపు శాంపుల్ ఆవరణ రాయండి.

సాధన : కప్పులను C_1, C_2, C_3, C_4 గా

సాసర్‌లను S_1, S_2, S_3, S_4 గా అనుకుంటే

శాంపుల్ ఆవరణ = $\{C_1S_1, C_1S_2, C_1S_3, C_1S_4, C_2S_1, C_2S_2, C_2S_3, C_2S_4, C_3S_1, C_3S_2, C_3S_3, C_3S_4, C_4S_1, C_4S_2, C_4S_3, C_4S_4\}$

9. నాలుగు నాణాలను ఎగురవేసే ప్రయోగపు శాంపుల్ ఆవరణ రాయండి.

సాధన: బొమ్మను H, బొరుసును T అనుకుంటే నాలుగు నాణాలను ఎగురవేసే శాంపుల్ ఆవరణలో $2^4 = 16$ లఘు ఘటనలు ఉంటాయి. అవి :

S = {HHHH, HHHT, HHTH, HTHH, HHTT, HTHT, HTTH,
HTTT, THHH, THHT, THTH, THTT, TTHH, TTHT TTTH, TTTT }

10. *n* నాణాలను ఎగురవేసే ప్రయోగపు శాంపుల్ ఆవరణలో ఎన్ని బిందువులు ఉంటాయి?

సాధన: ఒక నాణాన్ని ఎగురవేసిన బొమ్మ (H), బొరుసును (T) రెండు బిందువులు ఉంటాయి. *n* నాణాలను ఎగురవేసే ప్రయోగపు శాంపుల్ ఆవరణలో

$= 2 \times 2 \times 2 \times \ldots\ldots$ *n* సార్లు

$= 2^n$ బిందువులు ఉంటాయి.

11. ఒకేసారి రెండు పాచికలను దొర్లించే ప్రయోగపు శాంపుల్ ఆవరణలో ఎన్ని శాంపుల్ బిందువులు ఉంటాయి?

సాధన: ఒక పాచికను దొర్లించిన 1, 2, 3, 4, 5, 6 లఘు ఘటనలు (అనగా 6) ఉంటాయి.

$\therefore$ ఒకేసారి రెండు పాచికలను దొర్లించిన శాంపుల్ బిందువులు $= 6 \times 6 = 6^2 = 36$.

31

సంభావ్యత

మన నిత్యజీవితంలో ఎదుర్కొనే కొన్ని దృగ్విషయాలను కొన్నింటిని పరిశీలించుదాం. ఈ రోజు వర్షం రావచ్చును. లేదా 'భారతదేశం క్రికెట్ మ్యాచ్ గెలుపొందవచ్చు' లేదా ఒక ఉద్యోగానికి నేను ఎంపిక కావచ్చు మొదలగునవి అనిశ్చితాలు. వీటిని మాపనము చేయడం ఎలా? ఈ అనిశ్చితిని మాపనము చేయుటకు గణితశాస్త్రంలో ఒక విభాగం ఉన్నది. దానినే సంభావ్యతావాదం అంటాం. సంభావ్యతా వాదం. ఇచ్చిన ఘటన యొక్క సంభవాన్ని మాపనము చేయుటకు రూపొందించబడినది. అంటే సంభావ్యత అనిశ్చితికి మాపనం అన్నమాట. ఒక నాణాన్ని ఎగురవేసినపుడు బొమ్మ సంభవించవచ్చు లేదా సంభవించకపోవచ్చు. అదేవిధముగా ఒక పాచికను దొర్లించినపుడు 6గల ముఖము పైకి రావచ్చును లేదా రాకపోవచ్చును.

ఈ పాఠంలో మనము సంభావ్యతకు సంబంధించిన కొన్ని మౌలిక భావనలను మరియు సంభావ్యతా సంకలన మరియు లబ్ధ సిద్ధాంతాలను అనువర్తించుట నిత్యజీవితంలో తెలుసుకుంటాం.

లక్ష్యాలు :

ఈ పాఠ్యాంశము చదివిన తరువాత, మీరు ఈ క్రింది విషయాలకు సంబంధించిన అవగాహన పొందగలరు.

1. ఒక ఘటన సంభవించుటకు సంభావ్యతను నిర్వచించగలరు.
2. ఏ ఘటన సంభావ్యతయైననూ 0 మరియు 1 ల మధ్య ఉండునని ఉదాహరణల ద్వారా తెలుసుకొనగలరు.
3. సంభావ్యతలో సమస్యలు సాధించుటకు ప్రస్తారాలు మరియు సంయోగాలకు సంబంధించిన జ్ఞానము అవసరము.
4. సంభావ్యతపై సంకలన సిద్ధాంతమును నిర్వచించుట, ఋజువు చేయుట మరియు వివిధ నియామకాలకు సిద్ధాంతము పొందే రూపాలను గురించి తెలుసుకొనగలరు.
5. పరస్పర వివర్జిత ఘటనలకు సంభావ్యతా సంకలన సిద్ధాంతంను సాధారణీకరించగలరు.
6. ఏవైన రెండు ఘటనలకు, సంభావ్యతా లబ్ధ సిద్ధాంతమును ప్రవరించుట గురించి తెలుసుకుంటారు.
7. స్వతంత్ర ఘటనలకు, సంభావ్యతా లబ్ధ సిద్ధాంతమును ప్రవరించగలరు.
8. సంభావ్యతా సంకలన మరియు లబ్ధ సిద్ధాంతములనుపయోగించి సమస్యలను సాధించగలరు.
9. ఒక ఘటన యొక్క నియత సంభావ్యతను నిర్వచించగలరు.
10. నియత సంభావ్యతనుపయోగించి సమస్యలను సాధించగలరు.

ముఖ్యాంశాలు

1. **సంభావ్యతా సంకలన సిద్ధాంతం :** శాంపుల్ ఆవరణం S లో A మరియు B లు రెండు ఘటనలు అయితే

$$P(A \text{ లేదా } B) = P(A) + P(B) - P(A \text{ మరియు } B)$$

2. **పరస్పర వివర్జిత ఘటనలకు సంభావ్యతా సంకలన సిద్ధాంతము :** A మరియు B లు రెండు పరస్పర వివర్జిత ఘటనలు అయితే

$$P(A \text{ లేదా } B) = P(A \cup B) = P(A) + P(B)$$

3. **పరస్పర వివర్జిత ఘటనలు :** రెండు లేదా అంతకంటే ఎక్కువ ఘటనలలో ఏ ఘటన సంభవమైనా, మిగతా ఘటనలలో మరో దాని సంభవాన్ని నిరోధించేటట్లుగా ఉంటే, అటువంటి ఘటనల సమితిని పరస్పర వివర్జిత ఘటనలు అంటాం.

4. **స్వతంత్ర ఘటనలు :** రెండు ఘటనలు A, B లలో ఒక ఘటన సంభవించడం లేదా సంభవించకపోడం, రెండో ఘటన సంభవించడం లేదా సంభవించకపోవడంపై ప్రభావమేమి లేకపోతే A, B లను స్వతంత్ర ఘటనలు అంటాం.

5. A మరియు B లు స్వతంత్ర ఘటనలు అయితే $P(A \cap B) = P(A) \,.\, P(B)$

6. A మరియు B రెండు ఘటనలకు $P(A \cap B) = P(A)\, P(A/B),\ P(A) > 0$

   లేదా $P(A \cap B) = P(A)\ P(A/B), P(B) > 0$

   ఇక్కడ $P(B/A)$ అనగా A జరిగినప్పుడు B నియత సంభావ్యత,

   $P(A/B)$ అనగా B జరిగినప్పుడు A నియత సంభావ్యత అని అర్థం

I. అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు (1 మార్కు)

1 పాచికను ఒకసారి దొర్లించడమైనది అయితే 5 వచ్చే సంభావ్యతను కనుగొనుము.

సాధన: పాచికను దొర్లించినపుడు 6 ముఖాలతో ఏ ముఖమైన పైకి రావచ్చును. వీటిలో ఒకటి మాత్రమే అనుకూల ఘటన

$$P(5) = \frac{1}{6}$$

2. ఒక నాణాన్ని ఎగురవేసినప్పుడు బొమ్మ (H) రావడం సంభావ్యత ఎంత?

సాధన: ఒక నాణాన్ని ఎగురవేసినప్పుడు బొమ్మ (H) లేదా బొరుసు (T) పడే అవకాశమున్నది. వీటిలో ఒకటి మాత్రమే అనుకూల ఘ.ఘ

$$\therefore P(H) = \frac{1}{2}$$

3. ఒక పాచికను దొర్లించినప్పుడు, ప్రధాన సంఖ్య దొర్లించగల సంభావ్యత ఎంత?

సాధన: ఒక పాచికను దొర్లించినపుడు 6 ముఖాలలో ఏ ముఖమైన దొర్లవచ్చును. వీటిలో 2,3 మరియు 5లు మాత్రమే సఫలాలు.

$$\therefore P(\text{ప్రధాన సంఖ్య}) = \frac{3}{6} = \frac{1}{2}$$

4. ఒక పాచికను ఒకసారి దొర్లించినపుడు, 5 గల ముఖం పైకి వచ్చే సంభావ్యతను కనుగొనుము.

సాధన: ఒక పాచికను దొర్లించినపుడు 6 ముఖాలలో ఏ ముఖమైన దొర్లవచ్చును. వీటిలో 5 ఒకసారి మాత్రమే వచ్చును.

$$\therefore P(5) = \frac{1}{6}$$

5. రెండు నాణేలను ఒకసారి ఎగువేసినపుడు, కనీసం ఒక బొరుసు వచ్చే ఘటన సంభావ్యతను కనుగొనము.

సాధన: రెండు నాణేలను ఎగురవేసినపుడు లఘు ఘటనలు $= 2^2 = 4$. అవి $HH, HT, TH, TT...$ కనీసం ఒక బొరుసును వచ్చే ఘటన సఫలాల సంఖ్య $= 3$

$$\therefore P = \frac{3}{4}$$

II. స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

1. ఒక సంచిలో 15 ఎర్రని బంతులు మరియు 10 నల్ల బంతులు గలవు. యాదృచ్ఛికంగా ఒక బంతిని తీస్తే అది 1) ఎర్రని బంతి, 2) నల్లని బంతి అయ్యే సంభావ్యతను కనుగొనుము.

సాధన: సంచిలో గల బంతుల సంఖ్య $= 15 + 10 = 25$

మొత్తం లఘు ఘటనల సంఖ్య $25C_1 = 25$

1) ఎర్రని బంతుల సంఖ్య $= 15$

$\therefore P$ (ఎర్రని బంతి) $= \frac{15}{25} = \frac{3}{5}$

2) నల్లని బంతుల సంఖ్య $= 10$

$\therefore P$ (నల్లని బంతి) $= \frac{10}{25} = \frac{2}{5}$

2. రెండు పాచికలను ఒకేసారి దొర్లించినపుడు వాటి ముఖలపై గల అంకెల మొత్తం 1) 6, 2) 12 అయ్యే సంభావ్యతను కనుగొనము.

సాధన: రెండు పాచికలను దొర్లించినపుడు మొత్తం లఘు ఘటనల సంఖ్య $= 6 \times 6 = 36$.

1) వీటిలో మొత్తము 6 అయ్యే ఘటనలు $(1,5),(2,4),(3,3),(4,2),(5,1)$

$\therefore P$ (మొత్తం 6) $= \frac{5}{36}$

2) మొత్తము 12 అయ్యే ఘటన $(6,6)$

$\therefore P$ (మొత్తం 12) $= \frac{1}{36}$

3. రెండు పాచికలను ఒకేసారి దొర్లించినపుడు వాటి ముఖాలపై వచ్చే సంఖ్యల మొత్తం 3 లేదా 4చే భాగింపబడే సంఖ్య అగుటకు సంభావ్యతను కనుగొనుము.

సాధన: రెండు పాచికలను దొర్లించినపుడు మొత్తం లఘు ఘటనల సంఖ్య $= 6 \times 6 = 36$

వీటిలో మొత్తం 3 లేదా 4 చే భాగింపబడే ఘటనలు

$= (1,2),(1,3),(1,5),(2,1),(2,2),(2,4),(2,6),(3,1),(3,3),(3,5),(3,6),(4,2),(4,4),(4,5)$

$(5,1),(5,3),(5,4),(6,2),(6,3),(6,6) = 20$

$\therefore P = \frac{20}{36} = \frac{5}{9}$

4. రెండు పాచికలను ఒకేసారి దొర్లించినపుడు వాటి ముఖాలపై వచ్చే సంఖ్యల మొత్తం 10 కంటే ఎకుకవ అయ్యే సంభావ్యతను కనుగొనుము.

సాధన: రెండు పాచికలను దొర్లించినపుడు లఘు ఘటనలు $= 6 \times 6 = 36$

వాటి ముఖాలపై 10 కంటె ఎక్కువ అయ్యే ఘటనలు $= (5,6),(6,5) = 2$

$\therefore P(>10) = \frac{2}{36} = \frac{1}{18}$

5. బాగా కలిపిన 52 చీట్ల పేకముక్కల కట్ట నుంచి ఒక ముక్కను తీస్తే అది ఎర్రని ముక్క అయ్యే సంభావ్యతను కనుగొనుము.

సాధన: పేక ముక్కలు $= 52$

ఎర్రని ముక్కలు $= 26$

P (ఎర్రని) $= \frac{26}{52} = \frac{1}{2}$

6. బాగా కలిపిన 52 చీట్ల పేక ముక్కల కట్ట నుంచి ఒక ముక్కను తీస్తే అది 1) ఇస్పేటు, 2) రాజు, 3) ఇస్పేటులోని రాజు అయ్యే సంభావ్యతను కనుగొనము.

సాధన: పేకముక్కలు $= 52$

ఇస్పేటులు $= 13$

రాజు $= 4$

ఇస్పేటులోని రాజు $= 1$

$\therefore$ 1) ఇస్పేటు అయ్యే సంభావ్యత $= \frac{13}{52} = \frac{1}{4}$

2) రాజు అయ్యే సంభావ్యత $= \frac{4}{52} = \frac{1}{13}$

3) ఇస్పేటులోని రాజు అయ్యే సంభావ్యత $= \frac{1}{52}$

7. ఒక జత పాచికలను దొర్లించినపుడు వాటి ముఖాలపై గల సంఖ్యల మొత్తం 1) ప్రధాన సంఖ్య, 2) రెండు పాచికల ముఖాలపై ఒకే సంఖ్య, 3) ఒక పాచిక ముఖముపై 2 యొక్క గుణిజం మరొక పాచిక ముఖముపై 3 యొక్క గుణిజం వచ్చే సంభావ్యతను కనుగొనుము.

సాధన: ఒక జత పాచికలను దొర్లించినపుడు లఘు ఘటనలు $= 6 \times 6 = 36$

1) ముఖంపై గల సంఖ్యల మొత్తం ప్రధాన సంఖ్యలు అయ్యే ఘటనలు $(1,1),(1,2),(1,4),(1,6)$

$(2,1),(2,3),(2,5),(3,2),(3,4),(4,1),(4,3),(5,2),(5,6),(6,1),(6,5) = 15$

$\therefore P$ (మొత్తం ప్రధాన సంఖ్య) $= \frac{15}{36} = \frac{5}{12}$

2) రెండు పాచికల ముఖాలపై ఒకే సంఖ్య వచ్చే ఘటనలు $(1,1),(2,2),(3,3),(4,4),(5,5),(6,6) = 6$

$\therefore P$ (ఒకే సంఖ్య) $= \frac{6}{36} = \frac{1}{6}$

3) ఒక పాచిక ముఖంపై 2 యొక్క గుణిజం, రెండవ పాచిక ముఖంపై 3 యొక్క గుణిజం వచ్చే ఘటనలు

$= (2,3),(2,6),(4,3),(4,6),(6,3),(6,6) = 6$

$\therefore \mathrm{P} = \frac{6}{36} = \frac{1}{6}$

8. టీము A లీగు మ్యాచ్‌లో గెలవడానికి సంఘటన ప్రతికూల్యత 5 నుండి 7 అయిన లీగు మ్యాచ్‌లో టీము A గెలిచే సంభావ్యతను కనుగొనుము.

సాధన: మొత్తం అనుకూల సంఘటనలు లేదా ఘటనలు జరగడానికి వీలున్నవి $= 12$

ప్రతికూల్యత కల్గినవి $= 7$

గెలిచే సంభావ్యత $= \frac{7}{12}$

9. బాగా కలిపిన 52 ముక్కలు గల చీట్ల పేక కట్ట నుంచి రెండు ముక్కల తిరిగి చేర్చే విధముగా తీసినారు. అయినా ఆ రెండు ముక్కలు నల్లనివి లేదా ఎర్రనివి అయ్యే సంభావ్యతను కనుగొనుము.

సాధన: 52 ముక్కలలో నల్లనివి 26 ముక్కలు, ఎర్రనివి 26 ముక్కలు ఉండును.

నల్లనివి వచ్చే సంభావ్యత $= \frac{{}^{26}C_1}{{}^{52}C_1} = \frac{1}{2}$

లేదా ఎర్రనివి వచ్చే సంభావ్యత $= \frac{{}^{26}C_1}{{}^{52}C_1} = \frac{1}{2}$

10. రెండు పాచికలను ఒకేసారి దొర్లించారు. మొత్తం 5 లేదా 7 అయ్యే సంభావ్యతను కనుగొనుము.

సాధన: పాచికలపై సంఖ్యల మొత్తం 5 రావడానికి ఘటన (E_1) అనుకొనుము.

సంఖ్యల మొత్తం 7 రావడానికి ఘటన (E_2) అనుకొనుము.

$\therefore P(E_1)=\frac{4}{36}; P(E_2)=\frac{6}{36};$

5 లేదా 7 రావడానికి సంభావ్యత $=\frac{4}{36}+\frac{6}{36}=\frac{5}{18}$.

11. $P(A)=0.3$ **మరియు** $P(B)=0.4$, A,B **లు రెండు పరస్పర వివర్జిత ఘటనలు అయిన** P (A **లేదా** B) **కనుగొనుము.**

సాధన: A,B లు పరస్పర వివర్జిత ఘటనలు కావున

$$P(A\cup B)=P(A)+P(B)$$

$$P(A\cup B)=0.3+0.4$$

$$P(A\cup B)=0.7.$$

III. దీర్ఘ సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

1. మూడు నాణాలను ఒకేసారి ఎగురవేసినప్పుడు 1) బొమ్మ రాకుండా, 2) కనీసం ఒక బొమ్మ వచ్చే, 3) మూడు బొమ్మలు వచ్చే సంభావ్యతను కనుగొనుము.

సాధన: మూడు నాణాలను ఎగురవేసినపుడు లఘు ఘటనలు $=2\times2\times2=8$

అవి.. $HHH, HHT, HTH, THH, TTH, THT, TTH, TTT...$

1) బొమ్మ రాకుండా ఉండే ఘటనలు $=1$

$\therefore$ బొమ్మ రాకుండ ఉండే సంభావ్యత $=\frac{1}{8}$

2) కనీసం ఒక బొమ్మ వచ్చే ఘటనలు $=7$

$\therefore$ సంభావ్యత $=\frac{7}{8}$

3) మూడు బొమ్మలు వచ్చే ఘటనలు $=1$

$\therefore$ సంభావ్యత $=\frac{1}{8}$

2. ఒక సంచిలో 3 ఎర్రని, 6 తెల్లని మరియు 7 నీలిరంగు బంతులు కలవు. ఆ సంచి నుంచి యాధృచ్ఛికంగా తీసిన రెండు బంతులు తెల్లనివి అయ్యే సంభావ్యత కనుగొనుము.

సాధన: మొత్తం బంతుల సంఖ్య $= 3 + 6 + 7 = 16$

16 బంతుల నుండి 2 తెల్ల బంతులను తీసే విధానాల సంఖ్య $= {}^{16}C_2$

మొత్తం లఘు ఘటనల సంఖ్య $= {}^{16}C_2 \frac{16 \times 15}{1 \times 2} = 120$

6 తెల్ల బంతుల నుండి 2 తెల్ల బంతులను తీసే విధానాల సంఖ్య $= {}^{6}C_2 \frac{6 \times 5}{1 \times 2} = 15$

$\therefore$ కావలసిన సంభావ్యత $\frac{15}{120} = \frac{1}{8}$

3. బాగా కలిపిన 52 ముక్కలు గల చీట్ల పేక కట్ట నుండి 3 ముక్కలను యాధృచ్ఛికంగా తీసినారు. ఆ మూడు ముక్కలు జాకీలు అయ్యే సంభావ్యతను కనుగొనుము.

సాధన: పేక ముక్కలు $= 52$

52 పేక ముక్కలనుండి 3 ముక్కలను తీసే విధానాల సంఖ్య $= {}^{52}C_3$

జాకీలు $= 4$

4 జాకీల నుండి 3 జాకీలను తీసే విధానాలు $= {}^{4}C_3$

$\therefore$ కావలసిన సంభావ్యత $= \frac{{}^{4}C_3}{{}^{52}C_3} = \frac{4 \times 3 \times 2}{52 \times 51 \times 50} = \frac{1}{5525}$

4. ఒక పేక కట్టలో గల 52 కార్డుల నుండి 6 కార్డులను యాధృచ్ఛికంగా తీసినారు. అయిన ఆ కార్డులు 3 ఎర్రనివి మరియు 3 నల్లనివి అయ్యే సంభావ్యత ఎంత?

సాధన: పేక కట్ట నుండి 6 కార్డులను తీసే విధానాల సంఖ్య $= {}^{52}C_6$

మొత్తం లఘు ఘటనల సంఖ్య $= {}^{52}C_6$

పేక కట్ట నుండి 3 ఎర్రని కార్డులను ${}^{26}C_3$

విధాలుగా మరియు 3 నల్లని కార్డులను ${}^{26}C_3$

విధాలుగా ఎంపిక చేయవచ్చును.

$\therefore$ అనుకూల ఘటనల సంఖ్య

$\therefore$ కావలసిన సంభావ్యత $= \dfrac{{}^{26}C_3 \times {}^{26}C_3}{{}^{52}C_6}$

$$= \frac{\dfrac{26\times25\times24}{1\times2\times3}\times\dfrac{26\times25\times24}{1\times2\times3}}{\dfrac{52\times51\times50\times49\times48\times47}{1\times2\times3\times4\times5\times6}}$$

$$= \frac{13000}{39151}$$

5. ఒక సంచిలో 20 తెల్లని మరియు 30 నల్లని బంతులు కలవు. ఆ సంచి నుండి యాధృచ్ఛికంగా తీసిన రెండు బంతులు, 1) తీసిన బంతి తిరిగి సంచిలో చేర్చే విధంగా, 2) తీసిన బంతిని తిరిగి సంచిలో చేర్చని విధంగా తెల్ల బంతులు అయ్యే సంభావ్యత కనుగొనుము.

సాధన: 1) సంచిలో మొత్తం బంతుల సంఖ్య $= 20 + 30 = 50$

మొత్తం సంభవాల సంఖ్య $50 \times 50 = 2500$

ఘటనకు అనుకూల సంభవాల సంఖ్య $20 \times 20 = 400$

రెండు బంతులు తెల్లనివి అయ్యే సంభావ్యత $= \dfrac{400}{2500} = \dfrac{4}{25}$

2) మొత్తం సంభవాల సంఖ్య, 50 బంతుల నుంతీ 2 బంతులను ఎన్నుకునే విధానాల సంఖ్యకు సమానము.

$\therefore$ మొత్తము సంభవాల సంఖ్య ${}^{50}C_2$

2 తెల్లని బంతులను ఎన్నుకునే విధానాల సంఖ్యకు సమానము ${}^{20}C_2$

$\therefore$ తీసిన 2 బంతులు తెల్లనివి అయ్యే సంభావ్యత $= \dfrac{{}^{20}C_2}{{}^{50}C_2} = \dfrac{20\times19}{50\times49} = \dfrac{38}{245}$

6. ముగ్గురు పురుషులు, ఇద్దరు స్త్రీలు మరియు 4గురు పిల్లలు గల సమూహము నుండి యాధృచ్ఛికంగా నలుగురిని ఎన్నుకున్నారు. ఆ నలుగురిలో సరిగ్గా ఇద్దరు పిల్లలు ఉండే సంభావ్యతను కనుగొనుము?

సాధన: సమూహములో గల మొత్తం మనుషుల సంఖ్య $= 3 + 2 + 4 = 9$

9 మంది నుండి నలుగురిని ఎన్నుకునే విధానాల సంఖ్య $^9C_4$

మొత్తం లఘు ఘటనల సంఖ్య $^9C_4$

ఎన్నుకున్న 4గురిలో ఇద్దరు పిల్లలు తప్పకుండా ఉండవలెను.

నలుగురి పిల్లల నుండి ఇద్దరు పిల్లలను $^4C_2$ విధాలుగా ఎన్నుకోవచ్చును.

మిగిలిన ఇద్దరిని ముగ్గురు పురుషులు, ఇద్దరు స్త్రీల నుండి ఎన్నుకొనవలెను. అనగా మిగిలిన ఇద్దరిని 5 మంది నుండి ఎంపిక చేయవలెనని అర్థం.

మిగిలిన ఇద్దరిని $^5C_2$ విధాలుగా ఎంపిక చేయవచ్చును.

$\therefore$ మొత్తం అనుకూల ఘటనల సంఖ్య $= {}^4C_2 \times {}^5C_2$

$\therefore$ కావలసిన సంభావ్యత $= \dfrac{^4C_2 \times {}^5C_2}{^9C_4}$

$$= \frac{\frac{4\times3}{1\times2}\times\frac{5\times4}{1\times2}}{\frac{9\times8\times7\times6}{4\times3\times2\times1}} = \frac{6\times10}{9\times2\times7} = \frac{10}{21}$$

7. 1 నుండి 25 వరకు సంఖ్యలను వేసిన 25 టికెట్ల నుంచి యాధృచ్ఛికంగా ఒక టిక్కెట్టును ఎంపిక చేస్తే ఆ టికెట్టుపై గల సంఖ్య 5 యొక్క గుణిజం అయ్యే సంభావ్యతను కనుగొనుము.

సాధన: 25 టికెట్ల నుండి 1 టికెట్టును $^{25}C_1$ విధాలుగా ఎంపిక చేయవచ్చును.

$\therefore$ మొత్తం లఘు ఘటనల సంఖ్య $= {}^{25}C_1$

25 టికెట్లలో 5 యొక్క గుణిజాలు సంఖ్యగా గల టికెట్లు 5, 10, 15, 20, 25

ఈ ఐదు టికెట్ల నుండి ఒక టికెట్టును $^5C_1$ విధాలుగా ఎంపిక చేయవచ్చును.

$\therefore$ అనుకూల ఘటనలు $= {}^5C_1$

$\therefore$ కావలసిన సంభావ్యత $= \dfrac{^5C_1}{^{25}C_1} = \dfrac{5}{25} = \dfrac{1}{5}$

8. 6గురు బాలురు, 8 మంది బాలికలు గల సమూహము నుండి 5 గురు ఆటగాళ్ళ టీమ్‌ను ఎంపిక చేసినారు. అయిన ఆ టీమ్‌లో 2 బాలురు మరియు 3గురు బాలికలు ఉండే సంభావ్యతను కనుగొనుము.

సాధన: బాలురు $=6$

బాలికలు $=8$

మొత్తం ఆటగాళ్లు $=6+8=14$

14 మంది నుండి 5 గురు ఆటగాళ్ళ టీమ్‌ను ఎంపిక చేసే విధానాల సంఖ్య $^{14}C_5$

6 గురు బాలుర నుండి 2 బాలురను ఎన్నుకునే విధానాలు $^{6}C_2$ మరియు 8 మంది బాలికల నుండి 3గురు బాలికలను ఎన్నుకునే విధానాలు $^{8}C_3$

అనుకూల ఘటనల సంఖ్య $^{6}C_2 \times ^{8}C_3$

$\therefore$ కావలసిన సంభావ్యత $= \dfrac{^{6}C_2 \times ^{8}C_3}{^{14}C_5}$

$$= \frac{\frac{6\times5}{1\times2}\times\frac{8\times7\times6}{1\times2\times3}}{\frac{14\times13\times12\times11\times10}{1\times2\times3\times4\times5}} = \frac{60}{143}$$

9. బాగా కలిపిన 52 ముక్కలు గల పేక కట్ట నుండి 3 కార్డులను యాధృచ్ఛికంగా తీసినారు. ఆ మూడు కార్డులు రాజు, రాణి మరియు జాకీ అయ్యే సంభావ్యతను కనుగొనుము.

సాధన: 52 పేక ముక్కల నుండి 3 ముక్కలను $^{52}C_3$ విధాలుగా ఎన్నుకోవచ్చును.

మొత్తం లఘు ఘటనల సంఖ్య $=^{52}C_3$

పేక కట్టలో 4 రాజులు, 4 రాణులు, 4 జాకీలు ఉండును.

4 రాజుల నుండి 1 రాజును $^{4}C_1$ విధాలుగా,

4 రాణుల నుండి 1 రాణిని $^{4}C_1$ విధాలుగా మరియు

4 జాకీల నుండి ఒక జాకీని $^{4}C_1$ విధాలుగా ఎంపిక చేయవచ్చును.

$\therefore$ అనుకూల ఘటనల సంఖ్య $=^{4}C_1 \times ^{4}C_1 \times ^{4}C_1$

$\therefore$ కావలసిన సంభావ్యత $= \dfrac{{}^4C_1 \times {}^4C_1 \times {}^4C_1}{{}^{52}C_3} = \dfrac{4\times4\times4}{\dfrac{52\times51\times50}{1\times2\times3}} = \dfrac{16}{5514}$

10. రెండు పాచికలను ఒకేసారి దొర్లించిన ఆ రెండు పాచికలపై ముఖాల మొత్తం 9 లేదా 11 అయ్యే సంభావ్యతను కనుగొనుము.

సాధన: సంఖ్యల మొత్తము 9 మరియు సంఖ్యల మొత్తము 11 అయ్యే ఘటనలు పరస్పర వివర్జిత ఘటనలు.

P (9 మొత్తం అయ్యే) $= P\left[(3,6),(4,5),(5,4),(6,3)\right] = \dfrac{4}{36}$

P (11 మొత్తం అయ్యే) $= \mathrm{P}\left((5,6),(6,5)\right) = \dfrac{2}{36}$

$\therefore P$ (మొత్తం 9 లేదా 11) $= \dfrac{4}{36} + \dfrac{2}{36} = \dfrac{6}{36} = \dfrac{1}{6}$

11. రెండు పాచికలను ఒకేసారి దొర్లిస్తే మొత్తము 7 లేదా 12 అయ్యే సంభావ్యతకు కనుగొనుము.

సాధన: సంఖ్యల మొత్తం 7 మరియు సంఖ్యల మొత్తం 12 అయ్యే ఘటనలు పరస్పర వివర్జిత ఘటనలు.

$\therefore P$ (7 మొత్తం అయ్యే) $= P\left[(1,6),(2,5),(3,4),(4,3),(5,2),(6,1)\right] = \dfrac{6}{36} = \dfrac{1}{6}$

P (12 మొత్తం అయ్యే) $= P\left[(6,6)\right] = -\dfrac{1}{36}$

P (మొత్తం 7 లేదా 12) $= \dfrac{1}{6} + \dfrac{1}{36} = \dfrac{6+1}{36} = \dfrac{7}{36}$

12. బాగా కలిపిన చీట్ల పేక కట్ట నుండి ఒక కార్డును తీసినారు. తీసిన కార్డు రాణి లేదా ఆ ఠీను కార్డు అయ్యే సంభావ్యతను కనుగొనుము?

సాధన: పేక కట్టలోని కార్డులు $= 52$

రాణిలు $= 4$

ఆ ఠీనులు $= 13$

తీసిన కార్డు రాణి అయ్యే సంభావ్యత $P(A) = \dfrac{4}{52}$

తీసిన కార్డు ఆఠీనులు అయ్యే సంభావ్యత $P(B)=\frac{13}{52}$

మిశ్రమ ఘటన $(A\cap B)$, ఒకే ఒక శాంపిల్ బిందువును కలిగి ఉండును. అది ఆఠీను రాణి $(A\cap B)=\frac{1}{52}$

$\therefore$ తీసిన కార్డు రాణి లేదా ఆ ఠీను అయ్యే సంభావ్యత $=\frac{13}{52}+\frac{4}{52}-\frac{1}{52}$

$=\frac{16}{52}=\frac{4}{13}$

13. రెండు పాచికలను ఒకేసారి దొర్లించే యాధృచ్ఛిక ప్రయోగంలో

A రెండు పాచికలపై ముఖాల సంఖ్యల మొత్తం 8

B: రెండు పాచికలపై ఒకే సంఖ్య రావడం

A,B లు రెండు ఘటనలైన A లేదా B సంభావ్యతను కనుగొనుము.

సాధన: రెండు పాచికలను ఒకేసారి దొర్లించే యాధృచ్ఛిక ప్రయోగంలో శాంపుల్ ఆవరణలో గల శాంపిల్ బిందువుల సంఖ్య $=6\times 6=36$

A కు అనుకూల ఘటనలు $A=\{(2,6),(3,5),(4,4),(5,3),(6,2)\}$

B కు అనుకూల ఘటనలు $B=\{(1,1),(2,2),(3,3),(4,4),(5,4),(6,6)\}$

$A\cap B=\{(4,4)\}$

$\therefore P(A)=\frac{5}{36}, P(B)=\frac{6}{36}, P(A\cap B)=\frac{1}{36}$

A లేదా B సంభావ్యత

$\therefore P(A\cup B)=P(A)+P(B)-P(A\cap B)$

$=\frac{5}{36}+\frac{6}{36}-\frac{1}{36}=\frac{10}{36}=\frac{5}{18}$

14. నాలుగు నిష్పాక్షిక నాణేలను ఎగుర వేసినప్పుడు, కనీసం ఒక బొరుసు వచ్చే సంభావ్యతను కనుగొనుము.

సాధన: నాలుగు నాణేలను ఎగురవేసినపుడు శాంపుల్ ఆవరణలో 16 శాంపిల్ బిందువులుండును.

P (కనీసం ఒక బొరుసు) $=P$ (1 లేదా 2 లేదా 4 బొరుసులు).

$= 1 - P$ (0 బొరుసు)

$= 1 - P(HHHH)$

4 బొమ్మలు వచ్చే ఘటనకు అనుకూల ఘటన ఒకటి.

$\therefore P(HHHH) = \frac{1}{16}$

$\therefore P$ (కనీసం ఒక బొరుసు) $= 1 - \frac{1}{16} = \frac{15}{16}$

15. ఒక సంచిలో 8తెల్లని మరియు 2 ఆకు పచ్చని బంతులు కలవు. యాధృచ్ఛికంగా 3 బంతులను తీసినారు. తీసిన 3 బంతులలో కనీసం ఒక ఆకుపచ్చ బంతి ఉండే సంభావ్యతను కనుగొనుము.

సాధన: తెల్లని బంతులు $= 8$

ఆకుపచ్చని బంతులు $= 2$

$\therefore$ సంచిలో గల మొత్తం బంతుల సంఖ్య $= 8 + 2 = 10$

3 బంతులను తీసే విధానాల సంఖ్య $= {}^{10}C_3 = \frac{10 \times 9 \times 8}{1 \times 2 \times 3} = 120$ విధాలు.

కనీసం ఒక ఆకుపచ్చ బంతి ఉండే ఘటన A అనుకొనుము.

A ఘటనకు అనుకూల ఘటనల గురించి మనము చర్చించుకుందాం.

అనుకూల ఘటనలో 1 ఆకుపచ్చ బంతి లేదా 2 ఆకుపచ్చ బంతులు ఉండే అవకాశం ఉన్నది.

1 ఆకుపచ్చ బంతి ఉండే ఘటనలు అనగా 1 ఆకుపచ్చ బంతి మరియు 2 తెల్లని బంతులు అని అర్థం.

1 ఆకుపచ్చ బంతి ఉండే ఘటనకు అనూకల ఘటనలు $= {}^{2}C_1 \times {}^{8}C_2$

$$= 2 \times \frac{8 \times 7}{2 \times 1} = 56$$

అదేవిధంగా 2 ఆకుపచ్చ బంతులు ఉండే ఘటనకు అనుకూల ఘటనలు $= {}^{2}C_2 \times {}^{8}C_1 = 1 \times 8 = 8$

$\therefore$ కనీసం ఒక ఆకుపచ్చ బంతి ఉండే ఘటనకు సంభావ్యత..

P (కనీసం 1 ఆకుపచ్చ బంతి) $= P$ (1 ఆకుపచ్చ బంతి) $+ P$ (2 ఆకుపచ్చ బంతులు)

$= \frac{56}{120} + \frac{8}{120} = \frac{64}{120} = \frac{8}{15}$

16. ఒక సంచిలో 5 నీలిరంగు బంతులు మరియు 10 ఎర్రని బంతులు కలవు. వీటి నుండి 2 బంతులను యాధృచ్ఛికంగా తిరిగి చేర్చే విధముగా తీసినచో ఆ రెండు బంతులు నీలిరంగువి లేదా ఎర్రని బంతులు అయ్యే సంభావ్యతను కనుగొనుము.

సాధన: రెండు బంతులు నీలి రంగు బంతులు అయ్యే ఘటన A రెండు బంతులు ఎర్రని బంతులు అయ్యే ఘటన B అనుకొనుము. A, Bలు పరస్పర వివర్జిత ఘటనలు.

$\therefore$ ప్రాథమిక సిద్ధాంతం నుండి

A కు అనుకూల ఘటనల సంఖ్య $= 5 \times 5 = 25$

అదే విధముగా B కు అనుకూల ఘటనల సంఖ్య $= 10 \times 10 = 100$

$\therefore$ మొత్తం లఘు ఘటనల సంఖ్య $= 15 \times 15 = 225$

$P(A) = \frac{15}{225} = \frac{1}{9}$ మరియు $P(B) = \frac{100}{225} = \frac{4}{9}$

A మరియు B లు పరస్పర వివర్జిత ఘటనలు కావున $P(A \cup B) = P(A) + P(B)$

$$= \frac{1}{9} + \frac{4}{9} = \frac{5}{9}$$

17. ఒక పెట్టెలోని 12 బల్బులలో 5 పనిచేయనివి. పెట్టెలో నుంచి 3 బల్బులను యాధృచ్ఛికంగా తీసినప్పుడు, వాటిలో కనీసం 2 బల్బులు పనిచేయనివి ఉంటే సంభావ్యతను కనుగొనుము.

సాధన: పెట్టెలో ఉన్న 12 బల్బులలో 5 లోపంలో ఉన్నవి. మిగిలిన 7 మంచివి పెట్టె నుండి యాధృచ్ఛికంగా 3 బల్బులను ఎన్నుకునే విధాలు.

$n(s) = {}^{12}C_3$

E_1 అనేది తీసిన 3 బల్బులో 2 బల్బులు లోపం గలవి అనే ఘటన $n(E_1) = {}^{5}C_2 \times {}^{7}C_1$

$P(E_1) = \frac{n(E_1)}{n(s)} = \frac{10 \times 7}{{}^{12}C_3} = \frac{70}{220}$

$P(E_1) = \frac{7}{22}$

రెండు లోపం ఉండడానికి $= \frac{7}{22} \times 2 = \frac{7}{11}$

కనీసం 2లోపం ఉండడానికి సంభావ్యత $1 - \frac{7}{11} = \frac{11-7}{11} = \frac{4}{11}$

18. రెండు పాచికలను ఒకేసారి దొర్లించినారు.

ఎ) రెండు పాచికలపై వేరు, వేరు సంఖ్యలు

బి) సంఖ్యల మొత్తం కనీసం 3 అయ్యే సంభావ్యతలను కనుగొనుము

సాధన: రెండు పాచికలోని లఘు ఘటనల సంఖ్య $=36$

$n(s)=36$

ఎ) రెండు పాచికలపై వేరు వేరు సంఖ్యలు వచ్చే ఘటన $(E_1)=30$

$$P(E_1)=\frac{n(E_1)}{n(s)}=\frac{30}{36}=\frac{5}{6}$$

బి) సంఖ్యల మొత్తం కనీసం 3 అయ్యే సంభావ్యత

E_2 అనుకుంటే

E_2 అనుకూల ఘటనలు $n(E_2)=2$

$$P(E_2)=\frac{n(E_2)}{n(s)}=\frac{2}{36}$$

సంఖ్యల మొత్తం కనీసం 3 వచ్చే ఘటన $=\frac{1}{1}-\frac{2}{36}=\frac{36-2}{36}=\frac{34}{36}$

19. క్రింది సంఘటనలకు A యొక్క సంభావ్యతను కనుగొనుము.

ఎ) సంఘటనానుకూల్యం 7 నుండి 2

బి) సంఘటన ప్రతికూల్యత 10 నుండి 7

సాధన:

ఎ) మొత్తము ఘటనలు $n(s)=9$

సంఘటనానుకూల్యం 7 నుండి 2 $n(E_1)=7$

$$P(E_1)=\frac{n(E_1)}{n(s)}=\frac{7}{9}$$

బి) మొత్తము ఘటనలు $n(s)=17$

సంఘటన ప్రతికూల్యత 10 నుండి $7 = n(E_2) = 7 = 7$

$$P(E_2) = \frac{n(E_2)}{n(s)} = \frac{07}{17} = \frac{7}{17}$$

20. రెండు పాచికలను దొర్లించినపుడు

ఎ) సంఖ్యల మొత్తం 4 కంటే ఎక్కువ 9 కంటే తక్కువ.

బి) సంఖ్యల మొత్తం 5 కాదు, 8 కాదు అయ్యే సంభావ్యతలను కనుగొనుము.

సాధన: రెండు పాచికలను దొర్లించేటపుడు ఏర్పడే లఘు ఘటన సంఖ్య $n(s) = 36$

ఎ) సంఖ్యల మొత్తం 4 కంటే ఎక్కువ 9 కంటే తక్కువ వచ్చే ఘటన E_1 అనుకుంటే

E_1ను అనుకూలు ఘటనలు.

$$\left.\begin{cases} (1,4)(1,5)(1,6) \\ \qquad (2,3)(2,4)(2,5)(2,6) \\ (3,2)(3,3)(3,4)(3,5) \\ (4,1)(4,2)(4,3)(4,4) \\ (5,1)(5,2)(5,3) \\ (6,1)(6,2) \end{cases}\right\} n(E_1) = 20$$

$$\therefore P(E_1) = \frac{n(E_1)}{n(s)} = \frac{20}{36} = \frac{5}{9}$$

బి) సంఖ్యల మొత్తం 5 కాదు, 8 కాదు అయ్యే ఘటన E_2 అనుకుంటే

$$E_2 \text{ అనుకూల ఘటనలు } \left\{\begin{matrix} (1,1)(1,2)(1,3)(1,5)(1,6) \\ (2,1)(2,2)(2,4)(2,5) \\ (3,1)(3,3)(3,4)(3,6) \\ (4,2)(4,3)(4,5)(4,6) \\ (5,1)(5,2)(5,4)(5,5)(5,6) \\ (6,1)(6,3)(6,4)(6,5)(6,6) \end{matrix}\right\} = n(E_2) = 27$$

$$\therefore P(E_2) = \frac{n(E_2)}{n(s)} = \frac{27}{36} = \frac{3}{4}$$

21. ఒక సంచిలో గల 5 తెల్లని మరియు 10 ఆకుపచ్చ బంతుల నుండి యాధృచ్ఛికంగా రెండు బంతులను తీసినారు. అయితే ఆ రెండు బంతులలో కనీసం ఒక తెల్లబంతి ఉండే సంభావ్యతను కనుగొనుము.

సాధన: సంచిలో గల మొత్తం బంతుల సంఖ్య $=15$

2 బంతులను తీసి విధానాల సంఖ్య $={}^{15}C_2=105$

కనీసం ఒక తెల్ల బంతి వచ్చే ఘటన A అనుకొనుము

A ఘటనకు అనకూల ఘటనలు

1 తెల్ల బంతి లేదా 1 ఆకుపచ్చ బంతులు ఉండే అవకాశం

1 తెల్ల బంతి రావడానికి అనుకూల ఘటనలు $={}^{5}C_1\times{}^{10}C_1=5\times10=50$

2 తెల్ల బంతులు రావడానికి అనుకూల ఘటనం $={}^{5}C_2\times{}^{10}C_0=10$

కనీసం ఒక తెల్ల బంతి ఉండే ఘటనకు సంభావ్యత.

P (కనీసం 1 తెల్లని బంతి) $=P$ (1 తెల్లని బంతి) $+P$ (2 తెల్లని బంతి)

$$=\frac{50}{105}+\frac{10}{105}=\frac{60}{105}=\frac{4}{7}$$

IV. వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు)

1. ఒక విభాగములో గల రెండు ఉద్యోగాల ఖాళీలను భార్య భర్తలు మౌఖిక పరీక్షకు హాజరైనారు. భర్త ఎంపిక అయ్యే సంభావ్యత 1/7 మరియు భార్య ఎంపిక అయ్యే సంభావ్యత 1/5 అయినా..

ఎ) వారిలో ఒకరు ఎంపిక అగుటను

బి) ఇద్దరు ఎంపిక అగుటను

సి) ఎవరూ ఎంపిక కాకుండకు

డి) కనీసం ఒకరు ఎంపిక అగుటకు సంభావ్యతను కనుగొనుము.

సాధన: భర్త ఎంపిక అగుటకు సంభావ్యత $P(A)=\frac{1}{7}$

భార్య ఎంపిక అగుటకు సంభావ్యత $P(B)=\frac{1}{5}$

ఎ) (వారిలో ఒకరు ఎంపిక అగుటకు సంభావ్యత) $PAP\left(\bar{B}\right)+P\left(\bar{A}\right)P(B)$

$$=\frac{1}{7}\times\frac{4}{5}+\frac{6}{7}\times\frac{1}{5}=\frac{10}{35}=\frac{2}{7}$$

బి) ఇద్దరు ఎంపిక అగుటకు సంభావ్యత $P(A)P(B)=\frac{1}{2}\times\frac{1}{5}=\frac{1}{35}$

సి) ఎవరు ఎంపిక కాకుండా ఉండుటకు సంభావ్యత $=P\left(\bar{A}\right)P\left(\bar{B}\right)=\frac{6}{7}\times\frac{4}{5}=\frac{24}{35}$

డి) కనీసం ఒకరు ఎంపిక అగుటకు $=1-P$ (ఎవరి ఎంపిక కాకుండటకు గల సంభావ్యత)

$$=\frac{1}{1}-\frac{24}{35}=\frac{11}{35}$$

2. సాంఖ్యక శాస్త్రంలో ఒక సమస్యను సాధించుటకు ముగ్గురు విద్యార్థుల సంభావ్యతలు వరుసగా $\frac{1}{2},\frac{1}{3}$ మరియు $\frac{1}{4}$ ఆ సమస్య సాధించుటకు సంభావ్యతను కనుగొనుము.

సాధన: $=P_1=\frac{1}{2};P_2=\frac{1}{3};P_3=\frac{1}{4};$

కనీసం ఒకరైనా సమస్యను సాధిస్తే సమస్య సాధింపబడును.

కావున P (కనీసం ఒకరైనా సమస్యను సాధించుట)$1-P$ (ఎవరూ సమస్యత సాధించకుండుట)

$\therefore P$ (ఎవరూ సమస్యను సాధించకుండుట) $=(1-P_1)(1-P_2)(1-P_3)$

$$=\left(1-\frac{1}{2}\right)\left(1-\frac{1}{3}\right)\left(1-\frac{1}{4}\right)$$

$$\frac{1}{2},\frac{2}{3},\frac{3}{4}=\frac{1}{4}$$

$\therefore P$ (కనీసం ఒకరైన సమస్యను సాధించుట) $1-\frac{1}{4}=\frac{3}{4}$

$\therefore$సమస్యను సాధించే సంభావ్యత $=\frac{3}{4}$

3. ఒక సమస్యను ముగ్గురు విద్యార్థులు A, B, C ఇచ్చారు దాన్ని వారు సాధించే సంభావ్యతలు వరుసగా $\frac{1}{3}, \frac{2}{7}$ మరియు $\frac{3}{8}$ వారిలో ఒకరు సమస్యను సాధించే సంభావ్యతను కనుగొనుము.

సాధన: $P(A) = \frac{1}{3}$

$P(B) = \frac{2}{7}$

$P(C) = \frac{3}{8}$

A, B, C లు స్వతంత్రాలు

$$P(Exactly\ one\ of\ A, B, C\ Occurs) = P\left(A \cap \bar{B} \cap \bar{C}\right)$$

$$+P\left(\bar{A} \cap \bar{B} \cap C\right) + P\left(\bar{A} \cap B \cap \bar{C}\right)$$

$$P(A) + P(B) + P(C) - 2P(A \cap B) - 2P(B \cap C) - 2P(A \cap C) + 3P(A \cap B \cap C)$$

$$= \frac{1}{3} + \frac{2}{7} + \frac{3}{8} - 2\left[P(A \cap B) + P(B \cap C) + P(A \cap C)\right] + 3P[A \cap B \cap C]$$

$$= \frac{1}{3} + \frac{2}{7} + \frac{3}{8} - 2\left[P(A).P(B) + P(B).P(C) + P(A).P(C)\right] + 3\left[P(A)P(B)P(C)\right]$$

$$= \frac{1}{3} + \frac{2}{7} + \frac{3}{8} - 2\left[\frac{1}{3}.\frac{2}{7} + \frac{2}{7}.\frac{3}{8} + \frac{1}{3}.\frac{3}{8}\right] + 3\left[\frac{1}{3} \times \frac{2}{7} \times \frac{3}{8}\right]$$

$$= \frac{56 + 48 + 63}{168} - 2\left[\frac{2}{21} + \frac{3}{28} + \frac{1}{8}\right] + \frac{3}{28}$$

$$= \frac{167}{168} - 2\left[\frac{16 + 18 + 21}{168}\right] + \frac{3}{28}$$

$$= \frac{167}{168} - \frac{110}{168} + \frac{3}{28}$$

$$= \frac{167-110+18}{168} = \frac{75}{168} = \frac{25}{56}$$

4. బాగా కలిపిన 52 ముక్కలు గల చీట్ల పేక కట్ట నుండి ఒక కార్డును తీసినారు అయిన ఈ కింది ఘటనలలో ఏవి స్వతంత్రాలు?

1. ఎ) A: తీసిన కార్డు ఎర్రనిది అగుట.

బి) B: తీసిన కార్డు రాణి అగుట.

2. సి) A: తీసిన కార్డు ఆరీను అగుట

డి) B: తీసిన కార్డు ఆస్ కార్డు అగుట.

సాధన: పేక ముక్కల కట్టలో ఎర్రనివి 26 కార్డులు ఉండును.

$$P(A) = \frac{26}{52} = \frac{1}{2}$$

చీట్ల పేక కట్టలో మొత్తం 4 రాణులు ఉంటాయి.

$$P(B) = \frac{4}{52} = \frac{1}{13}$$

$A \cap B =$ ఎర్రనివిలో రాణులు $= \frac{1}{26}$

$$\therefore P(A \cap B) = P(A).P(B)$$

$$= \frac{1}{2}.\frac{1}{13} = \frac{1}{26}$$

$$\therefore P(A \cap B) = P(A)P(B)$$

కాబట్టి ఘటనలు స్వతంత్ర ఘటనలు.

2. చీట్ల పేక కట్టలో మొత్తం 13 ఆరీనులు ఉంటాయి.

$$P(A) = \frac{13}{52} = \frac{1}{4}$$

పేక ముక్క కట్టలో 4ఆస్ కార్డులు ఉంటాయి.

$$P(B) = \frac{4}{52} = \frac{1}{13}$$

$A \cap B =$ ఆ థీన్‌లో ఒక ఆసు $= \frac{1}{52}$

$\therefore P(A \cap B) = P(A).P(B)$

$= \frac{1}{4}.\frac{1}{3} = \frac{1}{52}$

కావున స్వతంత్రాలు.

5. బాగా కలిపిన 52 ముక్కలు గల చీట్ల పేక కట్ట నుండి (తీసిన కార్డును తిరిగి కట్టలో వేయకుండా) యాధృచ్ఛికంగా రెండు ముక్కలను తీస్తే, మొదటి తీసిన కార్డు ఎర్రనిది, రెండవసారి తీసిన కార్డు వల్లనిది అయ్యే సంభావ్యతను కనుగొనుము.

సాధన: బాగా కల్పిన చీట్ల పేక కట్టలో 26 నల్లని కార్డులు, 26 ఎర్రని కార్డులు ఉంటాయి.

మొదటిసారి తీసిన ముక్క ఎర్రనిది అయ్యే ఘటన A మరియు రెండవసారి తీసిన ముక్క నల్లనిది అయ్యే ఘటన B అనుకొనుము.

$P(A \cap B) = P(A).P\left(\frac{B}{A}\right)$

$P(A) = \frac{26}{52} = \frac{1}{2}$

$P(B) = \frac{26}{51} = \frac{26}{51}$

$P(A \cap B) = \frac{1}{2} \times \frac{26}{51} = \frac{13}{51}$

6. 52 ముక్కలు గల చీట్ల పేన కట్ట నుండి, తీసిన ముక్క తిరిగి కట్టలోకి చేర్చని విధంగా రెండు కార్డులు తీసినారు. మొదట కార్డు డైమండ్ మరియు రెండవ కార్డు ఎర్రనిది అయ్యే సంభావ్యతను కనుగొనుము.

సాధన: 52 మార్కులు గల చీట్ల పేక కట్టలో 26 ఎర్రనివి ఉంటాయి.

ఈ 26 ఎర్రని ముక్కలలో 13 కార్డులు డైమండ్ మరియ 13 కార్డులు ఆథీన్లు.

మొదటిసారి తీసిన కార్డు డైమండ్ అయ్యే ఘటన A అనుకొనుము

$P(A) = \frac{13}{52} = \frac{1}{4}$

$$P\left(\frac{A}{B}\right)=\frac{25}{51}$$

$$\therefore P(A\cap B)=P(A),P\left(\frac{A}{B}\right)$$

$$=\frac{1}{4}.\frac{25}{51}=\frac{25}{204}$$

7. $P(A)=0.4, P(B)=0.2, P(A\cap B)=0.1$ **అగునట్లుగా** A **మరియు** B**లు రెండు ఘటనలు** B **ఇచ్చినపుడు** A **సంభావ్యత అనగా** $P\left(\frac{B}{A}\right)$ **కనుగొనుము.**

సాధన: A మరియు B రెండు ఘటనలకు

$$P(A\cap B)=P(A).P\left(\frac{B}{A}\right)$$

మరియు $P(A\cap B)=P(B).P\left(\frac{A}{B}\right)$

$$P\left(\frac{B}{A}\right)=\frac{P(A\cap B)}{P(A)}$$

$$=\frac{0.1}{0.4}=\frac{1}{4}$$

$$P\left(\frac{A}{B}\right)=\frac{P(A\cap B)}{P(B)}=\frac{0.1}{0.2}$$

$$P\left(\frac{A}{B}\right)=\frac{1}{2}$$

8. **4 తెల్లని, 3 పసుపు పచ్చని, 1 ఆకుపచ్చని బంతులు గల పెట్టె నుండి యాధృచ్ఛికంగా రెండు బంతులను ఒక్కొక్కసారి ఒక బంతి చొప్పున తీయడమైనది. తీసిన బంతిని తిరిగి పెట్టెలో చేర్చే విధముగా ఉన్నది. అయిన తీసిన బంతులు ఒకటి తెల్లనిది మరొకటి పసుపు పచ్చని బంతి అయ్యే సంభావ్యతను కనుగొనుము.**

సాధన: పెట్టెలోని బంతుల సంఖ్య $=4+3+1=8$

$$n(s)={}^{8}C_{1}$$

E_1 అనేది మొదటిసారి తీసిన బంతి తెల్లనిది అయ్యే ఘటన

$$n(E_1) = {}^4C_1$$

$$\therefore P(E_1) = \frac{n(E_1)}{n(s)} = \frac{4}{8}$$

E_2 అనేది రెండోసారి తీసిన బంతి పసుపు పచ్చని బంతి అయ్యే సంభావ్యత $n(E_2) = {}^3C_1$

$$\therefore P\left(\frac{E_1}{E_2}\right) = \frac{{}^3C_1}{{}^7C_1} = \frac{3}{7}$$

మొదటి తెల్లనిది రెండోటి పసుపు పచ్చనిది అయ్యే సంభావ్యత

